



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:68:- బుధవారం 22 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు22:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## పోలీసు అంటే భయం ఉండాలి

దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద సవాల్

- అప్పుడే నేరాలు తగ్గుతాయి
- పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది
- పోలీసుల గౌరవం పెంచుతాం...వారి కుటుంబాల సంక్షేమం భాద్యత మాదే
- రాజకీయ ముసుగులో చేసే నేరాలు సమాజానికి ప్రమాదం
- పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి నేరాలను అదుపు చేయాలి
- మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణదినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం











2

## సీఎం చంద్రబాబు లక్ష్యానికి గండి కొడుతున్న మైనింగ్ మాఫియా...!



ప్రభుత్వ అనుమతులు, రాయల్టీ చెల్లించకుండా అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు, రవాణా చేయడం, ప్రభుత్వ ఆస్తులను దోచుకోవడం వంటి కార్యకలాపాలలో పాల్గొనే ఒక వ్యవస్థను వాడుకభాషలో గ్రానైట్ మాఫియా అని సంబోధిస్తుంటారు. ఈ అక్రమ కార్యకలాపాలలో అధికారులు, రాజకీయ నాయకులు కూడా భాగమని ఆరోపణలున్నాయి. ధనార్జనే లక్ష్యంగా సాగే ఈ నిర్వాకం ప్రభుత్వాలు, పాలకులు ఎవరు మారినా ఆగదు. ఈ మాఫియా కార్యకలాపాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి. కొందరు అధికారులు ఈ అక్రమ కార్యకలాపాలను ఆపలేని, అడ్డుకోలేని పరిస్థితుల్లో చూసీచూడనట్లు ఉండిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ఇతర దేశాలకు క్యూ కడుతున్న నేతలు స్థానికంగా వచ్చే ఆదాయం పైన దృష్టి పెడితే ప్రభుత్వ ఖజానా పెరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉండే మైనింగ్ మాఫియా పైన ఉక్కుపాదం మోపాలని మేధావులు, ప్రజలు కోరుతున్నారు.

- జీరో బిల్లులతో సరిహద్దులు దాటుతోన్న గ్రానైట్ లారీలు
- నెలకు రూ.కోటి మామూళ్ళు ఇస్తున్నట్లు ఆరోపణలు
- ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మారని గ్రానైట్ మాఫియా తీరు
- మాఫియా చెల్లిస్తోన్న డబ్బుతో 'మౌళి'కంగా అక్రమ రవాణా
- ఏటా సుమారు రూ.750 కోట్లు ప్రభుత్వానికి గండి
- 2025-26 సంవత్సరానికి రూ.3320 కోటు ఆదాయార్జన లక్ష్యం!

**అమరావతి (మనసులో మాట), అక్టోబరు 21:** అవినీతి అక్రమాలకు తావులేకుండా పాలన సాగించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తుంటే ఆయన లక్ష్యంకే గండి కొట్టే విధంగా మైనింగ్ మాఫియా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయంలో మద్యం తరువాత అత్యధిక ఆదాయం ఉన్న శాఖ మైనింగ్ శాఖ. ఈ శాఖలోని కొందరు అధికారులను మచ్చిక చేసుకున్న కొందరు రాజకీయ నాయకులు మైనింగ్ మాఫియమాలో చేతులు కలిపి కోట్ల రూపాయలు ఆర్జిస్తూ ప్రభుత్వానికి వందల కోట్లు గండి కొడుతున్నారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర ఆదాయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల మైనింగ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అనేక అంశాలతో కూడిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేసినట్లు సమాచారం ఉంది. అదే విధంగా 2025-26 ఆర్ధిక సంవత్సరానికి రూ.3320 కోట్లు ఆదాయ ఆర్జన లక్ష్యంగా పెట్టుకున్నట్లు మైనింగ్ అధికారులు వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 19,965 లీజులు ఉన్నాయి. దానికి సంబంధించిన రెవిన్యూ ఈ ఏడాది ఇప్పటి వరకు మేజర్, మైనర్ లీజులకు కలిపి రకూ.534 కోట్లు వసూలు చేశారు. కాగా, రాష్ట్రంలో ఉన్న ఖనిజ వనరుల అక్రమాలకు తావులేకుండా వంద శాతం వసూలు చేస్తే ఈ ఏడాది రూ.5 వేల కోట్లు దాటవచ్చున్న భానవ వ్యక్తమవుతోంది. ఒక్క ప్రకాశం జిల్లా నుంచే ఏటా ప్రభుత్వానికి రూ.750

మిగతా 2

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ

- ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ మెడలు వంచారంటూ ప్రశంసలు
- ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోదీ దీపావళి వేడుకలు జరుపుకున్న ప్రధాని ఓవైపు సముద్రం..
- మరోవైపుభరత మాత వీర పుత్రుల శౌర్యం కనిపిస్తోందని వ్యాఖ్య



2

## డీఎస్పీ పై డిప్యూటీ సీఎం సీరియస్

భీమవరం డీఎస్పీ వ్యవహార శైలిపై నివేదిక ఇవ్వండి

పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ ని ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి (మనసులో మాట), అక్టోబరు 21:** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో సదరు అధికారి జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నారనే తరహా ఫిర్యాదులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి వచ్చాయి. మంగళవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఈ అంశంపై ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ ఫోన్ లో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించి డీఎస్పీ వ్యవహార శైలిపై నివేదిక పంపించాలని స్పష్టం చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలని, పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలన్నారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలన్నారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతిభద్రతలను పరిరక్షించాలని దిశానిర్దేశం చేశారు. అలాగే పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి



స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియచేయాలని స్పష్టం చేశారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతిభద్రతలను పరిరక్షించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## పాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా సనా తకైచి

- పార్లమెంట్ దిగువ సభలో సునాయాసంగా నెగ్గిన తకాయిచి సంకీర్ణం నుంచి వైదొలగిన కొమెయిటో పార్టీ
- జపాన్ ఇన్నోవేషన్ పార్టీతో ఎల్‌డీపీ కొత్త పొత్తు
- షిగెరు ఇషిబా స్థానంలో ప్రధాని బాధ్యతలు
- చైనాపై విమర్శలతో గుర్తింపు పొందిన కన్జర్వేటివ్ నేత



2

## పెట్టుబడుల సాధనకు.. యూఏఈకి నేడు సీఎం చంద్రబాబు

పారిశ్రామిక వేత్తలతో రోడ్ షో, తెలుగు డయాస్పొరా సమావేశాల్లో పాల్గొననున్న చంద్రబాబు

విశాఖ సమ్మిట్‌కు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్న ముఖ్యమంత్రి

యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ

3 రోజుల్లో 25 సమావేశాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

2

## నిరసన కోసమే నామినేషన్లు !

జూబ్లిహిల్స్ ఉపఎన్నిక కు 150కి పైగా నామినేషన్లు !
ఇందులో ఫార్మా సిటీ బాధితులు, రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయే రైతులే ఎక్కువ




2

## పోలీసు అంటే సమాజానికి నమ్మకం.. భరోసా

పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

అమరవీరుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా

**హైదరాబాద్, (మనసులో మాట), అక్టోబరు 21:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య ంత్రి రేవంత్ రెడ్డి అమర పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రతినిత్యం ప్రజల రక్షణ కోసం, కర్తవ్యదీక్షలో ప్రాణ త్యాగాలు చేసిన యోధుల సేవలు ఎంతో స్పూర్తి దాయకమని, వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. గోషామహల్‌లోని పోలీసు అమరవీరుల స్మారక చిహ్నం

మిగతా 2



## లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

సత్వర న్యాయం కోసం ఫాస్టాక్ కోర్టు, రాష్ట్ర కమిటీ ఏర్పాటు
హెూం మంత్రి అనిత వంగలపూడి వెల్లడి



2

## స్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి నారాలోకేష్ భేటీ



2

- ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ
- యూనివర్సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేశ్
- ఏపీ వ్యవసాయ ఆధునికీకరణకు సహకరించాలని వర్సిటీ యాజమాన్యానికి విజ్ఞప్తి
- వాతావరణాన్ని తట్టుకునే పంటలు, స్మార్ట్ ఫార్మింగ్‌పై కలిసి
- పనిచేయాలని ప్రతిపాదన
- ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీతో భాగస్వామ్యం కావాలని సూచన




మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక


# చంద్రబాబు లక్ష్యానికి గండి'కొడుతున్న మైనింగ్ మాఫియా..!

**మొదటి పేజీ తరువాయి**

కోట్లు గండి పడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. రోజుకు బిల్లు లేని సుమారు 200 లారీలు సరిహద్దులు దాటుతున్నాయి. మైనింగ్ రాయితీ, సేల్ టాక్సులు ఎగవేస్తూ ఆదాయినికి గండి కొడుతున్నారు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా అక్రమ రవాణా చేస్తూ తన అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న మైనింగ్ మాఫియా కూటమి ప్రభుత్వంలో సైతం తన హవాను కొనసాగిస్తోంది. పల్నాడు ప్రాంతానికి చెందిన ఒక వ్యాపారి గ్రాన్కెట్ లారీలను 'మౌళి'కంగా హద్దులు దాటిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అక్రమరావాణాకు సంబందించి పల్నాడు జిల్లాకు చెందని ఒక నాయకునికి నెలకు రూ. కోటి అందజేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒప్పందంలో భాగంగా చీమకుర్తి, బలిజేపల్లి వచ్చే సుమారు 150 నుంచి 200 లారీలు తంగెడ, సాగర్, పొందుగల రహదారుల గుండా తెలంగాణా దాటించేంత వరకు ఒప్పందం ఉన్నట్లు సమాచారం ఉంది.ఎక్కడ నుంచి ఎలా..గ్రాన్కెట్ వ్యవస్థ..ఇది ఒక మాఫియా సామ్రాజ్యాన్ని తలపిస్తోంది. రాష్ట్రంలోపేరెన్నిక గన్న ఓబులాపురం గనుల మాదిరిగానే ఇక్కడి గ్రాన్కెట్ వ్యవస్థ ఉందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఒక చీమకుర్తి, రెండవది పల్నాడులోని క్వారీలు. ఇది ఎక్కువగా ప్రకాశం జిల్లా చీమకుర్తి, గ్రానైట్ పరిశ్రమలఉన్నాయి. మైనింగ్ తీసిన ముడిసరుకు పరిశ్రలకు తరలిస్తారు. వాటిని సెంటీమీటర్ల మేర సైజులను తయారు చేస్తారు. వీటిని గృహాలలో ఫ్లోరుకు ఉపయోగిస్తారు. గ్రాన్కెట్ ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తెలంగాణా, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలకు వెలుతోంది.

అదే విధంగా రాయల్టీలో కూడా ప్రభుత్వం రేటు నిర్ణయించింది. బ్లాక్ గ్రాన్కెట్ గెలాక్సీ వైరైటీకి (300సె.మీ ఇన్‌టూ 180 సె.మీ) టన్నుకు రాయల్టీ రూ.4 వేలు నుంచి చివరక75 సెంమీ సైజుకు రూ.1350 ఉంటుంది. 25 టన్నుల లారీకి రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి సుమారు రూ.లక్ష చెల్లించాల్సి ఉంటుంది. వీటికి సేల్‌టాక్స్ అధనం. ఇదంతా లేకుండా ఉండాలని భావించిన కొందరు వ్యాపారులు ఒక మైనింగ్‌మాఫియా ఒక సామ్రాజ్యాన్ని సృష్టించారు.. జీరో వ్యాపారాన్ని నిరా ఘాటంగా కొన సాగించాలంటే కోట్లాది రూపా యలను చెల్లిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న రాజకీయ నాయకులను మచ్చిక చేసుకుం టున్నారు. పోలీసుల, అధికారులను డబ్బుతో లోబరుచుకుం టున్నటుఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా, గతంలో టిఎస్‌టి ఉన్నప్పుడు వాణిజ్య చెక్ పోస్టు ఉండేది. దాని వలన కొంత నియంత్రణ ఉన్నప్పటికీ ఏదో విధంగా లారీలను తరలించేవారు. ఇటు దేశ వ్యాప్తంగా జిఎస్‌టి అమల్లోకవచ్చిన నేపధ్యంలో ఆయా ప్రాంతాలలో ఉన్న చెక్ పోస్టులను ఎత్తి వేశారు. దీంతో మైనింగ్ మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. సుమారు వివిధ ప్రాంతాల వెళ్ళే లారీలు సుమారు 200 ఉంటాయని అంచనా. అంటే 25 టన్నుల లారీ టన్నుకు రూ.4 వేల చొప్పున లెక్కిస్తే నెలకు రూ.60 కోట్లు వస్తుంది. సంవత్సరానికి సుమారు మైనింగ్‌సెస్, సేల్ టాక్స్ తో కలిపి రూ.750 కోట్లు ప్రభుత్వానికి గండి పడుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం నిర్వహించిన సమీక్షలో సైతం కొందరు అధికారులు ఈవిషయాన్ని నర్మగర్భంగా చెప్పినట్లు సమాచారం.

# పెట్టుబడుల సాధనకు..యూఏఈకి నేడు సీఎం చంద్రబాబు



అమరావతి, అక్టోబరు 21(మనసులో మాట ) : విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని ఆహ్వానిస్తోంది. ఈ మేరకు సింగపూర్ దేశంలో గతంలో పర్యటించిన ముఖ్యమంత్రి బృందం.. ఇప్పుడు యూఏఈకి వెళ్లనుంది. నవంబరు 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సీఎం దుబాయ్ లో రోడ్ షో నిర్వహించనున్నారు. అలాగే పర్యటన చివరి రోజున దుబాయ్ లో ఏపీ ఎన్నారై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్ సహా వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, కంపెనీలను, ప్రభుత్వ ప్రతినిధులను విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ముఖ్యమంత్రి ఆహ్వానించనున్నారు. 22 తేదీన ఉదయం హైదరాబాద్ కు 10 గంటలకు చేరుకుని... అక్కడి నుంచి నేరుగా దుబాయ్ కు వెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. దుబాయ్ చేరుకున్న తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలతో భేటీలు నిర్వహించనున్నారు. సీఎం పర్యటించే మూడు రోజుల్లో వీలైనంత మంది పారిశ్రామికవేత్తలను కలిసేలా యూఏఈ పర్యటన ఉండబోతోంది. ప్రభుత్వ ప్రతినిధులతో 3, పారిశ్రామిక వేత్తలతో 14 వన్ టు వన్, రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 సైట్ విజిట్స్ 2, మీడియా ఇంటర్వ్యూలు 2, సీఐఐ పీఎస్ రోడ్ షో 1, తెలుగు డయాస్పోరా 1 సహా మొత్తం మూడు రోజుల పాటు 25 సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇక ప్రతి రోజూ ఐదారు సమావేశాలు ఉండేలా ముఖ్యమంత్రి యూఏఈ పర్యటన ఉండబోతోంది. అలాగే విశాఖలో వచ్చే నెల 14,15వ తేదీల్లో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించనున్నారు. చంద్రబాబుతో పాటు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడిబి సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి దుబాయ్ పర్యటనలో పాల్గొననున్నారు.

# స్టన్ సిడ్నీ యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి నారాలోకేష్ భేటీ

అక్టోబరు 21(మనసులో మాట ) : ఏపీ మంత్రి నారా లోకేశ్‌ఆస్ట్రేలియా పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా వెస్టన్ సిడ్నీ యూని వర్సిటీని మంత్రి సందర్శించారు. యూనివర్సిటీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, అగ్రికల్చరల్ టెక్నాలజీ పరిశోధకులతో ఆయన భేటీ అయ్యారు. ఏపీలో వ్యవసాయ ఆధునీకరణకు, ప్రెసిషన్ ఫార్మింగ్‌లో నైపుణ్యాలను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పంచుకోవాలని లోకేశ్ కోరారు. రైతులు, అగ్రి–ప్రొఫెషనల్స్‌కు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నిక్‌లు, అగ్రి–టెక్ ఇన్నోవేషన్లలో శిక్షణ ఇచ్చే సంయుక్త కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఏపీ విశ్వవిద్యాలయాలతో స్థిరమైన నీటి నిర్వహణ తదితర ప్రాజెక్టులపై సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, ఏఐ ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను అభివృద్ధి చేసే ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. మరోవైపు ఆస్ట్రేలియాకు చెందిన సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతోనూ ఆయన సమావేశమయ్యారు. ఏపీ–ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమతుల అంశంపై చర్చించారు. ఈ రంగం అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి కోరారు.

# నిరసన కోసమే నామినేషన్లు !

హైదరాబాద్ (మనసులో మాట) :

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అభ్యర్థుల పరంగా రికార్డు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. నామినేషన్ల గడువు మంగళవారం ముగిసింది. మొత్తంగా 150కిపైగా నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీ వ్యూహంలో భాగంగా ఫార్మా సిటీ బాధితులు, రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయే రైతులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. తమ సమస్యలు చర్చనీయాంశం అవుతాయన్న ఉద్దేశంతోనే తాము నామినేషన్లు వేశామని చెబుతున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన వారు కాకుండా.. ఇతరులంతా నిరసనల కోసమే నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఓ పది, ఇరవై మంది ఉపసంహరించుకున్నా మిగతా వారందరూ పోటీలో ఉండే అవకాశం ఉంది. నాలుగైదు ఈవీఎం మిషన్లను ఉపయోగించాల్సి రావొచ్చు. ఎంత మంది పోటీలో ఉన్నా ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య పోటీ సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు గడువు 24వ తేదీ వరకూ ఉంది. నామినేషన్ల పరిశీలన బుధవారం జరుగుతుంది. ఆ రోజున తిరస్కరణకు గురయ్యే నామనేషన్లలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత నామినేషన్ ఉంటే మాత్రం.. బీఆర్ఎస్ అభ్యర్థిగా విష్ణువర్ధన్ రెడ్డి ఉంటారు. కానీ అలాంటి అవకాశాలు దాదాపుగా ఉండవని భావిస్తున్నారు. అందుకే ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థుల మధ్యనే పోరు ఉంటుంది

# పోలీసు అంటే సమాజానికి నమ్మకం.. భరోసా..

వద్ద పోలీసు జెండా దినోత్సవఅమరావతి, అక్టోబరు 21(మనసులో మాట ) : నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి బాదిత కుటుంబానికి పరిహారాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్సుడ్ డిపాటిజ్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పవన్, భార్గవ్ లకు కూడా ప్రభుత్వం పరిహారం ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు. మృతుని సొంత తమ్ముడైన పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పీపీని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితిల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని, కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాదికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటినీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందుతో తాను, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి, ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె

# పాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా సనా తకైచి

టోక్యో: జపాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా సనా తకైచిని ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా అల్ట్రాకన్జర్వేటివ్ సనే తకైచిని ఎన్నుకుంది. ఆమె కష్టాల్లో ఉన్న పార్టీ తన పాలక కూటమిని మరింత కుడి వైపుకు లాగుతుందని భావిస్తున్న కొత్త భాగస్వామితో సంకీర్ణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. జూలైలో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఘోరంగా ఓడిపోయినప్పటి నుండి మూడు నెలల రాజకీయ తగాదాకు ముగింపు పలికి, షిగేరు ఇషిబా స్థానంలో తకైచి బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమంత్రిగా ఒక సంవత్సరం మాత్రమే కొనసాగిన ఇషిబా, తన వారసుడికి మార్గం సుగమం చేస్తూ, తన మంత్రివర్గంతో పాటు రాజీనామా చేశారు. ప్రధానమంత్రిని ఎన్నుకునే 465 స్థానాలున్న దిగువ సభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన జపాన్ కాన్‌స్టిట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ నాయకురాలు యోషికోకో నోడా 149 ఓట్లు గెలుచుకోగా, తకైచి 237 ఓట్లు లభించాయని, ఆమె మెజారిటీ కంటే నాలుగు ఎక్కువ గెలుచుకున్నారు. ఫలితాలు ప్రకటించగానే తకైచి లేచి నిలబడి నమస్కరించారు.

# పోలీసు అంటే సమాజానికి నమ్మకం..

**మొదటి పేజీ తరువాయి**

కవాతులో పాల్గొన్న రేవంత్ రెడ్డి పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పోలీసు అంటే సమాజానికి నమ్మకం.. భరోసా.. అని, శాంతిభద్రతలు కాపాడటంలో ప్రాణాలను సైతం పణంగా పెడుతన్నారని పేర్కొన్నారుమన కోసం రక్తం అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని, విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. 1959 అక్టోబర్ 21న భారత్, చైనా సరిహద్దుల్లో 10 మంది జవాన్లు వీరమరణం పొందినందుకు ప్రతి ఏటా ఈరోజున పోలీసు అమరవీరుల సంస్మరించుకుంటున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఆరుగురు పోలీసులు వీరమరణం పొందారని, అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తామని, పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారుపలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని వ్యాఖ్యానించారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందం నియమించామని, సైబర్, డిజిటల్, మార్ఫిగ్, డ్రగ్స్ లో కొత్త తరహా నేరాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ రూపంలో వచ్చే నేరాలకు దాంతోనే సమాధానం చెబుతున్నామని, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుందని కొనియాడారు. ఇటీవల అనేకమంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారని, మిగతా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.అనేక విభాగాలకు మహిళా ఐపీఎస్ లు సారథ్యం వహిస్తున్నారని, పోలీసు డ్యూటీ అంటే కత్తి మీద సాము లాంటిదని సీఎం తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితం త్యాగం చేస్తున్నారని, పోలీసుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. రాజకీయ జోక్యం, ఒత్తిడి లేకుండా పనిచేయాలని కోరామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక 16 వేల ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. పోలీసులకు ఏదైనా జరిగితే దేశంలోనే అత్యధిక పరిహారం ఇస్తున్నామని, తమ పిల్లలకు మంచిరేవులలో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. పోలీసులు తమ విధినిర్వహణలో పారదర్శకత, నైతిక విలువలు పాటించాలని, ఇలాగే పనిచేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుతున్నట్లు రేవంత్ రెడ్

# పోలీసు అంటే భయం ఉండాలి

అమరావతి (మనసులో మాట), అక్టోబరు 21: తప్పు చేసే వారికి పోలీస్ అంటే భయం ఉండాలి, అప్పుడే నేరాలు తగ్గు తాయి. శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధి, పెట్టుబ డులు సాధ్యమని, వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయు డు వ్యాఖ్యానించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని రాష్ట్రంలోని పోలీసులకు సీఎం పిలుపునిచ్చారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం "దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తు న్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తు న్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటం లో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరుల య్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందు తున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణం గా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీ సులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ." అని అన్నారు.

**ఈగల్- శక్తి బృందాలతో ఆదర్శంగా ఏపీ పోలీస్ శాఖ**

"శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది. ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాం తులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై ఖచ్చితంగా ఉం టాను. తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయనే నమ్మ కంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తు న్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఏపీ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది. ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచి వేయడంలో ఏపీ పోలీసులు ఎంతో పేరు తెచ్చుకున్నారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. సిద్దాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారు. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరాల తీరు మారుతోంది. క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. వారి ఆట కట్టించాలంటే పోలీసు శాఖ కూడా అప్డేట్ అయి ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్... ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతీ 50 మీటర్లకి ఒక సీసీ కెమేరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీస్ యంత్రాంగానికి మూడో కన్నులా పనిచేస్తుంది. ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకునే వీలు కలుగుతుంది. టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ, అధునాతన పోలీస్ స్టేషన్లు, ఈగల్ , శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంస చేస్తున్నారు. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసు శాఖకు అభినందనలు. డబ్బుల కోసం రౌడీయిజం చేసే ముఠాలుగా మారుతున్న వారిని కట్టడి చేయాలి. తప్పు చేసే వారికి పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి." అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు**

"సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజల ను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీ సులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్య లు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీ సులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అని పించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు.

**పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం**

"ఆధునికీకరణలో టెక్నాలజీలో పోలీస్ శాఖ ముందుండాలి. నూతన పాలసీలు తీసుకొచ్చాం. గ్రేహౌండ్స్ ను చాలా వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడాలి. నేరాల కట్టడి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నా పై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినంది స్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కావాలి. విపత్తులు, కరోనా లాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# దేశ ప్రజలకుప్రధాని మోదీ లేఖ

న్యూఢిల్లీ,అక్టోబరు 21(మనసులో మాట ) : దీపావళి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం దేశ ప్రజలకు ఒక లేఖ రాశారు. ఆపరేషన్ సింధూర్ విజయాలను, నక్సలిజంపై పోరాటాన్ని హైలైట్ చేస్తూ ప్రపంచం సంక్షోభాలతో నిండిన సమయంలో భారత్ స్థిరత్వానికి చిహ్నంగా ఉద్భవించిందని చెప్పారు. వస్తువులు, సేవల పన్ను రేట్లను తగ్గించే నిర్ణయాన్ని తన ప్రభుత్వం సాధించి చారిత్రాత్మక విజయాలలో ఒకటిగా నిలిచిందన్నారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ సందర్భంగా ప్రజలు రూ.వేల కోట్లు ఆదా చేస్తున్నారని తెలిపారుఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని ప్రోత్సహించడానికి, అన్ని భాషలను గౌరవించడానికి, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, యోగాను స్వీకరించడానికి పౌరులు స్వదేశీని స్వీకరించాలని ఆయన కోరారు. ఈ ప్రయత్నాలన్నీ మనల్ని వేగంగా విక్షిత్ భారత్ వైపు తీసుకెళ్తాయని మోడీ తన లేఖలో పేర్కొన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌లో నేవీ సిబ్బందితో దీపావళి జరుపుకున్న తర్వాత ఆయన ఈ లేఖను రాశారుదీపావళి పండుగ శుభ సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇది శక్తి, ఉత్సాహంతో నిండిన పండుగ. అయోధ్యలో రామమందిరం గొప్పగా నిర్మించిన తర్వాత ఈ దీపావళి రెండవ దని ఆయన అన్నారు. శ్రీరాముడు మనకు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పిస్తాడని, అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ధైర్యాన్ని కూడా ఇస్తాడని మోదీ చెప్పారు. కొన్ని నెలల క్రితం ఆపరేషన్ సిందూర్ సమయంలో మనం దీనికి సజీవ ఉదాహరణను చూశామని, ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి అన్నారు.ఈ దీపావళి చాలా ప్రత్యేకమైనదని, ఎందుకంటే మొదటిసారిగా దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలతో సహా అనేక జిల్లాల్లో దీపాలు వెలిగిస్తారన్నారు. నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదాన్ని మూలం నుండి నిర్మూలించిన జిల్లాలు ఇవి. ఇటీవలి కాలంలో మన దేశ రాజ్యాంగంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, హింసా మార్గాన్ని విడిచిపెట్టి అభివృద్ధి ప్రధాన స్రవంతిలో చేరిన చాలా మంది మావోయిస్టులను చూశామని, ఇది దేశానికి ఒక పెద్ద విజయం అని మోదీ హర్షం వ్యక్తి చేశారు.

# ప్రవర్తన మార్చుకోండి.. లేదంటే అంతు చూస్తాం!

### హమాస్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు-హద్దు మీరితే తుదముట్టిస్తామని స్పష్టీకరణ



వాషింగ్టన్,అక్టోబరు 21(మనసులో మాట ) : గాజాలో కాల్పు ల విరమణ ఒప్పందం విషయంలో హద్దు లు దాటితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవా ల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనా ల్ ట్రంప్ తాజాగా హమాస్‌కు హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే హమాస్‌ను తుడిచి పెట్టేస్తామని ఆయన స్పష్టం చేశారు. సుదీర్ఘకాల యుద్ధం అనంతరం ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందం ఉల్లంఘించడంపై ట్రంప్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారుఎయిర్‌ఫోర్స్‌వన్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లా డుతూ 'హమాస్‌తో మేం ఒక ఒప్పందం చేసుకున్నాం. వారు మంచిగా, ప్రశాంతంగా ఉంటారని అనుకుంటున్నాం. అలా జరగకపోతే, అవసరమైతే వారిని తుదముట్టిస్తాం. ఈ విషయం వాళ్లకూ తెలుసు' అని తెలిపా రు. కాల్పుల విరమణ ఒప్పందం విజయవంతమ య్యేందుకు అవకాశం ఇవ్వాలనే ప్రస్తుతం ఆగిపోతు న్నాన్నారు. కానీ నిరంతర దాడులకు పాల్పడుతూ ఉంటే సహించేది లేదని తేల్చిచెప్పారుప్రత్యర్థులను బహిరంగంగా ఉరితీయడం వంటి చర్యలను వెంటనే ఆపాలని కూడా ఆయన హమాస్‌ను హెచ్చరించారు.అయితే, ఈ విషయంలో అమెరికా సైన్యం నేరుగా జోక్యం చేసుకోదని ట్రంప్ స్పష్టం చేశారు. అవసరమైతే గాజాలో శాంతిస్థాపన కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాలు రంగంలోకి దిగుతాయని హెచ్చరించారు. 'నేను కోరితే ఇజ్రాయెల్ రెండు నిమి షాల్లో రంగంలోకి దిగుతుంది. కానీ ప్రస్తుతానికి మేం వారికి ఒక అవకాశం ఇస్తున్నాం. వారు హింసను ఆపకపోతే త్వరలోనే కఠిన చర్యలు తప్పవు' అని ఆయన వ్యాఖ్యానించారు.

**ఒప్పందానికి కట్టుబడి ఉన్నాం: హమాస్**

తాము ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని మరోవైపు హమాస్ చర్చల ప్రతినిధి ఖలీల్ అల్-హయా స్పష్టం చేశారు. మృతదేహాలను వెలికితీయడం చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ తాము తీవ్రంగా ప్రయత్ని స్తున్నామని తాజాగా ఆయన ఈజిప్ట్ మీడియా కు వివరించారు.

# నక్సలిజం ఇక ముగిసిన అధ్యాయం

### -అభివృద్ధి కారిడార్‌గా 'రెడ్ కారిడార్' రూపాంతరం
### -వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టు విముక్త భారత్
### -కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ, అక్టోబరు 21(మనసులో మాట ) : దేశంలో నక్సలి జం ఇక ముగిసిన అధ్యాయం. వచ్చే ఏడాది మార్చి 31లోపు భారత్ మావోయిస్టు విముక్త భారత్ అవుతుంది. ఒకప్పటి రెడ్ కారిడార్ ఇప్పుడు అభివృద్ధి కారిడార్‌గా మారుతున్నది. విద్యావికాసానికి మారుపేరుగా రూపాంతరం చెందుతున్నది. ఒకప్పు డు అంతర్గత భద్రతకు పెనుసవాల్‌గా ఉన్న మావోయిస్టు సమస్యకు ఎన్డీయే ప్రభుత్వం పరిష్కారం చూపింది' అని కేంద్ర రక్షణశాఖ రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారుఈ విజయం వెనుక పోలీసులు, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, డీఆర్జీ బలగాల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలోని నేషనల్ పోలీస్ మెమోరియల్ స్థలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ సరిహద్దుల్లో భద్రత సమస్య కంటే, అంతర్గతంగా ఉండే ఉగ్రవాదం, తీవ్రవాదం ఎంతో దేశానికి ముప్పు అని పేర్కొన్నారుప్రజల నమ్మకాన్ని ఎవరు దెబ్బతీయాలని చూసినా, దేశ సమగ్రతకు నష్టం చేయాలని చూసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించాలంటే బాహ్య, అంతర్గత భద్రతల మధ్య సమతుల్యత చాలా అవసరమని



అభిప్రాయపడ్డా రు. పారామిలటరీ బలగాలు, స్థానిక పరిపాలన సాయంతో నకల్స్ ప్రభావిత ప్రాంతాల ను ప్రగతి బాట పట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు కట్టిస్తున్నా మని వివరించారు.

# నా మేనల్లుడి వివాహానికి రండి

బెంగళూరు, అక్టోబరు 21(మనసులో మాట ) : బయోకాన్ లిమిటెట్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మంగ ళవారం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్‌ను వేర్వేరుగా వారి నివాసాలకు వెళ్లి కలిశారు. తన మేనల్లుడి వివాహానికి రావాలని శుభలేఖలు అందించి ఆహ్వానం పలికారు. ఇటీవల బెంగళూరు రోడ్ల దుస్థితిపై ఓ విదేశీ విజిటర్ నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బంది పడ్డానని కిరణ్ మజేందార్ షా ఓ పోస్టు లో వెల్లడించడంతో వైరల్‌గా మారిందిదీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగంగా బదులిచ్చారు.. ఆమె రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చే యొచ్చన్నారు. అందుకు నిధులు కూడా ఇస్తామని చెప్పారు. వ్యక్తిగత అజెండాతో నే ఆమె విమర్శలు చేస్తున్నారని ఆరోపించారుముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో కిరణ్ మజుందార్ షా మంగళవారం



వేర్వేరుగా సమావేశం కావడం చర్చనీయాంశమైంది. భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కాసేపటికి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 'బెంగళూరు పురోగతి, రాష్ట్ర అభివృద్ధి 'మార్గాల'లపై కిరణ్ మజుందార్ చర్చించచారని 'ఎక్స్' ద్వారా వెల్లడించారు.

# సీఎం ఖాళీ చేసిన సీటు.. ముగ్గురు 'ఆగా'ల పోరు

బిహార్ అక్టోబరు 21(మనసులో మాట ) : అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్‌లోని బడ్గాం నియోజకవర్గం ప్రముఖంగా వార్తల్లో నిలుస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రస్తుత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ స్థానాన్ని ఖాళీ చేయడం ఒక కారణమైతే.. ఇక్కడి నుంచి మూడు ప్రధాన పార్టీల తరఫున ముగ్గురు 'ఆగా'లు పోటీపడు తుండటం మరొకటి. ఈ ముగ్గురూ రాజకీయంగా శక్తిమం తమైన షియా వర్గానికి చెందినవారే కావడంతో పోటీ రసవత రంగా మారింజమ్మూకశ్మీర్‌లో గత ఏడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా గాందర్‌బల్, బడ్గాం స్థానాల నుంచి పోటీ చేశారు. రెండు చోట్లా విజయం సాధించారు. ఈ క్రమంలోనే సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన.. బడ్గాం సీట్‌ను వదులుకున్నారు. దీంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఈ పార్టీ నుంచి మాజీ మంత్రి ఆగా సయ్యద్ మహమూద్ బరిలో దిగారు. ఎన్సీ ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొడుతున్నారు. అయితే.. ఈ పార్టీ నుంచి బడ్గాం స్థానంలో గతంలో వరుసగా మూడు సార్లు విజయం సాధించి, ఇప్పుడు ఎంపీగా ఉన్న ఆగా సయ్యర్




రుహుల్లా మెహదీ మాత్రం తమ పార్టీ ప్రచారానికి నిరాకరించడం గమనార్హం.జమ్మూకశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి చెందిన పీడీపీ నుంచి యువనేత ఆగా సయ్యద్ ముంతజీర్ మెహదీ పోటీ చేస్తున్నారు. ఆయన తన ప్రచారంలో సీఎం ఒమర్ అబ్దుల్లాను లక్ష్యంగా చేసుకుంటున్నారు. భారీ మెజారిటీతో గెలిస్తే ఇక్కడే ఉంటానని చెప్పి.. బడ్గాం ప్రజలను ఆయన మోసం చేశారని ఆరోపిస్తున్నారు. కలుషిత జలాలు, ఆరోగ్యం, రోడ్ల సమస్యలను లేవనెత్తుతున్నారు. మహమూద్, ముంతజీర్‌లు వరుసకు తాతామనవళ్లు కావడం గమనార్హం. అయితే, రాజకీయాలు రాజకీయాలేనని, తాము వేర్వేరు పార్టీలకు చెందిన నేతలమని మహమూద్ స్పష్టం చేశార'తెలియాదే నగరం'.. 'విక్రాంత్' విశేషాలివే..భాజపా తరఫున ఆగా సయ్యద్ మొహ్సిన్ తన అదృష్టాన్ని పరీక్షించుకుం టున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్సీ, పీడీపీలు బడ్గాం అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శిస్తున్నారు. కేంద్రంలో భాజపా సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం జమ్మూకశ్మీర్‌లో అభివృద్ధి కనిపించిందని పేర్కొంటున్నారు. ప్రజలు ఆర్టికల్ 370, రాష్ట్ర హోదా గురించి పట్టించుకోరని, అభివృద్ధి, ఉద్యోగాలు అవసరమని తెలిపారు. ఇదిలా ఉండగా.. బడ్గాం ఉపఎన్నికకు దాదాపు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నవంబరు 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# విద్యార్థినిపై అత్యాచారం

రాజమహేంద్రవరం అక్టోబరు 21(మనసులో మాట ) : రాజమహేంద్రవరంలో ఒక ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్న 14 ఏళ్ల విద్యార్థిని అత్యాచారానికి గురైంది. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసతిగృహం నుంచి బయటకు వెళ్లిన బాలిక ముఖం, శరీరంపై తీవ్ర గాయాలు ఉండటంతో హాస్టల్ వార్డెన్ నిలదీయడంతో విషయం బయటకు వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడకు చెందిన బాలిక రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ పదో తరగతి చదవుకుంటోంది. రెండు రోజుల క్రితం బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చింది. రావులపాలెం మండలం జొన్నాడకు చెందిన అజరు(20) అనే యువకునితో బైకుపై వెళ్లింది. వీరితో పాటు మరో యువకుడు కూడా వెళ్లాడు. బాలికను వారు రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై అత్యాచారం చేశారు. అనంతరం ఆమెను బైక్‌పై తీసుకుని



దేవి చౌక్ సెంటర్‌లో వదిలేశారు. హాస్టల్ వార్డెన్ బాలిక తల్లిదండ్రులకు విషయం తెలియజేయడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేవారు. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# మహిళా అభ్యర్థి మెడలో నీతీశ్ దండ.. సీఎం ఆరోగ్యంపై మరోసారి చర్చ

పట్నా,అక్టోబరు 21(మనసులో మాట ) : : బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఆరోగ్య అంశం మరోసారి చర్చకు వచ్చింది. గత కొంతకాలంగా ఆయన ఆరోగ్య పరిస్థితి సరిగాలేదంటూ విపక్షాలు ఆరోపిస్తుండగా.. దానికి బలం చేకూర్చేలా తాజాగా నీతీశ్ వ్యవహరించారు. ఓ వైపు పార్టీ సహచరుడు వారిస్తున్నా ఓ మహిళా అభ్యర్థి మెడలో పూల దండ వేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ దీన్ని అస్త్రంగా మలుచుకున్నారుత్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిహార్‌లో ఎన్డీయే ఎన్నికల ప్రచార సభ నిర్వహించింది. ఈ సందర్భంగా వేదికపై ఉన్న నీతీశ్ వద్దకు చేతులు జోడిస్తూ భాజపాకు చెందిన మహిళా అభ్యర్థి వచ్చారు. ఈ క్రమంలో తన చేతిలో ఉన్న దండను ఆమె మెడలో వేయబోయారు. అక్కడే ఉన్న జేడీయూ రాజ్యసభ ఎంపీ సంజయ్ ఝా అడ్డుకోవడంతో తొలుత విరమించుకున్నారు. ఎంపీ కాస్త వెనక్కి వెళ్లడంతో ఈసారి ఆ దండను మహిళ మెడలో వేశారుదీనికి సంబంధించిన వీడియోను తేజస్వి యాదవ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.



ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ బాగానే ఉంటే.. రాసిచ్చిన స్పీచ్‌ను చదివాక ఆయనెందుకు ఇలా ప్రవర్తిస్తారు? అంటూ ప్రశ్న లేవనెత్తారు. నీతీశ్ ఆరోగ్యం సరిగా లేదంటూ గతంలో తేజస్వి ఇలాంటి వీడియోనే పోస్ట్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో జరిగిన వర్చువల్ సమావేశంలో పదే పదే నమస్కరిస్తున్న వీడియోను ఉంచుతూ ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదని ఆరోపించారు. ఇదే అంశంపై జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ గతంలో ఇలాంటి విమర్శలు చేశారు. నీతీశ్ ఆరోగ్యంపై బులెటిన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# శబరిమల ఆలయంలో బంగారం వివాదం




కొచ్చి అక్టోబరు 21(మనసులో మాట ) : శబరిమల ఆలయంలో బంగారం వివాదం కేసుపై దర్యాప్తు నిర్వహిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన మధ్యంతర నివేదికను కేరళ హైకోర్టుకు మంగళవారం సమర్పించింది. ఈ కేసు విచారణను ఈ నెల ప్రారంభంలో ఎస్పి ఎస్.శశిధరణ్ నేతృత్వంలోని సిట్‌కు హైకోర్టు అప్పగించిన సంగతి తెలిసిందే. నివేదికను సీల్డ్‌కవర్‌లో శశిధరణ్ కోర్టుకు అందజేశారు. మంగళవారం ఈ కేసు విచారణను జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కెవి జయకుమార్‌లతో కూడిన ధర్మాసనం నిర్వహించింది. ఈ విచారణ సందర్భంగా కోర్టులోకి సాధారణ ప్రజలను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. శబరిమల ఆలయంలోని బంగారు పూత పోసిన ద్వారపాలకులు రాగి విగ్రహాల బరువు 2019 నుంచి 4.5 కేజీలు తగ్గడంపై వివాదం ఏర్పడింది. దీనిపై సిట్ విచారణ నిర్వహిస్తుంది. ఎలక్ట్రోప్లేటింగ్ కోసం విగ్రహాలను చెన్నైకు చెందిన వ్యాపారవేత్త ఉన్నికృష్ణన్ పొట్టికి పంపిన తరువాత విగ్రహాల బరువు తగ్గిన విషయాన్ని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టిడిబి) విజిలెన్స్ విభాగం గుర్తించింది. దీనిపై కేసు నమోదు చేయాలని, సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది. 'అదృశ్యమైన' బంగారానికి సంబంధించిన రికార్డులు, ఇతర ఆధారాల కోసం ఉన్నికృష్ణన్ పొట్టి నివాసంలో శనివారం సోదాలు నిర్వహించింది. ఈ వివాదంలో ఉన్నికృష్ణన్ పొట్టి, మరో తొమ్మిది మందిని దోషులుగా సిట్ భావిస్తోంది. ఉన్నికృష్ణన్ పొట్టి 2004 నుంచి 2008 వరకూ ఆలయంలోని ఒక పూజారికి సహాయకుడిగా పనిచేశారని, ఆయనకు విగ్రహాల్లోని బంగారు పూత గురించి తెలుసునని సిట్ వెల్లడించింది. ఈ విగ్రహాలను 1998లో పారిశ్రామికవేత్త విజరు మాల్యా విరాళంగా ఇచ్చారు.

# పైలట్ల పొరపాటు.. 40 నిమిషాలకే విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

అమెరికా అక్టోబరు 21(మనసులో మాట ) : పైలట్ల పొరపాటుతో అమెరికాలో ఓ ఫ్లైట్‌ను బయలు దేరిన 40 నిమిషాలకే అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కాక్‌పిట్‌లోకి ఎవరో బలవంతంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు భావించిన పైలట్లు విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండ్ చేశారు. అనంతరం ఎలాంటి సమస్య లేదని తేలింది. కాక్‌పిట్‌లో ఉన్న పైలట్లు, విమాన సిబ్బందితో సంబంధాలు తెగిపోవడమే ఈ ఘటనకు కారణం.అమెరికా ఎయిర్‌లైన్స్ స్కైవెస్ట్‌కు చెందిన 6469 ఫ్లైట్.. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7.45 గంటలకు ప్రయాణికులతో లాస్‌ఏంజెలెస్‌కు బయలుదేరింది. విమానం గాలిలో ఉండగా ఇంటర్‌కామ్ ఫోన్‌లో లోపం ఏర్పడడంతో విమాన సిబ్బందితో మాట్లాడేందుకు పైలట్లు ప్రయత్నించగా కమ్యూనికేషన్ సాధ్యం కాలేదు. దీంతో పైలట్లతో మాటా ్లడేందుకు సిబ్బంది ప్రయత్నించే క్రమంలో కాక్‌పిట్ డోర్‌ను కొట్టారు. అయితే పైలట్లు ఎవరో కాక్‌పిట్‌లోకి బలవంతంగా ప్రవేశించేందుకు డోర్‌ను కొడుతున్నారని, విమానాన్ని హైజాక్ చేస్తున్నట్లు భయాందోళనకు గురయ్యారు. వెంటనే




విమాన మార్గాన్ని మళ్లించి నెబ్రాస్కాలోని ఒమాహాలో ఉన్న ఎప్లీ ఎయిర్‌ఫీల్డ్‌లో సురక్షితంగా దించారు. అనంతరం సిబ్బందే కాక్‌పిట్ డోర్ కొట్టిన విషయం తెలిసింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ యంత్రాంగం ఒక ప్రకటన చేసింది. ఇంటర్‌కామ్‌లో సమస్య తలెత్తడంతో పైలట్లు పొరపాటు పడ్డారని, దీంతో సమస్య ఉత్పన్నమైందన్నారు. అనంతరం ఫ్లైట్ కెప్టెన్ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పారు. విమానంలో ఏదో జరుగుతున్నట్లు తాము భావించామని, అందుకే ఎమర్జెన్సీ ల్యాండ్ చేసినట్లు తెలిపారు.

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలుశిక్ష అమలు

పారిస్ అక్టోబరు 21(మనసులో మాట ) : ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కోజీ తనకు విధించిన జైలుశిక్షను అనుభవించేందుకు పారిస్‌లోని జైలుకు మంగళవారం చేరుకున్నారు. 2007లో తన ఎన్నికల ప్రచారం కోసం లిబియా నుండి నిధులు తీసుకున్న క్రిమినల్ కుట్ర కేసులో ఆయనకు ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఆధునిక ఫ్రాన్స్‌లో ఇలా జైలు శిక్ష అనుభవించే తొలి నేత సర్కోజీనే. జైలుకెళ్లడానికి ముందుగా ఆయన సోషల్ మీడియాలో ఒక ప్రకటన చేశారు. అమాయకుడైన ఒక వ్యక్తిని అన్యాయంగా లాకప్‌లో వేస్తున్నారు అని వ్యాఖ్యానించారు. గత నెల్లోనే ఆయనపై వచ్చిన అభియోగాలు రుజువై ఆయనకు శిక్ష ఖరారైంది. జైల్లో ఆయనను ఏకాంతంగా వుంచుతారు. భద్రతా కారణాల రీత్యా ఆయనను ఇతర ఖైదీలతో కలిపి వుంచరు. ఈ చర్యతో తాను అమాయకుడినని నిరూపించుకోవాలన్న ఆయన కృతనిశ్చయం మరింత

## వాషింగ్టన్‌తో అణు చర్చలు ఉండవు : ఖమేనీ

టెహ్రాన్ అక్టోబరు 21(మనసులో మాట ) : అణు చర్చలు ప్రారంభిద్దామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనను ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ తోసిపుచ్చారు. ఈ ఏడాది జూన్‌లో జరిపిన వైమానిక దాడిలో ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేశామంటూ ట్రంప్ చేసిన వాదనను ఖండిస్తూ 'అలా కలలు కంటూనే ఉండండి' అని ఎద్దేవా చేశారు. తనతో కుదుర్చుకునే ఒప్పందం ఫలితాన్ని అమెరికా ముందుగానే నిర్దేశిస్తోందని, బెదిరింపులకు దిగుతోందని ఆయన ఓ ప్రకటనలో ఆరోపించారు. ఇరాన్, అమెరికా దేశాలు ఐదు విడతలుగా పరోక్ష అణు చర్చలు జరిపాయి. జూన్‌లో 12 రోజుల పాటు అమెరికా జరిపిన వైమానిక దాడులతో అవి నిలిచిపోయాయి. ఆ సమయంలో ఇజ్రాయిల్, అమెరికా దళాలు ఇరాన్ అణు స్థావరాలపై బాంబు దాడులు జరిపిన విషయం తెలిసిందే.'ఒప్పందాన్ని తానే రూపొందిస్తానని ట్రంప్ అంటారు. అయితే బలవంతంగా రుద్దినప్పుడు, దాని



ఫలితాన్ని ముందుగానే నిర్ణయించినప్పుడు అది ఒప్పందం ఎలా అవుతుంది? అది బలవంతంగా రుద్దడం లేదా బెదిరించడం అవుతుంది' అని ఖమేనీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఆ చిన్నారికి 'సింగపూర్' పేరు.. దీని వెనుక విషాద గాథ

'సింగపూర్' అక్టోబరు 21(మనసులో మాట ) : ఇజ్రా యెల్ భీకర దాడులతో గాజా అతలాకుతలమైంది. ఎటు చూసినా ఆకలి కేకలు, మరణాలు, విధ్వంసపు దృశ్యాలే కనిపిం చాయి. ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో తమను ఆదు కున్న ఓ సింగపూర్ స్వచ్ఛంద సంస్థ సాయాన్ని ఆ పాలస్తీనా దంపతులు మర్చిపోలేదు. కష్టకాలంలో అన్నం పెట్టి ఆదరించినందుకు కృతజ్ఞతగా తమ బిడ్డకు 'సింగపూర్' అని పేరు పెట్టడం గమనార్హంయుద్ధం సమయంలో సింగపూర్‌కు చెందిన గిల్బర్ట్ గో అనే సామాజిక కార్యకర్త ఆధ్వర్యంలోని 'లవ్ ఎయిడ్ సింగపూర్' స్వచ్ఛంద సంస్థ గాజాలో సేవలందించింది. మానవతా దృక్పథంతో పాలస్తీనీయులకు ఉచితంగా ఆహారం అందజేసింది. హమ్దాన్ హదాద్ అనే స్థానికుడు అందులో రెండేళ్లపాటు వంటమనిషిగా పనిచేశారు. ఇటీవల అతడు ఓ పాపకు తండ్రయ్యారు. సంక్షోభ సమయంలో తమకు అండగా నిలిచిన దేశాన్ని గౌరవిం చేందుకు బిడ్డకు 'సింగపూర్' అని నామకరణం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారుఆ రెండేళ్లు 'మోనాలిసా' కనపడలేదు.ఆహార కొరత, కరవు పరిస్థితులు నెలకొన్న సమ యంలో తన కుటుంబం సింగపూర్ సంస్థపైనే ఆధార పడిందని హమ్దాన్ తెలిపారు. తన భార్య గర్భిణిగా ఉన్న ప్పుడు ఆమెకు క్రమం తప్పకుండా భోజనం లభించిందని గుర్తుచేసుకున్నారు. సంబంధిత వీడియోను 'లవ్ ఎయిడ్ సింగపూర్' సంస్థ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఆమె జనన ధ్రువీకరణ పత్రం ఫొటోనూ షేర్ చేసింఓ పాలస్తీనా శిశు వుకు 'సింగపూర్' అని పేరు పెట్టడం ఇదే మొదటిసారని సదరు ఆకాంక్షించింది. ఈ వీడియో కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు సైతం శుభాకాంక్షలు తెలుపుతూ.. చిన్నారి ఉన్నతంగా ఎదగాలని కోరుకున్నారు. భవిష్యత్తులో ఎప్పుడైనా సింగపూర్‌ను సందర్శించాలని, తాము సాదరంగా స్వాగతిస్తామని ఓ నెటిజన్ పేర్కొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక


# సంపాదకీయం

## నిరంకుశత్వంపై నిరసనలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రం ప్ స్వతహాగా తీసుకుంటున్న నిర్ణయాలు స్వదేశంలోనే అమెరికా వాసులకు అగ్రహజ్వాలలు రగిలేలా చేస్తున్నాయి. కొన్ని నెలలుగా స్వల్పంగా మొదలైన నిరసనల పర్వ శనివారానికి ఉగ్ర రూపాంత రం చెందింది. అమెరికాలోని దాదాపు 2500 ప్రాంతాల్లో 'నో కింగ్స్' పేరుతో ని రసనలు దేశవ్యాప్తంగా మిన్నంటాయి. లక్షలాది మంది ప్రజలు, సంస్థలు, డెమోక్రా ట్స్ రోడ్లు ఎక్కి ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్లకార్డులు, నినా దాలతో వీధులను హెూరెత్తించారు. అ మెరికాలో ప్రధానమైన న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్, ఫిలిడెల్ఫియా, అ ట్లాంటా, హ్యూస్టన్, చికాగో నగరాలతో పాటు యాభై రాష్ట్రాల్లో 'అమెరికాలో రా జులు లేరు, చక్రవర్తులు లేరు' అంటూ ని నదించారు. అమెరికా రాజ్యాంగం ప్రకా రం పాలన అందించాలని.. నిరంకుశ పాలనను సహించేది లేదంటూ నిరసనకారులు ఉద్యమించారు.ఒక్క అమెరికాలో మాత్ర మే కాదు యూరప్ దేశాల్లో కూడా అమెరికా రాయబార కార్యాలయాల ముందు అక్కడి అమెరికన్లు నిరసనలు వ్యక్తం చేయ డం గమనార్హం. రెండోసారి అమెరికా అ ధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ట్రంప్ కు వ్యతిరేకంగా స్వదేశంలోనే ఇంత ఉధృత తిరుగుబాటు జరగడానికి కారణాలు చా లానే ఉన్నాయి. వాటిలో ప్రధాన కారణం మాత్రం ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పేరుతో రకరకాల ఉత్తర్వులు జారీ చేసి పాలనను అస్తవ్యస్తం చేయడమే. గత మూడు వారాలుగా అమెరికాలో 'షట్ డౌన్' ప్రారంభ మై అనేక మంది ఉద్యోగాలు కోల్పోవడం, ద్రవ్యోల్బణం పెరుగుదల, వలసలపై తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రఖ్యాత యూనివ ర్సిటీలకు నిధులు నిలుపుదల చేయడం, విద్యాశాఖపై తీసుకున్న నిర్ణయాలు, అనేక రంగాల్లో, శాఖల్లో ఉద్యోగాల కోత వంటి అనేక నిర్ణయాలు ప్రజలను ఆగ్రహావేశాల కు గురిచేస్తున్నాయి.ఈ నిరసనలు జనరేషన్ జెడ్ (జెన్ జెడ్) తరహాలో ఉధృతం అవుతుండటం పట్ల ప్రపంచం మొత్తం అమెరికా పరిణామాలను ఆసక్తిగా పరిశీలిస్తున్నదికఠిన వైఖరితో'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే నినాదంతో గద్దెనెక్కిన ట్రంప్.. మొదట్లో చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అధిక సుంకాలు విధించి, తదుపరి పునః సమీక్ష చేసుకున్నారు. ఇక పాలనా సంస్కరణల నె పంతో ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ ను ఏర్పాటు చేసిన ట్రంప్.. వేలాది మంది ఉద్యోగులను తొలగించారు. జన్మతః పౌరసత్వం, ట్రాన్స్‌జెండర్ల రక్షణ, అక్రమ వల సలు తదితర అంశాల్లో కీలక మార్పులు చేశారు. ఈ క్రమంలో వలసదారులపై అ ధికారుల సోదాలు వివాదాస్పదంగా మా రిందిమొత్తంగా ట్రంప్ విధానాలు నిరంకుశంగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఇక అమెరికాలో భారత్‌కు చెందిన వారు ఎ క్కువగా ఉంటారు. అయితే మన దేశంపై కూడా దాదాపు యాభై శాతం సుంకాలు విధిస్తూ, విరోధం తెచ్చుకోవడం గమనిస్తూనే వచ్చాం. మన భారతీయ విద్యార్థుల పై ఆంక్షలు విధించడం, వీసాల జారీ కఠినతరం చేయడం వల్ల భారత్‌తో ఉన్న స్నేహహస్తం దూరమయ్యేలా చేసుకున్నా రు. అయితే ట్రంప్ తీసుకున్న నిర్ణయాలపై ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు ని రాశావాదం వ్యక్తం చేశాయితాజాగా అ మెరికాలోనే ఆయన సొంత ప్రజలే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల పట్ల అసహనం వ్యక్తం చేస్తుండడం గమనార్హం. మరో అడుగు ముందుకేసి ప్రపంచంలో జరిగిన అన్ని యుద్ధాలు తానే ఆపానని.. ముఖ్యం గా అణ్వాయుధ దేశాలైన భారత్, పాక్ మధ్య యుద్ధం తానే అపానని ట్రంప్ పేర్కొన్నారు. దీనిని భారత్ తీవ్రంగా ఖం డించింది. ఇది చాలదన్నట్లు ఇవాళ భా రత్.. రష్యా నుంచి చమురు కొనడం ఆపేసిందంటూ బాహటంగా పేర్కొనడం అం దర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. ఒక పక్క తాను తీసుకున్న నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధం అని ఫెడరల్ కోర్టు పేర్కొనడం, మరోపక్క నోబెల్ బహుమతి కోసం ఆరా టం పడటంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో తన మా టలతో, చర్యలతో ట్రంప్ అంతర్జాతీయం గా వివిధ దేశాలతో సత్సంబంధాలు కో ల్పోవడం జరుగుతుంది.సొంత పార్టీలో వ్యతిరేకతస్వదేశంలో ట్రంప్‌పై నిరసనలు వెల్లువెత్తడంతో తన పార్టీకి చెందిన కొంతమంది రిపబ్లికన్ సభ్యులు ఆయన నుంచి దూరమవుతున్నారు. ట్రంప్‌కు సొంత పార్టీ సభ్యులే దూరమవ్వడం ఇదేమీ కొత్త కా దు. 2021లో జరిగిన రెండో అభిశంసన తీర్మానంలో ట్రంప్‌ను 57 సెనేటర్లు 'దోషి'గా, 43 మంది 'దోషి కాదు' అంటూ ఓటు వేశారు. ఇందులో ఏడుగురు రిపబ్లికన్ సెనేటర్లు కూడా ట్రంప్ పై 'దోషి'గా ఓటు వేసి సొంత పార్టీలోనే అసంతృప్తి ఉందని సూచించారు. ఇటీవల జూన్ 2025లో హౌస్ ఆఫ్ రిప్రెసెంటేటివ్‌లో మరో అభిశంసన తీర్మానాన్ని ఓటమితో పోల్చడం, ట్రంప్ పట్ల రాజకీయ మద్దతు ఇంకా ఉందని తెలియజేస్తుంది.ట్రంప్ తనపై నడుస్తున్న న్యాయపరమైన విచారణలను నిరంతరం అడ్డుకోడానికి ప్రయ త్నిస్తూనే వచ్చారు.ఎన్నికలను తిప్పికొట్టే ప్రయత్నాల కేసులో, ప్రత్యేక సలహాదారు జాక్ స్మిత్ తన విచారణలో 'నేర నిర్ధారణ కు సరిపడిన ఆధారాలు' ఉన్నట్లు నివేదించారు. 2024లో ట్రంప్ మళ్లీ అధ్య క్షుడిగా ఎన్నికవ్వడంతో ఒక పదవిలో ఉన్న అధ్యక్షుడిని ప్రాసిక్యూట్ చేయలేమన్న నియ మం వల్ల కేసు రద్దు చేయాల్సి వచ్చి ంది. ఇది అతను న్యాయ వ్యవస్థ నుం చి తప్పించుకున్నారనే భావనకు దోహదం చేసింది.




డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక


# మనసులో మాట ఆధ్యాత్మిక శీర్షిక.

## దీపావళి నరకచతుర్దశి మరునాటి పండుగ



భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్ధశి. దీన్ని నరక చతుర్ధశిగా జరుపుకుంటారు

**దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహామ్**
**దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమ్మోస్తుతే**

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు.మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలలొ దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరదృతువులో అరుదెంచటం విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వైస్తాడు అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ.."నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందు చేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడు నే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. అతడు లోక కంటకుడైనా మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది.అప్పటికి నరకాసురుడు లోక కంటకుడై చేస్తున్న అధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్యజరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు,' పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష్ఠమైంది.నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

**సత్యం-శివం-సుందరం సవరించు**


పంచభూతాలలో ప్రధానమైనది అగ్ని. ఈ అగ్ని ప్రాణికోటి మనుగడకు ఉపకరించే తేజస్సును, ఆహారాన్ని ఐహికంగాను, విజ్ఞాన ధర్మగరిమను ఆధ్యాత్మికంగాను ప్రసాదిస్తుంది. ఈ దీపాల వెలిగింపు ద్వారా మూడు రంగులు ప్రధానంగా మనకు గోచరమవుతాయి. నీలము, పసుపు, తెలుపు- ఈ మూడు రంగులు మానవ మనుగడకు అవశ్యకమైన సత్త్వరజస్తమోగుణాల సమ్మేళనంగా ఆర్యులు చెబుతుంటారు. ఈ మూడు రంగులను జగతిని పాలించే లక్ష్మి, సరస్వతి, దుర్గలుగా భావిస్తారుట పౌరాణికులు. అంతేకాక సత్యం-శివం-సుందరం - అవి దీప ప్రజ్వలన ద్వారా త్రిజగన్మాతలను ఆరాధించినట్లును, మానవులకు విజ్ఞానం, వివేకం, వినయాలకు సంకేతమని సందేశాత్మకంగా గైకొంటారు భారతీయులు.

**అంధతమిస్రంచ దక్షిణాయనమేవచ**
**ఉత్తరాయణే తస్మా జ్యోతిర్దానం ప్రశస్యతే**

అంధ తమ్రసమనేది ఒక నరకం, దక్షిణాయన పాపకాలం నుండి తప్పించుకొని తరించడానికి ఉత్తరాయణ పుణ్యకాలంలో జ్యోతిని దానం చేయుట ఉత్తమోత్తమమైన కార్యంగా భావిస్తారు హైందవులు. ఆశ్వయుజ మాసంలో వచ్చే బహుళ చతుర్ధశి, అమావాస్యలు పరమ పవిత్ర పర్వదినాలు. భక్తి విశ్వాసాలతో, ఆనందోత్సాహాలతో దేశమంతటా పిల్లలూ, పెద్దలూ అందరూ కలసి జరుపుకునే పండుగ రోజులివి.

దివ్వి దివ్వి (అనగా వెలుగు) దీపావళి సవరించు

దివ్వి దివ్వి దీపావళి మళ్ళీ వచ్చే నాగులచవితి అంటూ చిన్న పిల్లలంతా గోగునార కట్టలకి చిన్న చిన్న గుడ్డ ముక్కల్ని కట్టి వెలిగించి దిష్టి తీయడాన్ని మనం సంప్రదాయంగా కొన్ని ప్రాంతాలల్లో చూస్తూంటాం. వెలుగులనిచ్చే దీపావళి అని అర్థం. సాయంత్రం ప్రదోష సమయంలో దీపాలు వెలిగించి, ముందుగా పిల్లలు దక్షిణ దిశగా నిలబడి దీపం వెలిగించడాన్ని ఉల్కాదానం అంటారు. ఈ దీపం పితృదేవతలకు దారి చూపుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ దీపం వెలిగించిన తరువాత కాళ్ళు కడుక్కుని ఇంటిలోపలకు వచ్చి తీపి పదార్థం తింటారు. అటు తరువాత పూజాగృహంలో నువ్వులనూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కరించి కలశంపై లక్ష్మీదేవిని అవాహన చేసి విధివిధానంగా పూజిస్తారు. పూజానంతరం అందరూ ఉత్సాహంగా బాణాసంచా కాల్చడానికి సంసిద్ధులౌతారు. చిచ్చుబుడ్లు, విష్ణుచక్రాలు, భూచక్రాలు, మతాబులు, కాకరపువ్వొత్తులు, కళ్ళు మిరుమిట్లుగొలుపుతుంటే మరో ప్రక్క సీమటపాకాయల ధమధమ ధ్వనులతో మ్రోగుతుంటాయి పరిసరాలన్నీ. ఈ విధంగా బాణాసంచా కాల్చడానికి ఒక ప్రయోజనం చెప్పబడింది పురాణాలలో, ఆ వెలుగులో, శబ్దతరంగాలలో దారిద్ర్య దు:ఖాలు దూరంగా తరిమి వేయుబడి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని, అంతేకాక వర్షఋతువులో ఏర్పడిన తేమవల్ల పుట్టుకువచ్చే క్రిమి కీటకాలు బాణాసంచా పొగలకి నశిస్తాయి.అసుర నాశనానికి, ధర్మ ప్రతిష్ఠాపనకు గుర్తుగా అమావాస్యనాడు జరుపుకునే దీపావళి పండుగనాడు లక్ష్మీదేవికి ప్రతీకగా వెలుగులు విరజిమ్మే దీపలక్ష్మిని పూజించడం సర్వశుభాలు ప్రసాదిస్తుంది.దీపావళి చుట్టూ అనేకానేక కథలు ఉన్నాయి. శ్రీకృష్ణుడు సత్యభామ సహకారంతో నరకాసురుణ్ణీ వధించాడు గనుక ప్రజలు ఆనందంతో మరునాడు దీపావళి సంబరం చేసుకుంటారని ఒక కథ. ఇంకో కథకూడా ఉంది. లంకలో రావణుని సంహరించి, రాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు ఆనందంతో ఈ పండుగ జరుపుకున్నారని చెబుతారు. ఉత్తరాదివారు ముఖ్యంగా వ్యాపారులు దీపావళి రోజును కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆ రోజు లక్ష్మీదేవి పూజచేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తారు. దీపావళి పండుగల్లాంటివే ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ ఉన్నాయి




మీ
హరి హర నాథ రాజు
8247086686.
www.shambala


# ఆయన స్ఫూర్తితో అమృతం కురిసింది!

**విశాఖ ఉక్కు కర్మాగారం కోసం**
**నిరాహారదీక్ష చేసి..**
**విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు**
**నినాదాన్ని సింహనాదంలా**
**చేసిన పోరాట యోధుడు**
**టీ అమృతరావు జయంతి**





- ఓ అమృతరావూ..
-విశాఖ ఉక్కు
-బిఆంధ్రుల హక్కు..
-నువ్వే ఊపిరి పోసిన
-ఈ పదం..
-బినీ పథమై..
-ప్రతి తెలుగు'వాడి'
-బిశపథమై..
-బిసింహనాదమై..
-రణనినాదమై..
-అంతటి ఇందిరమ్మనే
-కదిలించి..
-విశాఖ గడ్డపై
-పురుడు పోసుకున్న
-ఉక్కు కర్మాగారం
-అఖిలాంధ్ర కీర్తిప్రతిష్టల
-బిభాండాగారం..!
-అందరికీ ఉంటాయి
-ఎన్నో కలలు..
-జనం కోసం..
-జన్మభూమి కోసం
-కలలు కనే వాడు
-దేశభక్తుడు..
-ఆ కలలను నిజం
-చేసేందుకు పోరాడేవాడు
-నిజమైన యోధుడు..
-అలా విశాఖ ఉక్కు కోసం
-కలలు గని..
-ఆ కలలు నిజం కావడానికి
-ఏకంగా ఇరవై ఒక్క రోజులు
-నిరాహార దీక్ష చేపట్టిన
-మహామనీషి అమృతరావు!
-జీవితమంతా పోరాటాలే..
-తెలుగు మాటాడే వారి కోసం
-ఒక ప్రత్యేక రాష్ట్రం..
-పొట్టి శ్రీరాములు కంటే
-ముందుగా ఇందుకోసం
-దీక్ష చేపట్టిన అమృతరావు..
-అంతకు మునుపే
-క్విటిండియా ఉద్యమంలోకీ
-ఒక ఉరుకు..
-మనిషి భలే చురుకు
-ఆ హుషారు వల్లనే
-బాపూజీతో సమావేశం
-నాటి నుంచి మరింతగా
-ఉరకలెత్తిన ఆవేశం..!
-అమృతరావు
-ఆ పేరు నిబద్ధతకు నిర్వచనం..
-పోరాటానికి బహువచనం..
-పేదరికం చదువుకు
-అడ్డుకట్ట వేస్తే..
-కట్టలు తెంచుకుంది
-పోరాట స్ఫూర్తి..
-తాను పుట్టిన గడ్డకు
-ఏదో చెయ్యాలన్న తపన
-నడిపింది ఉద్యమాల వైపు..
-రాజీ పడకపోవడమే రివాజు..
-పోరాటమే ప్రతిరోజు!
-అలాంటి అమృతరావు దీక్ష
-ఆ మహనీయుని కల..
-ఆయనే పలికిన మాట
-విశాఖ ఉక్కు
-ఆంధ్రుల హక్కు
-నేడిలా భవిత గందరగోళమై
-ప్రైవేటు పరమైపోతుంటే..
-నీ రక్తం మరగదా
-ఆ మహనీయుని
-ఆత్మ ఘోషించదా..
-తన త్యాగం..తన పోరాటం..
-తన ఆరాటం..
-కాకూడదు వృధా..
-మౌన వ్యధ...
-ఓ తెలుగోడా..
-మరోసారి చేయెత్తి జైకొట్టి
-మహావీరుడు అమృతరావుకు..
-బిగించి పిడికిలి..
-ఆపెయ్యి ఈ పాడు
-ప్రైవేటు కలి..
-పాలకుల ఆకలి..!
-బినీ ఉక్కు నీ హక్కు
-బిఎవరికో కారాదు భుక్తం..
-బిఅదే ఇప్పుడు నీ సూక్తం..
-బినీకు ఉపయుక్తం..
-బిలే..నీ హక్కును కాపాడుకో..
-బిఆపేయి..ఈ రాక్షస కేళి..
-అదే..అదే..అమృతరావుకు
-నీ నిజమైన నివాళి!


సురేష్ కుమార్ ఎలిశెట్టి


# 'హస్తిన'ను కమ్మేసిన కాలుష్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: హస్తినాపురంలో వాయు కాలుష్యం మరోసారి పంజా విసిరింది. దీపావళి పండుగ సందర్భంగా భారీగా పటాకులు కాల్చడంతో కాలుష్యం విపరీతంగా పెరిగింది. నగర మంతా పొగమంచు, ధూళి, కాలుష్యపు ముసుగును కప్పుకుంది. విజబిలిటీ కూడా భారీగా తగ్గింది. గాలినాణ్య త సూచిక(ఏక్యూఐ) సగటుగా 450 మధ్య నమోదైంది. దీంతో ఢిల్లీ రెడ్‌జోన్‌లోకి వెళ్లింది. గతేడాది దీపావళి తర్వాత రోజున 296 పాయింట్ల ఏక్యూఐ నమోదైంది. 38 మానిటరింగ్ కేంద్రాల్లో 36 రెడ్ జోన్‌లో ఉన్నాయిఆనంద్ విహార్, పటేల్‌నగర్, జంహగీర్ పురి, బురారి వంటి ప్రాంతాల్లో ఏక్యూఐ 480 దాటింది. వాయు నాణ్యత తీవ్రంగా దిగజారడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముక్కు, కండ్లు, గొంతులో మంట, దురద వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. మాస్క్ లేకుండా బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. గాలి నాణ్యత పడిపోవడంతో విజిబిలిటీ భారీగా తగ్గింది. దీంతో గ్రాప్ (గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్ష న్ పాన్ అమల్లోకి వచ్చింది. దీంతో ఢిల్లీలో నిర్మాణ పనులపై అధికారులు పరిమితులు విధించారుడీజిల్, జనరేటర్లు, కట్టెల పొయ్యి వినియోగంపై నిషేధం కొనసాగుతుంది. బస్సులు, మెట్రో రైళ్ల సేవలు పెంచడంతో పాటు పాఠశాలలకు ఆన్‌లైన్ క్లాసులు పరిశీలనలో ఉన్నాయి. రోడ్లపై నీటి స్ప్రేలు, యాంటీస్మాగ్ గన్స్ వినియోగిస్తున్నారు. జీహెచ్‌ఎంసీలో గాలి నాణ్యతా ప్రమాణాలు కూడా విపరీతంగా పడిపోయా యి. అలాగే పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోనూ వాయు కాలుష్యం చోటుచేసు కుంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం అత్యధికంగా సనత్‌నగర్‌లో పీఎం 10 స్థాయి 153 మైక్రోగామ్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది. న్యూమలక్‌పేట 144, కాప్రా 140, కోకాపేట 134, సోమాజిగూడ 122, రామచంద్రాపురం 122, కొంపల్లిలో 120 మైక్రోగ్రామ్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదయ్యాయి.



# సమయపాలన లేదు.
# సేవలూ లేవు

విజయనగరం, అక్టోబర్ 21(మసులో మాట): పని దొంగలు కొందరు ఉంటారు. పని చేస్తున్నట్టు నటిస్తూ కాలక్షేపం చేసేవారూ కొందరుంటారు. పక్కవాడిమీద నెపాన్ని నెట్టేవారూ మరికొందరు ఉంటారు. ఈ మూడు జత కలిపితే మా జిల్లా అధికార యంత్రాంగం పేరు వస్తుందని విజయనగరం జిల్లాలోని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఏ అధికారి సమయపాలన పాటించరు. పారదర్శకత అంటే బూతద్దం పెట్టినా దొరకదు. ఈ పద్ధతి సచివాలయాల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది వరకూ కన్పిస్తుంది. పనికోసం వచ్చిన వారు పడిగాపులు పడి సాయత్రం వరకూ వేచి చూసి ఉసూరుమని వెళ్తుండే సందర్భాలు కోకొల్లలు. ఆవుచేలు మేస్తే దూడ గట్టు మేస్తుందా ? అన్నట్లు.. సిబ్బంది కూడా వారి బాటలోనే నడుస్తుంటారు. జిల్లా కేంద్రంలో సుమారు 40 ప్రభుత్వ శాఖలుంటాయి. (చెన్నారెడ్డి భవనంతో కలిపి). సుమారు 60 శాతం మంది అధికారులు ఇతర జిల్లాల నుంచి వస్తుంటారు. వారి సౌలభ్యాన్ని బట్టి బస్సులో.. కారులో.. రైల్లో వాళ్ళు వచ్చేసరికి రోజులో సగం టైం అయిపోతుంది. మద్యాహ్నం కల్లా నెమ్మదిగా సీటులో కూర్చుంటారు. ఇక సిబ్బంది ఏం తక్కువ తినలేదు. అయ్యగారు వచ్చేసరికి ఉంటే చాలు అని నిదానమే ప్రదానం అనే సూక్తి పాటిస్తుంటారు. పాపం కార్యాలయానికి వచ్చే వారు మాత్రం ప్రభుత్వ టైం అంటే 10గంటలకల్లా వచ్చి చకోరపక్షుల్లా ఎదురుచూస్తుంటారు. ఇక వచ్చిన అధికారుల కోసం సమయం చూసి ఆయా శాఖల క్రింద అధికారులు వచ్చి వాలిపడతారు. వాళ్ళతో బాతాఖానీ..లేదా పనిమీద కాస్త చర్చలు చేసేసరికి సరిగ్గా 2 గంటలౌతుంది. ఈలోగా కలక్టర్ వారి కార్యాలయం నుంచి కబురు.. కాకరకాయ వచ్చిందని ఏదో ఒక ఫైలు పట్టుకుని వెళ్తారు. అక్కడ కూడా కావలసిన ఫైల్స్ తయారుచేసి తీసుకెళ్ళకపోవడం వల్ల నాలుగు అక్షింతలు వేయించుకొని వస్తారు. ఈ వ్యవహారం జిల్లా పరిషత్ సమావేశాల్లో కూడా తారసపడుతుంటుంది. అలా సాయంత్రం వరకూ గడిపి పరుగుపరుగున రైలుకోసం కొందరు... బస్సులకోసం కొందరు బయటకొచ్చేస్తారు. ఇక సిబ్బంది కాలిడార్లో కాసేపు..క్యాంటిన్‌లో కాసేపు ..ఫ్రెండ్స్‌తో కాసేపు గడిపేదే గవర్నమెంట్ జాబ్ అని చెప్పకనే చెబుతారు. ఇక గ్రామ, వార్డు సచివాలయం వ్యవస్థ తక్కువేం తినలేదు. కార్యాలయం ఎప్పుడు మూసి ఉంటాయి. ఎవరైనా అడిగితే ఫీల్డ్ మీదకు వెళ్ళేమంటారు. దానికి తోడు మునిసిపాలిటీ అనుబంధం ఉండడంతో నెపం వారిమీదకు నెట్టేస్తారు. అక్కడకూడా ముదుర్లే ఉంటారు. అలసత్వం వారి హక్కులా ఫీలౌతారు. ప్రజాపరిష్కార వేదికలో రోజురోజుకీ అర్జిలు పెరగడం వీటికి ఉదాహరణ. వచ్చిన అర్జీలే రావడం...మళ్ళా వాటిని సంబంధిత శాఖకు పంపించడం...ముఖ్యంగా రెవిన్యూ వ్యవస్థ దానికి పెట్టింది పేరు. కొన్ని భూసమస్యలు అసలు ముట్టుకోరని కనీసం మూడు నెలలు కావాలని చెబుతుంటారు. రెవిన్యూ సమస్యలతో వచ్చే ప్రజలతో.. కార్యాలయాలు మాత్రం ఎప్పుడూ సందడిగా ఉంటాయి. కానీ పరిష్కరించే అధికారులు లేక బోసిపోతున్నాయి.

జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ ఈ వ్యవహారాలన్ని తెలిసినా.. కాస్త సమయం ఇచ్చి చూద్దాం.. అనే వేచిచూసే ధోరణిలో ఉన్నారని తెలుస్తోంది. చూద్దాం ఇకనైనా అధికారుల తీరు మారుతుందేమో...


మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 22 అక్టోబర్ 2025



### జిఎస్టీ సంస్కరణలతో
## ప్రతీ కుటుంబానికి 15 వేల ఆర్థిక ప్రయోజనం

పెందుర్తి( మనసులోమాట) అక్టోబరు 21: ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణలతో పేద మధ్య తరగతి వర్గాలకు 15 వేల సూపర్ గిఫ్ట్ అందుతోందని జీవిఎంసీ 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు తెలిపారు. జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్ లో నిర్వహించిన సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పెందుర్తి బిజెపి నాయకులు,స్థానిక 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు. అధికారులు, కూటమి నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి జీఎస్టీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 15000/-వరకు నగదు అదా, వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదల, రోజువారి ఉపయోగించే చాలా వస్తువులు జీఎస్టీ జీరో లేదా 5% తగ్గిందని వెల్లడించారు. ఆరోగ్య,జీవిత బీమా గతంలో 18% ఇప్పుడు జీరో,మెడిసిన్ గతంలో 12% ఇప్పుడు జీరో/5%



పరిధిలో,దుస్తులు,పాదరక్షకులు గతంలో 12% నేడు 5%, మాత్రమేనని,ఎలక్ట్రానిక్స్,గూడ్స్ వాహనాలుపై భారీ జిఎస్టి తగ్గిందని కార్పొరేటర్ ముమ్మన పేర్కొన్నారు,అనంతరం ప్రధాని మోడీ ఫ్లెక్సీ కి క్షీరాభిషేకం చేశారు,కార్యక్రమంలో సిఓ ఈశ్వరరావు,కూటమి నాయకులు గంట్ల నర్సింహమూర్తి,కోన కళ్యాణ్,వర్మ,భాగ్యలక్ష్మి,ఆర్పీ మహిళ లహరి,డ్వాక్రా మహిళలు,తదితరులు పాల్గొన్నారు,

### సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో
## కార్తీక మాసోత్సవాల నిర్వహణకు సన్నహాలు



అనకాపల్లి, అక్టోబర్ 21 (మనసు లో మాట):

ప్రసిద్ది గాంచిన అనకాపల్లి సుంకరమెట్ట శ్రీ రమా సమేత శ్రీ సత్యనారాయణ స్వామి, సూర్యనారాయణ స్వామి వార్ల కార్తీకమాసోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు చేపట్టారు. అందులో భాగంగా అనకాపల్లి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర తదితరులు ఉత్సవ పోస్టర్స్ లను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన ఛైర్మెన్ బొడ్డేడ మురళీ, ధర్మకర్తలు, దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మెన్ బొలిశెట్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సత్తా పోరాటాలకు అండగా ఉంటాము.: కర్రోతు రాము

విజయనగరం అక్టోబర్ 21(మసులో మాట): :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడిగా భీశెట్టి బాబ్జి ని లోక్ సత్తా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మరోసారి ప్రకటించడం అభినందనీయమని జిల్లా ప్రభుత్వ అద్దె వాహనాల డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రోతు రాము అన్నారు మంగళవారం సంఘం బృందం తో కలిసి భీశెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అద్దె వాహనాల డ్రైవర్లు, ఓనర్లకు ఎటువంటి సమస్యలు వచ్చినా భీశెట్టి అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని,పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అనేక ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చెయ్యడం విజయం సాధించడం అయన విజయ రహస్యమని అన్నారు, గతంలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ప్రభుత్వంతో పోరాడి ప్రభుత్వ డిపార్ట్మెంట్‌లకు అద్దెకు తిప్పే వాహనాలకు అద్దెను



పెంచేలా కృషి చేశారని,ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో పెరుగుతున్న డీజల్, పెట్రోల్, ఇన్సూరెన్స్, గ్రీన్ ట్యాక్స్ తదితర ఖర్చులను దృష్టిలో పెట్టుకొని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ అద్దె వాహనాల అద్దెను పెంచేలా చర్యలు తీసుకోని డ్రైవర్లను,ఓనర్లను ఆదుకోవాలని కోరారు, భీశెట్టి చేసే ప్రతి పోరాటానికి తమ సంఘం తరపున అండగా ఉంటామని తెలిపారు,భీశెట్టి ని అభినందించిన వారిలో వెలిశెట్టి లక్ష్మణరావు, అల్లు రమేష్,రీసు అప్పారావు, తదితరులు ఉన్నారు.

## జీఎస్టీ ప్రయోజనాలు విస్తృతంగా ప్రజల్లో కి తీసుకువెళ్లాలి

### రాష్ట టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



గాజువాక(మనసులో మాట)అక్టోబర్ 21,

గాజువాక నియోజకవర్గం ఆధ్వర్యంలో జీఎస్టీ వలన పేద ప్రజలకు కలుగు ప్రయోజనాలు వివరిస్తూ వారు రూపొందించిన గోడ పత్రికను పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. గాజువాక నియోజవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సంధి రెడ్డి మురళి మనోహర్. ప్రధాన కార్యదర్శి నందిక శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఎస్టీ లో పెను మార్పులు వల్ల ఈ దేశంలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు 15 వేల రూపాయల వరకు లాభం చేకూరుతుంది అన్నారు భవిష్యత్తులో దీని ఫలితాలు అద్భుతంగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ వాణిజ్య విభాగ ప్రతినిధులు బంక సత్యనారాయణ,అజీజ్ భాష,మాడిశ రమణ, ముద్రగడ శ్వేత ,సూర్యారావు, వర్మ,కొరికిన చందర్రావు, గోమాడ వాసు. సింగూర్ అనంతు, %జూ%టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల్తేరు గ్రామాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో



పాయకరావుపేట అక్టోబర్ 21 మనసులో మాట.మండలంలోని పాల్తేరు గ్రామాన్ని మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి సందర్శించారు.చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు,శానిటేషన్, త్రాగునీరు,15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసల కృష్ణ,ఎంపీడీవో పి.విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు కు
## అభినందనలు తెలిపిన మండల టీడీపీ నాయకులు



కశింకోట, అక్టోబర్ 21 ( మనసులో మాట)..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు అనకాపల్లి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ /డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ . అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతీలు బాబు నిర్ణయించిన కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ను మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు. మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆనాల తాతీలు నాయుడు మాజీ సర్పంచ్ బుదిరెడ్డి చిట్టిబాబు మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి వర కృష్ణ, కాపుశెట్టి శివ, బుదిరెడ్డి వీరు నాయుడు, బుద్దిరెడ్డి బాబురావు, సింహాద్రి చిట్టిబాబు, మజ్జి శ్రీను, మజ్జి బాల పోతిన అప్పలస్వామినాయుడు, తిర్రి సంతోష్, ప్రసాదు, రాము, కూటమి నాయకులు పాల్గొని శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారుఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు అభినందనలు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు అన్నారు. మండల అభివృద్ధికి మీ అందరి సహకారంతో కృషి చేస్తా అన్నారు.

## కొణతాల చొరవతో ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బందికి జీతాలు

కశింకోట, అక్టోబర్ 21 (మనసులో మాట

స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో సిబ్బంది , జీతభత్యాలు ఇతర నిర్వహణ ఖర్చులను ఏపీ ఈపీడీసీఎల్ నుంచి చెల్లించుటకు కూటమి ప్రభుత్వాన్ని, విద్యుత్ సంస్థ ఉన్నతాధికారులను ఒప్పించి, కళాశాల సిబ్బంది తాలూకా 08 నెలల జీతాల బకాయిలను చెల్లింపు చేయించిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఉమా శంకర్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ, ఉమ్మడి విశాఖ జిల్లా పారిశ్రామికంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న దరిమిలా, సాంకేతిక విద్యను అభ్యసించిన వారికి అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను ముందుగా అంచనా వేసి, ఆర్.ఇ.సి.ఎస్ సంస్థ పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించుటలో, ప్రభుత్వ అనుమతులు సాధించటంలో, వినియోగదారుల పిల్లలకు లబ్ధి చేకూరాలని 50 శాతం సీట్లను వారికి కేటాయించటంలో నాటి మంత్రి నేటి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రధాన పాత్ర పోషించారన్న సంగతి అందరికీ తెలిసిందే అన్నారు 2024 నుంచి కళాశాలలో నిధుల లేమి



వలన కళాశాల నిర్వహణ అనుమతి మంజూరుకుఎమ్మెల్యే , వారి స్వంత నిధుల నుంచి మూడు లక్షల రూపాయలను సాంకేతిక విద్యాశాఖ వారికి ఫీజుగా చెల్లించారు అని తెలియచేసారు. 2021లో ఆర్.ఇ.సి.ఎస్ కార్యకలాపాలను ఏపీఈ పిడిసిఎల్ వారికి హస్తగతం చేసిన నాటి నుంచి కళాశాల నిర్వహణ గూర్చి, సిబ్బంది జీతబత్యముల గూర్చి ఆలోచన చేయకుండా హస్తగతం చేశారని, అందువలన గత సంవత్సర కాలంగా సమయానికి జీతాలు చెల్లింపు జరగక, సిబ్బంది ఇబ్బందులు పడుతున్న విషయం, కళాశాలలో మౌలిక వసతులు కల్పనలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్న రామకృష్ణ , మూడు పర్యాయాలు అసెంబ్లీ సమావేశాలలో చర్చించి, కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని మంత్రి నారా లోకేష్ బాబు ని ఒప్పించి ఏపీఈ పీడీసీఎల్ నుంచి కళాశాల సిబ్బంది జీతాలు చెల్లింపు, ఇతర నిర్వహణ ఖర్చులు చెల్లింపు జరిగేలా కృషి చేశారు అని, ఆదివారం నాడు విద్యుత్ సంస్థ ఉన్నత అధికారులు 8 నెలల జీతాల బకాయిలు చెల్లింపు చేశారన్నారు. ఈ సందర్భంగా, కూటమి ప్రభుత్వం కిబీ కొణతాల రామకృష్ణ కి, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీ తేజ్ , సూపరింటెండింగ్ ఇంజినీర్ జి ప్రసాద్ , రెస్కో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తదితరులకు మా అందరి తరపున కృతజ్ఞతలు అన్నారు . ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కె శివ జనరల్ సెక్షన్ విభాగాధిపతి గణేష్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి రమణ కుమార్, ఆఫీసు సూపరింటెండెంట్ కె శివరామ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

### కంచర్ల మీడియా కార్యాలయంలో
# కనులు పండువుగా దీపావళి వేడుకలు

విశాఖపట్నం (మనసులో మాట) అక్టోబర్ 21: తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న కంచర్ల న్యూస్ ఛానల్, కంచర్ల ఎంటర్టైన్మెంట్ చానల్, మనసులో మాట దినపత్రిక ఉద్యోగులు దీపావళి వేడుకలను కనులు పండువుగా జరుపుకున్నారు. విశాఖపట్నం, ఎంవిపి కాలనీ



ఉషోదయ కూడలిలో గల ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం నుండే దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. యాజమాన్యం బహుకరించిన సాంప్రదాయ దుస్తుల్లో ఉద్యోగులు వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. పిండి వంటలు చేసుకుని విందు భోజనాలు ఆరగించారు. మహిళా ఉద్యోగులు కార్యాలయం ఆవరణను రంగురంగుల ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి, పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అంతకు ముందు కంచర్ల గ్రూప్ మీడియా సంస్థల అధినేత డాక్టర్ కంచర్ల అచ్యుతరావు, మేనేజింగ్ పార్టనర్, ప్రముఖ నటుడు కంచర్ల ఉపేంద్ర, సీఈవో శంకర నాయుడు ఉద్యోగులకు దీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే మిఠాయిలు, బాణాసంచా సామాగ్రిని ఉద్యోగులకు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా సీఈవో శంకర నాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా వెలువడుతున్న కంచర్ల మీడియా సంస్థలు ఇతర మీడియా సంస్థల కంటే భిన్నంగా, శక్తివంతంగా ఉంటాయని తెలిపారు. కంచర్ల మీడియా సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేయడం ప్రశంసనీయమని కొనియాడారు. వచ్చే ఏడాది దీపావళి నాటికి కంచర్ల గ్రూప్ తెలుగు రాష్ట్రాల్లో నెంబర్ వన్ గా ఉంటుందని శంకర నాయుడు పేర్కొన్నారు.

# జాతీయ ఏకతా దివస్ వరకు పోలీసు అమర వీరుల వారోత్సవాలు

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్.



అనకాపల్లి, అక్టోబర్ 21:( మనసులో మాట)అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్. ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఐఏఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసాం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "పోలీ సుల త్యాగాలు అపారమైనవి. ప్రజల రక్షణ కోసం, శాంతి భద్రతల కోసం వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి, నిరంతరం సేవలంది స్తున్నారన్నారు. విధి నిర్వహణలో నిస్వార్థంగా కష్టపడుతున్న పోలీసు సిబ్బంది అందరికీ నా హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. పోలీసు ఉద్యోగం కఠినమైనదైనా, సమర్పణతో కూడినదీ, ప్రజల భద్రత కోసం వారు చూపుతున్న అంకితభావం ప్రశంసనీయం అని చెప్పారు. అమరులైన పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం మనందరి బాధ్యత. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి," అని ఆమె తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్. మాట్లాడుతూ 'అక్టోబర్ 21, 1959న చైనా సరిహద్దు వద్ద దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల స్ఫూర్తితో ఈ దినాన్ని పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం అన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, అందులో 5 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు విధి నిర్వహణలో వీరమరణం పొందారు," అని అన్నారుపోలీసు సేవ అనేది సవాళ్లతో కూడినది. ప్రతి పోలీసు అధికారి కొత్త పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం, నిబద్ధత కలిగి ఉండాలన్నారు. చట్ట పరిరక్షణతో పాటు ప్రజల సేవ, దేశ సేవ మన ధ్యేయం కావాలి అని చెప్పారు. సైబర్ నేరాలు, డిజిటల్ క్రైమ్స్ వంటి నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక అవగాహన అవసరం. ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పణకు వెనుకాడని వృత్తిగా పోలీసు సేవను గౌరవంగా భావించాలి," అని ఎస్పీ పేర్కొన్నారపోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌసులు, వ్యాస రచన పోటీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది వారి కుటుంబాల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామన్నారుఅనంతరం పోలీసు అమరుల స్మారక స్తూపం వద్ద స్మృతి పరేడ్, గౌరవ వందనం, పుష్ప గుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారుఅమరులైన పోలీసు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నాంఈ సందర్భంగా ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లాలో 1983 నుండి 2024 వరకు వీరమరణం పొందిన 27 మంది పోలీసు అమరవీరులు, అలాగే దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం వీరమరణం పొందిన 191 మంది పోలీసుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు చదివారు.ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా 10 మంది పోలీసు అమరవీరుల కుటుంబాలకు రూ.10,000/- చొప్పున నగదు చెక్కులు అందజేశాఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, డీఎస్పీలు ఈ.శ్రీనివాసులు, ఎం.శ్రావణి, వి.విష్ణు స్వరూప్, పరిపాలనాధికారి సిహెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, పైడపు నాయుడు, వెంకటనారాయణ, అప్పలనాయుడు, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల

# ఉత్సవ విగ్రహాల నిలుపు మహోత్సవం



అనకాపల్లి, అక్టోబర్ 21 (మనసులో మాట):

శతబ్దన్నర చరిత్ర కల్గిన అనకాపల్లి గవరపాలెం శతకంపట్టు శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాల నిలుపు మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ గౌరీపరమేశ్వరి ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు ఆధ్వర్యంలో ఈ మహోత్సవం జరిపారు. స్థానిక దాసరిగెడ్డ రోడ్డు లో వున్న విల్లూరి సత్యం పొలం నుంచి వరిదిబ్బు తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. కాగా రమేష్ ఆర్ట్స్ వారు రంగులతో రూపొందించిన వినాయక సమేత శ్రీ గౌరీపరమేశ్వరుల విగ్రహానికి ఆలయ పురోహితులు నేతేటి సుబ్రమణ్య శర్మ పూజలు నిర్వహించారు. అనంతరం మనోహర ఆర్కేడ్ నుంచి పురవీధులలో వివిధ సాంస్కృతిక మేళ తాళలతో ఊరేగించి అమ్మవారి గుడిలో ఉత్సవ విగ్రహాలను నిలిపారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కోశాధికారి కొణతాల నూక మహాలక్ష్మి నాయుడు, అనకాపల్లి నూకాంబిక అమ్మ వారి దేవస్థాన మాజీ ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఆలయ కమిటీ ప్రతినిధులు పి. వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, మద్దాల శంకర్రావు, పెంటకోట వెంకట సత్యనారాయణ, పెంటకోట జగదీష్, కాంగ్రెగుల విశ్వేశ్వరరావు, కొణతాల కృష్ణంరాజు, కే.యం.నాయుడు, పొలిమేర రవి, గండేపల్లి మురళి,బుద్ద సంతోష్,విల్లూరి నానాజీ, పొలమ రశెట్టి సూర్య,పిల్లా సత్యనారాయణ,పెంటకోట ఈశ్వర్రావు, పెంటకోట సన్యాసినాయుడు, మద్దాల చిరంజీవి,కర్రి రుద్రినాయుడు, యల్లపు వాసు, దాడి కిరణ్, భీశెట్టి సంతోష్, యల్లపు నాయుడు,పెంటకోట లక్ష్మి నారాయణ, మళ్ల రాజు, విల్లూరి ఫణి, దొడ్డి జగన్నాధరావు, గౌరీపరమేశ్వరి కమిటీ సభ్యులు,శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, ఫాషన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన శివాలయాలు... నేటి నుండి కార్తీకమాసం ప్రారంభం



ఎస్. రాయవరం, అక్టోబర్ 21,(మనసులో మాట):నేటి నుండి కార్తీక మాసం ప్రారంభం కావ టంతో ఎస్. రాయవరం మండలంలోని పలు గ్రామాల్లోని శివ ఆలయాలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.శివకేశవులకుఅత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం అధ్యాత్మికులుకు మోక్షమార్గమని పండితులు చెబుతుంటారు. కార్తీకమాసం అంతా నదీస్నా నాలను చేసి దేవాలాయాలను దర్శించుకుంటారు. ఉసిరి దీపం, ఆవునెయ్యితో దీపం పెడితే శ్రేష్ఠమని భక్తులు భావి స్తారు.ఈనెల రోజులుపాటు ఆలయాల్లో ప్రత్యేకపూజలు, అబి ,షేకాలు నిర్వహించేందుకుఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసారు. ఎస్. రాయవరం మండలంలోని పెద్ద ఉప్పలం, దా ర్ల పూడి, చిన్నగుమ్ములూరు, పెనుగొల్లు, ఎస్. రాయవరం, సర్వసిద్ధి, గెడ్డపాలెం, లింగరాజుపాలెం గ్రామంలో ని శివాలయాలను విద్యుత్ దీపాలు, రంగులుతో అలంకరించారు .

# ఘనంగా పెదిరెడ్డి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు



పాయకరావుపేట అక్టోబర్ 21 మనసులో మాట.

తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పెదిరెడ్డి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేట శ్రీ లక్ష్మీ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.కూటమి నాయకులు, టిడిపి కార్యకర్తలు,చిట్టిబాబు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని పెదిరెడ్డి చిట్టిబాబు చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువా,గజమాల,పూలదండలతో చిట్టిబాబుని ఈ సందర్భంగా పెదిరెడ్డి చిట్టిబాబు అభిమా నులు మాట్లాడుతూ తమ నాయకుడు భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# నర్సీపట్నంలో డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్




నర్సీపట్నం,అక్టోబర్ 21 (మనసులో మాట) :

నర్సీపట్నం ఏపీఆర్ ఈఐఎస్ గ్రౌండ్ లో మంగళవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల క్రీడాకారుల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ డివిజనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవం జరిగింది. మంగళవారం బాలికలకు, బుధవారం బాలురకు, మరియు గురువారం బాలుర, బాలికలకు అథ్లెటిక్స్ ఎంపికలు జరుగుతాయి. ?ఈ పోటీలను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన బాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారుఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి, ఐక్యూ పెరగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సైతం చదువుతో పాటు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. క్రీడల వల్ల చదువు వెనుకబడుతుందనేది అపోహ మాత్రమేనని అన్నారు. పట్టుదల ఉంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చనడానికి పారా- ఆర్చర్ శీతల్ దేవి ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. కాళ్లు లేకపోయినా పాదాలతో విలువిద్య లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.?అదేవిధంగా, విరాట్ కోహ్లీ వంటి గొప్ప క్రీడాకారులు సైతం వైఫల్యాలు ఎదురైనప్పుడు, అతి విశ్వాసం వీడి, తమ తప్పులను సమీక్షించుకొని తిరిగి రాణించారని గుర్తు చేశారు. విజయానికి స్థిరత్వం చాలా ముఖ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉదహరించారు. తాను ఇటీవల గొలుగొండ మండలం గుండుపాల స్కూల్‌ను సందర్శించినప్పుడు, ఒక రెగ్లర్ బాలిక తన ప్రతిభను చూపిందని, ఆ అమ్మాయికి అవసరమైన క్రీడా పరికరాలను అందించి ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగితే దేశానికి గర్వకారణంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ ఎంపికలకు 12 మండలాల నుండి 160 మందికి పైగా బాలికలు హాజరయ్యారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో, చెస్, యోగా, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. డివిజనల్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు, పాత విశాఖపట్నం జిల్లా పరిధిలోని ఐదు డివిజన్ల క్రీడాకారులతో తలపడి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవుతారు.ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ధనిమి రెడ్డి మధు, రాజుల నాయుడు, ఇతర నాయకులు, 4 మండలాల ఎంఈఓలు, ఏపీఆర్ఈఐఎస్ ప్రిన్సిపాల్, 12 మండలాల ఫిజికల్ డైరెక్టర్లు హాజరయ్యారు. కోఆర్డినేటర్ రుతల శ్రీనివాస్ నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అచ్చియమ్మ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉరితాళ్ళతో ఆదివాసిలు అందోళన

అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లుకు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్



వి మాడుగుల అక్టోబర్ 21 (మనసులో మాట)దేవరాపల్లి, వాలాబు పంచాయతీ లో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లు, బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు,చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని, మంగళవారం వాలాబు పంచాయతీ లోని కోడాపల్లి రామాన్నపాలెం బుచ్చంపాలెం పూలగరువు గ్రామాలకు చేందిన ఆదివాసి గిరిజనులు రామాన్నపాలెం గెడ్డ వద్ద మెడకు ఉరి తాళ్ళు బిగించు కుని వినూత్న రీతిలో పెద్దఎత్తున ఆందోళన చేసారు విరిగి మద్దతుగా వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న పల్గోని మాట్లాడారు, ఉప ముఖ్య మంత్రి పంచాయతీ (పంచాయతీ రాజ్ శాఖ మంత్రి) పవన్ కల్యాణ్ దయవల్ల పల్లి పండుగ నిదులతో చేసిన పనులకు సంవత్సరం నుంచి బిల్లులు చెల్లింపులు జరగక చేసిన పనులు అసంపూర్తిగా నిలిచి పోయి గిరిజనులు, కాంట్రాక్టర్లు ఉరితాళ్ళే శరన్యమని బావి స్తున్నారని తెలిపారు,వాలాబు పంచాయ తీలో పూలగ రువు రామాన్న పాలెం బుచ్చం పాలెం బోడ్డగుమ్మి కోనాం కోడాపల్లి బొర్ర చింత తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా 10 కోట్లు విలువ గల రోడ్లు పనులు చేస్తే కాంట్రాక్టుర్లుకు కేవలం ఒక కోటి డబ్బై లక్షలు రూపాయలు మాత్రమే మంజూరు చేసారని అన్నారు దీంతో దింతో కాంట్రాక్టర్లుకు బిల్లులు రాక ఎక్కడ పనులు అక్కడె అసంపూర్తిగా నిలిపేసారని అగ్రహం వ్యక్తం చేశారు ఇది కేవలం కూటమి ప్రభుత్వం యెక్క అసమర్థత వల్లేనని అగ్రహారం వ్యక్తం చేశారు,వీరబద్రిపేటకు 84 లక్షలతో బిటి రోడ్డు మంజూరు అయితే ఎర్త్ వర్క్ చేసి అసం పూర్తిగా రోడ్డు నిలిచి పోయిందని తెలిపారు,నేరెళ్ళపూడి బోడి గరువు మదన గరువు గ్రామాలకు 1,90 కోట్లుతో మంజూరు అయిన రోడ్లు అసంపూర్తిగా నిలిచి పోవడం జరిందన్నారు ఈసంవత్సరం వర్షాలు ఎక్కువగా పడడంతో గిరిజనులు,ముసలి వారు చిన్న పిల్లలు నిత్యవసర వస్తువులు104,108 వంటి వాహనాలు గ్రామాల్లోకి రాక వైద్యం సక్రమంగా అందక గర్బిని స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్త చేసారు ప్రశ్నించ డానికి పార్టీ పెట్టాను తోక్కినారా తీస్తానని వింత ఉపన్యాసాలు చేప్పిన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ వంటి కీలక శాఖలకు పవన్ కల్యాణ్ మంత్రి అయ్యాక రాష్ట్ర అబి వృద్దిని పూర్తిగా బ్రష్టు పట్టిం చేసారని తెలిపారు పల్లె పండుగ పేరు చేప్పి అట్టహాసంగా పనులు ప్రారంభించి కాంట్రాక్టర్లు మేడపై కత్తి పెట్టి పునులు చేయించి చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లు ఉరితాళ్ళు పట్టుకుని తిరిగే పరిస్థితికి ప్రభుత్వ తీసుకు వచ్చిందన్నారు సంవత్సరం కాలం గడుస్తున్నా నిధులు విడుదల కాక కాంట్రాక్టర్లు అసంపూర్తి గానే పనులు నిలిపి వేశారని అన్నారు.అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా రూ,,143 కోట్లు పనులు చేస్తే రూ.11 కోట్లు మాత్రమే విడుదల చేయడం దుర్మార్గమన్నారు జిల్లాలో 166 కిలోమీటర్ల పొడవున 1,354 రోడ్లు పల్లె పండుగలో నిర్మించిన సీసీ రోడ్లు పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించ లేదన్నారు రూ.132 కోట్లు వరకు పెండింగ్లో ఉన్నాయని మండి పడ్డారు ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 189 కిలోమీటర్ల పొడవు గల 1,734 రోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయని ఈపనులు అన్ని పంచాయతీ రాజ్ ఇంజినీర్ల పర్య వేక్షణలో జరిగాయని పేర్కొన్నారు,ఉపాధి హామీ పథకం కాబట్టి బిల్లులు త్వరగా బిల్లులు మంజూరవుతాయన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పోటీ పడి మరీ గ్రామాల్లో పనులు చేపట్టారని తెలిపారు అయినప్పటికీ బిల్లులు రాలేదని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని వాలాబు చింతలపూడి పంచాయతీల్లో అసంపూర్తిగా నిలిచి పోయిన పనులు పూర్తి చేయాలని చేసిన పనులకు కాంట్రాక్టర్లుకు బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేసారు,ఈకార్యక్రమంలో డి శంకర్ రావు ఎరకయ్య కె ఈశ్వరావు కె పైడితల్లి సిహెచ్ లక్ష్మణ డి,నూకాలు సిహెచ్ చిన దేముడు మామిడిదేముడు ఇ గోపాలుడు బి,నాగేశ్వరరావు కె, రాముడు కె, దేముడు సిహెచ్ రాంబాబుతో పాటు ఆదిక సంఖ్యలో గిరిజనులు మహిళలు పల్గోన్నవారు,

# అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలి



ఎస్. రాయవరం, అక్టోబర్ 21,(మనసులో మాట):

మండలంలోని పెనుగొల్లు పిహెచ్సీ పరిధిలోని గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలనిస్థానిక పిహెచ్ సి సిబ్బందికి అనకాపల్లి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ హైమావతి ఆదేశించారు. మంగళవారం ఆమె పెనుగొల్లు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసారు. కేంద్రలోని మందులు, ప్రసూతిగది, ల్యాబ్ టెస్టులు, రికార్డు లను ఆమె పరిశీలించారు.ప్రసవాలు పిహెచ్సీలో జరిగేలాచూడలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం




విజయనగరం:(మసులో మాట): అక్టోబర్ 21:: ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వలన పేద మధ్యతరగతి వారికి ఆర్థిక లబ్ధి చేకూరిందని విజయనగరం శాసనసభ్యురాలు అదితి గజపతి రాజు అన్నారు . సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ముగింపు కార్యక్రమం సందర్భంగా స్థానిక సంగీత కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి గజపతి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి ఎస్ టి కార్యక్రమం ద్వారా వస్తువులు కొనుగోలు లో తగ్గిన జి ఎస్ టి ద్వారా రెండు స్లాబులలో ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగిందని అన్నారు. అందు కొరకు ప్రజలలో విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సౌజన్యంతో వస్తువుల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈసందర్భంగా సంగీతకళాశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం లో అన్నా నిహా థామస్ నృత్యరూపకం ఆహుహుతులను ఆకట్టుకుంది. గాయకుడు ప్రవీణ్ ఆలపించిన గీతాలు ప్రేక్షకులను ఉత్తేజపరిచించింది.అనంతరం ఎమెల్యే అదితి గజపతి సంగీత కళాశాల ఆవరణ లో బాణాసంచా కాల్చారు .ఈ కార్యక్రమము లో జి ఎస్ టి జాయింట్ కమీషనర్ నిర్మలా జ్యోతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాపుగంటి శ్రీనివాస్, కార్యదర్శి బొడ్డు శ్రీనివాస రావు, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభల విజయానికి ఆటో కార్మికుల పిలుపు

అచ్చుతాపురంలో సిఐటియు జనరల్ బాడీ సమావేశం



అచ్చుతాపురం, (మనసులో మాట) అక్టోబర్ 21 : సిఐటియు ఆల్ ఇండియా 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం అచ్చుతాపురంలో జరిగింది. సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. రాము, మండల కన్వీనర్ కూండ్ర పునాయుడు, అధ్యక్షతూ వహించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభల్లో ఆటో, మోటార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం మోటార్ కార్మికులపై అనవసరంగా శిక్షలు, పెనాల్టీలు పెడుతున్నారని, అప్పులు తీసుకుని స్వయం ఉపాధితో బ్రతుకుతున్న ఆటో కార్మికులు శ్రీశక్తి పథకంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు.కార్మికుల జీవితాలను మెరుగుపరిచేందుకు సంక్షేమ బోర్డు ద్వారా సమగ్ర సంక్షేమ పథకాలు అవసరమని వారు అభిప్రా యపడ్డారు. సిఐటియు మహాసభ సందర్భంగా జరగనున్న బహిరంగ సభలో పాల్గొని ఆటో కార్మికుల సమస్యలను ముందుకు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఆటో యూనియన్ అధ్యక్షులు డి. చండీ, ఉపాధ్యక్షులు టి. రాజు, కార్యదర్శి ఏ. అప్పారావు, కోశాధికారి డి.డి. సన్నీబాబు, దుర్గా, మురళి, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 26 నుండి అస్సాంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు



గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 21, గాజువాక పాతకర్నవానిపాలెం కిక్ భాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా నూకరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేవిఎన్ఆర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు అక్టోబర్ నెల 26 వ తేదీ నుండి 30 వరకు అస్సాం రాష్ట్రం నార్త్ లకింపూర్ లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా ఇరవై రాష్ట్రాల నుండి రెండు వేల మంది కిక్ బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి యాభై మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. వారందరికీ అభినందనలు తెలిపారు. వారంతా బుధవారం బయలుదేరి అస్సాం వెళుతున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు ద్వారా ఆత్మ విశ్వాసంతో పాటు, మానసిక ఉల్లాసం లబిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కార్యదర్శి గోవింద్, డాక్టర్ జయశ్రీ,సీనియర్ కోచ్ వర్మ తదితరులు నుండి ఎంపికైన క్రీడాకారులు సబ్ జూనియర్ కేటగిరీలో . శ్రీనిధి, వై.అభిరామ్, జీ. కార్తీక్ ,పి మధు సూర్య, జి ప్రజ్వల్ ప్రాంజీత్ ,కె అభిజిత్, స్వరిత్ లక్ష్మణ్ శివకర్, జి యశ్వంత్, సిహెచ్ గణేష్ కుమార్, జి అపర్ణ.,జూనియర్స్ గాజి.చందు ,వై.కార్తీక్ ,%ఖ%. పవన్ కుమార్ మరియు సీనియర్ కేటగిరీలో జి.అజయ్ ,కె. శ్రావణ్ కుమార్ ,బి.వి.ఎస్ సూరజ్ ,సిహెచ్.గిరి ప్రసాద్ ,జి. సి.ఎస్ వర్మ ,బాల కార్తికేయన్ లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

బుధవారం 22 అక్టోబర్ 2025







పోలీసు అమర వీరులకు

# ఘన నివాళి

- సేవా స్ఫూర్తి - సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం
- మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహా కిషోర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21 :** అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళి అర్పిస్తూ రాజమహేంద్రవరం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన "పోలీస్ కమేమరేషన్ డే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పోలీసు అధికారి డీ నరసింహ కిషోర్ తదితరులు పాల్గొని అమరుల త్యాగాలకు పుష్పాంజలి ఘటించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన 191 మంది అమరుల వీరోచిత సేవలను స్మరించుకోవడం గర్వకారణం. కుటుంబం కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే మీ సేవలు అమూల్యం. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పట్ల నిబద్ధతతో ఉంది," అని అన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "1959 అక్టోబరు 21న లడక్ ప్రాంతంలో చైనా దాడుల సందర్భంగా సీఆర్పీఎఫ్ జవానులు ప్రాణ త్యాగం చేశారు. ఆ సేవా స్ఫూర్తిని, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది ఆత్మ నిబద్ధతతో పనిచేయాలని, వారి కుటుంబ సభ్యుల సహకారం విలువైనదని గుర్తించాలి," అని తెలిపారు. సభాధ్యక్షుడు ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ "దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అన్నారు. మాదక ద్రవ్యాలు, సింథటిక్ డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను ఎదుర్కోవడంలో పోలీసు వ్యవస్థ మరింత కృషి చేయాలి," అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీలు (అడ్మిన్) ఎన్ బీఎం మురళి కృష్ణ, (లా అండ్ ఆర్డర్) ఏవీ సుబ్బరాజు, (ఏ ఆర్) ఎల్ చెంచి రెడ్డి, డీఎస్పీలు (ఎస్.బీ.) బీ రామకృష్ణ, (నార్త్ జోన్) వై శ్రీకాంత్, (ఈస్ట్ జోన్) బీ విద్య, (సౌత్ జోన్) కిషోర్, (కొవ్వూరు) దేవకుమార్, (ఏ ఆర్) రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా అమరులైన 191 మంది



పోలీసుల పేర్లు చదివి వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు, తదితరులు చివరగా స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి గౌరవ వందనం అందించారు.





# పోలీసుల సేవలు మరువలేనిది



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 22 :** విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు చిరస్మరణీయులని వారి సేవలు మరువలేవమని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళ వారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్పీ జి బిందుమాధవ్ తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. తొలుత ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ భారత్-చైనా సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ వద్ద 1959 అక్టోబర్ 21న పంజాబ్ డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలోని సీఆర్పీఎఫ్ బృందం గస్తీ కాస్తోంది. అదే సమయంలో సియాచిన్ ఆక్రమణకు ప్రయత్నిస్తూ చైనా దాడులకు దిగిందన్నారు. వీరిని ఎదుర్కొంటూ చేసిన పోరాటంలో 10 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది అమరులయ్యారు. వారి సేవలను స్మరిస్తూ అప్పటి నుంచి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. ప్రతి కుటుంబంలో ఏ సమస్య వచ్చినా పోలీసులు గుర్తుకువస్తారని, వారిని గౌరవించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అందించాలని సూచించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా సంవత్సరం దేశ వ్యాప్తంగా 191, రాష్ట్రంలో 5గురు పోలీసులు ఈ సంవత్సరం అమరులైనారని తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, ఎస్బి డీఎస్పీ కెవివి సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ డి శ్రీహరి రాజు, పలువురు సిఐలు, ఎస్సైలు, అమరవీరుల కుటుంబాలకు చెందిన సభ్యులు, కానిస్టేబుళ్లు, తదితరులు నివాళులు అర్పించారు. జిల్లాలో అమరులైన 14మంది పోలీసు కుటుంబాలకు ఒక్కొక్కరికి 10వేల రూపాయల నగదు, పండ్లు జిల్లా కలెక్టర్, ఎస్పీ అందించారు. అనంతరం అమర వీరులను స్మరిస్తూ పోలీసు కార్యాలయం నుండి భానుగుడి కూడలి వరకూ జరిగిన ర్యాలీని కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు.

# కుల రాజకీయాలు చేయకు..

- జక్కంపూడి రాజాపై జనసేన నేతలు ఫైర్
- రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ గా ఏమి ఉద్ధరించావు రాజా?..
- లక్ష్మీనాయుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది
- వ్యక్తిగత వివాదాన్ని వైసీపీ రాజకీయం చేయడం శోచనీయం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కాపు సామాజిక వర్గానికి నువ్వు చేసిందేమిటని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను ఉద్దేశించి జనసేన నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ నేతలు జక్కంపూడి రాజా, అంబటి రాంబాబు, వంగవీటి నరేంద్ర లపై విమర్శలు సంధించారు.

మంగళవారం స్థానిక గాంధీపురంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ నివాసంలో జనసేన సిటీ అధ్యక్షుడు వై శ్రీనివాస్ తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలోను, అదే విధంగా స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో రాజమహేంద్రవరం ఇన్చార్జి అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మూకుమ్మడిగా జక్కంపూడి రాజా తదితర నాయకులపై వాగ్బాణాలు సంధించారు. ఒకే రోజు జనసేన పార్టీ నాయకులు నగరంలో రెండు చోట్ల మీడియా సమావేశాలు నిర్వహించి.. వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం గమనార్హం. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం రాళ్ళపాడులో వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో జరిగిన ఒక హత్యను వైసీపీ నాయకులు ఆసరాగా చేసుకుని కులాల మధ్య చిచ్చు పెట్టడం తగదని జనసేన నాయకులు హితవు పలికారు.

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ

హత్యకు గురైన లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం తరపున మంత్రులు పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారని, అలాగే దోషులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారని ఆయన గుర్తు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో కూటమి పాలన అద్భుతంగా ఉందని, అందరూ సంతోషంగా ఉన్నారని, శాంతి భద్రతలను కూడా అదుపులో ఉంచడానికి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కందుకూరు ఘటనలో కూడా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నప్పటికీ వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా, వంగవీటి నరేంద్ర పరామర్శల పేరిట కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా మాట్లాడడం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించడం శోచనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా పవన్ కళ్యాణ్ ని లక్ష్యంగా చేసుకుని ఇష్టం వచ్చినట్లు విమర్శలు గుప్పించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పవన్ కళ్యాణ్ కారణమని, అందుకే ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ చేత కూడా అభినందనలు అందుకున్న పవన్ కళ్యాణ్ అంటే ప్రజల్లో విపరీతమైన అభిమానం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడమంటే ఆకాశంపై ఉమ్మి వేయడమే అవుతుందన్నారు. సూర్య కాంతిని అరచేయి అడ్డుపెట్టి ఆపలేమని గుర్తించాలన్నారు. కాపు, కమ్మ కులాల మధ్య గొడవలు లేవని, ఈ రెండు కులాలు కల్సి ఉంటే ఇబ్బంది అనే ఉద్దేశ్యంతో చిచ్చు రేపే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ గా చేసిన జక్కంపూడి రాజా ఎంతమంది కాపులకు న్యాయం చేసారని ప్రశ్నించారు. ఆడిట్ చేసి వివరాలు చెబుతామని ప్రకటించి ఎందుకు చేయలేదన్నారు. అప్పటి సీఎం జగన్ దగ్గరకు వెళ్ళడానికి జిల్లాకు చెందిన జనసేన వీర మహిళలు ఘంటా స్వరూప, నాగ మానస తదితరులు ప్రయత్నిస్తే దారుణంగా దూషించినపుడు సాటి కాపులు, అందునా మహిళలు అని గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. దళితుడిని హత్యచేసి, డోర్ డెలివరీ చేసిన వ్యక్తితో అంటకాగి, భుజాలపై ఎక్కించుకుని ఊరేగిన వంటి సంఘటనలను ప్రజలు మరిచిపోలేదని అన్నారు. అందుకే తగిన గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. నియోజక వర్గంలో జిల్లాలో రాజా మాటలను ఎవరూ నమ్మడం లేదని అందుకే వేరే జిల్లాలకు వెళ్లి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇక వంగవీటి మోహన్ రంగ అంటే కాపులందరికీ మంచి గౌరవమని, ఇప్పటికీ రంగా పేరుచెబితే రక్తం ఉప్పొంగుతుందని ఆయన అన్నారు. రంగా అంటే కాపులకు కాదు బడుగు బలహీన వర్గాల్లో కూడా మంచి పేరు ఉందని ఆయన గుర్తుచేసారు. అటువంటి రంగా పేరు చెప్పుకుని వంగవీటి నరేంద్ర ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డం తగదన్నారు. పవన్ కళ్యాణ్ కారణంగా కూటమి 100శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించిందని అన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ ని కాపు నాయకుడుగా ముద్ర వేయాలని చూస్తున్నారని అన్నారు. వాళ్ళ ఆశలు ఫలించబోవని, ఎందుకంటే అన్ని కులాలను సమానంగా చూడటమే పవన్ కళ్యాణ్ ధ్యేయమన్నారు. వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించి, ప్రజలను ఇబ్బందుల పాలు చేశారని అన్నారు. ఇక ఇరిగేషన్ మంత్రిగా చేసిన అంబటి రాంబాబు పోలవరం ప్రాజెక్టు ఒక తట్టమట్టి కూడా వేయలేదని, సాగునీటి ప్రాజెక్టుల కాల్వలు ఎండిపోయినా పట్టించుకోలేదని, పైగా సంబరాలు చేసుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఆదర్శంగా పాలన అందిస్తున్న పవన్ కళ్యాణ్ని విమర్శించడం తగదన్నారు. పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే మరింత దెబ్బతింటామని వైసీపీ నాయకులు గుర్తించి నడుచుకుంటే మంచిదని హితవు పలికారు. సిటీ జనసేన అధ్యక్షుడు వై శ్రీనివాస్ మాట్లాడుతూ కందుకూరు నియోజక వర్గంలో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులిపి, కులాలను రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూడడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ రాజకీయ లబ్ధికోసం, పవన్ కళ్యాణ్ ని టార్గెట్ చేసి వైసీపీ నాయకులు మాట్లాడడం దారుణమన్నారు. అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా వ్యాఖ్యలను ఆయన ఖండించారు. జనసేన రాజమహేంద్రవరం ఇన్చార్జి అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనుశ్రీ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత విషయాలలో జరిగిన హత్యను కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. శవ రాజకీయాలు చేయటం ద్వారా లబ్ధి పొందాలన్నది వైసీపీకి మొదటి నుంచి అలవాటేనన్నారు. తండ్రి మరణాన్ని రాజకీయం చేసిన వ్యక్తి మాజీ సీఎం జగన్ అన్నారు. వారి కుట్ర రాజకీయాలను ప్రజలు ఈసడించుకోవడం వల్లే వారు 11 సీట్లకే పరిమితమై ఇంటివద్ద కూర్చున్నారన్నది మరచిపోయారని మండిపడ్డారు. కందుకూరులో జరిగిన హత్యకు కుల రాజకీయ ముసుగు వేసి, లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. మంత్రిగా ఉండగా నోరు పారేసుకున్న సంబరాల రాంబాబు ఓడిపోయి ఇంటి దగ్గరకూర్చున్న తన వైఖరి మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రిగా తన శాఖ గురించి ఏనాడు మాట్లాడని రాంబాబు అధికారంలో ఉన్నప్పుడు, అధికారం కోల్పోయాక కూడా తమ అధినేత పవన్ కళ్యాణపై నోరు పారేసుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బుద్ధితెచ్చుకుని కుట్ర రాజకీయాలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ జక్కంపూడి రాజా ఎంత మంది కాపులకు న్యాయం చేశారని ప్రశ్నించారు. ఒక్క పేద కాపును కూడా విదేశీ విద్యకు పంపలేకపోయారన్నారు. వంగవీటి బ్రాండ్ నేమ్ నరేంద్ర ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. పవన్ కళ్యాణ్ ను ఏ1గా పెట్టాలని వైసీపీ నేతలు డిమాండు చేయడాన్ని తప్పుపడుతూ రాష్ట్రంలో ఏ1 అంటే జగనే గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. సూర్యుడిపై ఉమ్మి వేయాలని చూస్తే అది మీ నెత్తిమీద పడుతుందని గుర్తించుకోవాలన్నారు. వైసీపీ చేస్తున్న కుల రాజకీయాలు, కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, వైసీపీ నేతలను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. విలేకరుల సమావేశంలో గంటా స్వరూప, వైవీడీ ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ. గుణ్ణం శ్యాం, విన్నా వాసు, తొర్లపాటి షాలిని, గౌతమి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



వైద్యులు నిర్లక్ష్యం తో బాలింత మృతి చెందిందని

ఆసుపత్రి వద్ద..

# ఆందోళన

**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 21 :** పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యంతో పులగుజ్జుల శ్రీదుర్గా అనే బాలింత మృతి చెందిందని మృతురాలి బంధువులు పిఠాపురం ఆసుపత్రి వద్ద మంగళవారం మధ్యాహ్నం ఆందోళన చేపట్టారు, మృతురాలి సోదరి వేమగిరి సత్య లత వివరాల ప్రకారం అక్టోబరు 13 మంగళవారం నాడు పులగుజ్జుల శ్రీ దుర్గ అనే గర్భిణీని మొదటి కాన్పు కోసం పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చేర్పించామని, 14వ తేదీ నాడు సాధారణ కాన్పు జరిగి ఆడ శిశువుకి జన్మనిచ్చిందని, ప్రసవ సమయంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోనే శ్రీ దుర్గా అపస్మారక స్థితిలోకి చేరుకుందని వైద్యులు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుతూ హుటాహుటిన కాకినాడ పెద్దాసుపత్రికి తరలించాలని చెప్పడంతో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో లేక ప్రైవేట్ ఆంబులెన్స్ పై కాకినాడ ప్రభుత్వాసుపత్రికి బాలింత సహా శిశువుని తరలించినట్లు తెలిపారు, 15వ తేదీ తెల్లవారుజామున పరిస్థితి విషమించి బాలింత (శ్రీ దుర్గా) మరణించినట్లు వైద్యులు తెలిపారన్నారు, పూర్తి ఆరోగ్యవంతురాలుగా ఉన్న తన సోదరురాలిని పిఠాపురం ప్రభుత్వాసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంతో చంపేసారంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ప్రాంగణంలో కన్నీరు మున్నీరుగా విలపించారు, జన్మించిన శిశువు యొక్క కన్ను మరియు చెయ్యి పనిచేయట్లేదు అని బలవంతంగా నొక్కి ప్రసవం చేయడం వల్ల బిడ్డ ని కూడా జీవచ్ఛవం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు, ఎటువంటి అనారోగ్య కారణాలు లేకపోయినా సులభమైన ప్రసవం జరిపేందుకు తీవ్రమైన నిరీక్షణ చేశారని సాధారణ ప్రసవం కోసం గర్భిణీ ని తీవ్రంగా నలిపేశారని అందుమూలంగా పరిస్థితి వికటించి మరణించిందని, పెద్ద ఆపరేషన్ చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని తల్లి శిశువు బ్రతికి ఉండేవారని వాపోతూ ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బందిపై విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ పిఠాపురం పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు,పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చారు, ఈ విషయంపై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాతను వివరణ కోరగా ప్రసవం సమయంలో గర్భిణీ సహకరించలేదని ప్రసవం అనంతరం గర్భసంచి మూసుకోక పోవడం వలన రక్తస్రావం జరుగుతుండడం గమనించి తమ వద్ద ఉన్న రక్తాన్ని ఎక్కించామని అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించామని తెలిపారు.



మృతురాలు పులగుజ్జుల శ్రీ దుర్గా ఫైల్ ఫోటో..



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఘనంగా హాస్యనట చక్రవర్తి రాజబాబు 89వ జయంతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** ప్రముఖ హాస్యనట చక్రవర్తి రాజబాబు 89 వ జయంతి గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజబాబు తమ్ముడు బాబి ఆధ్వర్యాన ఆయన మిత్ర బృందం రాజబాబుకు ఘన నివాళులర్పించారు. రాజమహేంద్రవరం వాస్తవ్యులు పుణ్యమూర్తుల ఉమామహేశ్వరరావు, వెంకట రవణమ్మ దంపతుల మొదటి సంతానంగా రాజబాబు 1936 అక్టోబరు 20న నరసాపురంలో జన్మించారు. రాజబాబు 1960లో సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 1982 వరకు 550 చిత్రాలలో నటించి తన హాస్యం ద్వారా ఎన్నో అవార్డులు అందుకుని అభిమానుల హృదయాలలో చిర స్థాయిగా హాస్యనట చక్రవర్తిగా నిలిచిపోయారు. రాజబాబుకు ముగ్గురు తమ్ముళ్ళు చిట్టి బాబు, బాబి, అనంత్, ఐదుగురు చెల్లెళ్ళు శేష, లక్ష్మి, కుమారి, సుందరి, పద్మ. అందరూ హైదరాబాదులో స్థిరపడ్డారు. రాజబాబు సతీమణి లక్ష్మి అమ్ములు, కుమారులు నాగేంద్ర బాబు, మహేష్ బాబు.. పెళ్ళిళ్ళు చేసుకుని ఉద్యోగ రీత్యా అమెరికాలో సెటిల్ అయ్యారని, రాజబాబు ఆశీస్సులతో అందరూ వెల్ సెటిల్డ్ అని ఆయన తమ్ముడు బాబి తెలిపారు. రాజబాబు హైదరాబాదులో 47 సంవత్సరాల అతి చిన్న వయసులోనే 1983 ఫిబ్రవరి 14 న మన నుంచి దూరమయ్యారని, రాజబాబు చేసిన గుప్తదానాలు, మంచితనం, పంచిన హాస్యం అందరూ గుర్తు చేసుకుంటారని వక్తలు చెప్పారు. టీవీ చానల్స్ ద్వారా, ఆయన నటించిన పాత సినిమాల ద్వారా ఆయన హాస్యం అందరికీ పంచుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా అనే మూడు అక్షరాలు ఉన్నంత కాలం ఆయన మనకు చిరంజీవే. కార్యక్రమంలో రాజబాబు మిత్ర బృందం ముసిని వెంకటేశ్వరరావు (బాబులు), రాజబాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, కట్టా చంద్రరావు, బొమ్ముల సత్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కంబాల కు సుమన్ టీవీ సనాతన ధర్మ ప్రచారక్ అవార్డు



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 21 :** సనాతన ధర్మ విస్తరణ సేవలో అపూర్వమైన కృషి అందించినందుకు గాను విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావుకి సుమన్ టీవీ బిల్డర్ అవార్డులో భాగంగా సనాతన ధర్మ ప్రచారక్ అవార్డు లభించింది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నోవోటెల్ లో జరిగిన కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీ హనుమత్ రావు, ప్రముఖ హీరోయిన్ శ్రీయ , మెదక్ ఎంపీ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదగా అవార్డును కంబాల శ్రీనివాసరావు అందుకున్నారు. సందర్భంగా కంబాల శ్రీనివాసరావుని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమన్ టీవీ నుంచి సనాతన ధర్మ ప్రచార సేవక్ అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఇటీవలే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులు మీదగా జీ న్యూస్ ఛానల్ నుంచి అచీవ్ మెంట్ అవార్డు, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్ చేతులు మీదగా రాజ్ న్యూస్ తెలుగుఛానల్ ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం జరిగిందన్నారు. జగ్గంపేట, రంపచోడవరం, రాజానగరం మూడు నియోజకవర్గల్లో పురాతన ఆలయల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణానికి, విద్య, వైద్య ఆర్థికపరంగా కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆపదని తన వద్దకు వచ్చిన వారికి లేదనకుండా సహాయం చేస్తున్నానన్నారు. రామసేన సంస్థ ద్వారా ఏ ఆధారం లేని 200 మంది పేదలకు ప్రతినెలా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నానన్నారు. ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కృత్రిమ ప్రమిదలు తో కుమ్మరులకు ఉపాధి కరువు



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 21 :** దీపావళి అంటేనే దీపాల కాంతులతో వెలిగిపోతూ జరుపుకునే పండుగ . ఈ పండుగలో ప్రత్యేకంగా ప్రమిదలతో దీపారాధన చేసి లక్ష్మీదేవిని పూజిస్తారు అయితే ఈ దీపావళి పండుగ వచ్చిందంటే కుమ్మరి వృత్తిదారులకి ఒకప్పుడు చేతినిండా పని ఉండేది, పాశ్చాత్య పోకడల మూలంగా అనాదిగా వస్తున్న మట్టి ప్రమిదల వాడకం బాగా తగ్గిపోయింది గతంలో దీపాలను మట్టి ప్రమిదల్లోనే వెలిగించేవారు, తప్పనిసరిగా ప్రతి దీపావళికి కొత్త ప్రమిదలు కొనుగోలు చేసి వాటిలో దీపాలను వెలిగించేవారు రాను రాను దిగుమతులు పెరిగి ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న కృత్రిమ ప్రమిదలు వాడకం పెరిగింది రాజస్థాన్ కలకత్తా నుండి వస్తున్న ప్రమిదలను మార్కెట్లో విరివిగా వినియోగదారులు కొంటున్నారని మట్టి ప్రమిదలకు ఆదరణ కరువైందని పిఠాపురం పట్టణానికి చెందిన కుమ్మర వృత్తిదారుడు బిళ్ళకుర్తి వీర్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్లాస్టిక్, పింగాణి ఎలక్ట్రిక్ ప్రమిదలకు ఎక్కువ గిరాకీ ఉంటుందని ప్లాస్టిక్, పింగాణి రాకతో మట్టి కుండలు, మట్టి పాత్రల వినియోగం కూడా ప్రజలు పూర్తిగా మానేశారని, కులవృత్తి అయిన కుమ్మరి పనికి ఆదరణ లేకపోవడంతో తమ కులంలో నేటి యువతరం వివిధ ఉద్యోగ ఉపాధిలలో స్థిరపడేందుకు మక్కువ చూపుతున్నారని తెలిపారు. ఎండనక వాననక కష్టపడి చేసిన ప్రమిదలు అమ్మితే కనీసం కూలి కూడా గిట్టుబాటు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకప్పుడు దీపావళి అంటే ఎక్కువగా ప్రమిదలు అమ్ముడు అయ్యేవి కానీ ఇప్పుడు పెద్దగా వ్యాపారం ఉండట్లేదు ఎండనకా వాననక కష్టపడి తయారుచేసి మార్కెట్ కి తెచ్చే అమ్మితే కూలి డబ్బులు కూడా కట్టడం లేదు, కుమ్మర పనికి ఆదరణ కరువైంది.



**– బిళ్ళకుర్తి వీర్రాజు,**
కుమ్మరి వృత్తిదారుడు
పిఠాపురం.

హిందూ ధర్మం ప్రకారం మట్టి దీపం లక్ష్మీ నారాయణ స్వరూపంగా భావిస్తారు, వేదానుసారం మట్టి ప్రమిద దీపానికి ప్రాముఖ్యత కలదు మట్టి ప్రమిదను శుభ్రపరిచి బొట్టుపెట్టి ఆవు నేతితో దీపారాధన చేయడం శ్రేష్టకరం మరియు శుభదాయకం, ఎలక్ట్రిక్ ప్రమిదలు పింగాణీ ప్రమిదలు ఉపయోగించడం వలన ఫలితం ఉండదు అవి అలంకరణ ప్రాయంగా మాత్రమే ఉంటాయి.



**– కైతేపల్లి దత్త కుక్కుటేశ్వర రాజ కుమార్ శర్మ**
(శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు)

## తణుకు గవర్నమెంట్ హాస్పిటల్ కార్మికులు తమ వేతన, పిఎఫ్ బకాయిలు చెల్లించాలని కోరుతూ సమ్మె





**తణుకు (మనసులోమాట) అక్టోబర్21 :** తణుకు గవర్నమెంట్ హాస్పిటల్ కాంటాక్ట్ పారిశుధ్య కార్మికులు తమ మూడు నెలల వేతనబాకాయిలు చెల్లించాలని, 41 నెలల పిఎఫ్ బాకాయి సొమ్ము కార్మికుల పిఎఫ్ ఖాతాల్లో జమ చేయాలని,తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి 150 పడకల స్థాయి కనుగుణంగా కనీసం మరో 50 మంది పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరుతూ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారు. అధికారులు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయకుండా మున్సిపల్ వర్కర్స్ తో హాస్పిటల్ పారిశుధ్య పనులు నిర్వర్తింపచేయడం దురదృష్టకరమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు.41 నెలలుగా కార్మికుల పి.ఎఫ్ సొమ్ము కట్టకుండా కార్మికుల సొమ్ము దోచుకుంటున్న ఫస్ట్ ఆబ్జెక్ట్ కాంట్రాక్టరుకు వైద్య,ఆరోగ్య శాఖాధికారుల బిల్లులు ఎలా మంజూరు చేశారని భీమారావు ప్రశ్నించారు. వందల కోట్ల రూపాయల పి. ఎఫ్ సొమ్ము అవినీతి జరిగిందని మొత్తుకుంటున్న సదరు కాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోరని కార్మికులకు ఎందుకు న్యాయం చేయరని భీమారావు ప్రశ్నించారు. కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ నిరసన తెలిపేందుకు కార్మికులు సమ్మెకు పూనుకున్నారన్నారు.ప్రభుత్వం కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపకపోతే భవిష్యత్ లో జిల్లా వ్యాపితంగా నిరవధిక సమ్మెకు వెనుకాడబోరని హెచ్చరించారు.తదనంతర పరిమణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించ వలసివుంటుందన్నారు. సమ్మెకు ఏపీ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మాని పుష్పలత, ఎం. బేబి, భారతి, వెంకటలక్ష్మి ప్రసన్న, హైమావతి,డి. శ్రీనివాస్, చింతాలు, పి.రామారావు, సీహెచ్ మంగమ్మ, పి. విజయలక్ష్మి, రేణుక, వి. సూరమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

## రేషన్ బియ్యం... సరిహద్దులు దాటుతుంది

### పవన్ కళ్యాణ్ ఈ దందా పై పోరాటం చేసినా కానరాని ఫలితం - పట్టించుకోని అధికారులు

**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబర్ 21:** రేషన్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతుంది. లబ్ధిదారులకు దొడ్డ బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలనే ప్రభుత్వ సదుద్దేశం అక్రమార్కుల పాలిట వరంలా మారింది. డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో ముఖ్య పట్టణం అమలాపురం, ముమ్మిడివరం గేట్ సెంటర్లోని శ్రీ లలితా రైస్ స్టోర్స్ పై సివిల్ సప్లై అధికారులు మరియు సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ కడలి ఈశ్వరి మంగళవారం తనిఖీ లు చేశారు. ఏడు బస్తాలు పిడిఎస్ రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. కొందరు అక్రమార్కులు సన్నబియ్యాన్ని సరిహద్దులు దాటిం చి సొమ్ము చేసుకుంటున్నారు. కేజీకి రూ.20 నుంచి రూ.25 ఇచ్చి లబ్ధిదారుల నుంచి కొనుగో లు చేస్తున్న దళారులు కాకినాడ పోర్ట్, అలానే హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నా రు. సన్నబియ్యం భారీగా అక్రమ రవాణాకు గురవుతున్నా... అధికారులు కనీసం పట్టించు కోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

**మారని అక్రమార్కుల తీరు:**
ఉచిత బియ్యం పంపిణీలో భాగంగా ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. దీంతో ప్రతి ఒక్కరూ రేషన్‌షాపుల్లో బియ్యం తీసుకుంటున్నారు. ఈ బియ్యాన్ని ఇంటి అవసరాలకు వినియోగించకుండా అమ్మితే రేషన్?కార్డు రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా హెచ్చరించింది. అయినా కొందరు వాటిని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్?లో విక్రయిస్తున్నారు. మొదట్లో వీటి విక్రయాలు కాస్త తగ్గగా, నెల రోజులుగా దందా మళ్లీ మొదలైంది. కొందరు దళారులు ఉమ్మడి జిల్లాల్లోని కాకినాడ, కోనసీమ లోని అమలాపురం, ముమ్మిడివరం, ఐ. పోలవరం, కాట్రేనికోన లాంటి ప్రాంతాల్లో మధ్యతరగతి లబ్ధిదారుల నుంచి సన్న బియ్యం సేకరించి, మహారాష్ట్రలోని సిరోంచ ప్రాంతానికి తరలిస్తున్నారు.

**పవన్ కళ్యాణ్ కి తలనొప్పి గా మారిన అక్రమ బియ్యం:**
గత ప్రభుత్వం లో అక్రమ బియ్యం రవాణా జరుగుతుందని పెద్ద ఎ త్తు న





పోరాటం చేసిన పవన్ కళ్యాణ్ కి ప్రస్తుత ప్రభుత్వం లో జరుగుతున్న రేషన్ అక్రమ దందా తీరు తలనొప్పిగా మారుతుంది రాష్ట్రంలో కీలకంగా మారిన రేషన్ మాఫియాను అరికట్టేందుకు.. జనసేన ప్రయత్నిస్తోంది. పౌరసరఫరాల శాఖ ఈ పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలోనే ఉన్న నేపథ్యంలో దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కాకినాడ పోర్టులో గత ఏడాది పర్యటించిన పవన్ కల్యాణ్.. సీజ్‌దిషిప్ అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ నాయకుల మాటల్లో వినిపిస్తున్నాయి. అదేసమయంలో రేషన్ మాఫియాలో పెద్దల హస్తం ఉండడం.. తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతున్న తీరు కూడా ఇబ్బందిగానే ఉంది.

**అడ్డుకట్ట పడేనా:**
ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలు రేషన్ మాఫియా ఆగడాలను బహిర్గతం చేస్తున్నాయి. గతంలో దొడ్డ బియ్యం రవాణాను అడ్డుకునేందుకు అటు పోలీసులు, ఇటు పౌరసరఫరాల శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, విజిలెన్స్ వేర్వేరుగా తనిఖీలు చేపట్టేవి. ప్రస్తుతం సన్నబియ్యం ఇస్తుండటంతో వీటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిందనే ఉద్దేశంతో ఈ బృందాలు రిలాక్స్? అయ్యాయి. తిరిగి అక్రమ దందా జోరందుకుంటున్న నేపథ్యంలో సంబంధిత విభాగాలు నిఘా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే తనిఖీలు చేపడితేనే అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

**ఇళ్ల వద్ద కొనుగోలు:**
దళారులు ఇంటింటికీ వెళ్లి సన్నబియ్యం సేకరిస్తున్నారు. రేషన్‌కార్డుదారులు కొందరు సన్నబియ్యం రేషన్ దుకాణాల వద్దే విక్రయించేస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. గతంలో బియ్యం పంపిణీ చేసినప్పుడు కిలోకు రూ.15 నుంచి రూ.20 చొప్పున లబ్ధిదారులు వ్యాపారులకు విక్రయించేవారు. ఇప్పుడు సన్నబియ్యం కావడంతో కిలో రూ.25 నుంచి రూ.30 వరకు అమ్ముతున్నారు. ఉమ్మడి జిల్లాల్లో ప్రతి నెలా వస్తున్న కోటాలో దాదాపు 20–30 శాతానికి పైగా పక్కదారి పట్టేలా వ్యాపారులు చూస్తున్నారు. ఇలా తమ దందాను సిద్ధం చేసుకున్నారు. పల్లెలు, పట్టణాల నుంచి సేకరించిన సరకును కొందరు ఇళ్లలో నిల్వ చేసుకుంటున్నారు. అర్ధరాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా ఆటోల్లో, లారీ లలో సరిహద్దులు దాటి మహారాష్ట్ర తరలించేస్తున్నారు.



## ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా

### సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు (మనసులో మాట)అక్టోబర్ 21 :** నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో 49 మంది బాధితులకు రూ.22.44 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి దుర్గేష్ పంపిణీ చేశారు.ఇప్పటివరకు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 437 మందికి రూ.3.32 కోట్ల లబ్ధి చేకూర్చాం అని మంత్రి దుర్గేస్ అన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారు అని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వారం భావిస్తున్నాను అని తెలిపారు.పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ భరోసా అనేది ఎంతో సహాయపడుతుంది అని వెల్లడించారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించడంలో మంత్రి కందుల దుర్గేష్ ఎప్పుడు ముందుంటారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గంలోని మండలాల పలు గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి కందుల దుర్గేష్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం ఆధునీకరణకు నిధులు ఇస్తాం..

### - ఎమ్మెల్యే దాట్ల హామీ



ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 21: ముమ్మిడివరం లో గల శెట్టి బలిజ కళ్యాణ మండపం ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తామని ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుత్తుల సాయి ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు మంగళవారం మురముళ్ళలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలిసి కళ్యాణ మండపం ఆధునీకీకరణకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే దాట్ల సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే తాను కళ్యాణ మండపాన్ని సందర్శిస్తానని, అవసరమైన నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. గతంలో దొమ్మేటివారిపాలెంలో నిర్మించిన కళ్యాణ మండపానికి కూడా తన వంతు స్వయంగా రూ. ఐదు లక్షలు సమకూర్చానన్నారు. ఎమ్మెల్యేను నాయకులు దుస్సాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో కట్టా సత్తిబాబు, గుబ్బల శంకర్ దాస్, రెడ్డి సుధీర్, సాన బోయిన చంటి, బొక్కా కృష్ణ, రెడ్డి సుబ్బారావు, సానబోయిన సోమయ్య తదితరులు ఉన్నారు.

## కూటమిలో విబేధాలు అన్న వార్తలకు మంత్రి కందుల దుర్గేష్ చెక్

- కూటమి కలిసే ఉంటుంది.. కూటమి మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే సహించమని హెచ్చరిక
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (మనసులోమాట) అక్టోబర్ 21:** నిడదవోలులో కూటమి మధ్య ఎలాంటి తారతమ్య బేధాలు లేవని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. కూటమి అంతా ఒకేతాటిపై నిలబడి ఉందని ఘంటాపథంగా తెలిపారు. నామినేటెడ్ పోస్టుల విషయంలో ప్రతి మండలంలోని కూటమి నాయకులు చర్చించుకున్న అనంతరమే లోతుగా అధ్యయనం చేసి అందరికీ సముచితమని అనుకున్నాకే ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమిలో విబేధాలు సృష్టించేలా కొన్ని ఛానళ్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాయన్నారు. కూటమిలో వైషమ్యాలు సృష్టిస్తూ వక్రీకరిస్తున్నారని అన్నారు. కూటమిలో విభేదాలు సృష్టించాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి కలిసే ఉంటుంది..కలిసే ఉండి బుద్ధి చెప్తామని స్పష్టతనిచ్చిన మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా కూటమిలో విబేధాలు అన్న వార్తలకు చెక్ పెట్టారు. కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు వాస్తవాలు తెలుసుకోకుండా అనవసర దుష్ప్రచారాలకు తెరతీయడం మంచి పద్ధతి కాదని, సామాజిక బాధ్యతతో కథనాలు రాస్తే, ప్రసారాలు ప్లే చేస్తే ఎవరైనా హర్షిస్తారని పేర్కొన్నారు. వ్యక్తిగత విద్వేషాలు రెచ్చగొట్టేలా, పార్టీల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కుట్రపూరితంగా, అక్కసుతో వార్తాకథనాలు రాయడం సరికాదన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప


### సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన

# వైద్య శిబిరం ఫలితంగా ప్రాణ రక్షణ

**ప్రజా సేవే తన ధ్యేయం ప్రజలతో ఆత్మీయ బంధం**
**కొనసాగిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**
**శస్త్రచికిత్స చేయించుకున్న బాలుడిని ఫోన్ లో**
**పరామర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.**
**ధర్మవరం ప్రజలకు ఏ ఆపదొచ్చినా నేనున్నానని మరువకండి.**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.**



**తాడిమర్రి, అక్టోబర్ 21 (మనసులో మాట):** ధర్మవరం ప్రజలు తనను ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో గెలిపించారని, వారికి ఏ ఆపదొచ్చినా తాను అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా కల్పించారు. తాడిమర్రి మండలం పిన్నదరికి చెందిన సాకే విగ్నేష్ ను మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు పరామర్శించారు. సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పిన్నదరి గ్రామానికి చెందిన సాకే విగ్నేష్ (3 సంవత్సరాలు) అనే బాలుడికి గుండె సంబంధిత అత్యవసర చికిత్స అవసరం ఉండటంతో, మంత్రి చొరవతో తిరుపతి శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ కేర్ సెంటర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం బాలుడు విజయవంతంగా శస్త్రచికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం పిన్నదరి గ్రామానికి వెళ్లి బాలుడి కుటుంబాన్ని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాబు ఆరోగ్యం క్షేమంగా ఉందని మంత్రి కి నివేదించారు. అనంతరం మంత్రి వెంటనే ఫోన్ కాల్ ద్వారా బాలుడు అతని తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా వారికి ఎన్డీఏ కార్యాలయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ బాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ రాసిన లేఖను ఆ కుటుంబానికి అందించారు . లేఖలో మంత్రి ఇలా పేర్కొన్నారు... మీ బాబు సాకే విగ్నేష్ తిరుపతి లోని శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ కేర్ సెంటర్ ఆసుపత్రిలో గుండె శాస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసుకుని డిశ్చార్జ్ చేయబడి మీ ఇంటికి చేరుకున్నారని శుభవార్త తెలుసుకొని నేను ఎంతో ఆనందించాను. నామీద నమ్మకంతో ధర్మవరం శాసనసభ్యుడిగా అవకాశం ఇచ్చిన మీకు ఎంత సేవ చేసినా అది ఉడతా భక్తి సాయమే మీ బాబు పరిపూర్ణ ఆరోగ్యంతో పది కాలాలపాటు సంతోషంగా ఉండాలని నా ఆకాంక్ష. మా సంస్కృతి సేవా సమితి మరియు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం మీకు ఎల్ల వేళలా వెన్నుదునుగా నిలుస్తాయి. మున్ముందు మీ కుటుంబం సంపూర్ణమైన ఆరోగ్యం ఆనందకర జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామ్మోహన్, ధర్మవరం రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, కూటమి నాయకులు విశ్వనాథ్, కేశవ నారాయణ, కిరణ్ కుమార్, సదా శివ, రమణ, రాజు, శ్రీనివాసులు, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణ కోసం పోలీసులు తమ విధులను నిర్వర్తిస్తారు

**వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప**



**ధర్మవరం అక్టోబర్ 21 (మనసులో మాట):** ప్రజాస్వామ్య రక్షణ కోసం అంకితభావంతో పోలీసులు తమ విధులను నిర్వర్తిస్తారని వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ ,టూ టౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు బాగానే గల అభారవీరుల స్తూపం వద్ద, అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ సిబ్బంది, సిఐల ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప మాట్లాడుతూ 1959లో భారత్, చైనా సరిహద్దుల్లో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. దేశం కోసం సమాజ బాధ్యత కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలిపారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం అంకితభావంతో పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రత పరిరక్షణ, పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని తెలిపారు. దేశంలో శాంతి భద్రతలో పోలీసు పాత్ర కీలక పాత్ర అయిందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అనుక్షణం శ్రమించి విధినిర్వహణలో ఇప్పటివరకు అసువులు బాసిన పోలీసుల అమరవీరులు త్యాగం మరువలేనిదని తెలిపారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి పోలీసులు ముందడుగు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ కేతన్న, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు, వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన

### మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



**పలమనేరు అక్టోబర్ 21( మనసులో మాట):** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటన ముగించుకొని బెంగళూరు నగరంలోని యలహంక లో నివాసముంటున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో గొట్లూరు విద్యార్థులు ప్రతిభ



**ధర్మవరం అక్టోబర్ 21 (మనసులో మాట)** అనంతపురం జిల్లా ఆర్డిటి గ్రౌండ్స్ లో ఈనెల 18వ తేదీ జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా హాకీ అండర్ 14, 17 బాల బాలికల విభాగంలో గొట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు నలుగురు ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ జగన్నాథం ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అండర్ 14 లో టి. హేమా ఎనిమిదవ తరగతి, అండర్ 17 లో కుమార్. పదవ తరగతి, వంశీ (స్టాండ్ బై). పదవ తరగతి, అండర్ 17 లో స్వాతి, ప్రేమలత పదవ తరగతి, ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ విద్యార్థులు ఈనెల 27 నుండి జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల కమిటీ, పాఠశాల హెడ్మాస్టర్ జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీలేరులో వర్షం



పీలేరు పట్టణం **అక్టోబర్ 21 (మనసులో మాట):** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో మంగళవారం జరిగిన వారపు సంత వర్షంతో దారులు బురదమయం అయ్యాయి. షెడ్లు లేకపోవడంతో వ్యాపారులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.. పీలేరు పంచాయతీకి వారపు సంత వలన ఏడాదికి రూ. 30 లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది. అయితే కనీసం రేకుల షెడ్లు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు వ్యాపారులు బురద పక్కనే కూరగాయలు పెట్టుకొని విక్రయాలు సాగిస్తున్నారు. అధికారులు చొరవ తీసుకొని వ్యాపారులకు, కొనుగోలుదారులకు సౌకర్యంగా ఉండేలా షెడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


## ఎమ్మెల్యే కి పలువురు దీపావళి శుభాకాంక్షలు

**పలమనేరు అక్టోబర్ 21 ( మనసులో మాట):**ఎమ్మెల్యేకు పలువురు శుభాకాంక్షలు:దీపావళి పండుగను పురస్కరించుకొని పలువురు అధికారులు, నాయకులు ఎమ్మెల్యేను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాణిపాకం ఆలయ చైర్మన్ మణి నాయుడు ఎమ్మెల్యేను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్, సిఐలు మురళీమోహన్, ప్రసాద్, పరశురాముడు, ఎస్సై లోకేష్ రెడ్డి తదితరులు పుష్పగుచ్చాలను అందించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజలు రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధం కేతిరెడ్డి అవినీతి, దౌర్జన్యాలపై బిజెపి ఫైర్

**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై బిజెపి ఆగ్రహం 2.0కే పరిమితం చేసి ముగిస్తాం!**
**అవినీతిలో పుట్టిన పార్టీ వైయస్సార్సీపి పార్టీ**
**39 రోజుల్లో ఓటమి కేతిరెడ్డిపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం బిజెపి నాయకులు**
**ప్రజల ఆగ్రహం ముందు వైసీపీ నాయకత్వం నామరూపం లేకుండా పోతుంది.**
**వైసీపీ 2.0తోనే ధమాల్: 3.0 కలలు కల్లలే!**
**బెదిరింపులకు భయపడేవారు లేరు: వైసీపీకి భవిష్యత్ లేదు, బీజేపీ హెచ్చరిక**
**నా భూమిని దౌర్జన్యంగా కేతిరెడ్డి దోచుకున్నారు బాధితులు బీరే సోమశేఖర్**
**భూదోపిడీ, అక్రమాలు: కేతిరెడ్డి దౌర్జన్యాలపై బాధితుడు బీరే సోమశేఖర్ ఆవేదన**



**ధర్మవరం, అక్టోబర్ 21 ఱమనసులో మాట):**నీ బెదిరింపులు దౌర్జన్యాలు అక్రమాలకు చెక్ పెట్టాలనే ప్రజలు గత ఎన్నికలలో గుణపాఠం చెప్పారు.. ఇప్పుడు 3.0 అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నావ్.... మిమ్ములను 2.0 కే పరిమితం చేసి మీకు రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకోకపోవడం మీ అజ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పై బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు. మంగళవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, తాడిమరి మండల అధ్యక్షులు రామ్మోహన్, పోతుకుంట రాజు, న్యాయవాది చంద్రమౌళి, ముత్యాల గౌడ్, భక్తవత్సల నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ 3.0 అంటూ తనను ఓడించిన ప్రజలపై అధికారం తీర్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నారని అయితే మీ అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు , దోపిడీలను చూసిన ప్రజలు మిమ్ములను 2.0 కే పరిమితం చేసి రాజకీయ సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నే కాకుండా వ్యాప్తంగా అటు పార్టీ పరంగా, రాజకీయపరంగా గుర్తింపు ఉన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ను సత్య అంటూ సంబోధచడం నీ రాజకీయ అవివేకానికి ఇంతకంటే నిదర్శనమేముందన్నారు. 39 రోజుల్లో నే ఈ ప్రాంతానికే పరిచయం లేని సత్య కుమార్ యాదవ్ నీ పైన పోటీ చేసి గెలవడం చూస్తుంటే నీ పైన ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో ఇంతకంటే నిదర్శనం ఏముందంటూ వారు పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేసి అభిమానం పొందాలి కానీ నీలాగా ఓడించిన ప్రజలపై ప్రతీకరం తీసుకోవడానికి మూడోసారి గెలుస్తానని పేర్కొనడం మీ అహంకారానికి ఇంతకంటే నిదర్శనం ఏముందన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఎన్ని అక్రమాలకు పాల్పడలేదు... కనిపించిన ఖాళీ స్థలాలన్నీ నొక్కేసావు. ఆర్థికంగా అట్టడుగున ఉన్న నీవు ప్రజల సొమ్మును దోచేసి దాదాపు 5వేల కోట్లకు పడగలెత్తావ్... నీలాంటి అవినీతిపరున్ని మళ్ళీ రానిస్తే ధర్మవరం అతలాకుతలమే నన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరంలో అందులోనూ మీకు భవిష్యత్తు లేదని విషయాన్ని నిర్ధారించుకున్న మీ పార్టీ వారే ధర్మవరం వైసీపీ టికెట్ కోసం ఇప్పటికే పావులు కదుపుతున్నారు విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలపై చిన్నచూపు చూడడమే కేతిరెడ్డి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. తన పక్కన బీసీలు కూర్చుంటే అవమానకరంగా భావించే కేతిరెడ్డి కి మాట్లాడే హక్కు లేదన్నారు. గత ఐదేళ్లలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి చూస్తే అంతా అవినీతి, అక్రమాలు, భూ దందాలు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులేనన్నది అందరికీ తెలిసిందే అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ అవినీతికి తావు లేకుండా ధర్మవరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి ధర్మవరం అభివృద్ధికి మంత్రి కృషి చేస్తుంటే వాటిని ఓర్వలేక వైసిపి విమర్శలకు దిగడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగితనం తగ్గించడం కోసం పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలను సైతం తీసుకొచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్న ఘనత సత్యకుమారిదేనన్నారు. అభివృద్ధి చేస్తున్న మంత్రికి అండగా నిలవాల్సింది పోయి విమర్శలు చేయడం వైసిపి దిగజారుడు విధానానికి నిదర్శనమన్నారు. వైసిపి కల్తీ మద్యం తయారు చేయించి వాటిని కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నించడం మీ అధికార ఆకాంక్షకు నిదర్శనమన్నారు. నా భూమిని దౌర్జన్యంగా లాక్కొని అక్రమ కేసులు బనాయించారు... బాధితుడు బీరే సోమశేఖర్ బత్తలపల్లి లోని తనకు చెందిన రూ. 20 కోట్లు విలువ చేసే 7 ఎకరాల భూమిని కేతిరెడ్డి, ఆయన అనుచరులు దౌర్జన్యంగా లాక్కున్నారని బాధితుడు బీరే సోమశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేతిరెడ్డికి ఆయన అనుచరులకు నా గోడు,మా కుటుంబసభ్యుల గోడు తగిలే గత ఎన్నికలలో ఘోరమైన ఓటమిని చవిసూరన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే గుణపాఠం తప్పదని ఆయన జ్యోస్యం చెప్పారు. కేతిరెడ్డి నా భూమి కాజేయలేదని చెబితే బహిరంగ చర్చ కు సిద్ధమని సవాల్ విసిరారు.ఆఖరుకు స్మశాన స్థలాన్ని దోచుకున్న నిన్ను ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

### న్యాయమైన సమస్యలను సంబంధిత

## శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరిస్తాం



**ధర్మవరం అక్టోబర్ 21 (మనసులో మాట):** రెవెన్యూ డివిజన్లో న్యాయమైన సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అమలు అవుతున్న వివిధ ఎస్సీ అండ్ ఎస్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలను సమీక్షించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, అట్రాసిటీ, నివారణ చట్టం, విద్యా, ఉపాధి సంబంధిత సంక్షేమ పథకాలు, ఎస్సీ ఎస్టీ గ్రామాలలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతి గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది

**వన్ టౌన్, టూ టౌన్ సిఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప.**



**ధర్మవరం అక్టోబర్ 21 (మనసులో మాట):** రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందని వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, రిటైర్డ్ కంటి వైద్యాధికారి, జిల్లా అంతత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రక్త బంధం ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా గండా వెంకటేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ రక్తదానం పెట్టుట మాకెంతో సంతోషాన్ని తృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 82 మంది తమ రక్తాన్ని దానం చేయడం నిజంగా ఎంతోమందికి పునర్జన్మ ఇస్తుందని తెలిపారు. అనంతరం వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, రిటైర్డ్ కంటి వైద్యాధికారి సంకారపు నరసింహులు మాట్లాడుతూ కన్నా వెంకటేష్ కొన్ని సంవత్సరాలుగా ఈ రక్తదాన శిబిరాలను నిర్వహించుట, మామూలు సమయాల్లో రక్తం అవసరం ఉన్నవారికి తనదైన శైలిలో కృషిచేసి వందలాదిమందికి రక్తదానాన్ని ఇప్పించిన ఘనత కన్నా వెంకటేష్కి దక్కుతుందని తెలిపారు. అనంతరం కన్నా వెంకటేష్ను ప్రత్యేకంగా వారు అభినందించారు. అమరవీరుల దినోత్సవాల్లో ఇటువంటి రక్తదాన శిబిరం నిర్వహించుట మా పోలీస్ శాఖకు కీలక పాత్ర అవుతుందని తెలిపారు. రక్త బంధం ట్రస్ట్ కు ఏ సమయంలోనైనా పోలీస్ శాఖ అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ కార్యదర్శి రాధాకృష్ణ, సోనా మురళి, కౌన్సిలర్ కేత లోకేష్, రక్త బంధం ట్రస్టు కార్యదర్శి జయప్రకాష్ కోశాధికారి చంద్రశేఖర్ తోపాటు ఉదయ్ కుమార్, బాల చౌడయ్య ,నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గంలో రూ. 6.10 కోట్లతో 13 గ్రామీణ రహదారుల మంజూరు

**మంత్రి సత్య కుమార్ యాదవ్ అవిశ్రాంత కృషి ఫలితం మంత్రి నియోజకవర్గ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం అక్టోబర్ 21 (మనసులో మాట)** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అవిశ్రాంత కృషి, నాయకత్వం ఫలితంగా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మండలంలో రూ. 6.10 కోట్ల వ్యయంతో 13 గ్రామీణ రహదారుల నిర్మాణానికి పరిపాలనా మంజూరు జారీ అయింది అని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇది గ్రామీణాభివృద్ధికి, ప్రజల సౌకర్యానికి దోహదపడే ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది అని తెలిపారు. సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు అని తెలిపారు.. గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించి, పంచాయతీరాజ్ శాఖ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ మంజూరు సాధ్యమైంది అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 100 శాతము నిధులతో ఈ పనులు చేపట్టబడుతున్నాయి అని తెలిపారు. ఇది స్థానిక గ్రామాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా, ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుంది అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నేను నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. తాజా మంజూరు ద్వారా ధర్మవరం మండలంలోని గ్రామాల రవాణా సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి అని తెలిపారు. మంజూరు వివరాలు తెలుపుతూధర్మవరం మండలం గ్రామ పంచాయతీలో 7 రహదారులు, మొత్తం రూ. 3.50 కోట్ల వ్యయంతో మంజూరు. ఇందులో – పోతునాగేపల్లి, కనంపల్లి, కత్తె కొట్టాల, వంటి ప్రాంతాల్లో బీటీరోడ్ల నిర్మాణం ఉంది. ప్రతి పని దాదాపు 0.80 కి.మీ. పొడవు, 50 లక్షల రూపాయల వ్యయంతో రూపుదిద్దుకోనుంది అని తెలిపారు.మరో 6 రహదారులు, మొత్తం రూ. 2.60 కోట్ల వ్యయంతో మంజూరు. చింతలపల్లి, వసంతపురం వంటి గ్రామాల్లో వీటి రోడ్లు చేపట్టబడుతున్నాయి అని తెలిపారు.మొత్తం 13 పనులు, 5.60 కి.మీ. పొడవు, రూ. 6.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తాయి అని తెలిపారు. ఈ పనులు ధర్మవరం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలు – చింతలపల్లి, వసంతపురం మొదలైనవాటికి చెందినవి అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేసినట్లు వారు తెలిపారు

# యాసిడ్ తాగించిన భర్త



మదనపల్లి క్రైమ్ **అక్టోబర్ 21 (మనసులో మాట)** :: ఇల్లు ఖాళీ చేయాలని మహిళపై ఒత్తిడి తీసుకొచ్చి దాడి చేసి ఆసిడ్ తాగించడంతో ఆమె మృతి చెందిన ఘటన మదనపల్లి పట్టణంలో సోమవారం రాత్రి జరిగింది. మృతురాలి కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పట్టణంలోని శేషప్ప తోటకు చెందిన వెంకటరమణ, శశికళ (55) దంపతులు 20 ఏళ్ల క్రితం విడిపోయి వేరువేరుగా ఉంటున్నారు. వెంకటరమణ బీఎస్ఎఫ్లో పనిచేసి పదవీ విరమణ అనంతరం చెన్నైలోని ఓ సంస్థలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. శశికళ స్థానికంగా ఉన్న ఇంట్లోనే నివాసం ఉంటుంది. ఈ నెల 6న శశికళ ఇంట్లో ఒంటరిగా ఉండగా వెంకటరమణ, అతని సోదరుడు రాజన్నతో కలిసి వచ్చి.. ఇల్లు ఖాళీ చేయాలని శశికళపై దాడి చేయడంతో పాటు ఆమె చేత బలవంతంగా ఆసిడ్ తాగించారు. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబ సభ్యులు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో మదనపల్లి పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండో పట్టణ పోలీసులు హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్పు చేసి విచారణ చేపట్టారు.

# జిల్లాలో విచ్చల విడిగా బెల్టు దుకాణాల ఏర్పాటు

**రాయచోటి అక్టోబర్ 21 మనసులో మాట):** మద్యం వ్యాపారంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోంది. ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి దుకాణాల కేటాయింపులో ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా లాటరీ పద్ధతిన కేటాయింపులు చేసింది. డిపాజిట్లతో పాటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుం, నెల వారీ మద్యం కొనుగోళ్లతో పాటు అదనపు లాభార్జనలో భాగంగా మద్యం అక్రమ అమ్మకాలు, నాసిరకం మద్యం విక్రయాలకు తెరలేపారు. అధికారుల ఉదాసీనతే ఇందుకు ప్రధాన కారణమన్నది స్పష్టమవుతోంది.నెలకు రూ.1.60 కోట్ల వసూళ్లు జిల్లాలో 8 ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 124 మద్యం దుకాణాలు, 11 బార్లు ఉన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఒక్కో దుకాణం నుంచి అధికారులకు రూ.40 వేలు నెల వారీ అందుతుండగా పోలీసు స్టేషన్లకు రూ.30 వేలు, తనిఖీలకు వచ్చే స్క్వాడ్ బృందాలకు రూ.10 వేలు ముట్టజెపుతున్నట్లు సమాచారం. ఈ లెక్కన నెలకు సరాసరి రూ.1.60 కోట్ల మేర మద్యం దుకాణాల నుంచి అక్రమంగా



అధికారుల జేబుల్లోకి వెళ్తోంది. మామూళ్లు చేరుతున్నాయని చెప్పవచ్చు. మద్యం సిండికేట్లలో జిల్లాలోని కొందరు ప్రజా ప్రతినిధులు లైసెన్సుదారుల నుంచి బినామీల పేర్లపై వాటాలు తీసుకోవడం, రాజకీయ ప్రమేయం ఉండడంతో మద్యం వ్యవహారంలో జరిగే అక్రమాలను అడ్డుకునే వారు కరవయ్యారనే విమర్శలు ఉన్నాయి.వైకాపా ఉదాసీనత... నేటి అక్రమాలకు ఆజ్యంవైకాపా ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీ వెనుక ముఖ్య నేతల హస్తం ఉండడంతో అప్పట్లో అక్రమాలపై ఉదాసీనంగా వ్యవహరించారు. ఎక్సైజ్, పోలీసు శాఖలు ఆడిందే ఆటగా దందా కొనసాగింది. కూటమి ప్రభుత్వంలో బయటపడిన నకిలీ మద్యం వ్యవహారంలోనూ అధికారుల ముడుపుల బంధమేనని తెలుస్తోంది. అక్రమ వసూళ్లకు కళ్లెం వేస్తేనే మద్యం విక్రయాల వ్యవహారం గాడినపడే అవకాశం ఉంది.ఊరూరా మద్యం అమ్మకాలు జిల్లాలో ఒక్కో దుకాణం పరిధిలో కనీసం 40 నుంచి 50 వరకు బెల్టు దుకాణాలు ఏర్పాటయ్యాయి. దుకాణదారులు బెల్టు నిర్వాహకుల నుంచి రూ.లక్షల్లో డిపాజిట్లు సేకరించి మద్యం సరఫరా చేస్తున్నారు. అనధికారిక దుకాణాలకు పట్టపగలే మద్యం సీసాలను విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. వీటిని అడ్డుకోకుండా ఉండేందుకు పోలీసు స్టేషన్లు, ఎక్సైజ్ కార్యాలయాలకు నెలవారీ మామూళ్లు ముట్ట చెబుతున్నారు. ములకలచెరువులో బయటపడిన నకిలీ మద్యం జిల్లాలో 70 శాతం బెల్టు దుకాణాలకే చేరిందనే అభియోగాలు ఉన్నాయి. బెల్ట్ దుకాణాలను కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతూ మిన్నకుండిపోతున్నారు. జిల్లా పరిస్థితిది ఎక్సైజ్ కార్యాలయాలు: 08 మద్యం దుకాణాలు: 124 బార్లు: 11 బెల్టు దుకాణాలు : దాదాపు 4,500 పోలీసు స్టేషన్లు: 34 సర్కిల్ కార్యాలయాలు: 08 సబ్ డివిజనల్ కార్యాలయాలు: 03

## స్వల్ప అద్దెతో స్విమ్స్‌లో మందుల దుకాణం నిర్వహణ



**తిరుపతి అక్టోబర్ 21 మనసులో మాట)** :స్వల్ప అద్దెతో స్విమ్స్‌లో మందుల దుకాణం నిర్వహణ టెండరు పిలిచినా.. ఖరారులో నేటికీ తీవ్ర జాప్యంఎస్‌పీఎంఎంసీ హాస్పిటల్ ముందున్న పద్మావతి ఫార్మసీ జబ్బు చేస్తే మందులిచ్చే దుకాణాలనూ వైకాపా పెద్దలు వదల్లేదు. తిరుపతి స్విమ్స్‌లోని ఓ మెడికల్ దుకాణాన్ని అనుచరులకు నామినేషన్ పద్ధతిలో 2022లో రూ.35 వేల చొప్పున నెల అద్దెతో కట్టబెట్టి రూ.లక్షల్లో వెనుకేసుకుంటూ వస్తున్నారు. ఈ అవకతవకలను గుర్తించి తితిదే ఇటీవల టెండర్లు పిలిచింది. నెలకు రూ.27లక్షలకు ఎంపికైనా దుకాణాన్ని కేటాయించలేదు. ఏం జరుగుతుందంటే.. తిరుపతి స్విమ్స్ ప్రాంగణంలో తొలుత రెండు దుకాణాలుండేవి. వైకాపా అధికారంలోకి రాగానే.. ఇక్కడి స్విమ్స్ సంచాలకుల గత భవనం తూర్పునున్న బ్రాండెడ్ మందుల దుకాణాన్ని.. వైకాపా ప్రజాప్రతినిధి కార్యాలయంలో పార్టీ వ్యవహారాలు చూసే ఒకరికి నెలకు రూ.19వేల చొప్పున 2021లో అప్పగించారు. రోజుకి సుమారు రూ.2.5లక్షలపైగా వ్యాపారం సాగేది. దీన్ని చూసి పులివెందులకు చెందిన వ్యక్తి.. 2022లో అప్పటి సీఎంవో కార్యాలయం నుంచి అనుమతులు తెచ్చుకొని తిరుపతి బర్డ్ ఎదురుగా ఉన్న దుకాణంలో.. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల వద్ద 30-40చ.అడుగుల ఖాళీ స్థలంలో ఫార్మసీ నెలకొల్పారు. దీనికి నెలకు రూ.35వేలు (ఏటా పది శాతం పెంపు) మాత్రమే అద్దె చెల్లించేవారు. అలా వచ్చిన సొత్తులో కొంత భాగాన్ని సదరు వ్యక్తి వైకాపా పెద్దలకు రూ.లక్షల్లో చేరవేస్తున్నట్లు సమాచారం. సదరు దుకాణాలకు ఇటీవల టెండర్లు పిలిస్తే రూ.25 లక్షలకు పైగా నెలకు చెల్లించేందుకు చాలా మంది పోటీ పడుతున్నారు. అనూహ్యంగా రాజకీయ పరిణామాలు కూటమి అధికారంలోకి వచ్చాక.. సదరు దుకాణానికి గత డిసెంబర్‌లో రూ.25లక్షలకు టెండర్లు పిలిచింది. ధర ఎక్కువగా ఉండటంతో ఎవరూ మొగ్గు చూపలేదు. అనంతరం వచ్చిన ఎస్టేట్ అధికారి దీని ధర తగ్గించి రూ.15లక్షలకు ఈఏడాది జులైలో మళ్లీ టెండర్ పిలిచారు. ఆగస్టులో రూ.27లక్షలకు హెచ్1 బిడ్డర్‌గా ఇన్నోవేటివ్ ఫార్మాసూటికల్స్ ఎంపికైంది. పారదర్శకంగా ఉన్న హెచ్1 బిడ్డర్‌కి కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆదేశించారు. ఈక్రమంలో ఆరుగురితో కూడిన కమిటీ ఎంపిక చేసినా.. సదరు టెండర్‌దారుకు నేటికీ తితిదే కేటాయించడం లేదు. పబ్లిక్.. ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టాలని.. స్విమ్సే నిర్వహిస్తే మేలని.. పలువురు కీలక వ్యక్తులు, ఓ వైద్యుడు బోర్డులో మంతనాలు జరిపారు. తితిదేకి రూ.4.5 కోట్ల నష్టం అసలు డిసెంబర్‌లోనే టెండర్ ఖరారు చేస్తే.. ఇప్పటివరకు అంటే పది నెలలుగా అద్దె రూపంలో రూ.2.70 కోట్లు తితిదేకి ఆదాయం వచ్చేది. అసలు కూటమి వచ్చిన వెంటనే గుర్తించి ఉంటే.. ఇప్పటి వరకు తితిదేకి రూ.4.50 కోట్లు ఆదాయం వచ్చేది. కానీ ఆ దిశగా అడుగులు పడలేదు. టెండర్‌దారుకు ఇవ్వాలా.. స్విమ్స్ నిర్వహించాలా.. అనేది తేల్చడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఫలితంగా తితిదే ప్రత్యక్షంగా రూ.కోట్లలో నష్టపోతున్నట్లు స్పష్టమవుతోంది

## వైభవంగా శ్రీవారి ఆలయంలో దీపావళి



తిరుమల **అక్టోబర్ 21 మనసులో మాట)**: తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలోని ఘంటా మండపంలో ఉభయ దేవేరులతో కలిసి మలయప్ప స్వామి సర్వభూపాల వాహనాన్ని అధిరోహించారు. గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేశారు. మరో పల్లకిలో స్వామివారి సేనాధిపతి విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం అక్కడ ఉత్సవ మూర్తులు, మూల విరాట్‌కు అర్చకులు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు. సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించనున్నారు. దీపావళి ఆస్థానం కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దు చేయగా.. తోమాల అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహించారు.శ్రీవారిని దర్శించుకున్న కంచి కామకోటి పీఠాధిపతి తిరుమల శ్రీవారిని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామీజీ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు తితిదే అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోకి వెళ్లిన విజయేంద్ర సరస్వతి స్వామీజీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనానంతరం తితిదే అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయేంద్ర సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ.. మన దేశం ఆరోగ్య, ఆర్థికంగా బలమైనదిగా సమగ్ర వికాసం చెందాలన్నారు. నరక చతుర్దశి, దీపావళి పుణ్యకాలంలో భక్తులందరికీ సుఖం, శాంతి, భద్రత కలిగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## వివిధ సంస్థలతో తిరుపతి ఐఐటీ కీలక ఒప్పందాలు

ఏర్పేడు **అక్టోబర్ 21 మనసులో మాట)** : :తిరుపతి ఐఐటీ విద్యార్థులను సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగేస్తోంది. ఇందుకు అనుగుణంగా ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి విద్యార్థులు పరిశోధనలు చేపట్టి నూతన ఆవిష్కరణల దిశగా సాగడానికి ఇవెంతో దోహదం చేస్తున్నాయి. 2016 నుంచి ఇప్పటి వరకు 82 ఒప్పందాలు చేసుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా చేసుకున్న ఒప్పందాల్లో ప్రధానమైనవి ఏంటో మనమూ తెలుసుకుందామా..నైపుణ్యాలు పెంచేందుకు..ఐఐటీ ఆచార్యులు, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడమే సంకల్పంగా పిలానీలోని డీమ్డ్ విశ్వవిద్యాలయం బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ రెండు ప్రతిష్ఠాత్మక సంస్థలు కలిసి ఉమ్మడి కోర్సులను నిర్వహిస్తాయి. విద్యార్థుల కోసం వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. ఇక పరిశోధనలతో పాటు ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తారు. ఇంక్యుబేటర్ ఏర్పాటుకు సంయుక్తంగా శ్రీకారం చుట్టారు. అధునాతన ఓడల తయారీ..జల ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అధునాతన, సాంకేతిక ఓడలు తయారు చేయాలని ఐఐటీ నిర్వాహకులు సంకల్పించారు. ఇందుకు విశాఖపట్నానికి చెందిన హిందూస్థాన్‌షిప్ యార్డుతో ఒప్పందం కుదిరింది. ఒకరినొకరు సలహాలు ఇచ్చుకుంటూ ఓడలను రూపొందించనున్నారు. ఇక్కడి ఆచార్యులు, విద్యార్థులు వివిధ వర్క్‌షాప్‌లు నిర్వహించి సాంకేతిక సాయం చేస్తున్నారు. రహదారులు, పోలీసు, భూగర్భజలాలు, ఉన్నత విద్యాశాఖ, పర్యావరణం, అటవీ వంటి కీలక శాఖలతో సాంకేతిక నైపుణ్యాలను పంచుకునేందుకు ఒప్పందాలు చేసుకుంది.సాంకేతిక పరిష్కారాలకు.. ఆర్‌డీ ప్రాజెక్టుల అభివృద్ధికి అవసరమైన వసతుల కల్పనకు జాతీయ, అంతర్జాతీయ బ్యూరో సాంకేతిక కమిటీలతో ఒప్పందం




చేసుకున్నారు. అవసరమైన సమయంలో వివిధ కార్యకలాపాలకు సంబంధించి ఐటీ ఆధారిత సాంకేతిక పరిష్కారాలు చూపడమే దీని లక్ష్యం. ఇందుకు అనుగుణంగా మార్గదర్శకాలు రూపొందించడం, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. ఒకరినొకరు సమాచారం మార్పిడి చేసుకోవడంతో పాటు ప్రయోగశాలను వినియోగించుకుంటారు. ఒప్పందం గురించి వివరిస్తున్న ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ, కియా ఎండీ, సీఈఓ గ్వాంగ్ గులీ రూ.35 కోట్ల పెట్టుబడి..ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ రంగాల్లో దూసుకెళ్లడమే ధ్యేయంగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియాతో ఒప్పందం జరిగింది. సదరు సంస్థ ఎండీ, సీఈఓ గ్వాంగ్ గులీ ఆధ్వర్యంలో సంతకాలు చేశారు. మేకర్స్ లాబోరేటరీ ఏర్పాటుతో పాటు ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. సంయుక్తంగా ఆయా అంశాల్లో పరిశోధన చేయనున్నారు. ఇందుకు రూ.35 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. మరోవైపు విద్యార్థుల కోసం ప్రీప్లేస్‌మెంట్ ఆఫర్ (పీపీఓ) ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని అమలు చేయడంతో పాటు ఎంటెక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించనున్నారు. కార్ల తయారీలో సాంకేతికతను మరింత అభివృద్ధి చేయనున్నారు.

## 33 ఎకరాల్లో విద్యుత్తు ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు



తిరుపతి **అక్టోబర్ 21 మనసులో మాట)** : తిరుపతి కేంద్రంగా రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యం గల చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి ప్లాంటుకు 2016లో బీజం పడింది. జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం సైతం కుదిరింది. స్థలాన్వేషణ దశలోనే ఇది ఆగిపోయింది. తాజాగా ప్లాంటు ఏర్పాటు అంశాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తెరపైకి తెచ్చింది. ఇందుకు తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం జులైలో ఉత్తర్వులు విడుదల చేసింది. ఇటీవల తిరుపతి పర్యటనకు వచ్చిన పురపాలిక శాఖ మంత్రి నారాయణ ఈ విషయంలో జాప్యం చేయొద్దని అధికారులకు సూచించారు. చెత్త సమస్యకు ఓ పరిష్కారం దొరుకుతుందని అధికారులు ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. తయారు చేసే విధానంప్లాంటులో చెత్త బరువును తూకం వేస్తారు. అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వేరుచేస్తారు. మండేందుకు అనువైన చెత్తను నిల్వ కేంద్రం(స్టోరేజ్ పిట్)లో నింపుతారు. ఏడు కంపార్టుమెంట్లలో రోజుకో పిట్‌లో నిల్వ చేసి తడిశాతం తగ్గిస్తారు. ఎనిమిదో రోజు స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను ఆటోమెటిక్ క్రేన్ల సాయంతో బాయిలర్‌లోకి పంపుతారు. చెత్త మండించడంతో బాయిలర్‌లోని నీరు ఆవిరిగా మారి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. విద్యుత్తును బాయిలర్ పక్కన ఉండే స్విచ్ యార్డులోకి పంపి.. అక్కడి నుంచి ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. కాలుష్యం లేకుండా..బాయిలర్‌లో చెత్త మండే సమయంలో వాయువులను సైతం ఫ్లూగ్యాస్ క్లీనింగ్ విధానంలో స్లాక్డ్ లైమ్, అక్టివేటెడ్ కార్బన్ వినియోగించి శుద్ధి చేసి 65 మీటర్ల ఎత్తులోని పొగగొట్టం ద్వారా బయటికి వదులుతారు. చెత్తను దహనం చేయగా మిగిలిన 14శాతం ఫ్లైయాష్ ఉత్పత్తి అవుతుంది. దీంతో రోజుకు 7500 ఇటుకలు తయారుచేయవచ్చు.వివరాలు ఇలా.. ఎక్కడ తిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో మెగావాట్లు 12 రోజుకు అవసరమైన వ్యర్థాలు 600 మె.ట.లు నగరంలో పోగయ్యే చెత్త 227 మె.ట.లు ప్లాంటుకు తరలించేది రోజుకు 90 మె.ట.లు.మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరణ ప్లాంటుకు అవసరమైన నీరు: రోజుకు 500 కేఎల్‌డీ

# భక్తుల భద్రతకు ప్రాధాన్యత



తిరుమల **అక్టోబర్ 21 మనసులో మాట)** :: తిరుమలలో నిర్ణీత ప్రమాణాలతో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ చర్యలు తీసుకోవాలని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, తితిదే అధికారులతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. డిజాస్టర్ రెస్పాన్సివ్ టీమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసి చీఫ్ ఇంజినీర్ నేతృత్వంలో విపత్తు స్పందన చర్యలు చేపట్టాలన్నారు. అందులో భాగంగా పురాతన గోపురాలు, కట్టడాల దృఢత్వం, సంరక్షించే చర్యల్లో భాగంగా ఒక సంస్థాగత విభాగం ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.భారీ వర్షాలకు భక్తులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా అధికారులతో చర్చించారు. వర్షం కురుస్తున్న సమయంలో భక్తులకు వేడివేడిగా అన్న ప్రసాదాలు అందించేందుకు సమయానుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో క్యూలైన్లు బయటకు రాకుండా ఉన్న మౌలిక సదుపాయాలు సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. దీనికి అనుగుణంగా ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ తగ్గింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తద్వారా సర్వదర్శనం భక్తులు త్వరగా నారాయణగిరి షెడ్లకు చేరుకోవడానికి వీలుంటుందన్నారు. భారీ వర్షాలకు కొండ చరియలు, చెట్లు విరిగిపడితే ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జేసీబీల ద్వారా తొలగించాలన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షకు విద్యార్థుల సన్నద్ధం



కడప విద్య **అక్టోబర్ 21 మనసులో మాట):** :ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటువారికి ఆర్థికంగా అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా ఎనిమిదో తరగతి విద్యార్థులకు జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) నిర్వహిస్తోంది. ఇందులో ఎంపికైన వారికి తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు నాలుగేళ్ల పాటు ఏటా రూ.12వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివితేనే ఉపకార వేతనం అందుతుంది. 180 మార్కులకు పరీక్ష : పరీక్ష రెండు విభాగాలుగా నిర్వహిస్తారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఉంటుంది. మొదటి విభాగంలో అభ్యర్థుల సామర్థ్యాన్ని అంచనా వేసే మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్‌పై ప్రశ్నలు ఉంటాయి. రెండో విభాగంలో 7, 8 తరగతులకు సంబంధించి జనరల్ సైన్స్, సోషల్, గణిత ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో విభాగానికి సంబంధించి 90 మార్కులు చొప్పున మొత్తం 180 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. మూడు గంటల సమయం ఉంటుంది.దరఖాస్తు ఇలా ఎన్ఎంఎంఎస్‌కి దరఖాస్తు చేసుకోవడానికి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ పరీక్షకు నమోదు చేసుకోవడానికి చివరి అవకాశంగా ఈ నెల 25వ తేదీ వరకూ గడువు పొడిగించింది. ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యంలేని ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ 7వ తరగతిలో 55 శాతం మార్కులు (ఎస్సీ, ఎస్టీ వారికి 50 శాతం) వచ్చి కుటుంబ సంవత్సరాదాయం రూ.3.50 లక్షలలోపు ఉన్న విద్యార్థులందరూ పరీక్ష రాయడానికి అర్హులు. పరీక్ష రాసే సమయానికి ధ్రువపత్రాలు కచ్చితంగా సిద్ధం చేసుకోవాలి. పరీక్ష రుసుం ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50.ఎక్కువ మంది అర్హత సాధించడమే లక్ష్యం ఎక్కువ మంది దరఖాస్తు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయులు సైతం చొరవ చూపి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు అర్హత సాధించాలనేది లక్ష్యం.

# రేషన్ బియ్యం స్మగ్లర్ల కొత్త ఎత్తులు



**ప్రొద్దుటూరు అక్టోబర్ 21 మనసులో మాట)** :ప్రొద్దుటూరులో ఇటీవల పట్టుబడిన బియ్యం వాహనం పేదల బియ్యం..పెద్దల పాలిట కనక వర్షాన్ని కురిపిస్తోంది. అక్రమ సంపాదన యావలో బియాన్ని ఉడకనివ్వకుండా బొక్కేస్తున్నారు. జిల్లాలో ప్రొద్దుటూరు కేంద్రంగా రేషన్ దందాకు పెద్ద ఎత్తున తెరలేపారు. ప్రతి స్టేషన్‌కు ఓ రేటును నిర్ణయించి అక్రమ వ్యాపారానికి మార్గం సుగమం చేసుకున్నారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందించే బియ్యాన్ని రేషన్ మాఫియా తక్కువ ధరకే కొనుగోలు చేసి జమ్మలమడుగు, మైదుకూరులోని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. ప్రతి నెలా ఒక్క ప్రొద్దుటూరు నుంచే దాదాపు 10 వేల బస్తాల బియ్యం హద్దులు దాటుతోంది. రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కూటమి నేతలతో పాటు వైకాపా నాయకులు సిండికేట్‌గా మారి ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు కమలాపురం, బద్వేలు నియోజకవర్గాల నుంచి ముమ్మరంగా రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. గత కొంత కాలంగా మిన్నకుండిన ఈ మాఫియాకు అడ్డు చెప్పాల్సిన వారే అనధికార అనుమతులు ఇవ్వడంతో వారు బరితెగిస్తున్నారు.అక్రమార్కులు ఏకం.. దోపిడీకి మమేకం జమ్మలమడుగులో వైకాపా ప్రజాప్రతినిధి బంధువు, మైదుకూరులో వైకాపా నుంచి తెదేపాలోకి జారుకున్న బడా స్మగ్లర్లు ఏకతాటిపైకి వచ్చారు. ఈ ఇద్దరికీ రైస్‌మిల్లులున్నాయి. ఇది వరకే వీరు రేషన్ అక్రమ రవాణాలో సిద్ధహస్తులు. దీంతో ప్రొద్దుటూరు కేంద్రంగా ఐదు నియోజక వర్గాలను కలుపుకొని భారీ స్థాయిలో సిండికేట్‌కు తెరలేపారు. వైకాపా నాయకులు కూటమి నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని ఇప్పటికీ వ్యాపారం చేస్తూ పేదల బియ్యాన్ని కల్పతరువుగా మార్చుకుంటున్నారు. రేషన్ దుకాణాల నుంచి నేరుగా బియ్యాన్ని మళ్లించడంతో పాటు చోటామోటా నాయకులు, మహిళలను రంగంలోకి దింపి ఇంటింటి నుంచి సేకరించి నిల్వ చేస్తున్నారు. రైస్ మిల్లుల్లో వీటిని ప్యాకింగ్ చేసి కొత్త కవర్‌లను తొడిగి బహిరంగంగా పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారు. బియ్యాన్ని పట్టుకుని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపిస్తే గాని సాధారణ బియ్యామా..? లేక పీడీఎఫ్ బియ్యామా అనేది గుర్తించలేని స్థాయిలో తయారు చేస్తున్నారు.ఎక్కడెక్కడంటే? ప్రొద్దుటూరులోని గిడ్డంగి వీధి, బొల్లవరం, టీచర్స్‌కాలనీ, కాలేజీరోడ్డు, మైదుకూరులోని రైస్ మిల్లు యజమాని, దువ్వూరులోని నేలటూరు, సంజీవరెడ్డి పల్లి, పోరుమామిళ్ల, ఎర్రగుంట్ల, జమ్మలమడుగు ప్రాంతాలకు చెందిన అక్రమార్కులు నిరాటంకంగా ఈ వ్యాపారాన్ని చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ డీలర్లు, ప్రజల నుంచి కిలోకు రూ.14 నుంచి రూ.17 వంతున కొనుగోలు చేసి బియ్యాన్ని పాలిష్ పట్టిస్తున్నారు. దీన్ని రూ.35 నుంచి రూ.45 వరకు కర్ణాటక, తమిళనాడు, హైదరాబాదులోని పీజీలు, మెస్‌లు, హోటళ్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు, నెల్లూరు నుంచి మైదుకూరుకు బియ్యం చేరుతున్నాయి. బియ్యం అక్రమ రవాణా సిండికేట్ వ్యవహారంలో అడ్డు చెప్పకుండా, దాడులు చేయకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులకు వారి స్థాయిని బట్టి రూ.30 వేలు నుంచి రూ.50 వేల వరకూ నెలవారీ మామూళ్లు ఇస్తున్నారు.ప్రొద్దుటూరులోని మధ్య స్థాయి పోలీసు అధికారికి నెలకు రూ.25 వేలు ముట్టజెప్పేలా ఒప్పందం కుదిరినా... ఓ స్టేషన్ అధికారి మాత్రం స్మగ్లర్ల గణాంకాలను బేరీజు వేస్తూ రూ.50 వేలకు పెంచాలని పట్టుబట్టి ఒప్పించుకున్నారు. ఇదే తరహాలో మిగతా పోలీస్ స్టేషన్లకు మామూళ్ల ఒప్పందం జరిగింది. ఎస్‌బీ, ఐడీ పార్టీ, బ్లూకోల్ట్స్ సిబ్బంది, గస్తీ బృందాలకు కూడా తిలాపాపం.. తలాపిడికెడు అన్నట్లు అందరినీ మెప్పించి ఒప్పించారు.

# 'తేనె'లూరే లాభాలు



ముదిగుబ్బ **అక్టోబర్ 21 మనసులో మాట)** :ధర్మవరానికి చెందిన కంబదూరి పవన్‌కుమార్ తేనె తయారీతో మంచి లాభాలు పొందుతున్నారు. ఉన్నత చదువులు చదివిన ఆయన ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా వినూత్నంగా సాగు చేయాలని ఆలోచించారు. హైదరాబాద్‌లోని అగ్రికల్చర్ టెక్నాలజీ సెంటర్‌లో నెలరోజులు తేనె పెంపకంపై శిక్షణ తీసుకున్నారు. ఆఫ్రికన్ బ్రీడ్‌కి చెందిన (అపిస్ మెలిఫెరా అనేజాతి) తేనె టీగల ఉత్పత్తులపై పరిశోధించారు. బత్తలపల్లి మండలం ఈదులముష్టూరులోని మిద్దెలు దగ్గర దానిమ్మ తోటలో ఈ ఏడాది మేలో తేనెటీగల పెంపకం చేపట్టారు. ఒక్కోటి రూ.6 వేలతో తొమ్మిది హనీకూంబ్ పెట్టెలను ఏర్పాటు చేశారు. ఒక పెట్టెలో 8 ఫ్రేమ్‌లు, లక్ష వరకు తేనెటీగలు ఉంటాయి. తేనెటీగల పెంపకం సంచార పరిశ్రమ కావడంతో పంటల్లో పూత దశ ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి పెట్టెలు ఏర్పాటు చేశారు.ఒక పెట్టెకు 5 కిలోల ఉత్పత్తి పెట్టె ఏర్పాటు చేసినప్పటి నుంచి 30-40 రోజుల్లోపు తేనె ఉత్పత్తి అవుతోంది. పూత ఎంత ఎక్కువగా ఉంటే అంత తేనె వస్తుందని, వేసవి కాలంలో పూత తక్కువగా ఉండటంతో ఏటా ఆగస్టు నుంచి జనవరి వరకు తేనె ఉత్పత్తులకు అనువైన కాలమని రైతు తెలిపారు. మగ ఈగ ఆయుష్షు 45 రోజులు, రాణి ఈగకు వంద రోజులు మాత్రమే ఉంటుంది. గుడ్లు ఉత్పత్తి పెరగడంతో కొత్త ఈగలు పుట్టుకొచ్చి తేనె ఉత్పత్తి చేస్తాయి. ఒక పెట్టెకు 5 కిలోల చొప్పున మూడు కోతల్లో 70 కిలోల దిగుబడి వచ్చింది. బీ కీపర్స్ ఒరిజినల్ హనీ పేరుతో కిలో రూ.500 చొప్పున ఆన్‌లైన్‌లోనూ, తెలిసినవారికి విక్రయించారు. ఎనిమిది నెలల్లో రూ.లక్షకుపైగా ఆదాయం వస్తుందని తెలిపారు.నాలుగేళ్ల వరకు పెట్టుబడి ఉండదు తేనె పెట్టెలు ఒకసారి ఏర్పాటు చేస్తే నాలుగేళ్ల వరకు పెట్టుబడి ఖర్చు ఉండదు. గుడ్లు పెట్టి ఏటా ఉత్పత్తులు మరింత పెరుగుతాయి. తేనె, ఈగల ఉత్పత్తితోపాటు ఉప ఉత్పత్తులైన జింజర్ హనీ, వెల్లుల్లి తేనె, రోజ్ హనీ, మైనం, పుప్పొడి, జెల్లీస్ వంటివి తయారు చేసి ఎక్కువ పెట్టెలు ఏర్పాటు చేస్తామని పవన్‌కుమార్ చెప్పారు.

## తిరుమలలో భారీ వర్షం

తిరుమల **అక్టోబర్ 21 మనసులో మాట)** :: తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. శ్రీవారి ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలు తడిచి ముద్దయ్యాయి. ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుండటంతో శ్రీవారి దర్శనం, గదులు, లడ్డూల కోసం వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చలికి చిన్నారులు, వృద్ధులు వణుకుతున్నారు. శ్రీవారి ఆలయం ముందు నీరు నిలిచిపోయింది. ఘాట్ రోడ్లలో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున తితిదే అప్రమత్తమైంది. పాపవినాశనం, ఆకాశగంగ, శ్రీవారి పాదాలు, ఘాట్ రోడ్లలో జాగ్రత్త చర్యలు చేపట్టింది

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 22 అక్టోబర్ 2025


# పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

**ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే..**
**గోషామహల్‌లో నిర్వహించిన**
**పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .**



**గోషామహల్ హైదరాబాద్ అక్టోబర్ 21 (మనసులో మాట)** :వామపక్ష తీవ్రవాద భావజాల ఉద్యమాల్లో ఉన్న అజ్ఞాత నాయకులు జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే తప్ప, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల భద్రత, శాంతిని పరిరక్షిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆకాంక్షించారు."పోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ గోషామహల్‌లో నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు.ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు, పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇటీవలి కాలంలో కొందరు కీలక మావోయిస్టు నాయకులు లొంగిపోయిన అంశాన్ని ప్రస్తావిస్తూ మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు."పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చినా వెనుకడుగు వేయరు. నెత్తురు చిందుతున్నా మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం.పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీల రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేశాం.సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం.విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు 2 కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, తెలంగాణలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు. 3 రోజుల కింద నిజామాబాద్ లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు.భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. 1 కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం.వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ సంక్షేమం నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం.ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అలాగే, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం.పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్‌ను అనుసరించాలి.." అని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి , ఆయా విభాగాలకు చెందిన ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పోలీసు సురక్ష

# మహిళ పై అనుచిత వ్యాఖ్యలు

**మానకొండూరు . పై బాధిత మహిళ ఫిర్యాదు**



**కరీంనగర్ అక్టోబర్ 20 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అని చెప్పుకుంటున్న పోలీసు వ్యవస్థ సిగ్గుపడాలి. మహిళలంటే తల్లితో సమానమని సోదర భావమని పదేపదే చెప్పుకొస్తున్న పోలీస్ శాఖ పోలీస్ స్టేషన్కు వచ్చిన మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం ఆ ఉద్యోగానికి మచ్చ తెచ్చే లాగున చేస్తోంది. అన్యాయం జరిగిన మహిళలు పోలీస్ స్టేషన్కు వచ్చి కంప్లైంట్ చేయాలి అంటేనే పోలీసులతో పెట్టుకుంటే మా జీవితం పాడైపోతుంది అంటూ పోలీస్ స్టేషన్కు రావడం మానేసిన మహిళలు ఒకవైపు ఉంటే చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖను గౌరవిస్తూ ధైర్యంతో పోలీస్ స్టేషన్కు వచ్చిన మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానకొండూరు కు చెందిన సిఐ చేసిన నిర్వాకానికి నెటిజన్లు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇక అసలు విషయంలోకి వెళితే...ఉమ్మడి కరీంనగర్ కు చెందిన రాం పద్మ అనే మహిళ తన భర్తను పోలీస్ స్టేషన్ కు ఎందుకు తీసుకువెళ్లారని మానకొండూరు సిఐ ని కలిసి ప్రశ్నించగా సీఐ నోటికి వచ్చినట్టు, బండ బూతులు తిట్టడం, దళిత మహిళ అంటూ కులం పేరుతో దూషించడం, మహిళా అని చూడకుండా ఒక సీఐ హెూదాలో ఉండి మహిళలను గౌరవించడం మానేసి స్టేషన్ కు వచ్చిన దళిత మహిళను దురుసుగా పరుష పదజాలంతో మాట్లాడటం పై బాధిత మహిళ డీజీపీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒక సీఐ గా ఉండి మహిళలను గౌరవించడం మానేసి దొంగ ముండా, లంగా అంటూ నాన నీచమైన మాటలు మాట్లాడుతూ బూతు మాటలు వల్లిస్తూ ఇష్టం ఉన్నట్టుగా తిట్టడం ద్వారా సదరు బాధిత మహిళ డీజీపీకి ఫిర్యాదు చేసింది.

# ముగిసిన రియాజ్ కథ

**చిన్నతనం నుంచే అక్రమాలకు పాల్పడే నేర ప్రవృత్తి..**
**కానిస్టేబుల్ హత్య కేసులో కీలక పరిణామం....**
**60కి పైగా రియాజ్ పై గతం లో కేసులు..**
**కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్**
**ఆదివారం అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పారిపోయే యత్నం...**
**గన్ లాక్కోవడంతో పోలీసుల కాల్పులు**
**ఎన్‌కౌంటర్‌లో రియాజ్ అక్కడికక్కడే మృతి.**
**ఆత్మరక్షణ కోసమే కాల్పులన్న పోలీసులు**



**నిజామాబాద్ అక్టోబర్ 20 (మనసులో మాట)** :అనేక నేర చరిత్ర గల రియాజ్ నిందితుడు చివరకు పోలీసుల చేతిలో హతమయ్యాడు రియాజ్‌పై 60కిపైగా బైక్ చోరీ, చైన్ స్నాచింగ్ కేసులున్నాయి. కాగా శుక్రవారం కానిస్టేబుల్ ప్రమోద్ ఇతడిని పట్టుకుని బైకుపై తీసుకెళ్తుండగా కత్తితో పొడిచి చంపి పారిపోయాడు. దీంతో పోలీసులు నిన్న సారంగపూర్ వద్ద రియాజ్‌ను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో గాయాలు కాగా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతో గన్ లాక్కొని పారిపోతుండగా ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. వివరాల్లోకి వెళితే... పోలీసుల కథనం ప్రకారం చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో ఉన్న రియాజ్‌ను సోమవారం ఉదయం ఎక్స్‌రే కోసం తీసుకువెళ్తున్నారు. ఈ సమయంలో ఓ కానిస్టేబుల్ వద్ద నుంచి తుపాకీ లాక్కుని, అక్కడి నుంచి పారిపోయేందుకు అతను ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు, ఆత్మరక్షణ కోసం అతనిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మరణించినట్లు అధికారులు వెల్లడించారు.మూడు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్‌ను దారుణంగా హత్య చేసిన రియాజ్ కోసం పోలీసులు తీవ్రంగా గాలించారు. ఎట్టకేలకు ఆదివారం సారంగపూర్ అటవీ ప్రాంతంలోని ఓ లారీలో అతను దాక్కున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అతన్ని చుట్టుముట్టారు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు సమీపంలోని కాలువలోకి దూకినప్పటికీ, ఓ యువకుడి సహాయంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో గాయపడటంతో రియాజ్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.వాస్తవానికి రియాజ్‌ను అరెస్ట్ చేసినప్పుడే ఎన్‌కౌంటర్ జరిగిందంటూ ప్రచారం జరిగింది. అయితే దీనిని నిజామాబాద్ సీపీ ఖండించారు. అరెస్ట్ సమయంలో సంయమనం పాటించామని, కానీ ఇప్పుడు ఏకంగా ఆయుధంతో దాడికి ప్రయత్నించడంతో కాల్పులు జరపాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. కాగా, కొద్దిరోజుల క్రితం రియాజ్‌ను బైక్‌పై పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా, అతను తన వద్ద ఉన్న కత్తితో కానిస్టేబుల్ ప్రమోద్‌పై దాడి చేసి పరారైన విషయం తెలిసిందే. ఈ ఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది

## ఫ్రెండ్ షిప్ పేరుతో మోసం

**నమ్మి పెట్టుబడి పెడితే నట్టేట ముంచారు**
**వాటా తేల్చకుండా అమ్ముకునే ప్రయత్నాలు**
**న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం**
**శ్యామల సందీప్**
**న్యాయం చేయాలంటూ పెట్రోల్ బాటిల్ తో బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన**



**సూర్యాపేట జిల్లా అక్టోబర్ 21 (మనసులో మాట)** :స్నేహాన్ని నమ్మి వ్యాపారం చేద్దామంటూ పెట్టుబడి పెడితే లెక్క తేల్చకుండా అమ్ముకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని హెూటల్ క్యూ ముందు ఆందోళనకు దిగారు. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన ఇద్దరు డాక్టర్లు ఓ ప్రైవేట్ వ్యక్తి , శ్యామల సందీప్ నలుగురం కలిసి హెూటల్ పెట్టాలని నిర్ణయించుకొని అందుకు ఓ డాక్టర్ కి సంబంధించిన భూమిలో రూ.2.20కోట్ల భారీ పెట్టుబడితో హెూటల్ నిర్మాణాన్ని చేపట్టినట్లు శ్యామల సందీప్ తెలిపారు. హెూటల్ ప్రారంభం ముందే అన్ని అగ్రిమెంట్ చేసుకొని 2029 వరకు నలుగిరికి సమాన హక్కులు ఉండేలా లీజు అగ్రిమెంట్ చేసుకున్నామని కానీ హెూటల్ అనుకున్న స్థాయిలో నడవకపోవడంతో నష్టం వచ్చిందన్నారు.. దీనితో పార్ట్నర్స్ మధ్యలో భేదాభిప్రాయాలు వచ్చాయని అందులో వర్కింగ్ పార్ట్నర్ గా ఉన్న తనతో చెప్పకుండా గుట్టుచప్పుడు కాకుండా హెూటల్ ను అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని నా వాటా తేల్చకుండా ముగ్గురూ కలిసి అన్యాయం చేస్తున్నారని వాపోయారు.. ఇప్పటికే ఫర్నిచర్ మొత్తం డాక్టర్ కి సంబంధించిన ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారాని, కొంత ఫర్నిచర్ సైతం అమ్ముకున్నారని ఆరోపించారు.. ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయం తెలిసి తాను కోర్ట్ ద్వారా నోటీసులు అందించానని తెలిపారు.. కోర్ట్ సెలవులు ఉన్న సమయంలో హెూటల్ ని పూర్తిగా డిసమంటేల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ఇప్పటికైనా వాటాలు తేల్చలని లేకుంటే మా కుటుంబం అంతా ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు

# ఎంఐఎం కాంగ్రెస్ రెండు ఒకటే

**పెద్దమ్మ గుడి స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఎంఐఎం కి రాసిస్తుంది..**
**వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన**
**కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్.**
**జూబ్లీహిల్స్ ఎలక్షన్లో ఓటమికి భయపడే ఇలాంటి వ్యాఖ్యలు**
**చేస్తున్నారంటూ కాంగ్రెస్ మండిపాటు**



**జూబ్లీహిల్స్ అక్టోబర్ 21 (మనసులో మాట)** :తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఎన్నికలు బైపోలు నిర్వహిస్తున్న సందర్భంలో బిజెపి పార్టీకి సంబంధించిన కేంద్రం మంత్రి బండి సంజయ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే, 11 ఎకరాల పెద్దమ్మ గుడి భూమిని కి విరాళంగా ఇస్తారు అంటూ బిజెపి పార్టీకి చెందిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధీటుగా సమాధానాలు ఇస్తున్నారు. నిజానికి మతవాద ధోరణితో యువతను పెడదో పెట్టించే పార్టీ అని కాంగ్రెస్ నాయకులు సెటైర్లు విసురుతున్నారు. ఇక బిజెపి వెనక్కి తగ్గకుండా కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు రెండు ఒకటేనంటూ పెద్దమ్మ గుడి కి సంబంధించిన 11 ఎకరాలు ఎంఐఎం పార్టీకి కట్టబెడతారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు జూబ్లీహిల్స్ బైబుల్ ఎలక్షన్ లో మరింత ఆసక్తిని కలిగి స్తుంది.

### రైతు నేస్తం కార్యక్రమంలో
# ఎంపీ చామల,మంత్రి తుమ్మల

**హైదరాబాద్ అక్టోబర్ 21 (మనసులో మాట):** సెక్రటేరియట్ లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి . ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమం అనేది రైతుల అభివృద్ధికి తోడ్పాటు అవుతుంది అంటూ ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా పథకం కింద నాణ్యమైన పొద్దు తిరుగుడు కుసుమ వంటి విత్తనాలను సబ్సిడీ కింద పంపిణీ చేశారు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. వీరితోపాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ సామల




కిరణ్ కుమార్ రెడ్డి కూడా మాట్లాడుతూ రైతు నేస్తం అనేది రైతుల సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని ఎంపీ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు అభివృద్ధి కోరుకునేది అంటూ తుమ్మల మీడియాలో రైతు అభివృద్ధి కాంగ్రెస్ సంకల్పం అంటూ ఆయన చెప్పుకొచ్చారు.

## కోదండరాం మద్దతుని కోరుతూ కాంగ్రెస్ పార్టీ లేఖ విడుదల


**జన సమితికి లేఖ రాసిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.
Phone: 040-24602484, 24603716, 24602383
B. MAHESH KUMAR GOUD M.L.C.
President
తేది 21.10.2025
హైదరాబాద్

**జూబ్లీహిల్స్ అక్టోబర్ 21 (మనసులో మాట)** :జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరామ్ కి లేఖ రాసారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఇప్పటికే ఎం.ఐ.ఎం, సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే... అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని కచ్చితంగా అందించాలని కోదండరాం కి లేక అందించినట్లు డిపిసిసి వర్గాలు తెలియజేశాయి.

## నిరుద్యోగులకు శుభవార్త..మెగా జాబ్ మేళా

**నూతనకల్ మండలంలోని వివిధ గ్రామాల నిరుద్యోగ యువతకి**
**పోలీసు విజ్ఞప్తి**
**మరిన్ని వివరాలకి..**
**నూతనకల్ పోలీస్ స్టేషన్ నెంబర్**




**నూతనకల్ అక్టోబర్ 21 (మనసులో మాట)** :తేదీ. 25 10 2025 హుజూర్నగర్ లోని పేర్ల ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఇట్టి జాబ్ మేళా నందు సుమారు 150 కంపెనీలు పాల్గొనడం జరుగుతుంది. ఇందులో నుండి 2000 నుంచి 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అవకాశం ఉంది. కావున ఇట్టి మెగా జాబ్ మేళాని నిరుద్యోగ యువత ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా నూతనకల్ పోలీస్ వారు నిరుద్యోగులకు శుభవార్తను అందిస్తున్నారు.జాబ్ మేళా కి వెళ్ళదలచిన వారికి నూతనకల్ పోలీస్ స్టేషన్ వారి తరపున ఉచిత రవాణా సౌకర్యం మరియు భోజన సౌకర్యం కల్పించబడును అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు .. ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకొని జాబ్ మేళాకి హాజరుకావాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు...

## ఆకస్మిక తనిఖీ గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో



**గీసుకొండ్ అక్టోబర్ 21 (మనసులో మాట):** వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ గీసుకొండ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. గంజాయి, గుడుంబా, జూదం లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. డీసీపీతో పాటు స్థానిక ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్, ఎస్సై కుమార్ తదితరులు ఉన్నారు.

# వదలని మృత్యువు



**ఇనుగుర్తి అక్టోబర్ 21 (మనసులో మాట)**:ముగ్గురి పిల్లలతో కళకళలాడాల్సిన ఆ కుటుంబాన్ని మృత్యువు వెంటాడింది. ఇద్దరు శిశువుల్ని పూర్తిగా కళ్లు తెరవక ముందే కాటేయగా, బతికిన ఒక్కడ్ని అల్లారు ముద్దుగా పెంచుకుంటుంటే ఓర్వలేని మృత్యువు గుంత రూపంలో కబళించింది. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన ఉడుత సురేష్, హేమలత దంపతులకు మొదటి కాన్పులో కూతురు జన్మించగా వెంటనే మృతి చెందింది. రెండో కాన్పులో సాత్విక్ జన్మించాడు. మూడో కాన్పులో మగశిశువు పుట్టిన నెల రోజులకే మరణించాడు. దీంతో సాత్విక్‌ను తల్లితండ్రులు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. సాత్విక్ (7) ఇనుగుర్తిలో ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. పాఠశాలకు మూడు రోజులు సెలవులు రావడంతో పిల్లలతో ఆడుకుంటూ ఇంటివద్దనే ఉంటున్నాడు. తల్లిదండ్రులు ఆదివారం కూలీ పనులకు వెళ్లడంతో తన బాబాయి కుమారులతో కలిసి ఇంటివద్ద బొమ్మలతో ఆడుకుంటున్నాడు. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి పక్కన ఖాళీ ప్రదేశంలో ఆడుకోవడానికి వెళ్లిన సాత్విక్ ప్రమాదవశాత్తు జారి నీటిగుంతలో పడిపోయాడు. నీటిలో మునిగిపోతున్న బాలుడిని చూసిన చిన్నారులు పరుగున ఇంటికి వచ్చి బాలుడి తాతకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే నీటిలో మునిగి ఉన్నాడు. వెంటనే బయటకు తీసి చూడగా సాత్విక్ మృతి చెంది కనిపించాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు సాత్విక్ అప్పటి వరకు తమ ముందు ఆడుకొని విగత జీవిగా మారడంతో అతని తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల బోరున విలపించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సైబర్ మోసగాళ్లు రోజుకో అవతారం



డోర్నకల్**అక్టోబర్ 21 (మనసులో మాట)** :దీపావళి అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది దీపాల వరుస.. బాణసంచా మోత.. సకుటుంబ సపరివార సందడి. పర్వదినం సందర్భంగా మనం కొన్ని జీవిత పాఠాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో నరకాసురుడిలా ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను పట్టి పీడిస్తున్నారు. కంటికి కనిపించకుండా ఖాతాల్లోని నగదు కాజేస్తున్నారు. పురాణాల్లో సత్యభామ శ్రీకృష్ణుడితో కలిసి నరకాసురుడిని వధించేందుకు యుద్ధం చేసినట్లు.. మనం ప్రభుత్వం, పోలీసులు, సైబర్ యంత్రాంగంతో కలిసి నేరాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. ఈ దీపావళి రోజున కేటుగాళ్ల సంహారానికి ప్రతిజ్ఞ బూనుదాం.రోజుకో అవతారం..మోసం: ప్రజల అవసరాలు.. బలహీనతలు.. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు రోజుకో అవతారం ఎత్తుతున్నారు. అరచేతిలో స్మార్ట్‌ఫోన్, అపరిమిత అంతర్జాల సదుపాయం ఉండటంతో ఏదో ఒక రూపంలో సైబరాసురుల వలకు చిక్కుతున్నారు.అప్రమత్తం: వీళ్ల ఆట కట్టించడానికి ట్రాయ్ సైతం వినియోగదారుల కాలర్ టోన్‌గా అప్రమత్తం చేసింది.వలపు వల..ఇక హనీట్రాప్ పేరుతో పన్నే వలపు వలతో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. అవతలి వ్యక్తి మనకు తెలియదు. అయినా కాల్ చేసే వయ్యారి భామలు వీడియో కాల్స్‌లో నగ్నంగా హొయలొలికిస్తారు. తర్వాత అదే వీడియోలతో భయ పెడతారు. డబ్బు లాగుతారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసికంగా వేధిస్తారు.ఖాతాల హ్యాక్ సామాజిక మాధ్యమాల్లో మునిగి తేలే వారే ఎక్కువ మోసపోతున్నారు. వీటిలో వచ్చే లింకులు తెరిస్తే మన ఖాతాలు హ్యాక్ అవుతున్నాయి. కష్టాల్లో ఉన్నామని, డబ్బు పంపండని నమ్మబలికి ఆర్థిక నష్టానికి గురి చేస్తున్నారు. కొందరైతే డీపీలు మార్ఫింగ్ చేసి మోసం చేస్తున్నారు.ఏఐ ఆధారిత నేరాలుమోసం: సైబర్ నేరగాళ్లు ఏఐ ఆధారిత పద్ధతుల్లో సైబర్ మోసాలకు తెగబడ్డారు. యూజర్ల సెర్చ్, షాపింగ్ అలవాట్లు విశ్లేషించి నిజమైన సంస్థల ప్రతినిధుల మాదిరిగా మాటలతో నమ్మించి లింకులు పంపి డబ్బు కాజేయడం మొదలెట్టారు.అప్రమత్తం: అనుమానాస్పద లింకుల మీద క్లిక్ చేయొద్దు. అనధికార యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకోకూడదు. రాయితీలు అంటే నమ్మి అనవసర లింక్‌లు తెరవొద్దు.అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడం కష్టమేమీ కాదు. సైబర్ నేరాల్లో ఎక్కువగా ఓటీపీకి సంబంధించినవి, తప్పుడు సమాచారం, మోసపూరిత మాటలతో జరిగే లావాదేవీలు ఉంటాయి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలి. గంటలోపు ఫిర్యాదు చేస్తే ఖాతాల్లోని లావాదేవీలను నిలిపివేయడానికి వీలవుతుంది. సైబర్ మోసాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం.

## శిక్షణ తీసుకుంటున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లు



వరంగల్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**:భూ రికార్డుల ప్రక్షాళన, భూసర్వే వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించాలని భావించింది. అందుకోసం జిల్లాలో నిర్దేశిత అర్హతలున్న వారిని ఎంపిక చేసి వారికి సుమారు మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చింది. సర్వే విభాగంలో అనుభవం ఉన్న సాంకేతిక నిపుణులు, మండల సర్వేయర్లు డీజీపీఎస్ (డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం, ఈటీఎస్ (ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్) యంత్రాల సాయం తో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో కొలతలు, హద్దుల ఏర్పాటు, పటాల రూపకల్పన తదితర అంశాలపై అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు.జిల్లాలో మొత్తం 302 మంది 45రోజుల పాటు శిక్షణ పొందగా.. 259 మంది మాత్రమే థియరీ, ప్లాటింగ్, క్యాలిక్యులేషన్‌లపై పరీక్షలు రాశారు. అందులో ఉత్తీర్ణులైన వారికి మండల సర్వేయర్ల వద్ద అప్రెంటీస్‌షిప్ శిక్షణ ఇచ్చారు. గత సెప్టెంబరులో జరిగిన అసెస్‌మెంట్ పరీక్షలో ఉత్తీర్ణులైన 183 మందికి ఆదివారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి సర్వేయర్ లైసెన్స్‌లుఅందజేశారు.'భూభారతి'పరిష్కారాలు వేగవంతం..: భూముల కొలతలు, రికార్డులు స్పష్టంగా ఉన్నప్పుడే వివాదాలు తగ్గుముఖం పడతాయని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం లైసెన్స్‌లు తీసుకున్న సర్వేయర్లు భూభారతి అర్జీల పరిశీలన, భూసర్వేలో కీలకంగా వ్యవహరించనున్నారు. దీంతో అర్జీల పరిష్కారం కొంత వేగవంతమయ్యే అవకాశం ఉంది. ఇంతకాలం సర్వే విభాగం క్రియాశీలకంగా లేకపోవడం, క్షేత్రస్థాయిలో సర్వేయర్ల కొరత కారణంగా భూరెవెన్యూ సమస్యలు ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయి. దీంతో సర్వే వ్యవస్థ బలోపేతంతో పాటు సర్వేయర్ల కొరత తీర్చడానికి రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 3,465 మందికి శిక్షణ ఇవ్వగా.. రెండో విడతలో సుమారు 3 వేల మందికి శిక్షణ కొనసాగుతుంది.జిల్లాలో మొత్తం 183 మందికి లైసెన్స్‌లు జారీ చేయగా.. 13 మండలాలకు సంబంధించి ఒక్కో మండలానికి సుమారు 14 మంది అవుతున్నారు. అయితే మండలానికి నాలుగు నుంచి ఆరుగురిని ఏ ప్రాతిపదికలో ఎంపిక చేస్తారో తెలియక అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. కాగా సుమారు మూడునెలల పాటు వ్యక్తిగత, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి శిక్షణ తీసుకున్న ప్రతిఒక్కరికీ సర్వేయర్లుగా అవకాశం ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు.సర్వేయర్ల ఎంపికలో స్పష్టత కరవు గత మే నెలలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ తీసుకున్న వారిలో డిగ్రీలు, బీటెక్‌లు పూర్తి చేసి ఇప్పటికే వివిధ వృత్తుల్లో స్థిరపడిన ఎంతో మంది ఉన్నారు. ప్రభుత్వం శిక్షణ తీసుకున్న వారందరినీ సర్వేయర్లుగా నియమిస్తుందని అందరూ భావించారు. అయితే ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుగురిని నియమిస్తామని ఇటీవల రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేయడంతో.. లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆందోళన చెందుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అటకెక్కిన వాహనాల నియంత్రణ



మహబూబ్‌నగర్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**: ప్రభుత్వ ఆసుపత్రిలో ఆటోలు అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారు. ఇందులో అనేక మంది డ్రైవర్లు తమ ఆటోలను రాత్రివేళ ఇక్కడే నిలుపుతున్నారు. దూర ప్రాంతాలకు చెందిన కొందరు నగరపాలికలో ఉదయం నుంచి రాత్రి వరకు ఆటోలు నడిపి ఇక్కడే పెట్టి మళ్లీ ఉదయం వచ్చి వాటిని తీసుకెళ్తున్నారు. అలాగే మాతా శిశు విభాగానికి వెళ్లే రహదారికి ఇరువైపులా కార్లు, ఆటోలు, ఇతర వాహనాలు నిలుపుతున్నారు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇష్టానుసారంగా రహదారులకు అడ్డంగా వాహనాలు నిలిపేస్తున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. ఆసుపత్రిలో 800 మంది సిబ్బంది నిత్యం విధులు నిర్వర్తిస్తుంటారు. ఉదయం విధులకు హాజరయ్యేవారు కార్లు, ద్విచక్ర వాహనాలతో వస్తున్నారు. వారికి కేటాయించిన పార్కింగ్‌లో ఇతరుల వాహనాలు ఉంటున్నాయి. ఆసుపత్రి పర్యవేక్షకుడి కారు నిలిపే ప్రాంగణంలో కూడా ఆటోలు ఉంటున్నాయి. ఇలా సుమారుగా నిత్యం 1200 వరకు వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని చూడటానికి వచ్చే వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు నిత్యం 600 నుంచి 800 మంది వరకు వాహనదారులు వస్తుంటారు. వారితో పాటు ఆసుపత్రి కార్యకలాపాల కోసం ఆయా శాఖలు, పీహెచ్‌సీలు, ఇతర ప్రాంతాల నుంచి వైద్య సిబ్బంది వాహనాలు కూడా ఉంటున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో నిత్యం హోటల్స్, ఔషధ దుకాణాలు, ఇతర వ్యాపారాలు చేసేవారు, ఉచిత భోజనం అందించే ఆయా సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు చెందిన 3 వేల వరకు వాహనాల రాకపోకలు ఆసుపత్రిలో సాగిస్తున్నాయి. గతంలో టెండర్ విధానంతో..గతంలో ఆసుపత్రికి వచ్చే వాహనాలను సరైన పార్కింగ్ సదుపాయం కల్పించడానికి టెండర్ విధానం కొనసాగించారు. ఏడాది నుంచి ఈ విధానాన్ని రద్దు చేశారు. దీంతో ప్రస్తుతం సరైన ప్రాంతంలో వాహనాలు నిలపడం లేదు. ఇష్టానుసారంగా పలు ప్రాంతాల్లో రహదారుల వద్ద వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయమై ఆసుపత్రి పర్యవేక్షకులు రంగా అజ్మీరాను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. తాను కూడా వాహనాలు ఇష్టం వచ్చినట్లు నిలపడం చూశానని, వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని వివరించారు

# ఆపేదుందా ఇసుక దందా



వంగూరు **అక్టోబర్ 21 (మనసులో మాట)**:ఎలాంటి అనుమతులు లేకుండా దుందుభి వాగు నుంచి అక్రమార్కులు ఇసుకను తోడేస్తున్నారు. ఉల్పర వద్ద ఇష్టారాజ్యంగా ఇసుకను టిప్పర్లలో తరలించేస్తున్నారు. ఓ గుత్తేదారుడు ఏకంగా వాగులోనే రెండు మిషన్లు పెట్టి ట్రాక్టర్లలో నింపేస్తున్నారు. నిత్యం 10 నుంచి 20 టిప్పర్లలో ఇసుకను అచ్చంపేట, నల్గొండ జిల్లాలకు తరలించేస్తున్నారు. ఒక్కో టిప్పర్ రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు అమ్మేస్తున్నారు. దాదాపు రూ. 8లక్షల వరకు ఆర్జిస్తున్నారు. అమ్రాబాద్, అచ్చంపేటలోని అభివృద్ధి పనులకుతరలిస్తున్నామని చెప్పి ఇసుక దందా నడుస్తోంది. పోలీసులు, మైనింగ్ శాఖ అధికారుల కన్నుసన్నల్లోనే..: దుందుభి ఉద్ధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ఇసుకను తరలించేస్తున్నారు. వాగు నుంచి ఇసుక తీసుకెళ్లాలంటే మైనింగ్, తహసీల్దార్ అనుమతులు ఇస్తే ప్రభుత్వానికి అదాయం వస్తుంది. కానీ ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండా తరలించేస్తున్నారు. ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు ఇసుక అనుమతులు ట్రాక్టర్లకు, టిప్పర్లకు ఎవరికీ ఇవ్వలేదని, ఉల్పర వాగు వద్ద అక్రమ దందా తనకు తెలియదని తహసీల్దార్ మురళీమోహన్ తెలిపారు. పర్యవేక్షించి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు.

## మార్కెట్ యార్డులో ఆరబెట్టిన మొక్కజొన్న



నాగర్‌కర్నూల్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**: ఉమ్మడి జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిమాండుకు అనుగుణంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలనే ఆదేశాల మేరకు అధికారులు ప్రక్రియ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలో నారాయణపేట తప్ప..మిగతా నాలుగు జిల్లాల్లో కేంద్రాలను ప్రారంభిస్తారు. అన్ని మార్కెట్ యార్డుల్లోతక్కువ ధరలకే అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధరగా రూ.2400 ప్రకటించింది. ప్రస్తుతం నాగర్‌కర్నూల్, బాదేపల్లి, అచ్చంపేట యార్డులలో రూ.1700ల నుంచి రూ.2050 వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. నాలుగు జిల్లాల్లో 24 కేంద్రాలను ప్రారంభించనున్నారు. కేంద్రాల వద్ద బయోమెట్రిక్ విధానం అమలు చేయాలా ? వద్దా ? అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. 22న కొన్నిచోట్ల ప్రారంభిస్తాం దీపావళి పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం. ప్రాథమిక సహకార కేంద్రాల ద్వారా ఏర్పాటు చేస్తాం. తక్షణమే ప్రారంభించాలని ఆదేశాలు వచ్చాయి. ఈనెల 22 కొన్నిచోట్ల తెరుస్తాం. వారం, పది రోజుల్లో అన్ని కేంద్రాల్లో ప్రారంభిస్తాం. కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని సహకార సంఘాలకు చెప్పాం

## పోలీసు అమరవీరుల దినోత్సవం



నేర విభాగం (ఖమ్మం) **అక్టోబర్ 21 (మనసులో మాట)**:: ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు పోలీసు అమరవీరుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణ ఆగడం లేదు



కొల్లాపూర్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**:ఉభయ తెలుగు రాష్ట్రాలకు అనుసంధానంగా జిల్లాలో ఉన్న 167కే జాతీయ రహదారి నిర్మాణంతో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఒకవైపు స్థిరాస్తి వ్యాపారం పెరుగుతుంటే...మరోవైపు రహదారికి ఇరువైపులా వాగులు, కుంటల స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. పొలాలకు పారే సాగునీటి కాల్వలు దారి తప్పుతున్నాయి. వాటి పరిరక్షణకు శాఖపరమైన చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు మరింతగా..ఆక్రమణలకు పాల్పడుతున్నారు. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ నిబంధనలు అమలు కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిగో ఇలా కొల్లాపూర్ నుంచి సోమశిల రహదారిని ఆనుకుని 167కే జాతీయ రహదారిని నిర్మిస్తున్నారు. దీంతో సింగోటం క్రాస్‌రోడ్డు, చౌటబెట్ల శివారు, కల్వకోల్, పెద్దకొత్తపల్లి, నాగర్‌కర్నూల్ చౌరస్తాలోని దేశిఇటిక్యాల, నాగర్‌కర్నూల్ పట్టణం చౌరస్తాలలో రూ.కోట్లలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. జిల్లాలోని కొత్రతండా నుంచి నాగర్‌కర్నూల్, కొల్లాపూర్‌లోని సోమశిల ఏరియా వరకు రహదారికి ఇరువైపులా స్థిరాస్తి వ్యాపారం పెరిగింది. ఇంతవరకు బాగానే ఉన్న ప్రధానమైన చెరువులు, కుంటలు, సాగునీటి కాల్వల పరిరక్షణ లేకపోతోంది. ఇక ప్రభుత్వ భూముల ఆక్రమణ ఆగడం లేదు. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ చౌరస్తా ఏరియాలో ఎంజీకేఎల్ఐ కాల్వకు ఇరువైపులా ప్లాట్లు వేశారు. కాల్వ పక్కనున్న రహదారి ఆక్రమణ జరుగుతున్నా...శాఖాపరమైన చర్యలు లేవు. దేశిఇటిక్యాల గ్రామశివారులో, చంద్రకల్, పెద్దకొత్తపల్లిలో చెరువులు, కాల్వల స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. పెద్దకొత్తపల్లిలో జరుగుతున్న 167కే జాతీయ రహదారిలో ఇరువైపులా సాగునీటి కాల్వ కబ్జాకు గురవుతోంది. ఏకంగా చెరువు ప్రాంతంలో ప్లాట్లు వేశారు. సాతాపూర్‌లో రహదారి పక్కన ఉన్న చెరువు ప్రాంతంలో నిర్మాణాలు జరుగుతున్నా... ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదే పరిస్థితి కల్వకోల్ చెరువు ప్రాంతంలోనూ నెలకొంది. కొల్లాపూర్ పురపాలిక పరిధిలోని చౌటబెట్ల వాగుకు ఇరువైపులా ప్లాట్లు వేస్తున్నారు. వరిదేల చెరువు నుంచి నీళ్లు దిగువకు వృథాగా వదిలేయడం, ఇక్కడ సాగునీటి కాల్వను దారి మళ్లించి రైతుల పొలాల గుండా దిగువకు వదిలేస్తున్నారు. చెరువులు, కుంటల స్థలాలను పరిరక్షించి సాగునీటి కాల్వలను దారి మళ్లించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను కచ్చితంగా అమలు చేయాలంటూ రైతులు, ప్రజలు కోరుతున్నారు. దీనిపై నీటి పారుదలశాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ చెరువులు, కుంటలు, సాగునీటి కాల్వల పరిరక్షణకు శాఖపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి



హైదరాబాద్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ , మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

## ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్



బంజారాహిల్స్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**: సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల ప్రాణాలంటే లెక్కలేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో బస్తీ దవాఖానాలను భారత రాష్ట్ర సమితి పరిశీలించింది. ఇందులో భాగంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బంజారాహిల్స్ గురుబ్రహ్మ నగర్‌లోని బస్తీ దవాఖానాకు వెళ్లారు. వైద్యురాలితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

"ప్రజారోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. హైదరాబాద్ నగరం చెత్తా చెదారంతో నిండిపోయింది. ఉచితంగా వైద్య పరీక్షలు అందించే టీ-డయాగ్నోస్టిక్స్‌ను పక్కన పెట్టేశారు. బస్తీ దవాఖానాల వైద్యులకు 4 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. మేం చేపట్టిన టిమ్స్ ఆస్పత్రులను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. త్వరలో టిమ్స్ ఆస్పత్రుల వద్ద ధర్నా చేస్తాం" అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేటీఆర్ విమర్శలు చేశారు

"భారత రాష్ట్ర సమితి నుంచి గెలిచిన దానం ఏ పార్టీలో ఉన్నారో అందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్స్ జాబితాలో ఆయన పేరు చేర్చడం సిగ్గుచేటు. పార్టీ మారలేదంటూ స్పీకర్ వద్ద అబద్ధాలు చెబుతున్నారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ" అని విమర్శించారు. బస్తీ దవాఖానాల్లో కనీస వసతులు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అక్కడికి వెళ్లాలంటేనే పేదలు భయపడుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు భారీగా పేరుకుపోయాయని ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు.

# గూండా రాజ్యంగా మార్చారు



హైదరాబాద్ **అక్టోబర్ 21 (మనసులో మాట)**: రాష్ట్ర ప్రజలందరికీ మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావుదీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పోలీసులకే రక్షణ లేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఒక రౌడీషీటర్ పోలీసు కానిస్టేబుల్‌ను చంపడం దురదృష్టకర సంఘటన అని పేర్కొన్నారు. స్వయాన ముఖ్యమంత్రే హోంమంత్రి అయ్యుండి కూడా రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని చెప్పారు. "ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమైంది. చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. కేబినెట్ సమావేశంలో ఏం జరిగిందో నేను చెప్పాల్సిన పనిలేదు. స్వయానా మంత్రి కుమార్తే చెప్పింది. తప్పులు చేయకపోతే పోలీసులు మంత్రి ఇంటికి ఎందుకు వెళ్లారు? హైదరాబాద్‌ను గూండా రాజ్యంగా మార్చారు. ఒకప్పుడు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రాష్ట్రాన్ని పెట్టుబడిదారులకు స్వర్గధామంగా మారిస్తే.. మీరు తుపాకులతో పెట్టుబడిదారులను భయపెడుతున్నారు" అని విమర్శించారు.

## ఎవరెస్ట్‌ను అధిరోహించిన తల్లీకుమారుడు

కాచిగూడ **అక్టోబర్ 21 (మనసులో మాట)**::ఎవరెస్ట్ శిఖరం బేస్‌క్యాంపును తల్లీకుమారుడు అధిరోహించారు. అందుకు వారికి 8 రోజుల సమయం పట్టింది. ఆదివారం కాచిగూడలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసే శరణ్య (39), ఏడోతరగతి చదువుతున్న తన కుమారుడు శేయాంశ్ (12)తో వివరాలు వెల్లడించారు. ఈనెల 3న దిల్లీకి చేరుకున్నారు. అక్కడి నుంచి నేపాల్ కాఠ్‌మాండూకు బయలుదేరారు. ఎమినిది మందితో కూడిన బృందం 5న ఎక్కడం ప్రారంభించి 13న సముద్ర మట్టానికి 5364 మీటర్ల ఎత్తయిన ఎవరెస్ట్ బేస్ క్యాంపునకు చేరుకున్నారు.

# పీఎఫ్ రూల్స్ కొత్తగా ఏం మారాయి



ఉద్యోగుల భవిష్యనిధి కి సంబంధించి ఇటీవల కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కొన్ని నిబంధనలను ఈపీఎఫ్‌ఓ సరళతరం చేయడంతో పాటు ఉపసంహరణ ఆప్షన్ల సంఖ్యను పెంచింది. అదే సమయంలో ఈపీఎఫ్ ఖాతాలో 25% చందాను కనీస నిల్వగా నిర్వహించాలని సూచించింది. దీనిపై కాస్త గందరగోళం నెలకొనడంతో దీనిపైనా స్పష్టతనిచ్చింది. ఇంతకీ కొత్తగా వచ్చిన రూల్స్ ఏంటి? 25 శాతం నిల్వల మాటేంటి?కొత్తగా ఏం తెచ్చారంటే?పాక్షిక ఉపసంహరణల కోసం గతంలో ఉన్న 13 రకాల సంక్లిష్ట నిబంధనలు ఉండేవి. వాటిని విలీనం చేసి అత్యవసర (అనారోగ్యం, విద్య, వివాహం, ఇంటికి) సంబంధించిన అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు అనే 3 విభాగాలుగా వర్గీకరించారు. ఈ మూడు కేటగిరీల కింద చందాదారులు అర్హత కలిగిన (కనీస నిల్వ 25% మినహా) తమ నిల్వల నుంచి 100% వరకు (ఉద్యోగి, యజమాని వాటాతో కలిపి) ఉపసంహరించుకోవచ్చు. గతంలో వివాహానికి ఉద్యోగి వాటాలో 50%, అనారోగ్యానికి 6 నెలల వేతనంగా తీసుకునే వెసులుబాటు ఉండేది.వివాహం, విద్య కోసం గతంలో సర్వీసు కాలంలో మూడు సార్ల వరకే ఉపసంహరించుకొనే అవకాశం ఉండేది. ఇప్పుడు విద్య కోసం 10 సార్లు, వివాహానికి 5 సార్లు ఉపసంహరించుకోవచ్చు. భవిష్యనిధి నుంచి పాక్షిక ఉపసంహరణ చేసేందుకు కనీస సర్వీసు కాలాన్ని 12 నెలలకు తగ్గించారు. గతంలో వివాహానికి 7 ఏళ్లు, ఇంటి నిర్మాణానికి 5 ఏళ్లు నిబంధన ఉండేది. గతంలో ప్రత్యేక పరిస్థితుల కింద ఉపసంహరణ కోసం సభ్యులు కారణాలను స్పష్టంగా చెప్పాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ విభాగంలో సభ్యులు ఎలాంటి కారణాలూ చెప్పాల్సిన అవసరం లేకుండానే ఉపసంహరణకు దరఖాస్తు చేసుకోవచ్చు.ఈపీఎఫ్‌ఓ నుంచి తుది సెటిల్ మెంట్ కోసం వేచి ఉండే కాలాన్ని గతంలో ఉన్న 2 నెలల నుంచి 12 నెలలకు, పింఛను నిధి ఉపసంహరణకు వేచి ఉండే కాలాన్ని 2 నెలల నుంచి 36 నెలలకు పెంచారు.ఈపీఎఫ్ కనీస నిల్వ 25 శాతం.. ప్రత్యేక సందర్భాల్లో ఆ మొత్తం కూడా తీసుకోవచ్చు వివాదానికి కారణమైన 25% నిబంధన ఈపీఎఫ్‌లో నెలవారీ జమయ్యే ఉద్యోగి, యజమాని వాటాల్లో 25 శాతం మొత్తాన్ని కనీస నిల్వగా ఈపీఎఫ్‌ఓ నిర్ణయించింది. ఈ కనీస మొత్తం మినహాయించగా.. మిగతా 75 శాతం నుంచి అనుమతించిన క్లెయిమ్‌ల సంఖ్య మేరకు నగదు ఉపసంహరణ చేసుకోవచ్చు. అయితే ఈ 25 శాతం నిల్వను లాక్‌చేసి, పదవీ విరమణ చేసేవరకూ ఎట్టిపరిస్థితుల్లో ఉపసంహరణకు అనుమతించరన్న అపోహలు వ్యాప్తి చెందడంతో ఈపీఎఫ్‌ఓ దీనిపై స్పష్టతనిచ్చింది. ఉద్యోగం మానేసిన వెంటనే నగదు నిల్వ నుంచి 75 శాతం వెనక్కి తీసుకోవచ్చు. ఆ తర్వాత 12 నెలలపాటు నిరుద్యోగిగా ఉంటే.. కనీస నిల్వ 25 శాతాన్ని కూడా తీసుకునేందుకు ఈపీఎఫ్‌ఓ అనుమతిస్తుంది. అంతేకాదు 55 ఏళ్ల వయసు అనంతరం పదవీ విరమణ చేసినా, పాక్షిక వైకల్యంతో పదవీ విరమణ చేసినా, స్వచ్ఛంద పదవీ విరమణ చేసినా, పూర్తిగా దేశాన్ని విడిచివెళ్లిన సందర్భాల్లోనూ కనీస నిల్వ 25 శాతంతో కలిపి నూరు శాతం ఉపసంహరణకు అవకాశముందని ఈపీఎఫ్‌ఓ వెల్లడించింది.పీఎఫ్ తీసుకోవచ్చా విశ్రాంత జీవితంలో ఆర్థికంగా ఇబ్బందులు రాకుండా అవసరమైన మొత్తాన్ని కూడబెట్టుకునే అవకాశం కల్పిస్తోంది ఈపీఎఫ్‌ఓ. నిబంధనలు సరళతరం అయ్యాయన్న కారణంతో నిధులు ఉపసంహరిస్తే వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈపీఎఫ్‌లో ఉద్యోగి వాటా (వేతనం డీఏలో 12 శాతం), యజమాని వాటా 12 శాతం ఉంటుంది. యజమాని వాటాలో 8.33 శాతం ఈపీఎఫ్ చందా (భవిష్యత్తులో పింఛను చెల్లింపు కోసం), మిగతా 3.67 శాతం వాటాను ఉద్యోగి ఈపీఎఫ్ ఖాతాలోనే జమ చేస్తుంది. అదనంగా చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్‌పై 8.25 శాతం వడ్డీ లభిస్తోంది. ఏటా వడ్డీ అసలులో కలుస్తుంది. దీంతో చక్రవడ్డీ తరహాలో ఆదాయం వస్తుంది. ఇలా వచ్చిన మొత్తంపై ఆదాయ పన్ను ఇబ్బందులూ ఉండవు. ఇవన్నీ కలిపితే సుమారు 9.5-10 శాతం వరకు రాబడి అందుతుంది. కాబట్టి దీర్ఘకాలంలో మంచి నిధిని కూడబెట్టాలనుకునేవారికి ఈపీఎఫ్‌ఓ సరైన ఎంపిక. కాబట్టి నిబంధనలు సులువయ్యాయన్న కారణంతో ఎడాపెడా ఉపసంహరిస్తే పదవీ విరమణ నిధి అనేదానికి అర్థం ఉండదు.

# లాభమా నష్టమా బహుళ ఎఫ్‌డీలను కలిగి ఉంటే

## జీఎస్టీ ధమాకా అమ్మకాల మోత



బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు..రిస్క్ చేయడానికి ఆసక్తిగా లేని పెట్టుబడిదారులకు ఒక ప్రసిద్ధమైన పెట్టుబడి ఎంపిక. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు అమితంగా ఇష్టపడే ఆర్థిక సాధనం కూడా బ్యాంకు ఎఫ్‌డీలే అని చెప్పొచ్చు. చాలా మంది ఒక ఎఫ్‌డీతో సరిపెట్టుకోకుండా అనేక ఎఫ్‌డీలను ఓపెన్ చేస్తారు. ఇలాంటి బహుళ ఎఫ్‌డీలపై పరిమితి లేదు. ఒక వ్యక్తి బ్యాంకులో ఎన్ని ఎఫ్‌డీలనైనా తెరవొచ్చు. అయితే, బహుళ ఎఫ్‌డీలను నిర్వహించడానికి తగిన ప్రణాళిక అవసరం. బహుళ ఎఫ్‌డీల వల్ల లాభ, నష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.ఎఫ్‌డీ ఉద్దేశం ఎఫ్‌డీ ఖాతా తెరిచే ముందు అందులో మీరు ఎందుకు పెట్టుబడి పెడుతున్నారో తెలుసుకోవాలి. మీరు స్వల్పకాలిక లక్ష్యం కోసం పొదుపు చేస్తుంటే, తక్కువ కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీని ఎంచుకోండి. దీర్ఘకాలిక లక్ష్యాల కోసమయితే, ఎక్కువ వ్యవధిని ఎంచుకోండి. మరీ ముఖ్యంగా వివిధ కాలవ్యవధులకు మీకు ఉండే ఖర్చులు, అత్యవసరాలను అంచనా కట్టి, ఎఫ్‌డీని ఎంపిక చేసుకోవడం మంచిది. అంటే, రాబోయే ఖర్చు చిన్నదా, పెద్దదా అని అంచనా వేసుకున్నాకే ఆ మొత్తాన్ని బట్టి ఎఫ్‌డీలో మదుపు చేయడం మంచిది. దీనివల్ల సరైన వ్యవధిలో సరైన మొత్తం అందుతుంది. ఈ వ్యూహం..ముందస్తుగా ఎఫ్‌డీని బ్రేక్ చేయకుండా, అవసరమైనప్పుడు మీరు లిక్విడిటీని కలిగి ఉండేలా చేస్తుంది.బహుళ ఎఫ్‌డీలతో ప్రయోజనాలు అత్యవసర ఖర్చులు ఏర్పడితే, అవసరాన్ని బట్టి ఏదైనా ఒక ఖాతా క్లోజ్ చేసి ఆ మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. ప్రతి మెచ్యూర్ అవుతున్నప్పుడు మీ ఆర్థిక అవసరాలకు నిధులను పొందే అవకాశం మీకు ఉంటుంది. విద్య, ఆరోగ్యం, ప్రయాణాలు లేదా అత్యవసర పరిస్థితులకు సంబంధించి వివిధ లక్ష్యాల కోసం ఆ ఎఫ్‌డీలను కేటాయించి వాటిని ఉపయోగించుకోవచ్చు. మీకు బహుళ %ఖీణ%లు ఉన్నప్పుడు, మీరు వడ్డీ రేటు రిస్క్‌ను తగ్గించుకోవచ్చు. ఒకవేళ వడ్డీ రేట్లు పెరిగితే, మీరు మెచ్యూరిటీ మొత్తాలను కొత్త రేట్ల వద్ద తిరిగి పెట్టుబడి పెట్టవచ్చు. దీని ద్వారా, మీరు వేర్వేరు కాలవ్యవధులకు లభించే వివిధ వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని పొందవచ్చు.ఇంకా, వివిధ బ్యాంకులు వేర్వేరు కాలవ్యవధులకు విభిన్న వడ్డీ రేట్లను అందిస్తాయి. బహుళ ఎఫ్‌డీలను ఓపెన్ చేయడం వల్ల మీరు ఆ రాబడిని పొందొచ్చు. ఉదాహరణకు, 6 నెలల వడ్డీ 5.50% మాత్రమే ఉంటే, ఏడాదికి 6.50-7% వరకు ఉండొచ్చు. దీనివల్ల వేర్వేరు ఎఫ్‌డీలపై విభిన్న వడ్డీ రేట్లను పొందడంతో పాటు వివిధ కాలవ్యవధుల అవసరాలను వీటితో తీర్చుకోవచ్చు. ముందస్తు ఉపసంహరణ మనకు ఒకే పెద్ద ఎఫ్‌డీ ఉందనుకుందాం, అత్యవసరంగా చిన్న నగదు అవసరం ఏర్పడినప్పుడు కూడా దాన్ని గడువు లోపు ఉపసంహరించుకోవాల్సి వస్తుంది. ఇలాంటి ముందస్తు ఉపసంహరణలపై బ్యాంకులు జరిమానా విధిస్తాయి. మీకు బహుళ ఎఫ్‌డీలు ఉంటే, మీ అత్యవసరాలకు ఏదో ఒకదాన్ని ఉపసంహరించుకుని జరిమానాను తప్పించుకోవచ్చు/తగ్గించుకోవచ్చు. డిపాజిట్‌పై బీమా డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ రూ.5 లక్షల వరకు ప్రతి బ్యాంకు డిపాజిట్ మీద బీమా అందిస్తుంది. బహుళ ఎఫ్‌డీలను వివిధ బ్యాంకుల్లో విభజించడం వల్ల కవరేజీ పూర్తిగా లభించే అవకాశముంది. అంతేకాకుండా, బహుళ బ్యాంకుల్లో ఎఫ్‌డీలను ఓపెన్ చేయడం వల్ల మీరు వివిధ బ్యాంకుల(మెరుగైన) వడ్డీ రేట్లను పొందొచ్చు. ఏదైనా బ్యాంకు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పుడు, అందులో తాత్కాలికంగా నగదు ఇబ్బందులు ఏర్పడవచ్చు. బహుళ డిపాజిట్లను వేర్వేరు బ్యాంకుల్లో చేయడం వల్ల నగదు అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉండడానికి మిగతా బ్యాంకుల ఎఫ్‌డీలపై ఆధారపడొచ్చు. దీనివల్ల రిస్క్ చాలా వరకు తగ్గుతుంది.బహుళ ఎఫ్‌డీల రికార్డులు బహుళ ఎఫ్‌డీలు ఉన్నప్పటికీ వాటిని తేలికగా నిర్వహించొచ్చు. ఖాతాల నంబర్లు, డిపాజిట్ మొత్తాలు, వడ్డీ రేట్లు, మెచ్యూరిటీ తేదీలు వంటి వివరాలను ట్రాక్ చేయడం కష్టమేమి కాదు. స్ప్రెడ్‌షీట్ లేదా ఎఫ్‌డీ ట్రాకింగ్ యాప్‌ను ఉపయోగించి ఇలాంటి పనులను సులభతరం చేసుకోవచ్చు. బహుళ ఎఫ్‌డీల మెచ్యూరిటీ తేదీల విషయంలో గందరగోళం లేకుండా ఉండడానికి, మీకు వెంటనే నిధులు అవసరం లేకపోతే ఆటో రెన్యూవల్‌ను ఎంచుకోవచ్చు. దీనివల్ల మీ ఎఫ్‌డీ ఆటోమేటిక్‌గా రెన్యూ అయిపోతుంది.బహుళ ఎఫ్‌డీలతో నష్టాలు బహుళ ఎఫ్‌డీల ప్రయోజనాలతో పోలిస్తే, నష్టాలు కొద్దిగా తక్కువేనని చెప్పొచ్చు. ఒకే ఎఫ్‌డీని నిర్వహించడం కంటే బహుళ ఎఫ్‌డీలను నిర్వహించడం కొంత వరకు క్లిష్టంగా ఉంటుంది. మీరు బహుళ ఖాతాలు, మెచ్యూరిటీ తేదీలను, వడ్డీ రేట్లను ట్రాక్ చేయాలి. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. సరైన రికార్డులు, రిమైండర్లు లేకుండా బహుళ ఎఫ్‌డీలను నిర్వహించడం కష్టంగా ఉంటుంది. పెద్ద

# వార్నింగ్ ఇచ్చిన బీసీసీఐ



టీమ్‌ఇండియా ఆసియా కప్ విజేతగా నిలిచి 20 రోజులు దాటింది. అయితే, ఇప్పటికీ ట్రోఫీతోపాటు మెడల్స్.. భారత జట్టు చేతికి రాలేదు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఏసీసీ చీఫ్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్న మోసిన్ నక్వీ చేతుల మీదుగా వాటిని తీసుకొనేందుకు భారత క్రికెటర్లు నిరాకరించారు. దీంతో ట్రోఫీ, మెడల్స్‌ను తనతోపాటు నక్వీ తీసుకెళ్లిపోయారు. నక్వీ వ్యవహరిస్తున్న తీరుపై సీరియస్‌గా ఉన్న బీసీసీఐ ఆసియా కప్ ఫైనల్ ముగిసిన రెండ్రోజుల తర్వాత జరిగిన ఏసీసీ ఏజీఎం సమావేశంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తాజాగా నక్వీకి బీసీసీఐ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ట్రోఫీని సరైన పద్ధతిలో అప్పగించాలని, లేకపోతే ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు అధికారిక ఇ-మెయిల్ పంపింది. ఏసీసీ చీఫ్ నుంచి ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నామని, ఆయన వైపు నుంచి ఎటువంటి స్పందన రాకపోతే అధికారిక మెయిల్ ద్వారా ఈ విషయాన్ని ఐసీసీకి తెలియజేస్తామని బోర్డు కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఈ ప్రక్రియలో తాము దశలవారీగా ముందుకు సాగుతున్నామని, ట్రోఫీని భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామన్నారు.ఏసీసీ కార్యాలయంలో భారత జట్టుకు ట్రోఫీ అందజేయానికి సిద్ధంగా ఉన్నానని నక్వీ ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. పాక్ మంత్రిగా ఉన్న మోసిన్ నక్వీ చేతుల మీదుగా ఎట్టిపరిస్థితుల్లో ట్రోఫీని స్వీకరించబోమని బీసీసీఐ తెగేసి చెప్పింది. ప్రస్తుతం ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఏసీసీ కార్యాలయంలోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, తన అనుమతి లేకుండా దాన్ని అక్కడి నుంచి తరలించడం లేదా ఇతరులకు అప్పగించొద్దని అధికారులకు నక్వీ ఆదేశాలు జారీ చేశారట.

## భారత్ ఆ బలహీనతను అధిగమిస్తుందా



మహిళల వన్డే ప్రపంచ కప్ 2025)లో మొదటి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరుమీద కనిపించిన భారత జట్టు తర్వాత తడబడుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైన సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుతం నాలుగు పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన.. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా సెమీస్ చేరాలంటే ఆడాల్సిన ఉన్న చివరి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గాల్సిందే. గురువారం నవీ ముంబయి వేదికగా న్యూజిలాండ్‌తో జరగనున్న మ్యాచ్ భారత్‌కు చావోరేవో లాంటిదని చెప్పొచ్చు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. మరి కివీస్‌పై వన్డేల్లో టీమ్‌ఇండియా రికార్డు ఎలా ఉందో చూద్దాం. భారత్ వేదికగా రెండు జట్లు 23 మ్యాచ్‌ల్లో తలపడగా.. టీమ్‌ఇండియా 12, కివీస్ 10 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. ఒక దాంట్లో ఫలితం తేలలేదు. ఓవరాల్‌గా చూస్తే 57 మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ 34, భారత్ 22 మ్యాచ్‌లు నెగ్గాయి. రెండు టీమ్‌ల మధ్య జరిగిన గత ఐదు మ్యాచ్‌ల్లో భారత్ 3, కివీస్ రెండింట గెలిచాయి. న్యూజిలాండ్‌తో కీలక పోరులో భారత్ గెలవాలంటే బౌలింగ్ విభాగం మెరుగుపడాల్సిన అవసరముంది. గత మూడు మ్యాచ్‌ల్లో బ్యాటర్లు రాణించినా బౌలర్లు నిరాశపర్చపడటంతో ఓటమి తప్పలేదు. ఆస్ట్రేలియాకు 331 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా భారత్ కాపాడుకోలేకపోయిందంటే మన బౌలింగ్ విభాగం ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్రాంతిగౌడ్, స్నేహ్ రాణా గత రెండు మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్టూ తీయలేకపోయారు. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో ఆడిన పేసర్ రేణుకా సింగ్ తక్కువ పరుగులే ఇచ్చినప్పటికీ వికెట్లు పడగొట్టలేకపోయింది. బ్యాటింగ్‌లో ప్రస్తుతమున్న జోరు కొనసాగించడంతోపాటు బంతితో రాణిస్తేనే భారత్ సెమీస్ చేరేందుకు అవకాశం ఉంటుంది. ఇక, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా సెమీస్‌కు చేరిన విషయం తెలిసిందే

# రో- కో కుదురుకోవడానికి కాస్త సమయం ఇవ్వాలి



రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ ) తమ కెరీర్‌ను ఇంకా పొడిగించుకోవాలని చూసినా.. వారి వారసత్వం ఏ మాత్రం మసకబారదని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిశాస్త్రి అన్నాడు. రోహిత్, విరాట్ ఇప్పటికే టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ప్రస్తుతం వారు కేవలం వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. కానీ వారు వన్డే వరల్డ్ కప్ 2027లో పాల్గొంటారా? లేదా? అనే విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. అయితే రో-కో ద్వయానికి రవిశాస్త్రి మద్దతుగా నిలుస్తున్నాడు. 'వారు టీమ్‌ఇండియా కోసం చాలా సంవత్సరాలుగా ఎంతో చేస్తున్నారు. వారి సేవలను ఎవరూ మరిచిపోలేరు. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లను ఎదుర్కొన్నారు. వారు రేపే రిటైర్మెంట్ ప్రకటించినా.. లేదా కొంతకాలం తర్వాత వీడ్కోలు పలికినా.. వారి వారసత్వం మాత్రం అలాగే కొనసాగుతుంది' అని రవిశాస్త్రి విశ్లేషించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మొదటి మ్యాచ్‌లో రోహిత్, విరాట్ విఫలమయ్యారు. అయినా వారిపై అప్పుడే ఓ అంచనాకు రాకూడదని, కాస్త సమయం ఇవ్వాలని అతడు సూచించాడు. 'చాలా కాలం విరామం తర్వాత పునరాగమనం చేస్తే.. తడబాటుకు గురవడం సహజమే. అయినా మ్యాచ్‌కు రెండు రోజుల ముందు పెర్త్‌లో అడుగు పెట్టి, ఆ పరిస్థితులకు సర్దుబాటు చేసుకోవడం ఏ జట్టుకైనా అంత తేలిక కాదు. ముఖ్యంగా బౌన్సీ పిచ్‌లపై నాణ్యతగల ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కోవడం అంత తేలికైన విషయం కాదు. అందుకే వెంటనే వారిపై ఓ అంచనాకు రాకూడదు. వారు కుదురుకోవడానికి కాస్త సమయం ఇవ్వాలి' అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.పెర్త్ వేదికగా ఆదివారం జరిగిన మొదటి వన్డేలో టీమ్‌ఇండియా 7 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు టాప్ ఆర్డర్ విఫలమైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. రెండో వన్డే గురువారం అడిలైడ్, మూడో వన్డే శనివారం సిడ్నీ వేదికగా జరగనున్నాయి.

## తొలి రౌండ్‌లోనే లక్ష్యసేన్ ఔట్



భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 టోర్నీలో తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. మంగళవారం పారిస్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ ఓపెనింగ్ రౌండ్‌లో లక్ష్యసేన్ వరుస గేమ్‌ల్లో ఓడిపోయాడు. 7-21, 16-21తో నాట్ న్గుయెన్ (ఐర్లాండ్) చేతిలో పరాజయం చవిచూశాడు. ఈ మ్యాచ్ తొలి గేమ్‌లో పూర్తిగా తేలిపోయిన భారత షట్లర్.. రెండో గేమ్‌లో పుంజుకుని పోటీ ఇచ్చాడు. తొలుత 5-11తో వెనుకబడిన లక్ష్య తర్వాత పోరాడి 11-15తో నిలిచాడు. మళ్లీ అనవసర తప్పిదాలు చేసి గేమ్‌ను చేజార్చుకున్నాడు.గత నెలలో జరిగిన డెన్మార్క్ ఓపెన్‌లో ఇదే ప్రత్యర్థిని లక్ష్యసేన్ ఓడించడం గమనార్హం.

# ఈపీఎఫ్ తీసుకుంటున్నారా



ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్)... కొన్ని దశాబ్దాలు ఉద్యోగం చేశాక.. విశ్రాంత జీవితంలో ఆర్థికంగా ఇబ్బందులు రాకుండా అవసరమైన మొత్తాన్ని కూడబెట్టుకునేందుకు ఓ సురక్షిత మార్గం. ఒకప్పుడు ఇందులో నుంచి డబ్బు వెనక్కి తీసుకోవడం ఎంతో కష్టంగా ఉండేది. కాలానుగుణంగా మారిన నిబంధనలతో ఇప్పుడు ఈ నిధిని తీసుకోవడం సులభంగా మారింది. నిబంధనలు సరళీకరించారని, క్లెయిమ్‌ల సంఖ్యను పెంచారన్న కారణంతో భవిష్యనిధి నుంచి నిధులు ఉపసంహరించడం మంచిది కాదు. చిన్నమొత్తమే కదా... అంటూ ఇష్టానుసారం తీసుకుంటే ఆ ఖాతాలో ఏమీ మిగలదు. పదవీ విరమణ ప్రయోజనాలు పెద్దగా చేతికి అందవు. వృద్ధాప్యంలో చేతిలో నగదు నిల్వలు లేక ఆర్థికంగా ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుంది. చందాదారుడి భవిష్యనిధి ఖాతాలో కనీస నిల్వ 25 శాతం పోను మిగతా నిల్వను వెనక్కి తీసుకునేందుకు అనుమతిస్తూ ఈపీఎఫ్‌వో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా రూ.5 లక్షల విలువ కలిగిన క్లెయిమ్‌లను నేరుగా పరిష్కరించనుంది. అత్యవసర సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ ఖాతా నుంచి నగదు ఉపసంహరణకు ఈపీఎఫ్‌వో అనుమతిస్తోంది.కొనసాగిస్తేనే మేలునిబంధనల ప్రకారం ప్రతి నెలా మూల వేతనం, డీఏ కలిపిన మొత్తం నుంచి 12 శాతం ఉద్యోగి వాటాగా వేతనం నుంచి మినహాయించి, ఈపీఎఫ్ ఖాతాలో యాజమాన్యం జమ చేస్తుంది. అంతే మొత్తంలో తన వాటాగా యాజమాన్యమూ చెల్లిస్తుంది. యజమాని వాటా 12శాతంలో... 8.33 శాతం ఈపీఎస్ చందా (భవిష్యత్తులో పింఛను చెల్లింపు కోసం), మిగతా 3.67శాతం వాటాను ఉద్యోగి ఈపీఎఫ్ ఖాతాలోనే జమ చేస్తుంది. అయితే ఉద్యోగులు ఆర్థిక క్రమశిక్షణ, మెరుగైన వడ్డీ ఆదాయం కోసం అదనంగా స్వచ్ఛంద జమ (వీపీఎఫ్) చేసుకోవచ్చు. ఇలా చేసిన జమతో భవిష్యనిధి ఆదాయం పెరగడంతో పాటు ఆ మొత్తంపై వచ్చే వడ్డీ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఈపీఎఫ్‌పై 8.25 శాతం వడ్డీ లభిస్తోంది. ఏటా వడ్డీ అసలులో కలుస్తుంది. దీంతో చక్రవడ్డీ తరహాలో ఆదాయం వస్తుంది. ఇలా వచ్చిన మొత్తంపై ఆదాయ పన్ను ఇబ్బందులూ ఉండవు. ఇవన్నీ కలిపితే సుమారు 9.5-10 శాతం వరకు రాబడి వస్తున్నట్లు అనుకోవచ్చు.ఉదాహరణకు.. ఒక వ్యక్తి 25 ఏళ్ల సమయంలో ఉద్యోగంలో చేరారనుకుందాం. అతని మూల వేతనం, డీఏ కలిపి నెలకు రూ.15,000 ఉంటుంది. ఏటా వేతన పెరుగుదల 5శాతంగా ఉంది. ఆ ఉద్యోగి ఎన్నడూ పీఎఫ్ నిధులు తీసుకోలేదు. ఈపీఎఫ్‌వో చెల్లించే వడ్డీతో కలిపి అతను పదవీ విరమణ వయసు నాటికి (58 ఏళ్లకు) అతని ఖాతాలో రూ.కోటికిపైగా నిధులు ఉంటాయి. అలాగే నెలకు (ప్రస్తుత నిబంధనల ప్రకారం) రూ.7వేల వరకూ పింఛను అందుతుంది. పైగా ఈపీఎఫ్ నిల్వలపై వచ్చే వడ్డీ ఆదాయం, కార్పస్‌నిధి ఆదాయ పన్ను పరిధిలోకి రాదు. ఉద్యోగుల పింఛను నిధి సర్వీసులో ఎలాంటి అంతరాయం ఉండకుంటే రిటైర్మెంట్ తరువాత మెరుగైన ఈపీఎఫ్ పింఛను చేతికివచ్చే అవకాశాలు ఉంటాయి. ఉద్యోగంలో చేరినప్పటి నుంచీ ఈపీఎఫ్ సర్వీసులో అంతరాయం లేకుండా, నగదు ఉపసంహరణ చేయకుండా ఉంటే.. పదవీ విరమణ సమయంలో మెరుగైన నగదు నిల్వను వెనక్కి తీసుకోవచ్చు. అందులో కొంత పోస్టాఫీసు పెద్దల పొదుపు పథకం లేదా, యాన్యుటీ పథకాల్లో జమ చేసుకోవచ్చు. ఆ మొత్తంపై వచ్చే రాబడితో శేషజీవితం ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా గడపవచ్చు.చేస్తున్న తప్పులు ఇవీ...కొందరు స్వల్పకాలం పాటు పనిచేసి మధ్యలో ఉద్యోగం మానేస్తున్నారు. రెండు నెలలు ఖాళీగా ఉంటే.. చాలు పీఎఫ్ ఖాతాలో అప్పటికే జమ అయిన మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నారు. ఆర్థిక అవసరాల కోసం అలా చేశారనుకుందాం. కానీ పింఛను నిధి (ఈపీఎస్) మొత్తాన్ని వెనక్కి తీసుకుంటున్నారు. దీంతో చందాదారుడి ఖాతాలో నగదు లేకపోవడమే కాదు.. అప్పటి వరకు చేసిన సర్వీసు కాలం తిరిగి సున్నాకు చేరుతుంది. అందుకే ఎట్టిపరిస్థితుల్లోనూ ఈపీఎస్‌మొత్తాన్ని ఉపసంహరించుకూడదు. ఈపీఎస్ మొత్తాన్ని ఉపసంహరించకుండా తర్వాత చేరిన సంస్థలోని సర్వీసుకు కలపాలి. దీనివల్ల సర్వీసు కాలం పెరుగుతుంది. దీని ఆధారంగానే పదవీ విరమణ సమయంలో పింఛను ఈపీఎఫ్‌వో లెక్కిస్తుంది. ఈ కాలం ఎక్కువగా ఉంటే.. చేతికి వచ్చే పింఛను పెరుగుతుంది. ఈపీఎస్ సర్వీసులో జమయ్యే నిధి తక్కువగా ఉంటుంది. ఈ తక్కువ మొత్తాన్ని తీసుకుంటే.. చివరికి ఉద్యోగికి పెద్ద నష్టం జరుగుతుంది.ఏదైనా కంపెనీలో ఉద్యోగం మానేసి కొత్త సంస్థలో చేరిన తర్వాత ఈపీఎస్ సర్వీసుతో కూడిన ఖాతాను కొత్త కంపెనీకి అందించాలి. తద్వారా సర్వీసును కొత్త కంపెనీకి అనుసంధానం చేయడంతో ఈపీఎఫ్ నిల్వలన్నీ ఒకే ఖాతా కిందకు వస్తాయి. ఈపీఎస్ సర్వీసు కాలం నిరంతరాయంగా కొనసాగుతుంది.పదవీ విరమణ చేయగానే ఆర్థిక అవసరాలు ఉంటే తప్ప.. పీఎఫ్ ఖాతా నుంచి నగదు ఉపసంహరించుకోవద్దు. ఆ మొత్తాన్ని 61 ఏళ్ల వరకు పీఎఫ్ ఖాతాలో అలాగే పెట్టడం ద్వారా మెరుగైన వడ్డీ లభిస్తుంది. పైగా ఈ వడ్డీ ఆదాయంపై ఆదాయపన్ను ఉండదు. ఈపీఎఫ్ ఉపసంహరణల సంఖ్య పెరిగింది. గతంలో వివాహం, ఇంటి నిర్మాణం కోసం ఈపీఎఫ్ కింద కనీసం 5-7 ఏళ్ల సర్వీసు పూర్తిచేసినవారికే అవకాశం ఉంది. కొత్త నిబంధనల కింద ఏడాది అనంతరం ఈ కేటగిరీల్లో నగదు తీసుకోవచ్చు. స్వల్పకాలిక అవసరాలు, ఇతరత్రా కారణాలతో నగదు ఉపసంహరించుకుంటూ వెళ్తే క్లెయిమ్‌ల సంఖ్య పూర్తవుతుంది. కీలకమైన సమయంలో ఖాతాలో నగదు ఉండదు. ఒకవేళ ఉన్నా ఉపసంహరణల సంఖ్య పూర్తి కావడంతో నగదు తీసుకోవడం సాధ్యం కాదు.



## ఏపీకి గూగుల్ రాకతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనున్న విశాఖ

### – మంత్రి కందుల దుర్గేష్

**ఐటీతో పాటు ఇతర రంగాల్లోనూ వృద్ధికి, ఉపాధికి విస్తృత అవకాశాలు : మంత్రి దుర్గేష్**

**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 21 :** ఏపీకి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రాకతో విశాఖపట్నం గ్లోబల్ కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ప్రత్యేక దృష్టి సారించి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ ను ఏపీకి తీసుకొచ్చారని, అది వైజాగ్ లో ఏర్పాటు కాబోతుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఏఐ హబ్, డేటా సెంటర్ ఐటీ రంగంలో ఏపీని శరవేగంగా దూసుకెళ్లేందుకు దోహదపడున్నాయన్నారు. రాష్ట్ర ఐటీ రంగాన్ని మలుపుతిప్పే గేమ్ ఛేంజర్ గా నిలవనున్న ఈ డేటా సెంటర్ 12 దేశాలకు అనుసంధానం చేయబడుతుందని వివరించారు. ఇక్కడ డేటా స్టోరేజీతో పాటు కృత్రిమ మేధా ఆధారిత అప్లికేషన్స్ ను ప్రాసెస్ చేసేందుకు అవసరమైన కంప్యూటింగ్ సదుపాయాల్ని సమకూర్చనుందని, రాబోయే రోజుల్లో డేటా సెంటర్ కు అనుబంధంగా ఏర్పాటయ్యే కంపెనీలతో పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కూడా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

## వీరేశ్వర స్వామి ఆలయానికి కార్తీక శోభ





**ఐ పోలవరం (మనసులో మాట) అక్టోబర్ 21 :** మురమళ్ల: నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయానికి కార్తీక శోభ సంతరించుకుంది. అక్టోబర్ 22 నుండి నవంబర్ 20 వరకు కార్తీక మాస మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కోనసీమలో ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని అధికారులు అంచనాలు వేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పర్వదినాల్లో ప్రత్యేక క్యూ లైన్లు, మంచి నీరు, చంటి పిల్లలకు పాలు, మెడికల్ క్యాంప్లు ఏర్పాటు చేస్తారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. నవంబర్ 5 వతేది జ్వాలా తోరణం, శూలాల సంబరం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమావాస్య ఆఖరు రోజు దీపోత్సవం నేత్రానంద పర్వంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక మాసం లో స్వామి వారికి కల్యాణం జరిపించుకొంటే సకల శుభాలు కలుగుతాయని అలాగే భక్తుల సౌకర్యార్థం కార్తీక మాసం నెల రోజులు ప్రత్యేక అభిషేకం ఏర్పాటు చేశామని రు 3 వేలు చెల్లిస్తే నెల రోజులు స్వామి వారి నిజ రూప లింగానికి పంచామృతాభిషేకం జరిపిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### అమరవీరుల త్యాగాలను

## ప్రతి ఒక్కరూ స్మరించాలి







**ఏలూరు, అక్టోబర్, 21(మనసులో మాట)** ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్ కుమార్ అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి ఐజి అశోక్ కుమార్ పోలీసు అధికారులు అమర వీరులు స్తూపం వద్ద అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరినీ పేరుపేరునా తలచి, వారి త్యాగాలను మనం చేసుకుంటూ వారికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మంతా గాఢ నిద్ర లో ఉంటే పోలీసు మేల్కొని ప్రజల శాంతిభద్రత పరిరక్షణకు కృషిచేస్తుంటారని,ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను త్యజించి విధి నిర్వహణ చేస్తుంటారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి గౌరవం చూపించడం మనందరి బాధ్యతన్నారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి శాంతిభద్రతలకు కృషిచేసిన పోలీసు అమర వీరుల సేవలను పోలీసు అమర వీరుల సంస్మరణ దినం రోజున ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. మన రాష్ట్రంలో 2000 వరకు వామపక్ష తీవ్రవాదులు చర్యలు ఉండేవని, గతంలో అమర వీరులు ప్రాణత్యాగం వలన వామపక్ష తీవ్రవాదులను అరికట్టగలిగామన్నారు. సమాజ వ్యతిరేక శక్తులను అదుపు చేసే విషయంలో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు తమ శాఖ ఎప్పుడు అండగా ఉంటూ, వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తమ సమస్యను తెలియజేస్తే పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటానని ఐజి కిషోర్ కుమార్ భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో అలుపెరుగని కృషిచేస్తున్న పోలీసులు రియల్ హీరోస్ అని వారి త్యాగాలను కొనియాడారు.ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది, ఆంధ్రప్రదేశ్లో 05 పోలీస్ సిబ్బంది ప్రాణత్యాగాలు చేశారని వారి యొక్క సేవలకు శ్రద్ధాంజలి ఘటించారు, పోలీస్ సిబ్బంది ఎండనక, వాననక, పండుగ రోజులలో కూడా ప్రతిరోజూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమ కొరకు విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజలకు రక్షణ చేస్తూ వారి అమూల్యమైనటువంటి విధి నిర్వహణ వలన ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారన్నారు. శాంతిభద్రత పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల కుటుంబాలను ప్రభుత్వం నుండి అందించే పరిహారం, సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు కృషిచేస్తామన్నారు. జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఈ రోజు మనమందరం ఇక్కడ సమావేశం కావడానికి కారణం, 1959వ సంవత్సరం, అక్టోబర్ నెల, 21వ తేదిన హిమాలయాల్లోని లడక్ దరి ఆక్సాయి చిన్ వద్ద 15 వేల నుండి 16 వేల అడుగుల ఎత్తులో సాధారణ విధులు నిర్వహిస్తున్న 10 మంది సి.ఆర్.ఫి.ఎఫ్ జవానులను భారత భూభాగం లోనికి నిబంధనలకు విరుద్ధముగా అక్రమముగా ప్రవేశించిన చైనా దళాలు వారిని బలిగొన్నాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.పోలీసు విధి నిర్వహణ వారి యొక్క ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ రక్షణ కొరకు అమరులు వీరులకు శ్రద్ధాంజలి ఘటించడం మనందరి బాధ్యత అన్నారు. ఏలూరు జిల్లా లో పోలీసులు యొక్క సంక్షేమం కొరకు కో–ఆపరేటివ్ ద్వారా ఐదు లక్షల రూపాయలను లోన్లు మంజూరు చేయడానికి ఆదేశాలు ఇచ్చమని,సిబ్బంది కారుణ్య నియమాకాల ద్వారా ఇప్పటి వరకు జిల్లా లో ఎనిమిది వంది కి ఉద్యోగ కల్పన చేశామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ డిపార్ట్మెంట్ ఎటువంటి రిమార్కులు లేనటువంటి సేవలను అందిస్తూ ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎస్పీ చెప్పారు.

పోలీసు సిబ్బంది కవాతు కు కామెండర్ గా ఏ ఆర్ ఆర్ ఐ, సతీష్ అమర వీరులు కు స్మృతి పేరేడు ను నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు తమ విధుల లో భాగంగా ప్రజా సేవలో ధైర్య సాహసాలతో అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాసిన పోలీస్ వీరులకు రెండు నిమిషాల సేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించినారు.అనంతరం పోలీసు అమర వీరుల త్యాగాలను తెలియజేస్తూ ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి నిర్వహించిన ర్యాలీని ఐజి అశోక్ కుమార్, కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ అమీనా పేట గవర్నమెంట్ హాస్పిటల్ ఫైర్ స్టేషన్, జడ్పీ ఆఫీస్ కలెక్టరేట్ మీదుగా తిరిగి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్ , డిటిసి డిఎస్పి ప్రసాదరావు ఏ ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్ , ఏఓ మస్తాన్, పోలీసు ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, అశోక్ కుమార్ , కోటేశ్వరరావు, పవన్ కుమార్ ఆర్ఎస్ఐ లు, ఏఆర్.ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**- ఇది నేతాజీ ప్రకటించిన 'స్వాతంత్ర దినోత్సవం'**
**- ఆర్పీసీ మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా..**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరోచిత పోరాటంతో 1943 అక్టోబరు 21 న అధికారికంగా ప్రకటించుకున్న భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అట్టహాసంగా జరిపింది. స్థానిక ఆర్పీసీ ప్రధాన కార్యాలయం వద్ద ఆ పార్టీ అధినేత మేడా శ్రీనివాస్ సారథ్యంలో అత్యంత ఘనంగా నేతాజీ సాధించిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జాతీయ జండాను మేడా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం భారతదేశం కోసం నేతాజీకి వెన్ను దన్నుగా నిలిచి ఆత్మ బలిదానానికి సిద్ధ పడిన యోధురాలు 'నీరా ఆర్యా'ను, స్వాతంత్ర్యం అనంతరం భారత దేశం కోసం పాకిస్తాన్ జైల్లో చిత్ర హింసలు అనుభవించి ప్రాణాలు విడిచిన రవీంద్ర కౌశిక్ లను స్మరించుకున్నారు. నేతాజీ ని స్ఫూర్తి గా తీసుకుని ఎందరో ఆత్మ బలిదానాలతో సాధించుకున్న స్వాతంత్ర్య దినం 1943, అక్టోబర్ 21 తేదీ అని, ఈ రోజునే నేతాజీ సారథ్యంలో భారతీయ పాలన అధికారంలోకి వచ్చినది. ఈ రోజు భారతీయుల వీరోచిత పోరాటాలకు, నేతాజీ గుండె ధైర్యానికి బ్రిటిష్ పాలకులు భయపడి పారిపోయిన గొప్ప రోజు నేటి రోజు. అప్పటి కొంత మంది భారతీయ బ్రిటిష్ వారి మోచేతుల నీళ్లు త్రాగిన ఆ నాటి కాంగ్రెస్ అధినేతలు భారతీయుల ప్రాణ త్యాగాలతో నేతాజీ ప్రకంపనలతో సాధించిన స్వాతంత్రియాన్ని ఎలాగైనా మరుగున పెట్టాలని బ్రిటిష్ వారితో కుట్రలు సాగించి ఈ వీరోచిత దినాన్ని చరిత్ర పుటల్లో కనుమరుగయ్యే విధంగా కుట్రలు చేశారన్నారు. నేతాజీ పేరు బ్రిటిష్ వెన్నులో వణుకు పుట్టించిన కారణంగా ఆ నాటి కాంగ్రెస్ నేతలుగా వున్న గాంధీ – నెహ్రూ లే స్వాతంత్ర్యం భారతీయులకు రావటానికి కారణం అని బ్రిటిష్ వారి రికార్డులలో తప్పును ఒప్పుగా నమోదు చేయించారు. నేతాజీ సాధించిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని విస్తరిస్తూ గాంధీ, నెహ్రూ లు ప్రకటించిన స్వాతంత్ర్య దినాన్ని వేడుకగా జరుపుకుంటున్నాము . సాధించుకున్నటువంటి స్వాతంత్ర్యాన్ని మరిచిపోతున్నాము. ఇక నుండి ప్రతి భారతీయుడు నేతాజీ సారథ్యంలో పూర్తి స్వేచ్ఛను సాధించుకున్న రోజు అక్టోబరు 21 న స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవాలని, ప్రభుత్వం కూడా ఈ వాస్తవ వీరోచిత చరిత్రను గుర్తించి స్వాతంత్ర్య వేడుక దినంగా ప్రకటించాలన్నారు. ఈ రోజునే సెలవు దినంగా ప్రకటించాలని, నేతాజీ స్ఫూర్తితో భారతీయులు అందరు దేశం కోసంమే బ్రతకాలి, దేశం కోసమే మరణించాలి అనే ఉగ్గు పాలను జన్మతః బిడ్డలకు తల్లిదండ్రులు ఊపిరిగా నింపాలని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యావత్ అఖండ భారత దేశంలోనే తొలి సారిగా నేతాజీ సారథ్యంలో సాధించుకున్న వాస్తవ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నగరంలో జరుపుకుంటున్నం దుకు మిక్కిలి సంతోషంగా వుందని, ఈ ఘటన రాబోవు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని , ఈ వీరోచిత స్వాతంత్ర్య దినం 82 ఏళ్ల అననంతరం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరుపుకుంటున్న ఈ చారిత్రిక అంశం ప్రపంచ చరిత్రలో లిఖించ బడుతుందనటంలో ఏ మాత్రం సందేహమే లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ గొప్ప పవిత్ర దినాన్ని స్వాతంత్ర్య దినోత్సవంగా ఆచరించాలని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ భారత పౌరులను కోరారు. అనంతరం బ్రిటిష్ వారిని గజ గజ లాడించిన భారతీయ యోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ చిత్ర పటం వద్ద అంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. వందేమాతర గీతాలాపనతో దేశ భక్తిని చాటుకున్నారు. దేశం కోసం బ్రిటిష్ వారితో అంతిమ పోరాటం సాగించి స్వేచ్ఛను ప్రసాదించిన ఆ మహా యోధుడు మరణం ఒక మిస్టరీ. ప్రజల హృదయాల్లో నేటికీ జీవించి ఉన్న ఒక మహా నేత సుభాష్ చంద్ర బోస్. యావత్తు ప్రపంచంలోనే నేతాజీ వంటి



మరో పోరాట యోధుడు నేటికి లేరని, నేతాజీ భారతీయుల ప్రతిష్ఠకు ఐ కాన్ కు మించిన ఐ కాన్ వంటివారన్నారు. భారత దేశ చరిత్రలో నేతాజీతో పాటుగా ఎందరో దేశం కోసం ప్రాణాలర్పించి బ్రిటిష్ వాళ్ళను ప్రాణ భయంతో పారిపోయేలా చేశారని, ఆ నాటి కాంగ్రెస్ వారి కుట్రలతో ఆ పోరాట యోధుల చరిత్రను, వారి పేర్లను చరిత్ర పుటల్లో లేకుండా చేశారన్నారు. ఆ నాడు బ్రిటీష్ వారు మన పౌరులపై ఆధిపత్యం చెలాయిస్తే, గాంధీ, నెహ్రూలు మతోన్మాద చర్యలకు అగ్గి రాజేసి బ్రిటీష్ వారి కుట్రలకు పరోక్షంగా సహకరించరనే ఆరోపణలు బలంగా ఉండేవి. నేతాజీ మరణం సహజం కాదనేది యదార్థం అని మెజార్టీ భారతీయుల విశ్వాసం అని మేడా కన్నీటి పర్యాంతం అయ్యారు. అనంతరం పార్టీ శ్రేణులు సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను స్మరించుకుని స్వీట్లు పంచుకున్నారు. భారతీయుల త్యాగాలను చర్చించుకున్నారు. ఈ చారిత్రిక భారత స్వాతంత్ర్య వేడుకలో ఆర్పీసీ నేతలు పెండ్యాల కామరాజు, కాసా రాజు, డీవీ రమణమూర్తి, లంక దుర్గా ప్రసాద్, బర్ల ప్రసాద్, ఎండీ హుస్సేన్, దుడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, వాడపల్లి జ్యోతిష్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, కొల్లి సత్యనారాయణ, ద్వాదశి శ్రీనివాసరావు, కాకర ప్రసాద్, దోషి నిషాంత్, వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళీ కృష్ణ, చల్లా సాంబశివరావు, ఖండవల్లి శ్రీనివాసరావు, కూరాకుల నాగమణి, మీసాల హైమావతి, మాసా అప్పాయమ్మ, నాగూరు దుర్గ, వాసంశెట్టి శిరీషా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పశు సంవర్ధక రంగ అభివృద్ధి

### రైతు ఆదాయాన్ని పెంపొందించడంలో కీలకం

**- జిల్లాలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో విస్తరించాలి**
**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** పశుసంవర్ధక రంగం అభివృద్ధి రైతు ఆదాయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో బలంగా విస్తరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ ప్రగతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి పశుసంవర్ధక శాఖ కార్యక్రమాల అమలు, మండలాల వారీగా సాధించిన పురోగతిని సమీక్షించి, అధికారులు లక్ష్యాలను సమయానుసారం పూర్తి చేయాలని ఆదేశించారు. గోకులం షెడ్ల లక్ష్యాలను సాధించేందుకు రైతుల నుండి దరఖాస్తులు సేకరించి, వాటి ప్రకారం మంజూరులు తీసుకోవాలని సూచించారు. బహు వార్షిక పశుగ్రాసాల లక్ష్యాలను సమయానికి సాధించాలని, కేపీఐ ఆధారంగా ప్రతి మండలంలోని పురోగతిని కూలంకషంగా సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంలో తెల్ల జాతి పశువుల ప్రాముఖ్యతను గుర్తించి, పశు ఆరోగ్య కార్యకర్తలు (ఏహెచ్ఏ) ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై పశు ఆరోగ్య కార్యకర్తలకు పూర్తి అవగాహన కలిగి ఉండేలా శిక్షణ, మార్గదర్శకాలు నిరంతరం ఇవ్వాలని సూచించారు. ప్రతి వారం నిర్వహించే జిల్లా సమీక్షల్లో ప్రకృతి వ్యవసాయం పై పశు ఆరోగ్య కార్యకర్తల అవగాహన స్థాయిని అంచనా వేసి, వారిని తగిన విధంగా ప్రోత్సహించాలని అధికారులని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ టీ శ్రీనివాసరావు, డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ సుంకవల్లి సత్యనారాయణ (కొవ్వూరు), డాక్టర్ మక్కెన వెంకటేశ్వరరావు (రాజమహేంద్రవరం), అలాగే సబ్ డివిజనల్ ఏరియా వెటెరినరీ హాస్పిటల్స్ అసిస్టెంట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ధ్యాన మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వితరణ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** ధ్యాన మందిరం నిర్మాణం కోసం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పూనుకున్నారు. స్థానిక 42వ డివిజన్లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్మించనున్న ధ్యాన మందిరం కోసం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున సహకారం అందించేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా ప్రారంభోత్సవం సందర్భంగా నిర్మాణానికి అవసరమైన ఇనుప చువ్వలు, సిమెంట్ బస్తాలను కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ దేవుని సేవ చేసుకునే భాగ్యం లభించినందుకు తమ కుటుంబం అంతా ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ ట్రస్టు తరఫున ఎన్నో దైవ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా నగరంలోని పలు దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని తెలిపారు. అలాగే విద్యార్థులను ఆదుకునేందుకు వారికి కావలసిన ఫీజులు చెల్లిస్తున్నామని, క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందిస్తున్నామన్నారు. అలాగే పేద ప్రజల కోసం నిత్యం ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు. తమ ట్రస్టు తరఫున నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిపై కార్యదర్శులు దృష్టి సారించాలి



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 21** పంచాయతీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలనీ ఎంపీడీవో జే రాంబాబు కోరారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గ్రామ అభివృద్ధి పై పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అనేది దేశాభివృద్ధికి పునాది వంటిదని ముఖ్యంగా, పంచాయతీ కార్యదర్శుల దృష్టి గ్రామ అభివృద్ధిపై కేంద్రీకరించాల్సిన అవసరం ఇప్పుడు మరింతగా ఉందన్నారు. గ్రామాల్లో స్వమిత్వ గణన వేగంగా జరుగుతుందని ఇదే కాకుండా పన్నులు వసూళ్లు , తాగునీరు సరఫరా , పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి , 15వ ఆర్థిక సంగం నిధులు ఎన్ని వచ్చాయి పంచాయతీకి జనరల్ ఫండ్ నిధులు ఎన్ని ఉన్నాయి పంచాయతి బకాయిలపై సమీక్ష నిర్వహించి పలు సూచన చేశారు.. ప్రధానంగా త్రాగునీరు కలుషితం కాకుండా చూసి పారిశు ధ్యం మెరుగుపరచాలన్నారు గ్రామాల్లో శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మలిన జలాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ ఉన్న గ్రామాలలోమెరుగుపరిచే పనుల్లో ముందుండాలనీ గ్రామానికి చెందిన అంతర్గత మరియు బయటి రహదారులలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు ..గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు కేవలం కార్యనిర్వాహకులుగా కాక, మార్పు సాధకులుగా, గ్రామాల్లో చైతన్యం కలిగించే నాయకులుగా మారాలి. అభివృద్ధి అన్నది కేవలం నిర్మాణ పనులకే పరిమితం కాదు. సమాజంలోని అన్ని వర్గాల అవసరాలను గుర్తించి, అందరికీ లబ్ధి చేకూరేలా ప్రణాళికలు రూపొందించి, వాటిని సమర్థంగా అమలు చేయడం ద్వారా నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణిరావు , జూనియర్ అసిస్టెంట్ మైథిలి , పంచాయతీ కార్యదర్శి లు సూర్యప్రకాశరావు , రవి ప్రసాద్, కె సూరిబాబు ,శ్రీనివాస్ , చంద్రశేఖర్ , సుధారాణి హేమదేవి , కె ఈశ్వరి , సుబ్బరాయుడు, అనంతలక్ష్మి , చాందిని , సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు పరిశీలన

**కాకినాడ (మనసులో మాట ), అక్టోబర్ 22 :** కాకినడ నగర పాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం కాకినాడ నగరం సినిమా రోడ్‌లో నిర్మాణ దశలో ఉన్న కాకినాడ నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. అధికారంతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, సూపరిండెంట్ ఇంజనీర్ పి.వెంకటరావు భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. చారిత్రాత్మకమైన పాత భవనంలో ప్రస్తుతం కౌన్సిల్ సమావేశాలు మాత్రమే నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతన కార్యాలయ భవనం త్వరితగతిన పూర్తయ్యేలా, ఇందుకు అవసరమైన నిధుల విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, డీసీపీ కృష్ణారావు, ఎంహెచ్ఓ డా. పృద్విచరణ్, ఏఈలు, డీఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బహుముఖప్రజ్ఞాశాలి డా.తురగా



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 23:** కవిగానే కాకుండా కళాకారుడుడా.తురగా సూర్యారావు బహుముఖ ప్రజ్ఞాశాలని జేఎన్టీయూకే వీసీ సియేస్ఆర్కె.ప్రసాద్, సినీ దర్శకుడు వి.సముద్ర కొనియాడారు. జేఎన్టీయూకేలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సూర్యారావును శాలువా కప్పి జ్ఞాపికతో సముచితరీతిన సత్కరించారు. కళాకారుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. విశ్రాంత జీవితంలో కూడా సమాజసేవ,కళాపోషణ చేయడం అభినందనీయమని అన్నారు. తనకు జరిగిన చిరు సత్కారానికి సూర్యారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులు - 2026 దరఖాస్తుల ఆహ్వానం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** కేంద్ర ప్రభుత్వం అందించే అత్యున్నత క్రీడా పురస్కారాలు-మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులతో పాటు రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారాలు- 2026కు సంబంధించి అర్హులైన క్రీడాకారులు, కోచ్‌లు, సంస్థలు తమ దరఖాస్తులను సమర్పించవలసిందిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎం) ఎం శేషగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆసక్తి గల అభ్యర్థులు 2025 అక్టోబరు 28వ తేదీ రాత్రి 11.59 గంటల లోపు కేంద్ర ప్రభుత్వ క్రీడా శాఖ అధికారిక వెబ్‌సైట్ https://dbtyas-sports.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు విధానం, అర్హత నిబంధనలు, ఇతర వివరాల కోసం పైన పేర్కొన్న వెబ్ సైట్‌ను సందర్శించవచ్చు అని తెలియజేశారు.

## రాబోయే రబీ సీజన్‌లో యూరియా నిల్వలు, పంట నమోదుపై జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్ష




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** రాబోయే రబీ సీజన్‌లో యూరియా కొరత లేకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళ వారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్ నుండి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగా సరిపడా యూరియా నిల్వలు కల్పించామని తెలిపారు. గత మూడు సంవత్సరాల రబీ సీజన్లలో వినియోగించిన ఎరువుల సగటును పరిగణనలోకి తీసుకుని, ఈ సీజన్‌కు తగినంత యూరియా అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 3,214 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలో ఉందని, రాబోయే రబీ సీజన్‌కు 55,000 మెట్రిక్ టన్నుల అవసరమని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. అవసరమైన యూరియాను సమయానికి అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో వరిలో ఇ పంట నమోదు 100 శాతం పూర్తయిందని, ఇతర పంటలను కలుపుకుని మొత్తం 62 శాతం ఇ పంట నమోదు పూర్తయ్యిందని తెలిపారు.

అక్టోబరు చివరి నాటికి పంటల నమోదును 100 శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రీవెన్సును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. గ్రీవెన్సును క్లోజ్ చేసేటప్పుడు ఎండోర్స్మెంట్ కచ్చితంగా ఇవ్వాలన్నారు. ధాన్యం సేకరణకు జిల్లాలో 212 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారంటీలు తప్పని సరిగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం తరలించే వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

స్వమిత్వ సర్వే కార్యక్రమం కింద ఫేజ్-1 లో 64 గ్రామాలు, ఫేజ్-2 లో 102 గ్రామాలలో సర్వే పనులు జరుగుతున్నాయని తెలిపారు. 99 శాతం గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయ్యిందన్నారు. ఈ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులను సమర్థవంతంగా వసూలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, భోజనం నాణ్యత, వార్డెన్ల అందుబాటుతో పాటు విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించి నివేదికను సమర్పించాలని సూచించారు. గృహ నిర్మాణ పనుల్లో దశల వారీ కన్వర్షన్ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని గృహాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్ఓ టీ సీతారామ మూర్తి, డీఏఓ ఎస్ మాధవ రావు, డీపీఓ శాంతమణి, డీడీఓ వీణాదేవి, ఏడీ సర్వే బీ లక్ష్మీనారాయణ, సీపీఓ అప్పాలకొండ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక వనరుల సమీకరణపై కార్పొరేషన్ దృష్టి

### ప్రత్యేక అధికారి, కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 21:** కాకినాడ నగర పాలక సంస్థ ఆర్థిక వనరులు సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని నగరపాలక ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. కాకినాడ నగరంలో ఖాళీ స్థలాల పన్నులు, ప్రకటనల హోర్డింగులు ఏర్పాటు చేసుకుని పన్నులు వసూలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. నగరంలో ఉన్న తొమ్మిది పార్కుల నిర్వహణను బయటి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి వారు ఆదాయం సమకూర్చుకోవడంతో పాటు కార్పొరేషన్కు తగిన ఆదాయం వచ్చే విధంగా ఈ విధానాన్ని తీసుకొస్తున్నామని కలెక్టర్ చెప్పారు. మంగళవారం కాకినాడలోని శారదాంబ గుడి వద్ద ఉన్న నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశం నిర్వహించారు.

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు, హోర్డింగ్స్ వంటి వాటిపై ఆదాయాన్ని సమీక్షిస్తామని చెప్పారు. అలాగే నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న స్థలాలలో చెత్త పేరుకుపోయిందని అక్కడ అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని శుభ్రం చేయని ఆ స్థలాల యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు. వారు స్పందించని పక్షంలో ప్రభుత్వ భూమిగా రికార్డులో నమోదు చేస్తామని చెప్పారు. కాకినాడ నగరంలో తొమ్మిది పార్కులు నిర్వహణ నిమిత్తం సంస్థకు లేదా వ్యక్తులకు దత్తత ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని దీనికి ఎవరైనా ముందుకు వస్తే తనకు తెలియజేయాలన్నారు. నవంబర్ 25వ తేదీ నుంచి లోగా స్పందించాలని లేని పక్షంలో తామే స్వయంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అంతేకాక ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో చిరు వ్యాపారం చేసుకునే వారికి అవకాశం కల్పించి అక్కడ వారు జీవించేలా అవకాశం కల్పించి కొన్ని నియమాలతో కూడిన బాధ్యతలను అప్పగిస్తామని చెప్పారు. సురేష్ నగర్ పార్కులో స్విమ్మింగ్ పూల్, జగన్నాధపురం వార్ఫ్ రోడ్డులో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని దీని నిర్వహణ నిమిత్తం తనకు నేరుగా గాని లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ షాన్ మోహన్ కోరారు.

ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, సహాయ కమిషనర్ కే శ్రీనివాసరావు, కార్పొరేషన్ ఎస్ఇ పి వెంకట్రావు, మున్సిపల్ ఆరోగ్యాధికారి దళే పృధ్వి చరణ్, డిసిపి ఎం కృష్ణారావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 21:** ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ తో డబుల్ బెనిఫిట్స్ అందుతున్నాయని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 33, 35, 40 డివిజన్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 తో ప్రతి కుటుంబానికి ఆర్థిక విసులుబాటు కలుగుతూ వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదల జరిగిందని, కిరాణా సామాగ్రి, రోజువారి నిత్య అవసరాల వస్తువులు, ఆరోగ్యం & జీవిత బీమా, దుస్తులు, పాదరక్షలు, మందులు, స్టేషనరీ లపై పన్ను రహితంగా అమలు చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ తో డబల్ బెనిఫిట్ అందిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, రహీమ్, గదుల సాయిబాబా, గుజ్జు దుర్గ లక్ష్మణరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి బూరయ్య, అట్ల సత్యనారాయణ, ముత్యాల రాణి, విస్సంశెట్టి బాబ్జి, నాదెళ్ల నరసింహారావు, గోకరకొండ చిట్టిబాబు, మనోహర్ గుప్తా, మద్దూరి బాలకృష్ణ, సత్తిబాబు, సరగడ వెంకటరమణ, అబ్దుల్ రహీమ్ ఖురేషి, సత్తిరాజు వెంకటరత్నం, శ్రీను, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందించాలి



**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 21 :** ఇటీవల మండపేట నియోజకవర్గం రాయవరం మండలం కొమరిపాలెం బాణాసంచా తయారీ పేలుడు ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎటువంటి పరిహారం చెల్లించకపోవడం దారుణం అని ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు దూళి జయరాజు అంగర గ్రామ సర్పంచ్ లు అసహనం వ్యక్తం చేశారు. మండలం లోని అంగర గ్రామ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం వారు ఏర్పాటు చేసిన సమావేశం మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు50 లక్షలు పరిహారం చెల్లించాలని అలాగే ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పించాలని జయరాజు డిమెండ్ చేశారు. ఈ విషయం పై ప్రభుత్వం స్పందించక పోతే కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇంటి ముందు వామ పక్షల నేతలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు

## పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, (మనసులో మాట) అక్టోబరు 21:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పోలీస్ గ్రౌండ్స్‌లో, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన అమరవీర పోలీసు సిబ్బందికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ,జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఐ ఏ ఎస్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పి నరసింహ కిషోర్ ఐపీఎస్ .ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు,తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలి

### డీ బ్లాక్ లో పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మంగళవారం హుకుంపేట పంచాయతీ డీ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న డ్రెయినేజీ పనులను, పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ఆక్రమణలు తొలగించడం సహజమని, ఆ క్రమంలో డ్రెయినేజీ నిర్మాణ పనులు కొంత జాప్యం అవుతాయని వివరించారు.

నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేక మురుగునీరు నిల్వ ఉండి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక మహిళలు తెలుపగా, స్థానిక రైతులతో మాట్లాడి పనులు పూర్తయ్యే వరకు మురుగునీరు బయటకు పోయేందుకు సహకరించాలని సూచించారు. నెల రోజుల వ్యవధిలో మొత్తం పనులు పూర్తి అవుతాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి డ్రెయినేజీ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సర్వే చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎటువంటి అలసత్వం వహించినా చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు.

తదుపరి సాటిలైట్ సిటీ సీ బ్లాక్ నందు కళ్యాణ మండపం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ రవికుమార్, ఏఈ సంపత్ కుమార్, వాసిరెడ్డి బాబి, పెండ్యాల రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, హీరా సింగ్, చామాండ్రి నాని, ఏఎంసీ డైరెక్టర్ బైరెత్తి సరోజినీ, నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, దారా అన్నవరం, పెంకే కోటేశ్వరరావు, బండారు సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### - అదనపు కమిషనర్ సుధాకర్




**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 22 :** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి సుధాకర్ హెచ్చరించారు. మంగళవారం ఉదయం ఆయన కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. జన్మభూమి పార్క్, రామకృష్ణారావుపేట, బ్యాంక్‌పేట, మహాలక్ష్మీనగర్, జె రామారావుపేట, అన్నమ్మ ఘాటి ప్రాంతాల్లో శానిటేషన్ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. సినిమా రోడ్‌లోని పెట్రోల్ బంక్ వద్ద హాప్పర్ టిప్పర్ వాహనాలు గ్యాస్ నింపుకునేందుకు వేచి ఉన్నట్లు గమనించిన ఆయన విధుల్లో నిర్లక్ష్యం వహించిన డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అన్నమ్మఘాటి సెంటర్‌లో గల అన్న క్యాంటీన్ను సందర్శించి, అల్పాహార నాణ్యతపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. క్యాంటీన్ రిజిస్టర్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా 23వ డివిజన్ పరిధిలో త్రాగునీటి కొళాయి ద్వారా అందిస్తున్న నీటి నాణ్యతను స్వయంగా పరిశీలించి, తగిన సాంద్రత ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ "నగర శుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం సహించం. ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు కమిషనర్ సుధాకర్ స్పష్టం చేశారు.

చినుకు పడితే చెరువులే...

## భారీ వర్షాలకు కాలనీవాసుల అవస్థలు



**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 21:** ఒక మోస్తరు వర్షం పడితే చాలు రహదారులు, కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. మండల పరిధిలోని అనేక కాలనీలు నీట మునుగుతు న్నాయి. ముఖ్యంగా జార్జిపేట గ్రామ పంచాయతీ నంది బొమ్మకాలనీలో ఇటివల కురిసిన వర్షాలకు చెరువును తలపిస్తోంది. ఆ ముంపు నీటిలో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. అయినప్పటికీ పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గ్రామస్తులకు ఆగ్రహం తెప్పిస్తుంది. గ్రామంలో సరైన డ్రైనేజీ లేకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి దోమలు ఆవాసంగా మారుతున్నాయి. ఈ కారణంగా అనేక రోగాలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. డెంగు మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురై అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధులు కరువయ్యారని వాపోతున్నారు. నాయకులకు మా ఓట్లు కావాలి తప్ప తమ కష్టాలు పట్టించుకోరని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వచ్చే పంచాయితీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నారు. కనీసం అధికారులైన స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## దేవాదాయ శాఖ మంత్రి ఆనం, కమిషనర్ రామచంద్ర మోహన్ ను కలిసిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి

# ఆలయ అధికారలు

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 21 :** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమిషనర్ కె రామచంద్ర మోహన్ లను అమరావతి లో ఆయన కార్యాలయంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, ఆలయ ఇఓ నల్లం సూర్యచక్రధర్ రావు కలిసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు మంగళవారం తెలిపారు. ఏడు శనివారాల వెంకన్నగా భక్తుల కోర్కెలు తీరుస్తున్న స్వామి ఆలయ ప్రసిద్ధిని, ప్రతి శనివారం వచ్చే భక్తుల రద్దీని వివరించి . ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ఆలయం గురించి,స్వామి ప్రసిద్ధి ప్రస్తావించారని గుర్తుచేసి. దర్శనానికి వచ్చే భక్తులకు అందిస్తున్న సేవలను, సౌకర్యాలను తెలిపి. ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేక దృష్టి సారించి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

# గుండె పోటుతో రైతు మృతి



**ఎటపాక( మనసులో మాట), అక్టోబరు21:** గోదావరి వరదల కారణంగా పంట సాగు ఆలస్యం అవుతోందని మనోవేదనకు గురై ఓ రైతు గుండెపోటుతో మరణించిన ఘటన ఆదివారం రాత్రి మురుమూరు గ్రామంలో జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎటపాక మండలం పరిధిలోని మురుమూరు గ్రామానికి చెందిన పడాల వీరభద్ర స్వామి (45) తన ఎకరం భూమితో పాటు కౌలుకు తీసుకున్న మరో ఎకరం లో ప్రతి ఏడాది మిర్చి సాగు చేస్తుంటాడు. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ వరకు మూడుసార్లు గోదావరి వరద రావడంతో మిర్చి సాగుకు చేసే పొలం నీట మునిగి ఉన్నాయి. దానితో పొలం తడి ఆరకపోవడంతో దుక్కి చేయక మిర్చి సాగుకు అదును దాటిందని ఆందోళన చెందాడు. ప్రత్యామ్నాయ పంట సాగు చేద్దామనుకున్నా కాలం కలిసి రావడం లేదని మనో వేదనకు గురయ్యాడు. ఆదివారం తన పొలం వద్దకు వెళ్లగా అక్కడ గుండెలో నొప్పి రావడంతో తీవ్ర బాధపడుతూ పక్కన ఉన్న మిత్రులకు తెలిసి హుటాహుటిన ఇంటికి తీసుకువచ్చి తన భార్య కళావతి తో చెప్పడంతో ఆమె హుటాహుటిన ఆటోలో ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలోనే అతడు మరణించాడు. దీంతో మురుమూరు గ్రామంలో విషాదఛాయలు నలుముకున్నాయి.



## ఆదిత్య అసిస్టెంట్ ప్రొఫెసర్

# 'గణేష్ పార్థు'కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి (మనసులో మాట) 21 అక్టోబర్.** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇఇఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న "బల్ల శ్రీ సత్య గణేష్ పార్థు " జె,ఎన్.టి.యు. కె యూనివర్సిటీ కాకినాడ నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె,ఎన్.టి.యు. కె యూనివర్సిటీ కాకినాడ ఇఇఇ విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ డా.కె.వెంకటరెడ్డి నేతృత్వంలో శ్రీ సత్య గణేష్ పార్థు సమర్పించిన "థీసిస్ శీర్షిక: "స్కీమ్స్ ఫర్ ఎఫెక్టివ్ ఇంటర్ కనెక్షన్ ఆఫ్ నాన్ – కన్వెన్షనల్ ఎనర్జీ సోర్సెస్ టు ది గ్రిడ్ యూజింగ్ మల్టీలెవెల్ ఇన్వెర్టర్స్ " అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. ""బల్ల శ్రీ సత్య గణేష్ పార్థు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, ఇఇఇ విభాగాధిపతి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా "బల్ల శ్రీ సత్య గణేష్ పార్థు కు అభినందనలు తెలిపారు.

# మహానగరంలో మాయగాళ్ళు

# తస్మాత్ జాగ్రత్త....

**- వాహన చోదపుల్లారా జాగ్రత్త మీ వాహనంలో పెట్రోల్ వస్తుందా నీరు వస్తుందో గమనించుకోండి**

**- అధికారులు పర్యవేక్షణ లేక పెట్రోల్ బంకుల్లో నీళ్లు - వినియోగదారులు గగ్గోలు పెడుతూ ఆందోళన**





**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 21** జిల్లాస్థాయి అధికారులు అంతా మకాం ఉంటున్న కాకినాడ మహానగరంలో పెట్రోల్ బంకుల్లో నీటి కల్తీ తో పెట్రోలు రావడం వినియోగదారులను ఆందోళన గురిచేస్తున్నది. పెట్రోలు లీటరు వంద రూపాయలకు పై మాటగా ఉన్న దానితో పాటు నీళ్లు కూడా బంకులోంచి వాహనంలోకి వెళ్లి ఆయా వాహనాలు మార్గం మధ్యలోనే ఆగిపోవడంతో పరిస్థితిని గమనించిన వినియోగదారులు మంగళవారం ఆ పెట్రోల్ బంకు వద్ద ఆందోళన జరిపిన సంఘటన కాకినాడ పట్టణంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ భానుగుడి సమీపములో గల ఓ ప్రముఖ పెట్రోల్ బంక్ లో ఒక వాహన శోధకుడు పెట్రోలు వేయించుకున్నారు. తాను వేయించుకున్న పెట్రోల్ లో నీరు కల్తీ జరగడంతో కొంత దూరం వెళ్లిన తర్వాత ఆయన వాహనం అర్ధాంతరంగా ఆగిపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తన వాహనంలో వేసుకున్న పెట్రోల్లో నీరు ఉండడంతో వెంటనే ఆ వాహన యజమాని తాను వేసుకున్న పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి దానిలో ఉన్న పెట్రోల్ ను బయటకు తీయగా దానిలో నీరు కలిగి ఉండడం వినియోగదారులంతా చూసారు. దీనితో వాహనచోదకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు ప్రముఖ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోయించుకుంటే అందులో నీళ్లు కలిసాయంటూ ఆరోపిస్తూ ఆందోళనకు వాహనదారులు దిగారు.

కాకినాడ నగరం లో ప్రముఖ బంకులు భానుగుడి సెంటర్ ఉన్నాయి. ఆయా బంకుల్లో ఎలాంటి కల్తీ జరగదనే నమ్మకం వాహన వినియోగదారులకు ఉంది.

కాకినాడ జిల్లా లోనే భానుగుడి సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ పై అత్యంత విశ్వాసంతో స్థానిక ప్రజలు వారి వాహనాలకు బంకులో పెట్రోలు డీజిల్ ని తమ వాహనాల్లో వినియోగదారులు తమ వాహనాలలో వాటిని వేసుకుంటారు. ఇలాంటి పేరు కలిగిన పెట్రోల్ బంక్ లో ఇటువంటి సంఘటన జరిగి దానిపై ఆరోపణలు రావడం తో ప్రజలంతా అవ్వక్కేవుతున్నారు. మహానగరంలో మాయగాళ్లు ఉంటారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెట్రోల్ వినియోగదారులు ఈ సందర్భంగా ఆక్షేపిస్తున్నారు. ప్రతి వినియోగదారుడు ఆయా బంకుల్లో పెట్రోల్ పోసుకుంటున్నరా లేదా డీజిల్ వేయించు కుంటున్నారా అయితే ఆ విషయం పై శ్రద్ధ శక్తులతో పరిశీలించు కోకపోతే తమ ప్రయాణాలలో అవస్థలకు గురి కాక తప్పదని పెట్రోల్ లో నీళ్లు వచ్చిన వినియోగదారుడు విమర్శించారు. అటుగా వెళుతున్న కొంతమంది వినియోగదారులు కాకినాడ పట్టణంలో ఇలాంటి సంఘటనలు సరా మాములేనని ఎద్దేవా చేశారు . ఈ సందర్భంగా మరి కొంతమంది వినియోగ దారులు ఇలాంటి సంఘటనలు తరచుగా మాకు జరిగాయంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడ పట్టణంలోని భానుగుడి పరిసర ప్రాంతాలలో ఉన్న పెట్రోల్ బంకులే కాకుండా నగర పరిధిలో ఉన్న ప్రతి పెట్రోల్ బంకుని జిల్లా ఉన్నతాధి కారులు ఎప్పటికప్పుడు తరచుగా తనిఖీలు నిర్వహిస్తే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవని వాహన వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాక పట్టణంలోని కొన్ని పెట్రోల్ బంకులలో కొలతలు సరిగా ఉండటం లేదని కూడా ఆరోపణలు ఉన్నాయని, అయినా సంబంధిత అధికార గణానికి ఇలాంటి సంఘటన అప్పుడప్పుడు జరుగుతున్న వారికి చీమకుట్టినట్టు కూడా లేదని వాహన చోదకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కాకినాడ పట్టణంలో జిల్లా కలెక్టర్ తో సహా ఉన్నతాధికారులు కొలువు తీరి ఉంటుందని పెట్రోల్ బంకు యజమానులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన తమ వాహనాలు మార్గం మధ్యలోనే ఆగిపోవడంతో పాటు అనేక ఇక్కట్లు గురికావాల్సి వస్తుందని పెట్రోలుకి బదులుగా డీజిల్ వచ్చినా అలాగే నీటితో కల్తీ అయిన పెట్రోలు వచ్చిన తమ వాహనాలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని కొంతమంది వాహన యజమానులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరెప్పుడు జరగకుండా సంబంధిత అధికారులతో పాటు పోలీస్ అధికారుల డేగ కన్నులు ఉండేలా జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షణ కూడా ఉంటే మళ్లీ ఇలాంటి సంఘటన పునరుత్థానం కావని పెట్రోల్ వినియోగదారులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. భానుగుడి సెంటర్లో ఉన్న పెట్రోల్ బంక్ పై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేసారు.



# జిల్లాలో పదవ తరగతి పరీక్షల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కలెక్టర్ ఆవిష్కరణ



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 21:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యా అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు వేసింది. జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ (డి.సి.ఇ.బి) ఆధ్వర్యంలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను పదవ తరగతి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతికి ఈ ప్రణాళిక మరింత బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, డి.సి.ఇ.బి సెక్రటరీ బి. హనుమంతరావు, సిఎంఓ బి.వి.వి. సుబ్రహ్మణ్యం, మరియు మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

జిల్లాలోని పదవ తరగతి విద్యార్థుల విజయ శాతం పెంపుదల లక్ష్యంగా రూపొందించిన ఈ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బోధన, పునశ్చరణ, మాక్ టెస్టులు, పాఠ్య ప్రగతి విశ్లేషణ, మరియు సమగ్ర మూల్యాంకనానికి సంబంధించిన అంశాలు సమగ్రంగా పొందుపరచబడ్డాయన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలోని విద్యా ప్రమాణాలు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొవ్వొత్తులతో కేవీఎస్ విద్యార్థుల భారీ ర్యాలీ



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 21 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రధాన రహదారి మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కె వి ఎస్ డిగ్రీ కళాశాల, దాసరి తమ్మనదొర ఒకేషనల్ కళాశాల విద్యార్థులు, పోలీసులు కొవ్వొత్తులతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కోరుకొండ సీఐ సత్య కిషోర్ మాట్లాడుతూ నిబద్ధతతో సేవలనందిస్తూ విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అధికారులు, సిబ్బంది త్యాగాలను వివరించారు. ప్రస్తుతం గంజాయి అక్రమ రవాణా, వినియోగం అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పోలీసులు ఏ కార్యక్రమం చేపట్టిన విద్యార్థులతో వచ్చి సహకారాన్ని అందించే కెవిఎస్ ప్రిన్సిపల్ ప్రసాద్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, శిక్షణ ఎస్సై నాగమణి, కె వి ఎస్ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేయించిన ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న



**అన్నవరం (మనసులో మాట) అక్టోబరు 21 :** అన్నవరం గ్రామపంచాయతీ రైల్వే స్టేషన్ నుండి మెయిన్ రోడ్ కి వెళ్లే రహదారి కి ఉన్న రోడ్డు గత కొంతకాలంగా గుంతలు పడి ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులకు ఈ మార్గం ఇబ్బందికరంగా ఉండడంతో అన్నవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బొబ్బిలి. వెంకన్నబాబు తన సొంత నిధులతో ఆ గుంతలును సిమెంట్,కాంక్రీట్ తో మరమ్మతులు పనులు చేయించారు. ఇటు పంచాయతీ కానీ, అటు ఆర్ & బి శాఖ కానీ వాహన దారుల వెతలు పట్టించుకోకపోవడంతో స్థానికుడైన పంచాయతీ ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు దగ్గరుండి రోడ్డు మరమ్మత్తులు చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# 25 మంది సభ్యత్వ నమోదు

**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 21 :** మండల కేంద్రమైన గోకవరంలోని వైద్య ఆరోగ్యాశాఖలో పనిచేయుచున్న ఉద్యోగులకు ఏ. పి. ఎన్. జి.జి. ఓ కోరుకొండ యూనిట్ సభ్యత్వ నమోదులో 25మంది సభ్యత్వ నమోదు చేసుకొన్నారు. ఏ.పి.ఎన్.జి.జి.ఓ జిల్లానాయకులు డి. చటర్జీ, కోరుకొండ ఏ. పి. ఎన్. జి.జి. ఓ కోరుకొండ యూనిట్ తాలూక ఇంచార్జ్ ఏమ్. ఝాన్సీ పాల్గొని సంఘం కార్యకలాపాలు వివరించారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య సిబ్బంది 25మంది హాజరై సభ్యత్వ నమోదు చేసుకొన్నారన్నారు

## మంత్రి దుర్గేష్ పై వచ్చిన ఆరోపణలు ఖండించిన

# జనసేన నాయకులు



**ఉండ్రాజవరం (మనసులో మాట) అక్టోబర్21** ఒక ప్రముఖ తెలుగు వార్త ఛానల్ లో రాష్ట్ర మంత్రి దుర్గేష్ కూటమి ధర్మాని పాటించడం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించి నట్టుగా వచ్చిన వార్తను అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు కటకం రామకృష్ణ, జనసేన నాయకులు తిర్రే రవిదేవా, సాదా వెంకటేష్ ఖండించారు. ఈ సందర్భంగా ఉండ్రాజవరంలో నాయకులు మాట్లాడుతూ వార్త ఛానల్ లో వచ్చిన వార్తలో వాస్తవం లేదని కొందరు మంత్రి దుర్గష్ పై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కూటమి ధర్మాని పాటిస్తూ ప్రతి విషయంలో తెలుగుదేశం కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారని, అత్యధిక నామినేటెడ్ పదవులు, ముఖ్యమైన పదవులు తెలుగుదేశం పార్టీ వారికే ఇస్తున్నారని, ప్రతి అధికారిక కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులను కలుపుకుని వెళ్తున్నారని తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పార్టీలు గెలిచిన స్థానలలో ఏ పార్టీ గెలిచిన నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు తీసుకుంటే మంత్రి దుర్గేష్ మాత్రం నిడదవోలు నియోజకవర్గం మార్కెట్ కమిటీ తెలుగుదేశం పార్టీకి ఇచ్చారని అన్నారు. కొందరు కావాలనే మంత్రి దుర్గేష్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్ర మంత్రిగా, స్థానిక శాసన సభ్యుడిగా నియోజకవర్గాని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, విమర్శలు మాని నియోజకవర్గం అభివృద్ధికీ అందరూ మంత్రి దుర్గేష్ తో కలిసిరావాలని రామకృష్ణ, రవిదేవా హితవు పలికారు, ఇంకా ఈ కార్యక్రమంలో పసుపులేటి చిన్నారావు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు

# ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి పోటీలు ప్రారంభం



**గొల్లప్రోలు (మనసులో మాట)అక్టోబరు 21 :** గొల్లప్రోలు మండల పరిధి చేబ్రోలు గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 22,23 తేదీలలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో 2025 మండల స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి 1 వెన్నా శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెన్నా శ్రీనివాస్ తెలియపరుస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా బాలురలకు అండర్-14 మరియు అండర్-17 విభాగాలకు మరియు బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా, అథ్లెటిక్స్ వంటి విభాగాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంచుతాయని, ప్రతి విద్యార్థి క్రీడలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలి తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికే క్రీడా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించమని తెలిపారు. ఈ కార్యక్రమం సంబంధించి వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లతో సమావేశం కూడా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ. హెచ్. వి. ఎస్. ఎస్. ఎస్. ప్రకాష్, ఎస్‌జిఎఫ్ఐ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు పాఠశాల పిడిజి తోట వెంకటరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెన్న శ్రీనివాస్, వెంకట శివప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు నరాల శ్రీహరి, గారపాటి శ్రీను, గారపాటి వరహాలు, మండల వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిడ్కో అపార్ట్మెంట్లు పనులపై సమావేశం



**మండపేట (మనసులో మాట), అక్టోబరు 21:** గొల్లపుంత టిడ్కో అపార్ట్మెంట్లు పనుల పై మండపేట పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు సమావేశం నిర్వహించారు. గత వారం నుండి ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి పై కమిషనర్ టి.వి. రంగారావు సమీక్ష నిర్వహించారు. రెండవ విడతకు సంబంధించిన పెండింగ్ పనులను నవంబరు నెల ఆఖరుకు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేగవంతం గా పనులు చేయాలని ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు. బ్యాంక్ లింకేజ్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం బ్యాంకర్స్ తో సమావేశం ఏర్పాటు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈ కింతడ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కడలి రమ్య, ఏ ఈ లు దాసరి పవన్, అనూష, టిడ్కో సిఎల్టీసి బిందు, ఏఈ వివేక్, సంబంధిత ఆఫీస్ , ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.



అగ్ని ప్రమాద బాధితులకు

# భరోసా..

**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 21..** అక్టోబరు 19వ తేదీ శనివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పెచ్చేటి సుజాత కుటుంబానికి లిభరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ మరియు నిత్యవసర సరుకులును మంగళవారం ఆ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు, భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు ఘంటసాల వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో జీవనాధారమైన కుట్టు మిషన్ కూడా కాలిపోయినట్లు బాధితులు తెలియజేశారని తమ సంస్థ ద్వారా బాధితులకు సహాయంగా నేడు ప్రవీణ్ చక్రవర్తి అనే దాత ఆర్థిక సహాయంతో కుట్టు మిషన్ ను అందజేశామని తెలియజేశారు,భరోసా వ్యవస్థాపకులు శేషారెడ్డి మాట్లాడుతూ అధ్యక్షులు సత్యనారాయణ మరియు వారి స్నేహితుల ఆర్థిక సహాయంతో బాధితులకు రెండు నెలలకు సరిపడా కిరణా సామాన్లు మరియు రెండు బియ్యం బస్తాలను అందజేశామని తెలిపారు కార్యక్రమంలో సంస్థ సభ్యులు గరగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

22 న సుందరయ్య భవన్ లో ట్రంప్ సుంకాలు - భారత్ పై ప్రభావం అనే అంశంపై

# సదస్సు

**ముఖ్య వక్తగా హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్**

**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 22 :** బుధవారం సాయంత్రం 4 గంటలకు కాకినాడ కచేరిపేట సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో “ట్రంప్ సుంకాలు- భారత్ పై ప్రభావం “ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగిస్తారని , ఈ సదస్సుకు అందరూ ఆహ్వానితులేనని పిలుపునిచ్చారు.

## ప్రతి పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలి

**- ఎంపీడీవో ఎన్ సలాట్ రాజు**



**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 21 :** గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పరిధి గ్రామ పంచాయతీ సెక్రటరీలతో ఎంపీడీవో ఎన్ సెలట్ రాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సెలట్ రాజ్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, శుభ్రత కార్యక్రమాలు, గృహ సర్వేలు, మరియు ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రతి సెక్రటరీ తమ పంచాయతీలో పారదర్శకంగా పనిచేయాలని, పౌర సేవల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించారు. అలాగే పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల్లో నూతన ఆవిష్కరణలు, ప్రజల భాగస్వామ్యం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శుభ్రత, హరితహారం, పబ్లిక్ యుటిలిటీల పరిరక్షణ, మరియు పౌర అవగాహన కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## నేడు వాడపల్లి వెంకన్న ఆలయ ఉండి లెక్కింపు

**ఆత్రేయపురం, (మనసులో మాట) అక్టోబరు 21..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ఉండి బుధవారం ఉదయం 9 గంటల నుండి లెక్కింపు ప్రారంభించినట్లు ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు విలేకరులకు తెలిపారు. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ, ఆలయ ప్రాంగణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జాతీయ రహదారి విస్తరణ పనులు

# వేగవంతం చేయాలి

- ▸▸ నాలుగు రోడ్లు రహదారి ఆరు లైన్లుగా అభివృద్ధిపై సమీక్ష
- ▸▸ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 11 కి.మీ. పనులపై సమీక్ష
- ▸▸ సమీక్షలో పలు సూచనలు చేసిన ప్రజా ప్రతినిధులు
- ▸▸ రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి







**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబింబమని, జాతీయ రహదారుల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనులను, ప్రజా ప్రతినిధులు వెల్లడించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు సెక్షన్‌లోని ఎన్ హెచ్-16 రహదారిని ఆరు లేన్ల పాక్షిక యాక్సెస్ నియంత్రిత హైవేగా విస్తరించే పనుల పురోగతిపై ఆమె సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ), కన్సల్టెన్సీ సంస్థలు, జిల్లా అధికారులు, సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వ రి మాట్లాడుతూ “ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రహదారి సామర్థ్యాన్ని పెంచే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. అనకాపల్లి - దివాన్ చెరువు సెక్షన్ 6-లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. రహదారుల ద్వారా పారిశ్రామిక, వాణిజ్య రంగాలు ఉత్సాహాన్ని పొందడంతో పాటు ప్రయాణ సమయం తగ్గి ఆర్థిక లాభాలు కలుగుతాయి” అన్నారు. 2027 పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రహదారి పనులు వేగవంతం చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి సూచించారు. “పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు పెరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ప్రాజెక్టు పనులను సమయానికి పూర్తి చేయడం అత్యవసరం. జాప్యం లేకుండా భూసేకరణ, అనుమతుల మంజూరు, శాఖల సమన్వయాన్ని వేగవంతం చేయాలి” అని ఆమె సూచించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను, ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకుని సమతుల్యమైన అలైన్‌మెంట్ తుది రూపు ఇవ్వాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధికారులకు సూచించారు.
ఆవ రోడ్డు, జేఎన్ రోడ్డు వద్ద అండర్ పాస్ రోడ్డు, ధవళేశ్వరం ప్రాంతంలో పనులు కోసం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొన్ని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని ఎంపీ సమావేశంలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ “తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సుమారు 11 కిలో మీటర్ల పొడవున ఈ జాతీయ రహదారి విస్తరించ నుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, భూసేకరణ, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ కృష్ణమూర్తి ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాజెక్ట్ మొత్తం 160.245 కి.మీ. పొడవున కొనసాగనుందని, ఇందులో తూర్పు గోదావరి జిల్లా భాగం రాజానగరం మండలం పరిధిలోని ఈస్ట్ గోనగూడెం, కలవచెర్ల, రాజానగరం, జగన్నాధపురం, వెంకటాపురం, నరేంద్రపురం, వెలుగుబంద గ్రామాల గుండా సాగుతుందని చెప్పారు. దివాన్ చెరువు వద్ద ప్రాజెక్ట్ ముగుస్తుందని, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రమాద నివారణ చర్యల భాగంగా లైట్ వెహిక్యులర్ అండర్ పాస్‌లు, వాహన అండర్ పాస్‌లు, సురక్షిత క్రాసింగ్ మార్గాలు ప్రతిపాదించ బడ్డాయని వివరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి సమావేశంలో చక్రద్వారబంధం, వెలుగుబంద ప్రాంతాలకు వెళ్ళే రహదారి మార్గాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, నిర్మాణాల ప్రతిపాదనలపై స్పష్టంగా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. గామన్ బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు రాజమహేంద్రవరంలో ప్రవేశించే క్రమంలో రాజానగరం, రాజమండ్రి వైపు ప్రత్యామ్నాయ రహదారి అనుసంధాన మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజానగరం రాజమహేంద్రవరానికి సంబంధించిన జీరో పాయింట్, బ్లాక్ స్పాట్లు, కల్వర్ట్ పనుల నాణ్యత, మోరంపూడి ఫ్లైఓవర్ లైటింగ్, మ్యాజిక్ డ్రెయిన్స్ వంటి అంశాలపై కూడా దృష్టి సారించాలన్నారు. ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు పరిగణన లోనికి తీసుకుని పుష్కరాలకు ముందు అవసరమైన సదుపాయాలు పూర్తిచేయాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు పనులు అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీ ఏవీ సుబ్బరాజు, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, టెక్నికల్ మేనేజర్ వీవీ రామకృష్ణ, సల్మాన్ అన్సారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, మేనేజర్ గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ పీ శ్రీకాంత్, పీసీబీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం శంకరరావు, జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ఆర్ సత్యనారాయణ, ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ టీ తిలక్ కుమార్, ఆర్ అండ్ బీ ఎస్ఈ ఎస్‌బీవీ రెడ్డి, ఏడీ మైన్స్ బీ లక్ష్మీనారాయణ, పీఆర్ ఎస్ఈ బాలకృష్ణ, ఇతర శాఖల అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను

# స్మరించుకుందాం

- ▸ కమాండెంట్ ముద్రగడ నాగేంద్ర..
- ▸ ఏపీఎస్పీ మూడో బెటాలియన్ లో
- ▸ అమరవీరుల సంస్మరణదినోత్సవం సంస్మరణ...
- ▸ స్మృతి పెరేడ్ నిర్వహించిన స్పెషల్ పోలీస్..
- ▸ అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపక అందజేసిన కమాండెంట్ ముద్రగడ నాగేంద్ర





**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 21..** విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరవీరుల త్యాగాలను ఎప్పుడు స్మరించుకోవాలి అని ఏపీ ఎస్పీ మూడవ బెటాలియన్ కమాండెంట్ ముద్రగడ నాగేంద్ర అన్నారు. స్థానిక రమణయ్యపేట పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ మూడో బెటాలియన్ ఆవరణలో అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ముద్రగడ నాగేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించి అమరవీరుల స్థూపానికి ఘన నివాళి అర్పించి, పోలీస్ సిబ్బంది స్మృతి పెరేడ్ నిర్వహించారు.అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేసి, అమరుల ధైర్యసహసాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బెటాలియన్ కు సంబంధించి 16 మంది అమరులైనారని అన్నారు. భారత చైనా సరిహద్దుల్లో అక్స్ చిన్ యా చిన్ వద్ద 1959 అక్టోబర్ 21న పంజాబ్ డి.ఎస్.పి కరణ్పంజాబ్ డి.ఎస్.పి కరమ్ సింగ్ నేతృతంలో సింగ్ నేతృతంలో సి ఆర్ పి ఎఫ్ బృందం గస్తీ కాస్తుంది. అదే సమయంలో సియా చిన్ ఆక్రమణకు ప్రయత్నిస్తూ చైనా దొంగ దాడులకు దిగిందన్నారు . వీరిని ఎదుర్కొంటూ పోరాటంలో పదిమంది సిబ్బంది అమరులయ్యారు. వారి సేవలను స్మరిస్తూ అప్పటి నుండి ప్రత్యేక మన భారత దేశంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21తేది న ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో అమరులైన జవాన్లను గుర్తు చేస్తూ ఇంచార్జ్ అడిషనల్ కమాండెంట్ బి మురళీ కుమార్ చదివి వినిపించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు గంగరాజు, చంద్రశేఖర్, మన్మధరావు, ఆర్ ఐ లు అజయ్ కుమార్, మురళీమోహన్రావు, ప్రసాద్, హరిబాబు, రాము, ఆర్ ఎస్ ఐ లు రామశేషు, మరియు మెన్ అండ్ ఆఫీసర్స్ బెటాలియన్ స్టాఫ్, స్కూల్ స్టాఫ్, హాస్పటల్ స్టాఫ్, రిటైర్డ్ పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మండల వైసీపీ నాయకులచే

# తోటకు ఘన సత్కారం

**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 21 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహం , రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ లు సూచించడంతో గోకవరం మండలంలోని వివిధ గ్రామాలాకు చెందిన 19మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు పలు అనుబంధ సంఘాల విభాగాలలో ఉన్నత పదవులు పొందడం జరిగింది. దీనిలో భాగంగా మంగళవారం గోకవరం మండలంలో పదవులు దక్కించుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ తోట నరసింహంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ బోలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రద్దు చేసిన ట్రైన్స్ కోసం ఉద్యమం చేపడతాం

**- జువ్వల రాంబాబు**



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్21..** నిడదవోలు అమృతపథ రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ ట్రైన్స్ నిలుపుదల రద్దు చేసిన నిడదవోలు నరసాపురం పాసింజర్ ట్రైన్స్ పునరుద్ధరణ కోసం త్వరలో ఉద్యమం చేపట్టాలని పట్టణ ప్రజల సంక్షేమ సంఘం నిర్ణయించినట్లు సంఘం అధ్యక్షుడు జువ్వల రాంబాబు తెలిపారు మొదటి దశలో వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం తర్వాత ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు పట్టణంలో సేవారంగంలో ముందుంజలో ఉన్న క్లబ్ లతో సమావేశాలు అనంతరం రాయబారాలు మంత్రులకు, పార్లమెంట్ సభ్యులకులకు వినతి పత్రాన్ని అందించటం అయినా స్పందించక పోతే రైల్ రోకో బంద్ నిర్వహిస్తామని రాంబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న రైల్వే స్టేషన్ లో ప్రజలు కోరుకొనే జన్మ భూమి లోకమాన్య తిలక్ఎక్స్ప్రెస్ కోకినాడా ఎక్స్ప్రెస్ ట్రైన్స్ నిలుపుదల పునరుద్ధరణ చెయ్యకపోతే వృథా అని రాంబాబు విమర్శించారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలుపురంధరేశ్వరి స్పందించాలని రాంబాబు విజ్ఞప్తి చేశారు.

అభాగ్యుని కుటుంబానికి

# కుడిపూడి ఆర్థిక సహాయం



**తాళ్ళరేవు (మనసులో మాట), అక్టోబరు 21:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి భార్యను సైతం కోల్పోయి పుట్టెడు కష్టాల్లో ఉన్న అభాగ్యానికి ముమ్మిడి వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడుపూడి శివన్నారా యణ ఆర్థిక సహాయం అందజేశారు. పి మల్లవరం పంచాయతీ పత్తిగుంది గ్రామానికి చెందిన దున్నా సోమరాజు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద ఉంటున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ నేపథ్యంలో బాధ్యత కుటుంబాన్ని శివన్నారాయణ పరామర్శించి రూ. పదివేల ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఆయన వెంట ఎడ్ల కుటుంబరావు, దున్న మురళి, సోను గ్రామ పెద్దలు ఉన్నారు.

**జలజీవన్ మిషన్ ద్వారా మంచినీరు అందించడానికి రూ.1650 కోట్లతో**

# పైప్ లైన్లు ఏర్పాటు : కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 21:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు నేరుగా పైప్ లైన్ ద్వారా సురక్షిత మైన త్రాగు నీటి సరఫరాకై రూ.1650 కోట్ల తో జలజీ వన్ మిషన్ కింద ధవలేశ్వ రం వద్ద మంజూరైన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా త్రాగు నీటి సరఫరా కోసం పైపు లైన్ వ్యవస్థ నిర్మాణంలో, రోడ్లు, కాలువలు మొదలైన పునాదులపై డామేజ్ లపై ఆయా శాఖల ఇంజనీర్లు 15 రోజులలో మాస్టర్ ప్లాన్ ప్రకారం జరిగే నష్టాల అంచనాల నివేదికలను రూపొందించి సమర్పించా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశిం చారు. మంగళవారం జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి డ్రైనేజీ జలవ నరులు పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి వాటర్ గ్రిడ్ పథకం వల్ల జరిగే డ్యామేజీ లపై సమీక్షించారు . ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముందుగా డామేజీలను గుర్తించడం వల్ల ఆయా పనులు నిర్వ హణకు నిధులు కేటాయిం పుకు ఆస్కారం ఏర్పడు తుందని ఆ దిశగా ఈ యొక్క అంచనాలను రూపొందిస్తే త్వరితగతిన ఆయా వసతులను మరల పునరుద్ధరించేందుకు మార్గం సుగమం అవు తుందన్నారు. లేనిపక్షంలో ప్రజలకు ట్రాఫిక్కు కమ్యూ నికేషన్ వంటి అంశాలలో తీవ్ర ఇబ్బందులు ఎదు రవుతాయన్నారు. ముం దస్తు అవగాహనతో ఈ యొక్క అంచనాలను కోరడం జరుగుతోందన్నారు .శాశ్వత ఉపశమన పనులు మరమ్మత్తులు, బడ్జెట్ అంచనాల పట్ల మంజూరు కొరకు తీసుకోవాల్సిన చర్యల పట్ల ముందస్తు అవగాహన ఏర్పడుతుందన్నారు. పైప్ లైన్ వేయ బోయే మార్గాన్ని సర్వే చేస్తూ ఆ మార్గంలో రోడ్లు కాలువలు డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాల డామేజీలను గుర్తించాల న్నారు. జిపిఎస్ మ్యాపింగు డ్రోన్ సర్వే ద్వారా స్థలాన్ని డాక్యుమెంటేషన్ చేయాల న్నారు.ఈ విధంగా ప్లానింగ్, మరమ్మత్తు, మరియు నివేదిక రూపకల్పన డాక్యుమెంటేషన్ సమగ్రంగా తయారు చేసేందుకు ముందస్తుగా మార్గం ఏర్పడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏవీఎస్ రాజన్, ఆర్ అండ్ బి ఎస్ ఈ బి రాము, పంచాయతీ రాజ్ ఎస్ ఈ పి రామకృష్ణా రెడ్డి జల వనరుల శాఖ ఈఈ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ ఈఈ ఎం.వి వి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



సత్యదేవుణ్ణి దర్శించుకున్న హైకోర్టు జడ్జి

## నినాల జయసూర్య



**అన్నవరం ( మనసులో మాట ) అక్టోబరు 21 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నినాల. జయసూర్య కుటుంబ సమేతంగా మంగళవారం నాడు దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి వీర్ల.సుబ్బారావు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు ఆచరించిన అనంతరం పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును,చిత్ర పటాన్ని అందజేశారు. అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 22 :** ఆంధ్రప్రదేశ్రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం అందించే అత్యున్నతమేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున,ద్రోణాచార్య అవార్డులతో పాటు రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారాలకు సంబంధించిఅర్హులైన క్రీడాకారులు ది.28-10-2025 రాత్రి 11.59 లోపుల ఆశక్తి గల అభ్యర్థులు dbtyas-sports.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకొనవలెను. ఇతర వివరములకు పై తెలిపిన వెబ్ సైట్ ను సందర్శించగలరని జిల్లా ప్రాధికార సంస్థ అధికారి శ్రీనివాస్ ఓ ప్రకటన లో తెలిపారు.


### రైతులు సమక్షంలోనే
### పారదర్శకంగా గ్రౌండు ట్రూత్కింగు
## పనులు పూర్తి చేయాలి



**ఏలూరు జిల్లా/ పెదపాడు, (మనసులో మాట) అక్టోబరు 21..** పెదపాడు మండలం పునుకొల్లు గ్రామంలో మంగళవారం రీ సర్వేలో భాగంగా గ్రౌండు ట్రూత్కింగు సర్వే పనులు రైతులతో కలిసి స్వయంగా వరి పోలాలులోకి వెళ్ళి జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ పరిశీలించారు. రైతులతో మాట్లాడి పనులు ఏలా జరుగుతున్నాయని ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని అడగటంతో మాకు బాగా జరుగుతున్నాయని ముందుగా మాకు తెలియజేసారని, మా సమక్షంలోనే జరుగుతున్నాయని చెప్పడంతో జిల్లా జాయింటు కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబరు 03వ తేదీ నుండి మూడవ విడత రీ సర్వే పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏలూరు జిల్లాలో మొదట, రెండవ విడత గ్రామాల్లో రీ సర్వే విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబరు 03 నుండి మరో 59 గ్రామాలలో రీ సర్వే 60 పనిదినాల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అందరూ సహకరించాలని, రెవిన్యూ సిబ్బంది మీ భూమి ఎప్పుడు సర్వే చేస్తారో ముందుగా మీకు నోటీసు ద్వారా తెలియపరుస్తారని తెలిపారు. మీ భూమిని రీ సర్వే చేసే సమయంలో రైతులు హాజరయ్యి సహకరించాలని అన్నారు. సర్వే పూర్తి అయిన అనంతరం ఏరైతు భూమి ఎంత ఉందో నోటీసు ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఉంటే స్పష్టమైన సమాచారాన్ని సంబంధిత శాఖలు అధికారులకు రైతులు ఇవ్వాలని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే ఏడి అన్సారీ, తహశీల్దారు ఏ.కృష్ణజ్యోతి, మండల సర్వేయరు, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



### శివోహం సర్వపాపహరం - కార్తీకమాసానికి
# పాదగయ సన్నద్ధం





**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 21** త్రిగయలలో ఒకటిగా పేరొందిన పిఠాపురం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయ క్షేత్రం కార్తీక మాసోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది, మహా శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో శివాలయాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పుణ్యస్నానాలు ఆచరించి, దీపదానాలు చేసి అభిషేకాలు నిర్వహిస్తారు, కార్తీక మాసం నెల రోజులు ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు, సాధారణ రోజులలో కంటే కార్తీకంలో శివాలయాలకు తాకిడి ఎక్కువగా ఉంటుంది, అలాగే పిఠాపురంలో పాదగయా క్షేత్రానికి కూడా వేలాదిగా భక్తులు దర్శనం నిమిత్తం విచ్చేస్తారు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు అలాగే పుణ్య స్నానాలు ఆచరించే భక్తుల సౌకర్యార్థం పాదగయ పుష్కరిణిలో కొత్త నీటిని నింపారు, అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు.

పవిత్ర కార్తీకమాసంలో అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం, పుణ్యస్నానాలకు మరియు అభిషేకాలకు తరలివచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం, దర్శనాల కోసం నూతన క్యూ లైన్లు ఏర్పాటు చేశాం, భక్తుల సౌకర్యార్థం దర్శన వేళలు పెంచాం, దూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకి అన్నదానం కూడా యధావిధిగా ఉంటుంది.



**-కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్**, సహాయ కమిషనరు, శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం (పాదగయ క్షేత్రం) పిఠాపురం.

### రత్నగిరిపై భక్తులకు కార్తీకమాసంలో
# అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం
### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈఓ




**అన్నవరం ( మనసులో మాట ) అక్టోబరు 21 :** అన్నవరం దేవస్థానానికి కార్తీకమాసం లో వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో సుబ్బారావు పత్రిక సమావేశంలో వెల్లడించారు. కొండపైన ఆయన కార్యాలయంలో కార్తీక మాసం ఏర్పాట్లపై ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైన మాసమని ఈ మాసంలో ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వస్తారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్తీకంలో దశమి, ఏకాదశి, పౌర్ణమి, ఆది,సోమ, శనివారాలలో మాత్రమే అన్నదానం ద్వారా భోజన ప్రసాదం అందిస్తామని మిగతా రోజులలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు పులిహోర, దద్దోజనం అందిస్తామన్నారు. చిన్న పిల్లలకు పాలు, బిస్కెట్లు వంటి అల్పాహారాన్ని పంపిణీ చేస్తామన్నారు.నవంబరు 27న స్వామి అమ్మవార్లకు స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం జరుగుతుందన్నారు. సత్యదేవుణ్ణి దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని వీరికి భక్తులు సహకరించాలని ఈవో కోరారు.

**మౌలిక సౌకర్యాలు, వసతులపై మాట్లాడని ఈఓ**

క్షీరాబ్ది ద్వాదశి నాడు తెప్పోత్సవం అదే రోజు ఉదయం సత్య జ్యోతి గ్రామంలోని పలు విధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామ న్నారు. నవంబర్ 5వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా మధ్యాహ్నం సత్య రథం ద్వారా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ కార్యక్రమం, సాయంత్రం పంపానది తీరంలో పంపాహారతులు రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల రోజులపాటు అన్నవరం సత్యదేవుని ఆలయానికి కార్తీకమాసంలో వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులు కోసం కల్పించాల్సిన మౌలిక వసతులు,సౌకర్యాలపై ఈవో సుబ్బారావు ఎటువంటి వివరాలు వెల్లడించకపోవడం విశేషం. ప్రతిరోజు కొండకు సుమారు 40వేల మందికి పైగా భక్తులు తరలి వస్తారనే అంచనా అధికారుల్లో ఉంది. దర్శన క్యూ లైన్లు, వ్రత మండపాలు, ఆలయ పరిసర ప్రదేశాలలో భక్తుల రద్దీ కనుగుణంగా ఏర్పాట్లు, సెక్యూరిటీ వ్యవస్థ, ట్రాఫిక్ సీసీ కెమెరాలు పర్యవేక్షణ వంటి అంశాలపై ఈఓ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరం. కార్తీక మాసం ఏర్పాట్లపై అవగాహన లేకపోవడమే గాక క్షేత్రస్థాయి అధికారుల మీదే కార్తీక భాద్యతలు పూర్తిగా వదిలేయడం ఆయన పరిపాలనకు అద్దం పడుతోంది. ప్రతీ సంవత్సరం ఈ ఒక్క నెలలో లక్ష నలభై ఐదు వేలు కి పైగా వ్రతాలు భక్తులు నిర్వహించుకుంటారు.

### రాజకీయలకు అతీతంగా
# కాపు వన సమారాధన జరగాలి

- కాపు సద్భావన సంఘం వన సమారాధనకు ముమ్మర ఏర్పాట్లు...
- కాపు సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ...
- నవంబర్ 16 ఆదివారం కార్తీక మాస వన సమారాధన...



**కాకినాడ (మనసులోని మాట) అక్టోబర్ 21..** అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో వచ్చే నవంబర్ 16 తేది న కార్తీక మాసం ఆఖరి ఆదివారం కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కి ఏర్పాటు చేస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే, సంఘ పెద్దలు పంతం నానాజీ స్పష్టం చేశారు. స్థానిక ఆర్టీవో ఆఫీస్ కార్యాలయ సమీపములో ఉన్న శుభం కాపు కళ్యాణ మండపంలో సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస కాపు వన సమారాధన కమిటీ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా విచ్చేసి జీవితకాల సభ్యులు, కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు బసవా, కార్యదర్శి చిట్నీడి ఎమ్మెల్యే నానాజీకి పట్టు కండువావేసి , పుష్పమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ సంఘానికి ఆనాడు ఆకుల శివయ్య నాయుడు నుండి కొమ్మిరెడ్డి వీరభద్రరావు, పోతుల సీతారామమూర్తి, పంతం నానాజీ వారి తండ్రి పంతం బాబురావు ఇలా ఎంతోమంది పెద్దలు సమిష్టి కృషితో ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద కాపు సద్భావన కాపునాడు సంఘంగా ఏర్పడి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచింది అనంతరం ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు నాయకులు పాల్గొనాలి అన్నారు. అలాగే కుల సమావేశంలో రాజకీయ ఉపన్యాసాలు ఉండకుండా చూడాలి అని ఆయన విజ్ఞప్తి చేసారు. సంఘ కార్యవర్గం ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి మార్పు చేయాలని నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు అయితే నూతన ఆలోచనలు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య, వినాయక మాధవరావు, అడపా ప్రకాష్ నాయుడు, కార్యవర్గ సభ్యులు ఇమ్మడిశెట్టి వెంకటరమణ, జానపాముల నాగబాబు, సంగిశెట్టి రాంబాబు, రంబాల వెంకటేశ్వరరావు,మాదారపు తాతాజీ, తూము బన్ను, సలాది శ్రీనివాస్ బాబు, సిరంగి శ్రీనివాస్, సకలా రామకృష్ణ,దామిశెట్టి శ్రీనివాస్, బిందానసురేష్, కోన ఉమేష్, కొప్పిశెట్టి శ్రీను, ఆర్ రాజా, నూకల నారాయణరావు,హిట్లర్, పార్థసారథి, గేదెల చిన్నారావు, గోపు రమణ, ముద్దన సూర్య ప్రకాష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



### శంకరనారాయణకు సచివాలయ ఉద్యోగుల
# ఘన సత్కారం

**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 21:** మండల కేంద్రమైన తాళ్లరేవు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విశేష సేవలందించి డిప్యూటీ ఎంపీడీవోగా కాట్రేనికోన మండలానికి బదిలీపై వెళుతున్న నున్న శంకరనారాయణను ఘనంగా సత్కరించారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు శంకరనారాయణను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ చంద్ర, బచ్చు రామలక్ష్మి భవానీ, లక్ష్మీరాజ్, ఆనంద్, శివన్నారాయణ, సుధీర్, అంజని, కన్య, సత్యవేణి, సురేష్. కుమార్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నిఘా కెమెరాలకు మరమ్మత్తులు



**పిఠాపురం మనసులో మాట అక్టోబరు 21.** పిఠాపురం పట్టణ పరిధిలో గల జిల్లా పోలీస్ సర్వే లైన్స్ ఏర్పాటుచేసిన నిఘా కెమెరాలకు మంగళవారం మరమ్మతులు చేశారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత దృష్ట్యా నిఘా కెమెరాలను జిల్లా పోలీస్ యంత్రాంగం ఏర్పాటుచేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తారు. కెమెరాలలో ఎటువంటి లోపం లేకుండా ఉండేందుకు ఈ మరమ్మత్తులు చేపట్టినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ తెలియజేశారు.

### ధాన్యం కొనుగోలు ప్రక్రియలో
## ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకూడదు



**ఏలూరు (మనసులో మాట) అక్టోబరు 21...** పెదపాడు మండలం వట్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సత్యకృష్ణ మోడ్రన్ రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లును మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం జల్లెడ, ధాన్యం నాణ్యత, గోనె సంచులు, తేమ శాతం కొలిచే యంత్రాన్ని, డిజిటల్ వెయింగు స్కేల్ (తూనిక యంత్రాలు) ను పరిశీలించి, పనిచేసే విధానాన్ని స్వయంగా పరిశీలించి కొన్ని వివరాలను జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైసుమిల్లుకి వెళ్ళి మిల్లులో మిషనరీ డ్రయ్యర్లు , ధాన్యం నుండి బియ్యం తయారయ్యే యంత్రాలను స్వయంగా పరిశీలించారు. రైసుమిల్లు యజమాని ఆళ్ల సతీష్ చౌదరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు జిల్లాలో సుమారు 105 రైసు మిల్లులు ఉన్నాయని, అందరూ ధాన్యం కొనుగోలులో రైతు సోదరులకు మా సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత వేగవంతం చేసి ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేలా రైసు మిల్లర్స్ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగాజిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణకు లక్ష్యం కాగా అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పక్కా ఏర్పాట్లు చేశామని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్నచిన్న పొరపాట్లు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రతీ రోజు ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. . రైతులకు నుండి ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే వారి ఖాతాకు నగదు జమ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని, ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు డబ్బుల చెల్లింపు విషయంలో అన్నదాతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. . ఆరుగాలం శ్రమించి ధాన్యం పండించే రైతన్నలకు ఏటువంటి ఇబ్బందులు కలగనీయమని వద్దని సూచించామన్నారు. ధాన్యం సేకరణలో రైతుల ఇబ్బందులు సమస్యలను తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నెంబరు:7702003584, ఏలూరు జిల్లా టోల్ ఫ్రీ నెంబరు 18004256453 రైతులు తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని జిల్లా జాయింటు కలెక్టరు రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డియస్ వో విలియమ్స్, సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివరామమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ జేడి షేక్ హబీబ్ భాషా, డిసివో ఆరిమిల్లి శ్రీనివాసు, తహశీల్దారు ఏ.కృష్ణజ్యోతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్లు, రెవిన్యూ, సచివాలయ ఉద్యోగులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

### - ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 21:** ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆషా) ఆధ్వర్యంలో నేటి (బుధవారం) ఉదయం 10 గంటలకు రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నారు. గత 13 రోజులుగా ఎన్టీఆర్ వైద్య సేవ నెట్ వర్క్ హాస్పటల్స్ బకాయిల విడుదల కోసం ఆందోళన సాగిస్తున్న సంగతి విదితమే. ఉచిత వైద్య సేవలు నెట్ వర్క్ హాస్పటల్స్ లో నిలిచిపోయి 13 రోజులు గడుస్తోంది. సామాన్య ప్రజలకు ఉచితంగా వైద్యం అందక పోవటంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆషా' ఈ బంద్ సమయంలో వివిధ పద్ధతుల్లో తన వంతు సాయాన్ని పేద ప్రజలకు అందిస్తోంది. అయినప్పటికీ ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయటానికి ఆషా నిరగణయించుకుంది. ఇందులో భాగంగానే దశల వారీ ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ ధర్నా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మా ఆవేదన విన్నవించాలని నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) రాజమండ్రి శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.



# అరటి అధరహో

## ▶▶ కార్తీక మాసం కావడంతో గిరాకీ..
## ▶▶ ఒక్కో గెల రూ. 300-500

**ముమ్మిడివరం,(మనసులో మాట) అక్టోబరు 21:** కార్తీక మాసం, శుభకార్యాలయాలు, యాత్రలు ప్రారంభం కావడంతో అరటి పండ్ల ధరలు అమాంతంగా పెరిగాయి. గెలకొనాలంటే చుక్కలు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే అరటిని పండించిన రైతు కంటే వాటిని తోటల్లో కొనుగోలు చేసి మార్కెట్ కు తరలించే దళారులకే అధిక మొత్తంలో లాభాలు దక్కుతున్నాయి. ప్రధానంగా వివాహ శుభకార్యాల్లో అయ్యప్ప,భవానిలు కార్తీక మాసం చేసే పూజల్లో అరటి పండ్ల ను పెట్టడం ఆనవాయితీ కావడంతో వీటికి డిమాండ్ పెరిగింది. ముమ్మిడివరం ప్రతి సోమవారం జరిగే వారపు సంతకు ముందు రోజే లంక గ్రామాల నుండి పరిసర ప్రాంతాల నుంచి అరటి గెలలో వస్తుంటాయి. వెంటనే దళారీలు కొనుగోలుదారులు వచ్చి అరటి గెలలు కొనుగోలు చేస్తుంటారు. మార్కెట్లో డజను అరటి పళు ్ల 50 రూపాయలు వంతెన అమ్ముతున్నారు.

**అరటి గెల రూ.400**

మార్కెట్లో 10 నుంచి 12 డజన్లు ఉండే అరటి గెల 400 రూపాయలకు పలుకుతుంది. పెళ్లిళ్ల సంబరాలు పండుగలు చేసే వారంతా నాలుగు రోజులు ముందుగానే ఈ అరటి గెలలు కొనుగోలు చేసి తన ఇళ్లకు తీసుకు వెళుతున్నారు. ప్రస్తుతం సాధారణ రకమైన అరటి పళ్లు వస్తున్నాయి. ముమ్మిడివరం నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతంలో పండిస్తున్న రైతులు కర్పూర జాతికి చెందిన రకాలు విక్రస్తున్నారు. ఇవి చాలా చిన్న పరిణామములు ఉంటాయి. ఇందులో నాణ్యత ఉన్న గెలలకు మంచి ధర లభిస్తుంది. అమృతపాణి, చక్కెర కేలి గెల 400-600 రూపాయలు దాటి పలుకుతుంది. గతంలో సాధారణ రకం అంటి పండ్లు కు పెద్దగా డిమాండ్ ఉండేది కాదు. 250 రూపాయల పెడితే అరటి గెల వచ్చేది. ఇప్పుడు ధరల అమాంతంగా పెరిగాయి. మంచి డిమాండ్ ప్రస్తుతం అరటి గెలలు రేట్లు పెరగడంతో వినియోగించాలంటే భయం వేస్తుంది. శుభకార్యాలకు తప్పనిసరిగా కొనవలసి వస్తుంది.

**అరటి పంటలో దళారుల హవా**

ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు అరటి పంటను అమ్ముకోవడానికి సంతకు తీసుకొని వెళితే అక్కడ దళారులు ప్రత్యక్షమై వీరి దగ్గర అతి తక్కువ కొని ఐదు రెట్లు అధికం అమ్ముతున్నారు. పండించే రైతు కు కొనుగోలు చేసే వారికి నష్టాలే తప్ప లాభం ఉండదు. మధ్యలో దళారులకే అత్యధిక లాభాలు సంపాదించుకుంటున్నారు. కార్తీక మాసం రావడంతో అరటి గెలల ధరలకు రెక్కలు వచ్చాయని చెప్పవచ్చు.





# పవిత్రం... కార్తీకం

## - నేటి నుంచి కార్తీకం ప్రారంభం
## - ముస్తాబవుతున్న దేవాలయాలు

**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబర్ 21:** పరమ పవిత్రమైన కార్తీక మాసం రానే వస్తోంది. ఈ నెల రోజులూ దైవ భక్తిలో ఉంటే ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషా లు కలుగుతాయన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ మాసంలో దీపారాధనకు అనేక శుభ ఫలితాలు కలుగుతాయని నమ్ముతారు. దీపాన్ని దైవ స్వరూపంగా భావించి పూజలు చేస్తారు. కార్తీక సోమవారాల్లో చేసే దీపారాధన, ఉసిరి చెట్టు కింద పూజలు, వనభోజనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పండితులు చెబుతున్నారు. అక్టోబర్ 22 నుంచి ప్రారంభమయ్యే కార్తీక మాసంలో నాలుగు వారాలు ఈ పూజలు కొనసాగుతాయి.

**దీపారాధన ప్రత్యేకత:** కార్తీక మాసంలో ఒక్కో రకమైన ప్రమిదలో దీపం వెలిగిస్తే ఒక్కో రకమైన మంచి జరుగుతుందని నమ్ముతారు. మట్టి ప్రమిదలో వెలిగిస్తే దైవానుగ్రహం కలుగుతుందని, పింగాణి ప్రమిదలో దీపం వెలిగిస్తే ఆ ఇంటి వారికి అలంకరణ వస్తువులు సమకూరుతాయని, ఇత్తడి ప్రమిదలో దీపాలు వెలిగిస్తే ఆ ఇంట్లో దైవశక్తి అధికవవుతుందని, కంచు ప్రమిదలో వెలిగిస్తే ఆయుష్షు పెరుగుతుందని పెద్దలు చెబుతుంటారు. నిమ్మ ప్రమిదల్లో వెలిగిస్తే అన్ని కార్యాల్లోని విజయం సిద్ధిస్తుందని, అరటి దోనెలో దీపం వెలిగించి నీటిలో వదిలితే మానసిక సంతృప్తి, ధన రక్షణ కలుగుతుందని, ఉసిరికాయల దీపం వెలిగిస్తే పాపాలు తొలగిపోతాయని కూడా చాలా మంది విశ్వసిస్తారు.

**శివకేశవులకు సమప్రాధాన్యం:**

కార్తీకమాసం శివుడికి, విష్ణువుకి ప్రతీకరమైంది. అందుకే ఈ మాసం ప్రతి సోమవారం శివుడికి, ప్రతి శుక్ర, శని వారాల్లో విష్ణుమూర్తికి ప్రత్యేక పూజ లు చేస్తారు.

శివపార్వతుల పుత్రుడైన అయ్యప్ప దీక్షలు ఈ మాసంలోనే ప్రారంభమవుతాయి. శివుడికి రుద్రాబిషేకం, బిళ్వార్చన, విష్ణువుకి తులసీ దళార్చన ఈ మాసంలోనే అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. లక్ష్మీదేవి, కార్తికేయుడు, చంద్రుడు, ఇంద్రుడు, తులసిమాత, ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేయడం కూడా ఆనవాయితీగా వస్తోంది.

**కోనసీమ లో ప్రసిద్ద దేవాలయాలు:**

ఐ. పోలవరం మండలం మురముళ్ల వీరేశ్వర స్వామి ఆలయం,అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో క్షణ ముక్తేశ్వర స్వామి ఆలయం మరియు అయినవిల్లి వినాయక ఆలయం కాట్రేనికోన మండలం లో కుండలేశ్వరం లో కుండలేశ్వర స్వామి ఆలయం, రామచంద్రపురం మండలం లో ద్రాక్షరామం లో బీమేశ్వర స్వామి ఆలయం, కొత్తపేట మండలం పలివెల లో కోప్పేశ్వర స్వామి ఆలయం, మందపల్లి లో శనేశ్వర స్వామి ఆలయం, ఆత్రేయపురం మండలం లో వాడపల్లి లో వెంకటేశ్వర స్వామి ఆలయం, ర్యాలి గ్రామం లో జగన్మోహిని కేశవ స్వామి ఆలయం,మామిడికుదురు మండలం అప్పనపల్లి లో బాల బాలాజీ స్వామి ఆలయం రాజోలు మండలం కడలి గ్రామం లో కపోతరస్వామి ఆలయం ప్రసిద్ధి చెందినవి ఈ ఆలయాలు.

## కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత, పౌర సౌకర్యాల

# మెరుగుదలకు ప్రణాళిక రూపకల్పన

- నవంబరు 25 నాటికి కాకినాడ పట్టణంలోని ఖాళీ స్థలాలకు నూరు శాతం పనులు చెల్లించాలి..
- జిల్లాలోని ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కాకినాడ పట్టణంలోని పార్కుల అభివృద్ధికి కృషి..




**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 21:** కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత, పౌర సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా నగరాన్ని ఆర్థిక వనరులను బలోపేతం చేయడంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కాకినాడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. మంగళవారం సాయంత్రం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో కాకినాడ పట్టణం ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మున్సిపల్ అధికారులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణానికి అనుకూలమైన అన్ని వనరులు ఉన్న కాకినాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. కాకినాడ నగర సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సుస్థిరత, పౌర సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా నగరాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నమన్నారు. ఇందుకు కాకినాడ నగరంలోని వివిధ మార్గాల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకుని కాకినాడ నగర పాలక సంస్థను రాష్ట్రంలో ఆదర్శమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థ ఆదాయ వనరుల మెరుగుపరిచేందుకు ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఇందిలో భాగంగా రానున్న 3 నెలల్లో కొన్ని మార్పులు తీసుకురావడంపై దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో గత 2015-16 తర్వాత ఇంత వరకు పన్నులు హెతుబద్ధీకరణ చేపట్టలేదన్నారు. రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లతో అధ్యయనం చేసి పన్నులలో మార్పులు తీసుకురావడం జరుగుతోందన్నారు. ప్రధానంగా కాకినాడ నగరంలోని చాలా ఖాళీ స్థలాల యజమానులు పన్ను చెల్లించడం లేదన్నారు. ఈ ఖాళీ స్థలాలకు రానున్న నవంబరు 25 నాటికి నూరు శాతం పన్నులు చెల్లించాలని ఆయన కోరారు. ఖాళీ స్థలాలకు పన్ను చెల్లించని వాటికి నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకుని 22(ఏ) జాబితాలో చేర్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విధంగా కాకినాడ పట్టణంలో చాలా ఖాళీ స్థలాల్లో చెత్త పెరుకుపోయి ఉందని, దీని ద్వారా చుట్టుపక్కల కాలనీ వాసులు ఎంతగానో ఇబ్బందులు పడుతుందన్నారు. ఈ ఖాళీ స్థలంలో ఉన్న చెత్తను తొలగించి కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. కాకినాడ నగరంలోని పార్కులను ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు భాగ స్వామ్యంతో అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కాకినాడలో చిన్న చిన్న పార్కులు చాలా ఉన్నప్పటికీ ప్రధానంగా 9 పార్కులను తొలి దశ కింద గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. వివేకానంద పార్క్, బోట్ క్లబ్ పార్క్, అన్నాం ఘాటి పార్క్, సంత చెరువు పార్క్, జన్మభూమి పార్క్, సురేష్ నగర్ పార్క్, గాంధీనగర్ పార్క్, కెనాల్ బ్రాంచ్ పార్క్, అమరావతి పార్కులను జిల్లాలోని ప్రముఖ వ్యాపార, పారిశ్రమక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలకు సామాజిక బాధ్యత కింద ఈ 9 పార్కులను దత్తతు ఇచ్చేందుకు నగర పాలక సంస్థ అధికారి య ం ం ్రతా ం గ ం సిద్ధంగా ఉందన్నారు. కాకినాడ నగర వాసులకు ఆహ్లాదకర వాతావరణం అందించే లక్ష్యంతో వినూత్న ఆలోచనలతో మంచి ప్రాజెక్టులు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలతో తమను సంప్రదిస్తే 15 రోజుల్లోనే ఇందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా కాకినాడ పట్టణంలోని సురేష్ నగర్ పార్కు సువిశాల ఖాళీ ప్రదేశంతో పాటు కన్వర్టబుల్ స్టేడియం కూడా అందుబాటులో ఉందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకునేందుకు వివిధ వ్యాపార, పారిశ్రామిక, విద్య, స్వచ్ఛంద సంస్థలకు ఎక్కువకాలం లీజు విధానంలో ఇచ్చేందుకు కాకినాడ నగరపలక సంస్థ సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణంలో చాలా ప్రదేశాల్లో ఈట్ స్ట్రీట్ లు లేక రోడ్లమీదనే బండ్లతో వివిధ రకాల ఆహార పదార్థాలు విక్రయాలు జరపడంలో వల్ల ట్రాఫిక్, పారిశుధ్య సమస్యలు ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇందుకు సంబంధించి కాకినాడ పట్టణంలో కొన్ని ప్రదేశాలను గుర్తించి ప్రత్యేకంగా ఈట్ స్ట్రీట్లను పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో నగరపలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ పీ వెంకట్రావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీ చరణ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం గణపతి ఫైర్ వర్క్స్ ప్రమాద మృతులకు

# ఒక్కొక్కరికీ రూ 15 లక్షల చొప్పున పరిహారం

**- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి( మనసులో మాట) అక్టోబరు 21:** అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏదైతే 15 రోజుల క్రితం రాయవరం మండలం రాయవరం గ్రామానికి సంబంధించి శ్రీ లక్ష్మీ గణపతి ఫైర్ వర్క్స లో పేలుడు సంభవించడం అక్కడికక్కడ క్షణంలో ఆరుగురు మరణించడం, తదుపరి నలుగురు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.దురదృష్టవశాత్తు ఆ మృతులలో యజమాని ఎలుగుబంటి సత్తిబాబు కూడా ఉండడం మరి అప్పటికప్పుడు నేను గాని నాతో పాటు ఉన్న మండపేట శాసనసభ్యులు గానీ ఆ సంఘటన స్థలానికి వెళ్ళటం సహాయం చర్యలను పాల్గొనడం, ముఖ్యమంత్రి కి తెలియజేయడం వెంటనే ముఖ్యమంత్రి కూడా స్పందించి హుటాహుటిన హెూం మంత్రి ని పంపించి ఘటన స్థలానికి పంపించిన తర్వాత కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజి, మిగిలిన అధికారులు అందరూ కూడా రావటం, జరిగిన సంఘటన పైన ప్రభుత్వం వెంటనే స్పందించడం జరిగింది. ఈ ప్రమాదం ఏ విధంగా జరిగిందనేది ప్రాథమికంగా చూస్తే ఎటువంటి తప్పిదం కనిపించని పరిస్థితి చూసాం, అటువంటి పరిస్థితుల్లో వీరికి ఎక్స్‌గ్రెసియా ఏ విధంగా ఇవ్వాలని దానిపైన కొంత చర్చ జరిగింది. అటువంటి సందర్భంలో ఒక టూ మెన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపల్ అడ్మిషన్ మున్సిపల్ సెక్రెటరీ ని పంపించడం జరిగింది. ప్రధానమంత్రి గారు 16వ తేదీన కర్నూల్ పర్యటనకు రావడంతో ఈ బృందం ఇక్కడికి రావడం ఆలస్యమైంది, ఈరోజు నివేదిక ఇవ్వగానే ముఖ్యమంత్రి గారు మృతులకు ఒక్కొక్కరికి 15 లక్షల చొప్పున పరిహారం ప్రకటించడం జరిగింది. నాలుగు రోజులు ఆలస్యమైన తగు రీతిన స్పందించి ముఖ్యమంత్రి పరిహారం ప్రకటించడం జరిగింది. దానికి కూటమి ప్రభుత్వానికి ఆ కుటుంబాల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# వైఎస్సార్‌సీనీకీ ఝులక్... జెడ్పీటిసి రాజీనామా

ఎస్. రాయవరం, అక్టోబర్ 21(మనసులో మాట):పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఎస్. రాయవరం మండలంలో వైఎస్సార్సీపిని మరోనేత వీడటంతో పార్టీకి ఎదురుదెబ్బ తప్పలేదు. 2021 లో జరిగిన జెడ్పీటిసి ఎన్నికలో వైఎస్సార్సీపి బి- ఫారంతో ఎస్. రాయవరం జెడ్పీటిసీ సభ్యు రా లుగా ఎన్నికైన కాకరదేవి తాను వైఎస్సార్సీపికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత లభించలేదని, పార్టీ నియోజ కవర్గం ఇన్చార్జి కంబాల జోగులు తననుచులకనగా చూస్తుండటంతో పార్టీని వీడినట్లు ఆమె ప్రకటించారు. 2021లో కాకరదేవి అప్పటి వైసిపి నేతలు సహకారం తో విజయంసాధించారు. జెడ్పీలోస్టాడింగ్ కమిటీ పదవులును కూడ పొందారు. ఇటీవల మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు



బోలిశెట్టిగోవిందరావుతో పాటు పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్ వైఎస్సార్సీపి కి రాజీనామా చేసి తెలుగుదేశంలో చేరారు. నెలరో జులుగ ౼దవకముందే జెడ్పీటిసి పార్టీనీ వీడటంతో నియోజకవర్గంలో వైఎస్సార్సీపికి ఝులక్ ఇచ్చినట్లుఅయ్యింది.

## బి.సింగవరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు పర్యవేక్షించిన ఇంచార్జ్ ఈవోపీఆర్డి పట్నాల గోపి



చీడికాడ, ( మనసులో మాట) అక్టోబర్ 21:
మండలంలోని, బి. సింగవరం గ్రామంలో, మంగళవారం సర్పంచ్ శరగడం సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఐ వి ఆర్ ఎస్ సర్వేలో వెనుకంజ లో ఉండటం వల్ల ప్రజలకు అవగాహన కోసం గ్రామంలో పారిశుధ్య పనులు మండలంలోని పారిశుద్ధ్య కార్మికులను తీసుకొచ్చి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. సుభాష్, పంచాయతీ కార్యదర్శులు వీర్రాజు , నాగేశ్వరరావు, సన్యాసిరావు, వెంకటేష్, సింధూజా సచివాలయ సిబ్బంది గ్రామంలో తిరిగి ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు.

# దేశ అంతర్గత భద్రతకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు

విజయనగరం:(మసులో మాట): అక్టోబర్ 21::పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంను జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోగల 'స్మ ృతి వనం'లో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 21న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.బబిత, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్లు ముఖ్య అథిదులుగా హాజరై, అమరవీరుల స్మ ృతి స్థూపం వద్ద పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో ఈ సంవత్సరం అమరులైన 191 మంది పోలీసుల వివరాలతో కూడిన పుస్తకాన్ని పోలీసు బృందం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అందజేయగా, జిల్లా ఎస్పీ పుస్తకాన్ని ఆవిష్కరించగా, విధులు నిర్వహిస్తూ, తీవ్రవాదుల దాడుల్లో మ ృతి చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పేర్లును అదనపు ఎస్పీ పి.సౌమ్యలత చదివి వినిపించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - దేశంలో మావోయిజం తీవ్రంగా ఉన్న సమయంలో దేశ అంతర్గత భద్రత కోసం, మావోయిస్టుల తీవ్రవాద కార్యక్రమాలను అరికట్టేందుకు వారితో పోరాటం చేసి, ఎంతోమంది పోలీసు అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను త ృణప్రాయంగా అర్పించారన్నారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న పోలీసులు, పారా మిలటరీ దళాలు శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా మావోయిస్టులు, తీవ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులతో వీరోచిత పోరాటం చేసిన కారణంగా తీవ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టి, నేడు స్వేచ్ఛగా శాంతియుతంగా జీవించే అవకాశం కల్పించారన్నారు. ఈ పోరాటంలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు కుటుంబాలకు తమప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని, వారి కుటుంబాలకు ఎల్లవేళలా

**జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**



అండగా ఉంటామన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా లో ఎంతో ధ్యైర్య, సాహసాలతో మావోయిస్టుల చర్యలను ఎదుర్కొంటూ విధులు నిర్వహించి మావోయిస్టుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయి అమరులైన ముద్దాడ గాంధీ, చిట్టిపంతులు చిరంజీవి, షేక్ ఇస్మాయిల్, బి.శ్రీరాములు,ఎస్.సూర్యనారాయణ పోలీసులను వారి త్యాగా లను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. అనంతరం, అమరులైన పోలీసులను స్మరించుకొంటూ, అమర వీరుల స్మ ృతి స్థూపం వద్ద జిల్లా కలెక్టరు రామసుం దర్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.బబిత, జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్, ఫస్ట్ అదనపు డ్రిస్టిక్ట్ న్యాయమూర్తి మీనాదేవి, పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి, కోరుకొండ సైనిక్ స్కూలు ప్రిన్సిపాల్ కెప్టెన్ ఎస్.ఎస్.శర్మ, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ప్రజా ప్రతినిధులు పాలవలస యశస్వి, అదనపు ఎస్పీ సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, విధి నిర్వహణలో అమరులైన అమర వీరుల స్థూపం వద్ద రీత్లను, పుష్పాలను సమర్పించి, ఘనంగా కుటుంబ సభ్యులు, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసునివాళులు అర్పించారు. రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గోపాల నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు పరేడ్ నిర్వహించగా,పోలీసుల తుపాకుల విన్యాసంతో అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.పోలీసు అమరవీరుల కుటుంబాలతో మమేకమై, వారి యోగ క్షేమాలు అడిగి పండ్లు, నగదును అందజేశారు.కార్యాలయం నుండి కలెక్టరు ఆఫీసు జంక్షన్ వరకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల సేవలను కీర్తిస్తూ, ర్యాలీ, మానవ హారం నిర్వహించి, నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఐబిత, జిల్లా ఎస్పీఎ.ఆర్.దామోదర్, ఫస్ట్ అదనపు డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి మీనాదేవి, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి, సైనిక స్కూలు ప్రిన్సిపాల్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, విజయనగరం డిఎస్పీ ఇన్చార్జ్ డిఎస్పీఆర్.గోవిందరావు, చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటి రెడ్డి, ఎ.ఓ.శ్రీనివాసరావు, పలువురు సీఐలు, ఆర్ఐలు, డిపిఒ పర్యవేక్షకులు టి.రామక ృష?, వెంకటలక్ష్మి, పోలీసు అసోసియేషనురాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## అంగరంగ వైభవంగా పంచరాత్రి మహోత్సవాలు ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి (మనసులో మాట)అక్టోబర్ 21
ఎలమంచిలి పట్టణంలో దీపావళి రోజు మొదలుకొని నాగుల చవితి వారికి జరిగే పంచరాత్రుల మహోత్సవం ఉత్తరాంధ్రకే గొప్ప ఖ్యాతిగా నిలుస్తాయని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు. సోమవారం దీపావళి సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో తులసి నగర్ లో వేచి ఉన్న శ్రీ భూలోకమాంబ, పాత వీధిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పంచ రాత్రి ఉత్సవాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు,మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి ల చేతుల మీదుగా సోమవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి ఇల వేల్పు శ్రీ భూలోక అమ్మవారు మరియు శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి వారి పంచరాత్రుల మహోత్సవాలు ఉత్తరాంధ్రకి పేరు తెచ్చేవిదంగా నిర్వహించడం గొప్పతనం అని విజయ్ కుమార్ అన్నారు. ఈ ఐదు రోజులు ఉత్తరాంధ్ర జిల్లాల



నుండి భక్తులు తాకిడి ఎలమంచిలికి పెరుగుతుందని దీనికి భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన రక్షణ పోలీసులలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, అప్పారావు ఆదారి శ్రీధర్, కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఆడారి రమణబాబు, ఆడారి ఆదిమూర్తి, మల్ల కొండబాబు, జీకే రెడ్డి, జానకిరామ్, ఊటకోటి రమేష్, కొటారు శ్రీను, గుర్రాల శేఖర్, పప్పు ఈశ్వరరావు, నక్కా శివశంకర్, రెండు దేవాలయాల ఉత్సవ కమిటీ వారు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### 85 వార్డు సమస్యలపై నగరం మేయర్‌కి వినతి

## అందజేసిన ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్



గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 21, జీవీఎంసీ నగరం మేయర్ పీలా శ్రీనివాసరావుని 85 వార్డు ఇంచార్జ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాదు, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ,85 వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ కలిసి 85 వార్డులో రోడ్లు డ్రైనేజెస్, క్రీడా మైదానం, లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్ పొడిగింపు, వీధిలైట్లు సమస్యలపై మరియు 9వ జోను అగనంపూడి లో ఏర్పాటు చేయుటకు ,టీడ్కో హౌసెసు లు లబ్ధిదారులకు త్వరగా హ్యాండ్ ఓవర్ చేయాలని వినత పత్రం నగర మేయర్ కి అందజేయడం జరిగినది. పీలా శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి ఆయన మాట్లాడుతూ దేశ ముఖ్య నాలుగు పట్టణాల్లో విశాఖ నగరం స్థానం సాధించిందని. సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషితో విశాఖ నగరానికి గూగుల్ కేంద్రం తీసుకురావడం విశాఖ నగర స్వరూపమే మారిపోతుంది అని అన్నారు. 9వ జోను ఏర్పాటు చేయుటకు సర్వే జరుగుతున్నదని విశాఖలో వాహనాల రద్దీ తగ్గించడానికి షీలా నగర్ నుండి సబ్బవరం కలుపుతూ జాతీయ రహదా రోడ్లు వేయడం జరుగుతుందని విశాఖ నగరం అభివృద్ధి గురించి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న బహుత్తర కార్యక్రమాలను ప్రజలకి తెలియజేయడానికి కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

## జిఎస్టీ సంస్కరణలతో ప్రతీ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక ప్రయోజనం

పెందుర్తి( మనసులోమాట) అక్టోబరు 21: ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణలతో పేద మధ్య తరగతి వర్గాలకు 15 వేల సూపర్ గిఫ్ట్ అందుతోందని జీవిఎంసీ 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు తెలిపారు. జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్ లో నిర్వహించిన సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పెందుర్తి బిజెపి నాయకులు,స్థానిక 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు. అధికారులు, కూటమి నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి జీఎస్టీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 15000/-వరకు నగదు అదా, వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదల, రోజువారి ఉపయోగించే చాలా వస్తువులు జీఎస్టీ జీరో లేదా 5% తగ్గిందని వెల్లడించారు. ఆరోగ్య,జీవిత బీమా గతంలో 18% ఇప్పుడు జీరో,మెడిసిన్ గతంలో 12% ఇప్పుడు జీరో/5%



పరిధిలో,దుస్తులు,పాదరక్షకులు గతంలో 12% నేడు 5%, మాత్రమేనని,ఎలక్ట్రానిక్స్,గూడ్స్ వాహనాలుపై భారీ జిఎస్టి తగ్గిందని కార్పొరేటర్ ముమ్మన పేర్కొన్నారు,అనంతరం ప్రధాని మోడీ ఫ్లెక్సీ కి క్షీరాభిషేకం చేశారు,కార్యక్రమంలో సిఓ ఈశ్వరరావు,కూటమి నాయకులు గంట్ల నర్సింహమూర్తి,కోన కళ్యాణ్,వర్మ,భాగ్యలక్ష్మి,ఆర్పీ మహిళ లహరి,డ్వాక్రా మహిళలు,తదితరులు పాల్గొన్నారు,

## వైభవంగా సింహాద్రినాధుని నిత్య కల్యాణం



సింహాచలం( మనసులోమాట) అక్టోబరు 21: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

### బి.సింగవరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు పర్యవేక్షించిన ఇంచార్జ్ ఈవోపీఆర్డి పట్నాల గోపి



చీడికాడ, ( మనసులో మాట) అక్టోబర్ 21:
మండలంలోని, బి. సింగవరం గ్రామంలో, మంగళవారం సర్పంచ్ శరగడం సన్యాసినాయుడు ఆధ్వర్యం లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఐ వి ఆర్ ఎస్ సర్వేలో వెనుకంజ లో ఉండటం వల్ల ప్రజలకు అవగాహన కోసం గ్రామంలో పారిశుధ్య పనులు మండలంలోని పారిశుద్ధ్య కార్మికులను తీసుకొచ్చి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. సుభాష్, పంచాయతీ కార్యదర్శులు వీర్రాజు , నాగేశ్వరరావు, సన్యాసిరావు, వెంకటేష్, సింధూజా సచివాలయ సిబ్బంది గ్రామంలో తిరిగి ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు.

### బాబు ష్యూరిటీ మోసం, మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణపై అలజడి



అచ్యుతాపురం,( మనసులో మాట):అచ్యుతాపురం మండలంలోని భోగాపురం, జంగ్గులూరు గ్రామాలలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకరరావు, ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ , మరియు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ కోన బుజ్జి, జడ్పీటీసీ సభ్యులు లాలం రాంబాబు, కో-ఆప్షన్ సభ్యుడు నర్మలా కుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న జనంతో రచ్చబండ కార్యక్రమం ఉత్సాహవంతంగా సాగింది.

### గవర్ల అనకాపల్లిలో ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం

**నిలుపు మహోత్సవంలో పాల్గొన్న గ్రామ పెద్దలు**



మునగపాక, అక్టోబర్ 21 మనసులో మాట
ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం గవర్లఅనకాపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఆన్వాయితీగా దీపావళి రోజున గ్రామంలోని ప్రధాని వీధుల్లో మేళ తాళాలతోఊరేగింపు నిర్వహించి శ్రీ గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పోలమరశెట్టి భాగేశ్వరరావు, తోటాడ క్లస్టర్ శ్రీ గౌరీ సేవా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పోలమరశెట్టి ఆనందరావు, తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, కాండ్రేగుల చిన్నప్పల నాయుడు, రాపేటి పరమేశ్వరరావు, ఆళ్ల వెంకటేశ్వర్లు, ఎం వి ఆర్ నాయుడు, మల్ల ఈశ్వరరావు, దాడి లతా శ్రీనివాసరావు, పోలమరశెట్టి అనంతరావు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య సేవలు ప్రశంసనీయం

**ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.**

పార్వతీపురం(మనసులోమాట) అక్టోబరు 21) ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సమాఖ్య ఆద్వర్యంలో డిశంబరు 13న గుంటూరు హిందు ఫార్మసీ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడపత్రికను పార్వతీపురం టీడీపీ కార్యాలయంలో నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ సామాజిక వర్గానికి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య చేపట్టిన ఈ మంచి కార్యక్రమం



విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఇద్దరు విద్యార్థినులు ఎంపిక

చీడికాడ, (మనసులో మాట) అక్టోబర్ 21:
డివిజన్ స్థాయి నర్సీపట్నం లో జరిగిన 14 సంవత్సరాల బాలికల కబడ్డీ పోటీలలో మండలంలో దిబ్బపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థినులు మోసూరు లీలావతి 1 వ స్థానంలో ను, గండి రేవతి 6 వ స్థానం లోనూ జిల్లా స్థాయిలో ఆడుటకు ఎన్నిక కాబడ్డారు. 140 మంది పాల్గొన్న ఈ పోటీలో వీరు ఈ విధమైన ఘనత సాధించారు. వీరిని ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ జి. చిరంజీవి, వైస్ చైర్మన్ హేమమాలిని కమిటీ సభ్యులు, మారాజు రాము అభినందించారు



## కూటమి ప్రభుత్వ హయాంలోనే ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజలకు స్వర్ణ యుగం



మునగపాక, అక్టోబర్ 21, మనసులో మాట
కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి ఇచ్చిన ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ కొత్త పథకాలకు శ్రీకారం చుడుతూ రాష్ట్రాన్ని ఒక స్వర్ణ యుగంగా నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ తన శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు అభినందనలు తెలియజేశారుమునగపాక టిడిపి మండల కార్యాలయంలో వెంకటాపురం పంచాయతీ, గంటవానిపాలెం పంచాయతీ నాయకులతో సమీక్ష సమావేశం

### మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్

నిర్వహించడమైనది రాష్ట్ర అభివృద్ధికై సమిష్టి గా కృషిచేసి ఈరోజు మంచి మంచి ప్రాజెక్టులు మన రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతుంది. కాబట్టి మనందరం కూటమి ధర్మాన్నికాపాడుతూ సమిష్టిగా పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షులు పెంతుకోట విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమశెట్టి శ్రీనివాసరావు , రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శికడియం అనురాధ, మునగపాక పీఏసీఎస్ పర్సన్ ఇన్చార్జ్ ఉల్లూరి నూక నర్సింగరావు, మండల మహిళా అధ్యక్షురాలు రాబాక మాలతి ,ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామ్మూర్తి, క్లస్టర్ ఇంచార్జిలు కాండ్రేగుల శంకర్, జిల్లా యాదవ సంక్షేమ సంఘం నాయకులు సబ్బిశ్రీనివాసరావు , పెతకం శెట్టి రాజనాయుడు, దొడ్డి సాంబశివ, మొల్లేటి గణేష్ ,పలమరశెట్టి ప్రసాదు, ఆళ్ల సాంబశివ, దాడి గంగాజీ, దాడి జగన్నాథరావు, చిన్ని దేవి, అరిగా వెంకటరమణ, శ్రీను, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## జీవిఎంసీ కమిషనర్ తో ఎమ్మెల్యే పంచకర్ల భేటీ

పెందుర్తి(మనసులోమాట) అక్టోబరు 21బీ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ ను, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో సమావేశమైన ఎమ్మెల్యే పెందుర్తి నియోజకవర్గంలో జీవీఎంసీకి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయుటకు తదుపరి చర్యలు తీసుకొనవలసిందిగా కోరారు. ముఖ్యంగా వేపగుంట నుండి పినగాడి వరకు ప్రతిపాదించిన రోడ్డులో జీవీఎంసీ నుండి చేయవలసిన రోడ్డు పనులను సత్వరమే ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా కమిషనర్ కు విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే రమేశ్ బాబు ప్రతిపిదనపై వెంటనే స్పందించిన కమిషనర్ ఈ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. అలాగే జీవీఎంసీ జోన్ 6 పరిధిలో ప్రతిపాదించిన రోడ్లు , డ్రైన్స్ కల్వర్టులు, పార్కులకు సంబంధించిన పనులను వెంటనే మంజూరు చేయడానికి కమిషనర్ ఆమోదం తెలిపారు. ఐ



మాక్స్ లైట్లు, రింగ్ పోల్ ఐ మాక్స్ లైట్లు మంజూరు చేయుటకు ఆమోదించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు వినతి పత్రం అందచేసారు.

### వ్యాయామం పరికరాలు పిల్లల ఆట పరికరాలను ప్రారంభించిన

# రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్



గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 21,

గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వడ్లపూడి శ్రీ గణేష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామం పరికరాలు, పిల్లల ఆటల పరికరాలు మరియు ఐమాక్స్ లైట్స్ ను రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని నిధులు మంజూరు చేయించి వార్డ్ అభివృద్ధి చేస్తూ అభివృద్ధిలో విశాఖ జిల్లాలో మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్ రాజు, పావాడ రమణమూర్తి సూరిశెట్టి పెంటారావు,బొట్టా ప్రకాష్, ఆనంద్ కుమార్, కడుపుట్ల శ్రీను, సుందర్ సునీల్, శ్రీ గణేష్ నగర్ అసోసియేషన్ సభ్యులు తాతారావు, వెంకటరావు, వెంకటేశ్వరరావు, సతీష్ కుమార్, శివయ్య, ఆచారి, సంధ్య, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లలపాలెంలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు తొలగించిన వ్యక్తిపై క్రిమినల్ కేస్

సబ్బవరం ,( మనసులో మాట)అక్టోబర్ 21,

మండలంలోని గొల్లలపాలెం గ్రామం సర్వేనెంబర్ 249 గెడ్డ వాగు/ప్రభుత్వ భూములలో రెవిన్యూ సిబ్బంది ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించిన వ్యక్తిపై క్రిమినల కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ బి.చిన్నికృష్ణ మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఈనెల 12 సర్వే నెంబర్ 249 గెడ్డ వాగు/ప్రభుత్వం లో ఆర్ ఐ వీరయ్య, వీఆర్వో దేముడు బాబు, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు అన్నారు అయితే సదరు బోర్డును ఆక్రమణదారుడిగా గుర్తించిన కొమ్ము పైడిరాజు తొలగించినట్లు దర్యాప్తులో



తేలింది అన్నారు దీంతో అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తాహసిల్దార్ చిన్నికృష్ణ తెలిపారు.

## మండల స్థాయి స్కూల్ అండ్ గేమ్స్ లో తోటాడ విద్యార్థుల ప్రభంజనం



మునగపాక, మనసులో మాట,అక్టోబర్ 21 అక్టోబర్ నెల17 మరియు 18 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగపాక నందు జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటాడ కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 17 బాలుర విభాగంలో ఖో ఖో మొదటి బహుమతి, వాలీబాల్ మొదటి బహుమతి,షటిల్ బాడ్మింటన్ మొదటి బహుమతి ,చెస్ మొదటి బహుమతి, 100 మీటర్ రన్నింగ్ మొదటి బహుమతి, 400 మీటర్ రన్నింగ్ మొదటి బహుమతి, 800 మీటర్ రన్నింగ్ మొదటి బహుమతి ,కబడ్డీ ద్వితీయ బహుమతి,చెస్ ద్వితీయ బహుమతి,డిస్కస్ త్రో ద్వితీయ బహుమతి600 మీటర్ రన్నింగ్ ద్వితీయ బహుమతి,400 మీటర్ రన్నింగ్ తృతీయ బహుమతి, అండర్ 14 బాలుర విభాగంలోఖో ఖో ప్రథమ బహుమతి,వాలీబాల్ ప్రథమ బహుమతి,చెస్ ప్రథమ మరియు ద్వితీయ బహుమతి, 600 మీటర్ రన్నింగ్ ద్వితీయ బహుమతి,యోగ తృతీయ బహుమతి, అండర్17 బాలికల విభాగంలోఖో ఖో ప్రథమ బహుమతి,వాలీబాల్ ప్రథమ బహుమతి,చెస్ తృతీయ బహుమతి,100 మీటర్ రన్నింగ్ సెకండ్ ప్రైజ్, అండర్ 14 బాలికల విభాగంలోఖో ఖో మొదటి బహుమతి,కబడ్డీ సెకండ్ ప్రైజ్,వాలీబాల్ సెకండ్ ప్రైజ్,800 మీటర్ రన్నింగ్ మొదటి బహుమతి,లాంగ్ జంప్ మొదటి బహుమతి,100 మీటర్ రన్నింగ్ సెకండ్ ప్రైజ్.విభాగాలలో బహుమతిలు సాధించారు. ఈ విద్యార్థిని, విద్యార్థులును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె రామ లక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ కరణం సంతోష్, మరియు ఎస్ఎంసి మెంబెర్, కూటమి నాయకులు దొడ్డి రమేష్ అభినందించారు.. విద్యార్థులు ఈ విజయం సాధించడానికి కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రవి శంకర్ ని అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ హరినాధ్ ,జీవ శాస్త్ర ఉపాధ్యాయలు ఎస్ వి విపద్మ మిగతా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# అనకాపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గా పలకా రవి నియామకం

### రవి నియామకం పట్ల బిజెపి శ్రేణులు హర్షాతిరేకాలు

అనకాపల్లి, అక్టోబర్ 21 (మనసులో మాట):

భారతీయ జనతా పార్టీ (బిజెపి) అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గా అనకాపల్లి కి చెందిన పలకా రవి నియమితులయ్యారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ ఉత్తర్వులు విడుదల చేసి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలకా రవి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన అధ్యక్షులు మాధవ్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తాన న్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్ల డానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్ర మంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు బొడ్డేడ నాగేశ్వరావు, గొర్లి రామనాయుడు, సీనియర్ నాయకులు గంగుపాము నాగేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొన్నారు . కాగా జిల్లా బిజెపి ఉపాధ్యాక్షులు గా పలకా రవి నియామకం పట్ల బిజెపి లో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



## నేడు ఉచిత పశు వైద్య శిబిరం

చీడికాడ,( మనసులో మాట) అక్టోబర్ 21:మండలంలో జైతవరం గ్రామంలో కుండీలు జంక్షన్ వద్ద పశువులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని చీడికాడ పశువైద్యాధికారి రాఘవమ్మ తెలిపారు ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎదకురాని పశువులు, చూడి పశువులు, పేయ్యలు, ఏమైనా అనారోగ్యం ఉంటే ప్రత్యేకమైన చికిత్స అందిస్తామన్నారు పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు

## రెవెన్యూ విధులను అడ్డుకున్న 8 మందిపై క్రిమినల్ కేసులు.

సబ్బవరం ,(మనసులో మాట) అక్టోబర్ 21,

మండలంలోని అసకపల్లి శివారు ఎరుకునాయుడు పాలెం రెవెన్యూ పరిధిలోగల ప్రభుత్వ భూములు అక్రమ నిర్మానాళాలను తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న 8 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తహసీల్దార్ బి.చిన్నికృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలు ఎరుకునాయుడుపాలెం సర్వే నెంబర్లు 161/2 ,162/21, 162/22, 164/2లలో ప్రభుత్వం బంద( నీటి వనరు) సుమారు 50 సెంట్లు ఉందన్నారు సదరు ప్రభుత్వ భూమిని ఆక్రమించి చింతల అప్పలనాయుడు, గంగునాయుడు, శ్రీను, కర్రి రమణమ్మ ,చింతల గంగరాజు, త్రిమూర్తులు, ఏనుగు సత్తిబాబు ,సూరిబాబు అనువారు పశు



వుల షెడ్డు నిర్మించారన్నారు ఇటీవల సదరు షెడ్లును తొలగించేందుకు ఆర్ఐ వి వీరయ్య ఆధ్వర్యంలో వెళ్ళిన సిబ్బందిని అడ్డుకున్నారు దీంతో పైన అడ్డుకున్న 8 మందిపై మంగళవారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తహసీల్దార్ చిన్నికృష్ణ తెలిపార

## కాలభైరవుడికి అశ్వజ బహుళఅమావాస్య సందర్భంగా మహాభిషేకం. క్షీరాభిషేకాలు

గాజువాక(మనసులోమాట)అక్టోబర్ 21

జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి అశ్వజ బహుళ అమావాస్య సందర్భంగా మహాభిషేకం క్షీరాభిషేకం ప్రత్యేక హెూమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆల య చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు అశ్వజ బహుళ అమావాస్య కార్తీక మాసంలో వచ్చే అమావాస్య పితృదేవతలకు అత్యంత ప్రీతిపదమైన అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హెూమంలు చేయడం జరిగిందని దీనివల్ల మన పితృదేవులకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరి న కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల భైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు. పరిసర ప్రాంత ప్రజ లందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. మీ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పెంటకోట నాగేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు



# జిల్లాస్థాయి ఆటల పోటీలకు కొత్తకోట హైస్కూల్ క్రీడాకారులు

రావికమతం అక్టోబర్ 21 జిల్లాస్థాయి ఆటల పోటీలకు మండలంలో కొత్తకోట విద్యార్థినిలు ఎంపికయ్యారు మంగళవారం నర్సీపట్నంలో జరిగిన డివిజన్ స్థాయి ఆటల పోటీలలో కొత్తకోట హైస్కూల్ విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17,18న మండల స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో కొత్తకోట హైస్కూల్ కి చెందిన 20 మంది బాలికలు వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే. వీరు మంగళవారం నర్సీపట్నం గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడంతో అండర్ 14 వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలకు పి హేమశ్రీ,, రమ్యశ్రీ లు ఎంపికయ్యారు. అలాగే అండర్ 17 విభాగంలో జె కె ఎస్ ఎల్ దేవి, అనురాధ లు ఎంపికయ్యారు. కబాడీ పోటీలకు అండర్ 14 విభాగంలో పడాల హిమశ్రీ, అండర్ 17 విభాగంలో జే కే ఎస్ ఎల్ దేవి లు ఎంపికైనట్టు క్రీడల కోఆర్డినేటర్ వెంకటరమణ ప్రకటించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు హెచ్ఎం రాజకుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్ లు అభినందించారు.



## బాలల హక్కుల కోసం సంక్షేమ పరిరక్షణ కమిటీలు పోస్టర్ ను విడుదల జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం,(మనసులో మాట) అక్టోబరు 21 ఆంధ్ర ప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్ మరియు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ వారు రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తమ ఛాంబర్లో మంగళవారం ఆవిష్కరించారు. మిషన్ వాత్సల్య పథకం అమలులో భాగంగా రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ, సమీక్ష, జిల్లా మరియు గ్రామస్థాయి శిశు సంక్షేమ మరియు పరిరక్షణ కమిటీల ఏర్పాటు చేయాలన్న నిబంధనల మేరకు బాలల హక్కుల పరిరక్షణ కోసం బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఐసిడిఎస్ పిడి టి.విమలారాణి మాట్లాడుతూ ఈ కమిటీలు ప్రధానంగాబాలల సంక్షేమం కోసం మిషన్ వాత్సల్య ద్వారా అమలు జరుగుతున్న పథకాలు అమలు పర్యవేక్షించడం , పిల్లల సంరక్షణ, పునరావాసం, మరియు శిశు హక్కులను



పరిరక్షించడంగ్రామ పంచాయతీ ప్రణాళిక లో మహిళా మరియు శిశు సంక్షేమ అంశాలు చేర్చడం.బాలల కోసం సురక్షితమైన, స్నేహపూర్వకమైన వాతావరణం వాతావరణం కల్పించడం. పాఠశాల మానేసిన పిల్లలు, వీధి బాలలు, అనాథల గుర్తింపు మరియు పునరావాసం, మహిళా మరియు శిశు హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ఎబాల్య వివాహాల నివారణకు నిర్దిష్టమైన కార్యక్రమాలను చేపట్టి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాయని తెలిపారు ఈ సందర్భంగా చైల్డ్ రైట్స్ ఫోరమ్ కన్వీనర్ పి చిట్టిబాబు మాట్లాడుతూ జిల్లాను బాలల స్నేహపూర్వకమైన జిల్లాగా రూపొందించి, బాల కార్మికుల బాల్యవివాహాల, బాలల లైంగిక వేధింపుల నిరోధానికి అడ్డుకట్ట వేయడానికి, బాలల కమ్యూనిటీ భాగస్వామ్యంతో ఏర్పడిన కమిటీలు ఉపయోగపడతాయని అన్నార ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగరాజు, కౌన్సిలర్ సంధ్య, లీగల్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి , ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్స్ జిల్లా ప్రతినిధి బైరెడ్డి శంకర్రావు, మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, డి బి ఎస్ యు జిల్లా అధ్యక్షురాలు సిరియాల పార్వతి, ప్రతినిధి కిల్లాడ అప్పారావు, జాన్ కెన్నెడీ తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

## హరిపాలెం ఉత్సవ కమిటీ చైర్మన్ గా మారిశెట్టి ప్రసాద్

:అచ్యుతాపురం,( మనసులో మాట) తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హరిపాలెం గ్రామ ముఖ్య నాయకులతో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మరియు మండల అధ్యక్షులు పీల తులసీరామ్, ఆధ్వర్యంలో. హరిపాలెం గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్ గా మారిశెట్టి ప్రసాద్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాండ్రేగుల సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల



అప్పారావు, కాండ్రేగుల జోగినాయుడు, కాండ్రేగుల వెంకటరమణ, మారిశెట్టి అప్పలనాయుడు, కాండ్రేగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత.



పాయకరావుపేట అక్టోబర్ 21 మనసులో మాట.

పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెంకటనగరం గ్రామ పంచాయతీ రాజానగరంకు చెందిన నాయుడు బాబ్జి రూ.31,921,కొడా లోకేష్ కు రూ.30,100 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు అందించారు. ఈ కార్యక్రమంలో వంకా శివ,వంకా హరి,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,అది రాజన్, పారా గాలి బాబు,నాయుడు కోటయ్య,కొడా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలతో పోలీసు అమరవీరులకు నివాళులు

రాంబిల్లి (మనసులో మాట) అక్టోబర్ 21: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాంబిల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల ఆవరణలో గౌర పూడి శివారు అప్పన్నపాలెం గ్రామానికి చెందిన వైద్య నిపుణులు చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ గౌర్రెల ఆధ్వర్యంలో ప్రైవేట్ వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరములో రాంబిల్లి పరిసర గ్రామాల వారికి వైద్య సేవలను అందించారు. అలాగే రాంబిల్లి సీఐ నర్సింగరావు పిలుపుమేరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మండలంలోని రాజకీయ పార్టీ ల యువ నాయకులు పలువురు స్పందించి శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబిల్లి ఎస్సై నాగేంద్ర మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు సైతం త్యాగం చేసి అమరవీరులైన పోలీసు అమరవీరులకు నివాళులు వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వైద్య సేవలు అందించిన డాక్టర్లకు సిబ్బందికి రక్తదాతలకు రాంబిల్లి పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో డి. తాతారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఉప్పల నూకన్న దొర, టిడిపి మండల మాజీ అధ్యక్షులు వి. దిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు కు అభినందనలు తెలిపిన మండల టిడిపి నాయకులు

కశింకోట, అక్టోబర్ 21 ( మనసులో మాట).

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు అనకాపల్లి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ /డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ . అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతీలు బాబు నిర్ణయించిన కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ను మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, గంటా యువసేన



కన్వీనర్ జెర్రిపోతుల నూకు నాయుడు. మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆనాల తాతీలు నాయుడు మాజీ సర్పంచ్ బుదిరెడ్డి చిట్టిబాబు మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి వర కృష్ణ, కాపుశెట్టి శివ, బుదిరెడ్డి వీరు నాయుడు, బుద్దిరెడ్డి బాబురావు, సింహాద్రి చిట్టిబాబు, మజ్జి శ్రీను, మజ్జి బాల పోతిన అప్పలస్వామినాయుడు, తిర్రి సంతోష్, ప్రసాదు, రాము, కూటమి నాయకులు పాల్గొని శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారుఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు అభినందనలు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు అన్నారు. మండల అభివృద్ధికి మీ అందరి సహకారంతో కృషి చేస్తా అన్నారు

# అన్నిదానాల కంటే అన్న దానం గొప్పది..

మాడుగుల అక్టోబర్ 21 (మనసులో మాట)

అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని మాడుగుల కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కొట్నాల త్రినాధరావు పేర్కొన్నారు శ్రీనాథ్ ఎర్రన్న శెట్టి జ్ఞాపకార్థంగా కుమారులు శ్రీ నాధు శ్రీనివాసరావు. శ్రీరామూర్తి. రమేష్. ల ఆధ్వర్యంలో స్థానిక వారపు సంతలో మొబైల్ వాహనం ద్వారా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కోఆపరేటివ్ అధ్యక్షుడు త్రినాధరావు ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్నదానాలు కంటే అన్నదానం కార్యక్రమం చేపట్టడం ఎంతో అదృష్టమని చెప్పారు. గత 20 సంవత్సరాలుగా ఎర్రన్న శెట్టి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు ఇటువంటి అన్న దాన కార్యక్రమాలు నిర్వహించడం



అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టా సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాట్ అందాలతో కట్టిపడేస్తున్న దిశా పటానీ!

ఈ క్రమంలోనే ప్రముఖ బాలీవుడ్ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న దిశాపటానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.%భాషతో సంబంధం లేకుండా ప్రతి భాషా ప్రేక్షకుడికి మంచి ఎంటర్టైన్మెంట్ అందిస్తూ.. తమ అందంతో, నటనతో కట్టిపడేస్తున్నారు ఎంతోమంది భామలు. ఇండస్ట్రీలోకి రావాలనే కోరికతో సోషల్ మీడియాలో కూడా భారీ పాపులారిటీ సంపాదించుకుంటున్నారు. కొంతమంది సినీ బ్యాక్ గ్రౌండ్ ఉండి ఇండస్ట్రీలోకి అడుగు పెడితే.. మరికొంతమంది స్వతహాగా ఇండస్ట్రీలోకి వచ్చి సక్సెస్ అయిన వారు కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ఇండస్ట్రీలో తమకంటూ ఒక పేరు వచ్చిన తర్వాత మరింత పాపులారిటీ సంపాదించుకోవడానికి సోషల్ మీడియాను అస్త్రంగా వాడుకుంటున్నారఅందులో భాగంగానే తాజాగా గ్లామర్ వలకబోస్తూ ఫోటోలు షేర్ చేస్తూ కుర్ర కారుకు చెమటలు పట్టిస్తున్నారని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే ప్రముఖ బాలీవుడ్ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న దిశాపటానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఒకవైపు బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇప్పుడు సోషల్ మీడియాలో గ్లామర్ విందు వడ్డిస్తూ అలరిస్తోంది. ఈ క్రమంలోని తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మంట రాజేస్తున్నాయి. తాజాగా బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో దర్శనమిచ్చిన ఈమె.. హాట్ అందాలతో సోషల్ మీడియాలో మంట పెట్టేసింది. అలాగే బ్యాక్ లెస్ వీపు చూపిస్తూ గిలిగింతలు పెట్టింది దిశాపటానీ. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయిదిశాపటానీ కెరియర్ విషయానికి వస్తే.. జార?ండ్ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అలా పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన లోఫర్ సినిమా ద్వారా 2015లో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరిని ఆకట్టుకున్న ఈమె..2016లో ఎంఎస్ ధోని: ది అన్ టోల్డ్ స్టోరీ సినిమాలో నటించి అటు హిందీ ప్రేక్షకులను కూడా పలకరించింది. తెలుగులో చేసింది ఒక చిత్రమే అయినా తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ఈమె మళ్ళీ తెలుగులో కనిపించలేదు. కనీసం ఇప్పటికైనా తెలుగులో అవకాశాలు అందుకోవాలని అభిమానులు కోరుతున్నారు.



# రిస్క్ చేయాలని డిసైడైన జాన్వీ కపూర్



ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది.ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది. అయితే కొందరు మాత్రం ఫెయిల్యూర్ ను దృష్టిలో పెట్టుకుని, మళ్లీ అలాంటివి రాకుండా జాగ్రత్త పడితే, ఇంకొందరు మాత్రం ఫెయిల్యూర్ వచ్చినంత మాత్రాన దిగులు పడుతూ కూర్చుంటే ఎలా అని కెరీర్లో ముందుకెళ్తూ ఉంటారుజాన్వీ కపూర్ ఇందులో ఆఖరి కోవలోకి వస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా జాన్వీ నుంచి వచ్చిన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాల్ని అందుకోలేకపోయాయి. అయినప్పటికీ జాన్వీ కృంగిపోలేదుయాక్షన్ సినిమాకు ఓకే చెప్పిన జానీఆ సినిమాలు ఫ్లాప్ అయినా జాన్వీ మాత్రం తర్వాతి సినిమాను లైన్ లో పెట్టి అందరికీ షాకిచ్చింది. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధాన పాత్రల్లో కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ కొత్త యాక్షన్ డ్రామాకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే జాన్వీ ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం.. తాను కేవలం రొమాంటిక్ సినిమాలు మాత్రమే కాదు, ఏ జానర్ సినిమాలైనా చేయగలనని నిరూపించుకోవాలనుకోవడంరాజ్ మెహతా దర్శకత్వంలో రానున్న ఈ సినిమా యాక్షన్, రివెంజ్, ఇంటెన్స్ డ్రామాతో రూపొందనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ మూవీలో జాన్వీకి చాలా స్ట్రాంగ్ రోల్ దక్కిందని, ఈ సినిమా ద్వారా తన ఎనర్జీ, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ ను మరింత బలంగా చూపించే అవకాశముందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం టైగర్ ష్రాఫ్, లక్ష్యతో జాన్వీ కెమిస్ట్రీ ఎలా ఉంటుందోనని డిస్కస్ చేసుకుంటున్నారుఛాలెంజింగ్ రోల్స్ పై ఫోకసరెండు ఫ్లాపుల తర్వాత జాన్వీ ఇలాంటి అడుగు వేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి సినిమాలు ఎంచుకుని, ఫ్లాపులు తన కెరీర్ ను డిసైడ్ చేయలేవని జాన్వీ నిరూపించుకోవాలని చూస్తుంది. అంతేకాదు, నటిగా కూడా తనను ఛాలెంజ్ చేసే సినిమాలను ఎంచుకోవాలని డిసైడై, అలాంటి క్యారెక్టర్లపైనే జాన్వీ ఫోకస్ చేసి రిస్క్ చేయడానికి కూడా జాన్వీ రెడీ అయిందని బాలీవుడ్ మీడియా వర్గాలంటున్నాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇప్పటివరకు ఉన్న జాన్వీ క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఎవరైనా వరుస ఫ్లాపులు వచ్చినప్పుడు సేఫ్ ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని హిట్ అందుకోవాలని చూస్తారని, కానీ జాన్వీ మాత్రం భిన్నంగా ఆలోచించి తన సత్తా ఏంటో చాటాలని కసిగా ఉందని, ఏ నటికైనా ఇలాంటి లక్షణమే ఉండాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రెగ్నెంట్ అంటూ అబద్ధం.. రెజీనా కష్టం పగవాడికి కూడా వద్దురోయ్



అంతే ఆ సేల్స్ బాయ్ వెంటనే షాప్ ఓపెన్ చేసి నాకు ఆ స్వీట్ ఇచ్చాడు.. అలా నేను ఆ స్వీట్ కోసం అబద్ధాలు చెప్పాల్సి వచ్చింది" అంటూ రెజీనా చెప్పుకొచ్చింది.రెజీనా కసాండ్రా.. దక్షిణాది సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. తెలుగులో తొలిసారి సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'శివ మనసులో శృతి' అనే సినిమాతో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన ఈమె.. అతి తక్కువ సమయంలోనే పలువురు హీరోల సరసన నటించి భారీ పేరు దక్కించుకుంది. తెలుగు సినీ పరిశ్రమ అందించిన గుర్తింపుతో తమిళ్ చిత్రాలలో కూడా అవకాశాలు అందుకొని.. టాలీవుడ్, కోలీవుడ్ చిత్రాలతో మరింత ఇమేజ్ సొంతం చేసుకుంది.ఇప్పటికీ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె.. ఇటీవల హిందీలో జాట్, కేసరి చాప్టర్ 2, అటు తమిళ్ లో విదాముయార్చి వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించింది. ప్రస్తుతం సినిమాలలోనే కాదు వెబ్ సిరీస్లలో కూడా నటిస్తున్న ఈమె మరొకవైపు ఢీ వంటి డాన్స్ షోలలో కూడా జడ్జిగా వ్యవహరించి బుల్లితెర ఆడియన్స్ ను కూడా మెప్పించింది. అంతేకాదండోయ్ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరించే ఈమె.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన కామెంట్లు ఇప్పుడు ఈమెను వార్తల్లో నిలిచేలా చేశాయిఅసలు విషయంలోకి వెళ్తే.. తనకు ఫుడ్ అంటే చాలా ఇష్టం అని చెప్పిన రెజీనా.. ఈ ఫుడ్డు కోసం తాను చేసిన పనికి సంబంధించిన ఒక షాకింగ్ అనుభవాన్ని అందరితో పంచుకుంది. అందులో భాగంగానే రెజీనా మాట్లాడుతూ.. "నాకు ఆహారం అంటే చాలా ఇష్టం. కానీ ఎప్పుడు ఎలా ఎంత తినాలో.. ఏం తినాలో కూడా జాగ్రత్త పడతాను. మంచి ఫుడ్ ఉంటే ఎక్కడికైనా వెళ్ళిపోతాను. అలా ఒకరోజు బెంగళూరులో నాకు ఎంతో ఇష్టమైన మిష్టీ దోయ్ (బెంగాలీ స్వీట్) తినాలనిపించి, ఎన్నో స్వీట్ షాపుల్లో తిరిగాను. కానీ ఎక్కడ దొరకలేదు. అయితే చివరికి ఒక షాప్ లో కనిపించింది. కానీ అప్పటికే షాప్ క్లోజ్ చేసే సమయం అది. ఇక సేల్స్ బాయ్ ఇప్పుడే షాప్ క్లోజ్ అయింది.. సర్వ్ చేయలేం అని చెప్పాడు. నాకు ఏం చేయాలో తెలియలేదు. మిష్టిదోయ్ ఎలాగైనా సొంతం చేసుకోవాలనే కోరికతో.. నేను ప్రెగ్నెంట్.. నాకు స్వీట్ తినాలని చాలా కోరికగా ఉంది. దయచేసి ఇవ్వండి అని అబద్ధం చెప్పానుఅంతే ఆ సేల్స్ బాయ్ వెంటనే షాప్ ఓపెన్ చేసి నాకు ఆ స్వీట్ ఇచ్చాడు.. అలా నేను ఆ స్వీట్ కోసం అబద్ధాలు చెప్పాల్సి వచ్చింది" అంటూ రెజీనా చెప్పుకొచ్చింది. మొత్తానికైతే ఒక స్వీట్ కోసం ప్రెగ్నెంట్ అంటూ అబద్ధం చెప్పి ఆ స్వీట్ ను దక్కించుకోవడంతో రెజీనాకి ఫుడ్ పై ఇష్టం ఏ రేంజ్ లో ఉందో అర్థం అవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.రెజీనా ప్రస్తుత చిత్రాల విషయానికి వస్తే.. సెక్షన్ 108, ఆంఖే 2 వంటి చిత్రాలలో నటిస్తోంది.సెక్షన్ 108 ఆంఖే 2, ది వైవ్స్ చిత్రాలు వచ్చే యేడాది విడుదల కాబోతున్నాయి. ఇటీవల ఈమె నటించిన ఫ్లాష్ బ్యాక్ చిత్రం నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులో ఉంది.

# దీపావళి స్పెషల్.. దీపాల వెలుగుల్లో పూజిత!



ఏదైనా అకేషన్ వచ్చిందంటే చాలు సెలబ్రిటీలు చాలా అందంగా .. సాంప్రదాయంగా ముస్తాబయి ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు.. ఇక నిన్న మొన్నటి వరకు దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి గెటప్పుల్లో కనిపించి అందరినీ అబ్బురపరిచిన ఈ భామలు ఇప్పుడు దీపావళి స్పెషల్ అంటూ దీపావళి మొత్తం తమ కళ్ళల్లోనే ఉంది అన్నట్టు నిరూపిస్తున్నారు. ఈ క్రమంలోనే దీపావళి స్పెషల్ సందర్భంగా మరింత అందంగా ముస్తాబయి ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారుఈ క్రమంలోనే తాజాగా దీపావళి సెలబ్రేషన్స్ లో భాగంగా ప్రముఖ బ్యూటీ పూజిత పొన్నాడ కూడా ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. గ్రీన్ కలర్ చీర కట్టుకొని.. గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించి తన అందాలతో అందరినీ అబ్బురపరిచింది. ముఖ్యంగా నడుము అందాలు హైలైట్ చేస్తూ పూజిత పొన్నాడ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సెల్ఫీలు దిగుతూ.. దీపావళి మొత్తం తన ఇంట్లోనే అన్నట్టుగా ఆ ఫోటోలను పంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పూజిత పొన్నాడ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన ఫాలోవర్స్, నెటిజన్స్ హార్ట్, స్మైలీ ఎమోజీలతో కామెంట్ బాక్స్ నింపేస్తున్నారుపూజిత పొన్నాడ కెరియర్ విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో జన్మించింది ఈ ముద్దుగుమ్మ. తండ్రి ఉద్యోగరీత్యా చెన్నై, ఢిల్లీ వంటి నగరాలలో పెరిగింది. ఇంజనీరింగ్ పూర్తి చేసిన పూజిత టాటా కన్సల్టెన్సీలో కొంతకాలం ఉద్యోగం కూడా చేసింది. సినిమాల మీద ఉన్న ఇష్టంతోనే ఉద్యోగాన్ని కూడా పక్కనపెట్టి సినిమా రంగం వైపు అడుగులు వేసింది ఈ ముద్దుగుమ్మఅందులో భాగంగానే మొదట మోడలింగ్ రంగంలోకి అడుగులు వేసిన పూజిత.. ఆ తర్వాత 2015లో ఉప్మా తినేసింది అనే షార్ట్ ఫిలిమ్స్ ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టింది. 2016 లో వచ్చిన బైలింగ్వల్ చిత్రం ఊపిరి సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత దర్శకుడు, రంగస్థలం, రాజుగాడు, బ్రాండ్ బాబు ఇలా చెప్పుకుంటూ పోతే దాదాపు చాలా చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలు పోషించి ప్రేక్షకులను ఆకట్టుకుందితెలుగులోనే కాకుండా తమిళ్ భాషలలో కూడా అవకాశాలు అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే గత ఏడాది తమిళ్ చిత్రాలలో నటించిన ఈమె.. ఈ ఏడాది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా.. జ్యోతి కృష్ణ దర్శకత్వంలో వచ్చిన హరిహర వీరమల్లు సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఇప్పుడు మరో తెలుగు చిత్రంలో నటిస్తోంది. అలాగే ఒక తమిళ్ సినిమాలు కూడా అవకాశం లభించినట్లు సమాచారం. క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన పూజిత హీరోయిన్ గా అడుగులు వేసి సక్సెస్ అందుకోవాలని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# సల్మాన్ ఖాన్‌కి కొడుకు ఉంటే... షారుక్ కామెంట్స్!




బాలీవుడ్ సూపర్‌స్టార్స్ షారుఖ్ ఖాన్, ఆమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లు చాలా కాలం తర్వాత ఒకే స్టేజ్‌పైకి వచ్చారు.బాలీవుడ్ సూపర్‌స్టార్స్ షారుఖ్ ఖాన్, ఆమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లు చాలా కాలం తర్వాత ఒకే స్టేజ్‌పైకి వచ్చారు. వీరు ముగ్గురు రియాద్‌లోని జాయ్ ఫోరం 2025 వేదికగా కలిశారు. ఎన్నో విషయాల గురించి ఈ ముగ్గురు మాట్లాడారు. ముఖ్యంగా వారసులు, వారు చూపిస్తున్న ప్రతిభ గురించి మాట్లాడటం జరిగింది. ఆ సమయంలో సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా మంచి ప్రతిభ కనబర్చడం చాలా సంతోషాన్ని కలిగించింది అన్నాడు. అతడి ప్రతిభ పట్ల నేను ఫిల్ ఖుషి అయ్యాను. అతడు గొప్ప దర్శకుడు కావాలని కోరుకుంటున్నాడు. ముందు ముందు ఆయన నుంచి మంచి ప్రాజెక్ట్‌లు వస్తాయి అనే నమ్మకంను సల్మాన్ ఖాన్ వ్యక్తం చేశాడు. షారుఖ్ ఖాన్ గర్వించే విధంగా ఆర్యన్ ఖాన్ ప్రాజెక్ట్‌లు ఉండాలి అంటూ సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలకు అంతా కూడా చప్పట్లు కొట్టారుసల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్‌ల స్పందనఅదే సమయంలో సల్మాన్ ఖాన్ గురించి షారుఖ్ ఖాన్ స్పందించాడు. ఒకవేళ సల్మాన్ ఖాన్ కి వారసులు ఉండి ఉంటే తప్పకుండా గొప్ప విజయాన్ని సొంతం చేసుకునేవాడు. సల్మాన్ వారసుడు మానవ జాతి చరిత్రలోనే గొప్ప స్టార్ కావాలని నేరు కోరుకునేవాడిని అని షారుఖ్ అన్నాడు. కానీ సల్మాన్ ఖాన్ అలా అనుకున్నట్లుగా లేడు అన్నాడు. ఇద్దరూ ఒకరి గురించి ఒకరు ప్రముఖంగా మాట్లాడుకోవడంతో పాటు, ఇండస్ట్రీలో అడుగు పెడుతున్న వారసుల గురించి, వారి ప్రతిభ గురించి, వారు కష్టపడుతున్న తీరు గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం వీరిద్దరూ మాట్లాడిన మాటలతో పాటు, ఆ సమయంలో ఆమీర్ ఖాన్ మాట్లాడిన మాటలు సైతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగి ఉంటే సల్మాన్ ఖాన్ వారసుడు ఇండస్ట్రీలో స్టార్ అయ్యేవాడని అభిమానులు సైతం అంటున్నారుఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో.ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌కి మంచి స్పందన వచ్చింది. అందుకే దర్శకుడిగా ఆయన ముందు ముందు మరిన్ని సినిమాలు చేయడం ఖాయం. సల్మాన్ ఖాన్, ఆమీర్ ఖాన్ వంటి స్టార్స్‌తో ఈయన సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. తాజా కార్యక్రమంలో సల్మాన్ ఖాన్ ప్రత్యేకంగా ఆర్యన్ ఖాన్ ను గురించి ప్రస్తావించాడు. కనుక వీరిద్దరి కాంబోలో సినిమా రావాలి, అది సూపర్ హిట్ కావాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ సైతం నటించాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతానికి ఆర్యన్ ఖాన్ దృష్టి బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ ప్రమోషన్ పైనే ఉంది. ఆయన భవిష్యత్తులో హీరోగా నటించాలని కోరుకునే వారు కూడా చాలా మంది ఉన్నారు. కానీ ఆయన దర్శకత్వంపైనే ఆసక్తి చూపిస్తున్నాడుఆమీర్ ఖాన్ హీరోగా ఆర్యన్ ఖాన్...సల్మాన్ ఖాన్ సికిందర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ ఒక్క సినిమా మాత్రమే కాకుండా ఆయన గత కొన్ని సంవత్సరాలుగా హిట్ లేక ఛాలా ఢీలా పడ్డాడు. ఇలాంటి సమయంలో బాలీవుడ్‌లో ఆయన హీరోగా ఆర్యన్ ఖాన్ ఒక సినిమా చేస్తే ఎలా ఉంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమీర్ ఖాన్ కెరీర్ కూడా ఒడిదొడుకుల్లో ఉంది. కనుక ఖచ్చితంగా వీరిద్దరి కాంబోలో మూవీ రావాలని కోరుకునే వారు ఉన్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే ఈ కాంబోలో మూవీ రావాలి, ఆ సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. సల్మాన్ ఖాన్ వారసుడి గురించి మాత్రం మళ్లీ కొత్త కథనాలు వస్తున్నాయి. ఆయన పెళ్లికి దూరంగా ఉండటంతో వారసులు రాలేదు. ఆయన వారసులు ముందు ముందు అయినా వస్తారా అనే అనుమానం ఉంది. ఆయన పెళ్లికి పూర్తిగా దూరం ఉంటే ఆయన వారసులు రావడం కష్టమే..!



# దీపావళి స్పెషల్: మాస్ జాతర ముచ్చట్లు.. బాల్యం గుర్తుచేసుకున్న శ్రీ లీల!

%టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి 'పెళ్లి సంద%ణ%' అనే సినిమా ద్వారా ప్రేక్షకులకు పరిచయమై మొదటి సినిమాతోనే మంచి పేరు దక్కించుకుంది. ఆ తర్వాత రవితేజ హీరోగా నటించిన 'ధమాకా' సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోయింది శ్రీ లీల. ఆ తర్వాత వరుసగా అవకాశాలు తలుపు తట్టాయి. కానీ కథల ఎంపిక విషయంలో కాస్త తడబడడంతో అమ్మడికి సరైన గుర్తింపు రాలేదు. దాంతో పుష్ప 2 సినిమాలో స్పెషల్ సాంగ్ కూడా చేసి అందరిని అబ్బురపరిచింది. ప్రస్తుతం మళ్లీ ధమాకా కాంబో రిపీట్ అవుతున్న విషయం తెలిసిందే. మాస్ మహారాజా రవితేజ తో మళ్లీ జతకట్టింది శ్రీ లీల. అక్టోబర్ 31వ తేదీన ఈ సినిమా విడుదల కాబోతోందిఈ నేపథ్యంలోనే పలు ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటున్న శ్రీ లీల.. తాజాగా దీపావళి స్పెషల్ సందర్భంగా ఒక ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్నో విషయాలను చెప్పుకొచ్చింది. అటు మాస్ జాతర ముచ్చట్లతో పాటు బాల్యంలో తన ఇంట్లో దీపావళి ఎలా జరుపుకునేవారు అనే విషయంపై కూడా స్పందించింది. ఇంటర్వ్యూలో భాగంగా మీ ఇంట్లో దీపావళి ఎలా జరుపుకునే వారు? చిన్నప్పుడు మీరు ఏం చేసే వాళ్ళు? అని ప్రశ్నించగా.. శ్రీ లీలా మాట్లాడుతూ.. "దీపావళి రోజు నాకు ఇంటిని చాలా అందంగా అలంకరించకపోవడం అంటే చాలా ఇష్టం. చిన్నప్పుడైతే హడావుడిగా చిన్న చిన్న ముగ్గులు వేసి...వాటిని పూలతో అలంకరించి ఇల్లంతా దీపాలు పెట్టేదాన్నిచీకటి పడ్డాక ఇంట్లోనే కరెంటు లైట్లు అన్ని ఆపేసి.. ఆ దీపాల కాంతుల్లో గడిపే వాళ్ళము. పండుగ తెల్లవారాక.. దీపాల కింద పడిన నూనెను శుభ్రం చేసుకోవడం మరో పెద్ద టాస్క్. అయితే ఈ ఏడాది ఓ సినిమా షూటింగ్ కారణంగా ముంబైలో ఉండిపోవడం వల్ల.. అలాగే టపాసులు అంటే చాలా భయం అని.. ఎవరైనా పెద్దగా శబ్దాలు చేసే బాంబులు పేలుస్తున్నారు అంటే ఆమడ దూరం ఉండేదాన్ని అని తెలిపిందిఅలాగే వ్యక్తిగతంగా మిమ్మల్ని మీరు ఏ టపాసుతో పోల్చుకోవడానికి ఇష్టపడతారు మా అన్నయ్యలు మాత్రం నన్ను చిచ్చుబుడ్డితో పోలుస్తారు అంటూ సరదాగా తెలిపింది శ్రీ లీలమాస్ జాతర ముచ్చట్ల గురించి కూడా ఆమె మాట్లాడుతూ.. ఈ సినిమా థియేటర్లలో చాలా గట్టిగా సౌండ్ చేయబోతోంది. ఒక మంచి కామెడీ ఎంటర్టైనర్ మూవీ.

Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*